సాహితీ వరంగల్ ... (సాహిత్యం)
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
6-6-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 126, పేజీలు : 10+6 వెల : 6.50

కోరమాండల్ డ్రైవర్ ఏమన్నాడంటే.. 13లో
రూ.1700 కోట్ల వంతెన కూల్చివేత, గార్డు గల్లంతు



## ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణ

### మంత్రుల కమిటీ ఉద్యోగుల సంఘంతో చర్చలు

**విజయవాడ,జూన్5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఒప్పంద ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించన్నుట్లు ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది.12 వేతన సవరణ సంఘం(పీఆర్సీ) ఏర్పాటుపై ఉద్యోగులకు సానుకూలరీతిలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.ఏపీ సచివాలయంలో ఉద్యోగుల సంఘం,ఉపాధ్యాయ సంఘాల నాయకులతో మంత్రుల కమిటీతో బుధవారం సాయంత్రం సమావేశమైంది. సమావేశంలో సీపీఎస్ రద్దు, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ తదితరంశాలపై ఉద్యోగ సంఘం నాయకులు మంత్రుల కమిటీ సభ్యులు బొత్స సత్యనారాయణ, ఆదిమూలపు సురేష్‌లు, ప్రభుత్వసలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిలకు తమ డిమాండ్లను క్షుణంగా వివరించారు.2014 జూన్ నాటికి అయిదేళ్ళు పూర్తయిన ఒప్పంద ఉద్యోగుల క్రవబద్ధీకరణ చేయాలని కోరారు.ఇందుకు మంత్రుల కమిటీ అంగీకరించింది.12వ వేతన సవరణ సంఘంపైనా ఉద్యోగ సంఘాలతో చర్చించారు. ఈ విషయంలో ప్రభుత్వం సానుకూల రీతిలో ఉందన్నారు. ఈ నెల 7వ తేదిన జరిగే మంత్రి మండలి సమావేశంలో ఉద్యోగుల సంఘాల డిమాండ్లను పరిష్కరించే దిశలో చర్చ జరుగుతుందని, ఉద్యోగుల సమస్యపై ప్రకటన వెలువడుతుందని తెలిపారు.ఉద్యోగులకు ప్రభుత్వాని ఎటువంటి వైరి వైఖరి ఉండకూదని మంత్రులు స్పష్టం చేసారు. వారితోవారితోఫ్రెండ్లీ రిలేషన్ ఉంటుందన్నారు.

# 342 మంది స్వస్థలాలకు..



### ఒడిశా రైలు దుర్ఘటన ప్రాంతం నుంచి తరలించినట్లు మంత్రి అమర్నాథ్ వెల్లడి

### ఎపికి చెందిన ఒక్కరు మృతి..

### 12మంది ప్రయాణీకులకు స్వల్పగాయాలు

**విజయవాడ,జూన్5,ప్రభాతవార్తప్రతినిధి:** ఒడిశా రైలు ప్రమాదంలో క్షతగాత్రులకు భువనేశ్వర్‌లోని ఆస్పత్రులకు చికిత్స కోసం పంపామని ఐటి,పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. ఏపీ ప్రయాణికుల వివరాలను సేకరించామని చెప్పారు. కోరమాండల్‌లో 309 మంది యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ 33 మంది కలిపి మొత్తం 342మంది ఏపీ ప్రయాణికులను తరలించినట్లు తెలిపారు.ఇప్పటి వరకు అందిన సమాచారాన్ని అనుసరించి ఏపీకి చెందిన ఒక్కరు మాత్రమే రైలు ప్రమాదఘటనలో మృతి చెందారన్నారు.ఒడిశా నుంచి వచ్చిన అనంతరం మంత్రి అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రమాదంలో భువనేశ్వర్‌లో చికిత్స అందించిన వారు కాక, ఏపీకి 12మందికి స్వల్పగాయాలయ్యా యన్నారు.ప్రస్తుతంవిశాఖలో 8మందికి చికిత్స చేయించినట్లు తెలిపారు.ఏపీ నుంచి శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళికిచెందిన గురుమూర్తి మాత్రమే మరణించారన్నారు.ఆయన జనరల్ బోగిలో ప్రయాణించారని తెలిపారు. ≫2

## 51 గంటల్లోనే రైళ్ల ట్రయల్ రన్

**బాలేశ్వర్, జూన్5:** రైల్వేల చరిత్రలోనే మూడో అతిపెద్ద ప్రమాదంగా పేర్కొంటున్న మూడు రైళ్ల ఢీ సంఘటన తర్వాత ఆట్రాక్‌ను వడివడిగా పునరుద్దరించారు. దెబ్బతిన్న బోగీలను పక్కకు నెట్టి ముందు ట్రాక్‌ను అప్, డౌన్, లూప్ లైన్లు మూడింటినీ యుద్ధప్రాతిపదికన మరమ్మతులు నిర్వహించారు. ఈసందర్భంగా కేంద్ర మంత్రి అశ్వినివైష్ణవ్‌మాట్లాడుతూ వెయ్యిమందికిపైగా కార్మికులు ఈ ప్రమాద ప్రాంతంలో పనిచేస్తున్నారని, మరమ్మతులు శరవేగంగా పూర్తిచేసి మరో రెండురోజుల్లో పూర్తిస్థాయిలోట్రాక్‌ను పునరుద్ధరిస్తామని ప్రకటించారు. అందుకు అనుగుణంగా సోమవారం ట్రయల్ రన్‌గా పునరుద్ధరించిన ట్రాక్‌పై గూడ్స్‌రైలును పంపించారు. రైల్వేశాఖ యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టడంతో ప్రస్తుతం రైళ్ల రాకపోకలు సాగుతున్నాయి. నిన్న రాత్రి బాలేశ్వర్ వద్ద పునరుద్ధరించిన పట్టాలపై ఓ రైలు ప్రయాణించింది. బొగ్గునుతీసుకెళుతోన్న ఈగూడ్సు రైలు రూర్కెలా వైపు వెళ్లింది. ఆ సమయంలో అక్కడ రైల్వే మంత్రి అశ్వినీవైష్ణవ్ స్వయంగా ఆరైలును పంపించే ప్రక్రియను పర్యవేక్షించారు. అప్పటికే రైలు ప్రమాదంతో చలించిపోయిన మంత్రి గూడ్స్‌రైలు ప్రయాణి ≫2



# పారిశ్రామికంగా ముందంజ

### జిఐసి చేసుకున్న ఒప్పందాలన్నీ 2024 ఫిబ్రవరికి పూర్తిగా అమలు

### 2022-23లో జిడిఎస్‌డీపీలో వృద్ధిరేటు 16.22 శాతం

### పారిశ్రామికరంగం వాటా 21శాతం నుంచి 23శాతానికి

### ఐటికి చిరునామాగా విశాఖ, విద్యుత్తురంగంలో 8.85లక్షల కోట్ల పెట్టుబడులు

### జిఐసిలో 13లక్షల కోట్ల పారిశ్రామిక ఒప్పందాలు

### విశాఖలో నిర్వహించిన జీఐసీ ఒప్పందాలపై సమీక్ష నిర్వహించిన సిఎం జగన్

**విజయవాడ,జూన్5,ప్రభాతవార్తప్రతినిధి:** భవిష్యత్తులో భారతదేశ పారిశ్రామీకరంగంలో ఆంధ్రప్రదేశ్ ముందంజన నిలవడం ఖాయమని ఏపీ సీఎం జగన్ స్పష్టం చేసారు.రాష్ట్రంలో పెట్టుబడులపై ప్రభుత్వం పూర్తి పోకస్ పెట్టింది.రాష్ట్రంలో గత నాలుగేళ్ళగా పారిశ్రామికాభివృద్ధిలో మంచి ఫలితాలను సాధిస్తున్నామని తెలిపారు.ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో వరుసగా నంబర్‌వన్ స్దానంలో నిలుస్తున్నామని తెలిపారు.2022-23లో జీడీఎస్‌డీపీలో వృద్ధిరేటు 16.22శాతంగా ఉందని అధికారుల సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్ వెల్లడించారు. విశాఖను ఐటికి చిరునామాగా చేస్తామన్నారు. జీఐసీ చేసుకున్న ఒప్పందాలన్ని 2024 ఫిబ్రవరి నాటికి పూర్తిగా కార్యచరణలోకి తీసుకుని వసా _మన్నారు.గ్లోబల్ ఇన్వెస్టర్స్(జీఐసీ) సమ్మిట్‌లో వచ్చిన పెట్టుబడులపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహ నరెడ్డి సమీక్ష నిర్వహించారు.ఈ సమ్మిట్ ఒప్పం దాలు ఎంత మేరకు కార్యరూపం దాల్చాయనే అంశంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమీక్షను నిర్వహించారు.మార్చి నెలలో ప్రభుత్వం గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించింది.విశాఖ కేంద్రంగా రెండు రోజుల పాటు జరిగిన జీఐసీలో జాతీయ,అంతర్జాతీయ పెట్టుబడిదారులతో రూ.13లక్షల కోట్ల పారిశ్రామిక ఒప్పందాలు జరిగాయి.రాష్ట్రంలో వివిధ రంగాలకు చెందిన పరిశ్రమల స్దాపనకు,ఐటి రంగ అభివృద్ధికి మనం తీసుకుంటున్న చర్యలు, మౌలిక సదుపాయాల కల్పన తదితరంశాల పట్ల దేశ,విదేశీ పెట్టుబడుదారులు స్వచ్ఛంధంగా ఆకర్షితులవుతున్నారేఉ.విశాఖ గ్లోబెల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ అనంతరం పారిశ్రామీకరణ పరంగా రాష్ట్రంలో అత్యంత ఆశాజనక పరిస్దితులు ఏర్పడ్డాయి.మనం చిత్తశుద్ది చేసే కృషికి తగిన ఫలితం లభిస్తోంది. గ్లోబెల్ ఇన్వెస్ట ర్స్ సమ్మిట్‌లో రెండు రోజుల్లో రూ.13,41లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయన్నారు.378 అవగాహన ఒప్పందాలు జరిగాయన్నారు.6.09 లక్షల మంది ఉపాధి లభించనున్నది.సీఎం జగన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జీడీఎస్‌డీపీలో రాష్ట్ర పారిశ్రామిక రంగం దాదాపు రూ.13లక్షల కోట్లు వాటా కలిగి వుందన్నారు.పారి శ్రామిక రంగం వాటా 21శాతం నుంచి 23శాతానికి పెరిగింది.2022 జనవరి- డిసెంబరు మధ్య కాలంలో రూ.45,217 కోట్లు పెట్టుబడులు వచ్చాయని అధికారులు ఈ సమావేశంలో సీఎం జగన్ దృష్టికి తీసుకుని వచ్చారు.2022-23లో రూ.1.6క్షల కోట్లు విలువైన ఉత్పత్తులు రాష్ట్రం నుంచి ఎగుమతి అయ్యాయని అయ్యాయని అధికారులు వివరించారు.2021-22లో ఎగుమతుల విలువ 1.43లక్షలు కోట్లుగాను,ముగిసిన ఆర్దిక సంవత్సరంలో అది రూ.1.6లక్షలు కోట్లు పెరిగిందన్నారు.ఇదిమంచి ప్రగతిని సూచిస్తోందన్నారు.ఏ.ఎంవోయులు అమలు దిశగా ఇప్పటికే మనం చర్యలు ప్రారంభించామన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేసామన్నారు.ఈ కమిటీ పూర్తి లక్ష్య నిర్దేశనంతో పనిచేయాలన్నారు.ఒప్పందాలన్ని అమలులోకి వచ్చే విధంగా చర్యలు ముమ్మరం చేయాలన్నారు.ఈ కమిటీ ప్రతి వారం సమావేశమై సదస్సులో కుదిరిన ఎంవోయులు అమలు దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. మరింతగా రాష్టానికి పెట్టుబడులను ఆకర్షించాలన్నారు. రాష్ట్రం నుంచి బహుళ ఉత్పత్తులు, బహుళ దేశాలకు ఎగుమతులు లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. పెట్టుబడులకు సం బంధించి అధికారులు సీఎం జగన్‌కు ఒక నివేదికలోని అంశాలను వివరిస్తూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ళలో 10సార్లు ఎస్ఐపీబీ సమావేశం నిర్వహించి, 59 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపామన్నారు. వీటి ద్వారా 3.39,959 కోట్లు పెట్టుబడులు,2,34,378 మంది ఉద్యోగాలు లభిస్తున్నాయని వెల్లడిం చారు. గ్లోబల్ ఇన్వెస్టర్ సమి మ్మట్ ద్వారా 387 ఒప్పందాలు కుదుర్చుకున్నారు.ఇందులో వాణిజ్య శాఖ తరుపున 100 ఒప్పందాలు కుదిరాయి. ఇందులో 13ఒప్పందాలు ఇప్పటికే వాస్తవ రూ పందాల్చాయి.రూ.2.739కోట్లు పెట్టు బడులు వచ్చాయన్నారు. తద్వారా 6, 858మందికి ఉద్యోగాలు లభించాయి. ≫2



## మున్సిపాలిటీలకు బిల్లుల బకాయిలు అసత్యం

### మంత్రి ఆదిమూలపు వివరణ

**విజయవాడ,జూన్5,ప్రభాతవార్తప్రతినిధి:** మున్సిపాలిటీలకు ఏపీ ప్రభుత్వం భారీగా బిల్లులు బకాయి పడినట్లు జరుగుతున్న ప్రచారం నిజంకాదని ఏపీ పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూల పు సురేష్ స్పష్టం చేసారు.సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పురపాలక సంఘాలుకు సంబంధించిన పనులను నిర్వహించిన ఏ కాంట్రాక్టరుకు బకాయి లేమన్నారు.పురపాలక శాఖలో పెండింగ్‌లో ఉన్న రూ.511కోట్లు బిల్లును పూర్తి చెల్లించినట్లు మంత్రి ఆది మూలపు స్పష్టం చేసారు.సాధారణంగా ప్రభుత్వ పనులకు బిల్లులు ఆలస్యంగానే వస్తాయన్నారు. ఇందుకు సీఎఫ్ఎంఎస్ ప్రకారం చెల్లించడం వల్ల ఈ జాప్యం జరుగుతుందన్నారు. సీఎఫ్ఎంఎస్‌ను గత ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు.మున్సిపాలిటీలు చిన్న,చిన్న పనుల్ని ప్యాకేజీలుగా చేసి పెద్ద కాంట్రాక్టర్లుకు ఇచ్చి ఉంటే ఇబ్బంది వచ్చేది కాదన్నారు.ఇంటి పన్ను పెరిగినా ప్రభుత్వం వసూలు చేసింది చాలా తక్కువన్నారు.ఇంటి పన్ను బకాయిలు ఒకే సారి చెల్లిస్తే వడ్డీ మాఫీ ప్రకటించామని పేర్కొన్నారు. ప్రభుత్వానికి ఈ మాఫీ వల్ల రూ.3500 కోట్లు భారం భరిస్తోందన్నారు.దేశంలో ఎక్కడా చెత్తపన్ను అనేది లేదన్నారు.అది యూజర్ మాత్రమేనని మంత్రి ఆదిమూలపు సురేష్ స్పష్టం చేసారు.స్వచ్ఛంధ కార్పోరేషన్ ద్వారా రూ.2వేల కోట్లు పనులు జరుగుతున్నాయన్నారు.మున్సిపాలిటీలకు ఆర్థికంగా ఆదాయం పెరిగిందన్నారు. అభివృద్ధికి ఈ నిధులు కేటాయిస్తుం దన్నారు. పట్టణాభివృద్ధి ప్రభుత్వం కటు బడి ఉందన్నారు. పట్టణాలు,నగరాలను సుందరీకరిస్తుందన్నారు.

మహారాష్ట్రలో పడిపోయిన ఉల్లిధర 13లో

### పేద ప్రజల మరుగుదొడ్లలో

# రూ.23 కోట్ల అవినీతి

### బహిరంగ చర్చకు నేను రెడీ, మీరు రెడీనా?

### అశోక్‌బాబు బహిరంగ సవాల్

### బస్టాండ్ సెంటర్లో అరెస్టు చేసిన పోలీసులు

### తీవ్రస్థాయిలో ప్రతిఘటించిన వైఎస్సార్సీ శ్రేణులు, కార్యకర్తలు

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** కొండపి నియోజకవర్గంలో గత టీడీపీ ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ రాష్ట్రప్రభుత్వం ఉపాధి హామీపథకంలోని పేద ప్రజలకు మంజూరు చేసిన మరుగుదొడ్ల నిర్మాణంలో టీడీపీ ప్రభుత్వం గ్రామాల్లో జన్మభూమి కమిటీల పేర్లతో మరుగుదొడ్లు కట్టకుండానే కట్టినట్లుగా ఆ ప్రాంతంలో గ్రామ నాయకుల, ఎన్జీవోల పేరుతో బ్యాంకుల్లో లక్షల్లో డ్రా చేశారని, అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు వీటన్నిటిపై ఎమ్మెల్యే డాక్టర్ స్వామి, షాడో ఎమ్మెల్యే సత్యకు భారీగా ముడుపులు అందాయని, ఒక్కొక్క బాత్‌రూంకు రూ.15000 చొప్పున సుమారు రూ.23కోట్లు అవినీతి అక్రమాలు జరిగినట్లు సోమవారం బస్టాండ్ సెంటర్లో వైకాపా కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు గ్రామాల్లో ఏ విధంగా అవినీతి జరిగినట్లు విస్తృత స్థాయిలో విమర్శించడం జరిగింది. దీనిపై బహిరంగ చర్చకు నేను సిద్ధంగా ఉన్నానని, మీరు సిద్ధమేనా అని వరికూటి బహిరంగ సవాల్ విసిరారు. ముఖ్యంగా కొండపి నియోజకవర్గంలోని కొండపి మండలంలో వెన్నూరు, అనకర్లపూడి, ఇలవర, కట్టుబడివారిపాలెం, మూగచింతల గ్రామాల్లో ఎక్కువగా ఈ మరుగుదొడ్ల నిర్మాణ స్కామ్ జరి గినట్లు ఆయన వివరించారు. అనంతరం ఆయన నాయుడుపాలెం ≫2





ప్రమాదంలో బోల్తాకొట్టిన ట్రాక్టర్ ట్రక్కు

# ట్రాక్టర్ ట్రక్కు బోల్తా

### 7గురు మహిళలు మృతి

### శుభకార్యానికి వెళ్తూ తిరిగిరాని లోకాలకు

### గుంటూరు జిల్లా వట్టిచెరుకూరులో ఘోరప్రమాదం

**వట్టిచెరుకూరు (గుంటూరుజిల్లా'), జూన్ 5, ప్రభాతవార్త:** శుభకార్యక్రమానికి బయలుదేరిన వారి కుటుంబాల్లో విధితీవ్ర విషాదం నింపింది. గుంటూరుజిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని వట్టిచెరుకూరులో సోమవారం మధ్యాహ్నాం ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ట్రాక్టర్ డ్రైవర్ అతివేగంగా, అశ్రద్ధగా నడపటంతో 7గురు మహిళల పాలిట మృత్యుశకటంగా మారింది. ఈ విషాద సంఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. మృతుని బంధువులు, స్థానిక పోలీసులు తెలిపిన వివరాలమేరకు ప్రత్తిపాడు మండలంలోని కొండెపాడు దళిత వాడకు చెందిన కొందరు పొన్నూరు మండలంలోని జూపూడి గ్రామం జంగా బాబూరావు ఇంట్లో శుభకార్యక్రమానికి హాజరయ్యే నిమిత్తం అదే గ్రామానికి ≫2

## వ్యర్థాల నిర్వహణలో నిర్మాణాత్మక చర్యలు

### పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.లక్ష్మీ



**విజయవాడ,జూన్5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో చెత్త నియంత్రణ,వ్యర్ధాల నిర్వహణలో నిర్మాణాత్మకంగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.లక్ష్మి తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ ఆయా మున్సిపాలిటీలకు,నగర పాలక సంస్థలకు బిల్లులు చెల్లించడం లేదనే విమర్శలపై స్పందించి వివరణ ఇచ్చారు.ఆరోగ్యవంతమైన సమాజాన్ని దృష్టిలో ఉంచుకునే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. చెత్త పన్ను వసూలుకు ప్రజల నుంచి సానుకూల స్పందన ఉందన్నారు. చెత్తపన్నును ప్రజలు స్వచ్ఛంధంగా కడుతున్నారన్నారు,స్వచ్ఛసంకల్ప,స్వేచ్ఛాంధ్రప్రదేశ్‌కు ఏపీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. రాష్ట్రంలో చెత్తపన్నులు వసూళ్లపై స్పష్టతతో ప్రభుత్వం ఉందన్నారు.ఈ అంశంపై చెత్తపన్నును మున్సిపాలిటీలు,కార్పొరేషన్లు ప్రతిపాదించాయి. చెత్తపన్నుకు ప్రభుత్వం అభ్యంతరం చెప్పలేదన్నారు.వ్యర్థాల నిర్వాహణ సరిగా లేదన్న కారణంతో వివిధ రాష్ట్రాలకు ఎన్‌జీటీ రూ.2వేలకోట్ల జరిమానా వేసిందన్నారు. ఏపీ ఒక్కటేఎన్‌జీటీ జరిమానా ≫2

## ముందస్తు ఎన్నికలు రావు: మంత్రి పెద్దిరెడ్డి

**విజయవాడ,జూన్5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు ఎట్టి పరిస్దితుల్లో జరగవని ఏపీ ఇంధన,పర్యావరణశాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వ్యాఖ్యానించారు.సీఎం జగన్ ప్రభుత్వం పూర్తికాలం పని చేస్తుందన్నారు.తమ పార్టీకి ప్రజల అభిమానం ఉందన్నారు.ప్రజలు సీఎం జగన్ నాయకత్వాన్నే మళ్ళీ కోరుకుంటున్నారన్నారు.రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం పూర్తి స్దాయిలో చర్యలను



చేపట్టిందన్నారు.ప్లాసిక్ వినియోగాన్ని నియంత్రిస్తున్నామన్నారు.ప్లేక్సీలను నిషేది స్తున్నామన్నారు.విజయవాడలో పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా జరిగిన సదస్సును మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ≫2



గాయపడి చికిత్సపొందుతున్న క్షతగాత్రులను పరామర్శించిన మంత్రి అంబటి రాంబాబు

## మృతుల కుటుంబాలకు రూ.5లక్షలు

### తీవ్రంగా గాయపడిన వారికి రూ.లక్ష ఎక్స్‌గ్రేషియా

### మంత్రి అంబటి రాంబాబు వెల్లడి: క్షతగాత్రులకు మెరుగైన చికిత్సలు

**గుంటూరు, జూన్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** వట్టిచెరుకూరులో ట్రాక్టర్‌బోల్తాపడిన సంఘటనలో మృతిచెందిన వారికి రూ.5లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.లక్ష, స్వల్పంగా గాయపడిన వారికి రూ.25వేలు ఎక్స్‌గ్రేషియోను సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారని మంత్రి అంబటి రాంబాబు,ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత తెలిపారు.సోమవారం గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో ప్రత్తిపాడు మండలం వట్టిచెరుకూరులో ట్రాక్టర్ బోల్తాపడిన ఘటనలో మృతిచెందిన వారి ≫2



సంఘటనా స్థలంలో వివరాలు వెల్లడిస్తున్న సౌత్ డీఎస్పీ షేక్ సుభానీ

# ట్రాక్టర్ ట్రక్కు బోల్తా

≫ చెందిన ట్రాక్టర్‌పై 26 మంది మహిళలు బయలుదేరారు.. వీరు ప్రయాణిస్తున్న ట్రాక్టర్ వట్టిచెరుకూరు మండల పరిధిలోని గారపాడు గ్రామ మేజరు వట్టిచెరుకూరుగ్రంలోని భారత్ పెట్రోల్ బంక్ వద్దకు రాగానే డ్రైవర్ తుర్లపాటి ప్రశాంత్ అతివేగంగా నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా ట్రాక్టర్‌ను నడపటం వల్ల బోల్తాకొట్టిందని అన్నారు. ఈ ప్రమాదంలో ముగ్గురు మహిళలు అక్కడికక్కడే మృతిచెందారు. మిగిలిన క్షతగాత్రులను ప్రైవేటు వాహనంలో గుంటూరు జీజీహెచ్‌కు వైద్యశాలకు తరలిస్తు_ండగా, మార్గమధ్యంలో మరో నలుగురు మహిళలు మృతిచెందారు. మృతుల వివరాలు ఇలా ఉన్నాయి. మిక్కిలి నాగమ్మ (53),గనికపూడి మేరిమ్మ (45),కట్టా నిర్మలమ్మ (55), గనికపూడి సుహాసిని (35), ఎ.ల్యూసీ (44),గనికపూడి రత్నకుమారి (55), గనికపూడి సలోమి (47) మృతిచెందారు. సమాచారం అందుకున్న గుంటూరు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి దారితీసిన కారణాలను ఆరా తీశారు. ఈ ప్రమాదంపై విచారణ చేయాలని సౌత్ డీఎస్పీ షేక్ సుభానిని ఆదేశించారు.

**డ్రైవర్ నిర్లక్ష్యంవల్లే ప్రమాదం: నిందితుడిపై చట్టపరమైన చర్యలు: సౌత్ డీఎస్పీ షేక్ సుభాని:** ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంగా కారణంగా ఈ ఘోరప్రమాదం జరిగిందని విచారణలో తేలిందని సౌత్ డీఎస్పీ షేక్ సుభాని అన్నారు. సంఘటనాస్థలంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళలతో బయలుదేరిన ట్రాక్టర్ వట్టిచెరుకూరు దాటిన తర్వాత ట్రాక్టర్‌డ్రైవర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా నడపటం వలనే ఈ ప్రమాదం జరిగిందన్నారు. ఈ సంఘటనలో రోడ్డుకి కుడివైపున ట్రాక్టర్ తిరగబడిందని అన్నారు. వెంటనే ట్రక్కు కింద ఉన్న ఆరుగురు మహిళలు అక్కడికక్కడే మృతిచెందారని అన్నారు. చికిత్సకోసం తరలించిన గనికపూడి సలోమి కూడ మృతిచెందిందని అన్నారు. క్షతగాత్రులైన 8 మందిని స్థానిక తహశీల్దార్, వట్టిచెరుకూరు ఎస్ఐ,స్థానిక ప్రజలు, సిబ్బంది కలిసి వీరికి అత్యవసర చికిత్సనిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కు తరలించటం జరిగిందన్నారు. ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రమాదం జరిగిందని నిందితునిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# నిర్మాణాత్మక చర్యలు

≫ నుంచి తప్పించుకొంటోంది.పురపాలక కార్పొరేషన్ ఇతర సంస్కరణలతో కేంద్రం ఏపీకి రూ.645 కోట్లు అదనంగా ఇచ్చింది. ప్రజలు స్వచ్ఛందంగా చెత్త పన్ను కడుతుంటే కొన్ని మీడియా సంస్థలు తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు.కొన్ని మీడియాల్లో వచ్చిన కథనాలను ఆమె ఖండించారు. మున్సిపల్‌శాఖలో పెండింగ్‌లోఉన్న రూ.511కోట్ల బిల్లులను పూర్తిగా చెల్లించినట్లు తెలిపారు. సీఎఫ్ ఎంఎస్ ప్రకారం చెల్లించడంవల్ల కాస్తజాప్యం అవుతుందన్నారు.ఈ విషయాన్ని అంగీ కరిస్తున్నా మన్నారు. ఈవిధానం గత ప్రభుత్వ హయాంలో అమలులో వచ్చిందన్నారు. మీడియా ప్రచారం చేసిన అన్ని పురపాలక,నగర పాలక సంస్థలకు బిల్లులు చెల్లించామన్నారు. స్వచ్ఛంద్ర కార్పొరేషన్ ద్వారా రూ.2వేల కోట్లు పనులు జరుగుతున్నాయన్నారు.పన్నుల విధానంలో సంస్కరణలతో మున్సిపాలిటీలకు ఆదాయం పెరిగిందన్నారు అవినీతిక తావులేకుండా పూర్తి పారదర్శకంగా ప్రభుత్వ పనులు చేపడు తుందన్నారు.

# పారిశ్రామికంగా ముందంజ

≫ రానున్న నెలల్లో మరిన్ని కంపెనీలు పనులు మొదలు పెట్టనున్నాయి.జనవరి 2024లోపు 38 కంపెనీలకు పనులు ప్రారంభమవుతాయి. మార్చి2024 లోపు మరో 30 కంపెనీలు పనులు పూర్తయి ఉత్పత్తిని ప్రారంభిస్తాయి.ఈ వివరాలను ఆసాంతరించి సీఎం జగన్ మాట్లాడుతూ గ్లోబల్ ఇన్వెస్టర్స్ ద్వారా ఒప్పందాలు కుదుర్చుకున్న కంపెనీలన్నీ కూడా ఫిబ్రవరి 2024 నాటికి పనులు ప్రారంభించేలా చూడాలని సీఎం జగన్ ఆదేశించారు.విశాఖ జీఐఎస్ ద్వారా 25విద్యుత్తు_ ప్రాజెక్టులకు ఒప్పందాలు కుదుర్చుకున్నారు.ఇందులో 8 ప్రాజెక్టులు ఎస్ఐపీబీ ఆమోదం కోసం పంపించారు. మరో నాలుగు ప్రాజెక్టుల్లో పనులు ప్రారంభం కానున్నాయి.మరో 8 ప్రాజెక్టులు డీపీఆర్‌లు సిద్ధం అయ్యాయి.జీఐఎస్‌కి ముందే ప్రభుత్వం 20 విద్యుత్తు ప్రాజెక్ట్‌ల కోసం ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకోగా అందులో 6 ప్రాజెక్టుల పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి.11 డీపీఆర్ పూర్తి చేసుకున్నాయి. మొత్తం వీటి ద్వారా విద్యుత్తురంగంలో 8.85లక్షల కోట్లు పెట్టుబడులు వస్తుండగా, 1,29,650 మందికి ఉద్యోగాలు వస్తాయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.ఈ సమీక్షా సమావేశంలో ఐటీ,ఐటీ ఆధారిత సర్వీసులు- ఎలక్ట్రానిక్స్ రంగంలో 88 ఒప్పందాలు చేసుకోగా, వీటి విలువ రూ.44,963 కోట్లని అధికారులు తెలిపారు.ఇందులో 85శాతం కంపెనీల నిర్మాణ పనులు ప్రారంభించడమో,ఉత్పత్తికి సిద్ధం కావడమో జరిగిందని అధికారులు సమావేశంలో సీఎం జగన్‌కు వివరించారు.దాదాపుగా రూ.38.53 కోట్లు పెట్టుబడులు వాస్తవ రూపం దాల్చాయని అధికారులు సీఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఫుడ్ ప్రాసెసింగ్, పశుసంవర్ధక శాఖ,పర్యాటక రంగాల్లో ఒప్పందాలపైన ఈ సమావేశంలో సీఎం జగన్ అధికారులతో సమీక్షించారు.టమోటా,ఉల్లి వంటి డిమాండ్‌లో తీవ్ర వ్యత్యాసం తరచూ వచ్చే పంటల విషయంలో ఈ ప్రాసెసింగ్ యూనిట్లని నెలకొల్పే పనులను వేగవంతం చేయాలన్నారు.దీని వలన రైతులకు తోడ్పాటునిచ్చినట్లవుతుందన్నారు పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, చీఫ్ సెక్రటరీ డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి ,పరిశ్రమల శాఖ స్పెషల్ సీఎస్ కరికాలవలవన్,ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ భార్గవ, వ్యవసాయశాఖ స్పెషల్ సీఎస్ గోపాలకృష్ణ ద్వివేది,మార్కెటింగ్ ,సహకార శాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి, ఏపీఐఐసీ వీసీ అండ్ ఎండీ ప్రవీణ్‌కుమార్,టూరిజం సీఈవో కన్నబాబు,ఐటీ శాఖ కార్యదర్శి కోన శశిధర్ ఎస్‌ఈఆర్‌ఈడీసీఎస్ అండ్ ఎండీ ఎస్.రమణారెడ్డి,పశు సం వర్ధకశాఖ డైరెక్టర్ అమరేంద్రకుమార్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# మృతుల కుటుంబాలకు రూ.5లక్షలు

≫ బంధువులను, గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రులనుమంత్రి అంబటి రాంబాబు, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే ముస్తఫా, జేసీ రాజకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ పరామర్శించారు. అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించారు. శుగాలం వద్ద మరణించినవారి బంధువులనుఓదార్చి, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యంచెప్పారు.. మంత్రి అంబటి మాట్లాడుతూ, ప్రత్తిపాడు మండలం కొండెపాడు గ్రామం నుంచి పొన్నూరు మండలం జూపూడిలోజరిగే శుభకార్యానికి మహిళలతో వెళుతున్న ట్రాక్టర్ వట్టిచెరుకూరు వద్ద బోల్తాపడి ఏడుగురు మహిళలు మృతిచెందటం,పలువురు గాయపడటం చాలా దురదృష్టకర సంఘటన అని విచారం వ్యక్తం చేశారు.. సంఘటన జరిగిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే సుచరిత , జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు స్పందించి వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టి క్షతగాత్రులను చికిత్సనిమిత్తం వెంటనే ఆసుపత్రులకు తరలించటం జరిగిందన్నారు.. సంఘటనను సీఎం దృష్టికి తీసుకెళ్లగా బాధితులను ఆదుకోవాలని సహాయం అందించాలని అధికారులను ప్రజాప్రతినిధులను ఆదేశించారన్నారు.. బాధితులను ఆదుకునేందుకు మృతిచెందిన వారికి రూ.5లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించి రూ.లక్ష, స్వల్పంగా గాయపడిన వారికి మెరుగైన చికిత్స రూ.25వేల ఎక్స్‌గ్రేషియాను సీఎం ప్రకటించారన్నారు. ప్రమాదం జరిగిన స్థలంలోనే ఆరుగురు మహిళలు మృతిచెందగా, ఒకరు వైద్యచికిత్స కోసం తరలిస్తుండగా, మృతిచెందారని అన్నారు. 18మంది వరకు తీవ్రంగా, స్వల్పంగా గాయపడ్డారన్నారు. వీరందరూ ఒకే గ్రామానికి చెందిన మహిళలు కావటం చాలా బాధాకరం అన్నారు. గాయపడినవారి ఆరోగ్యపరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారని అన్నారు. స్వల్పంగా గాయపడినవారికి ప్రాథమిక చికిత్స చేసి ఒకటి రెండు రోజుల్లో డిశ్చార్జి చేయటం జరుగుతుందన్నారు. బాధితులందరూ పూర్తిస్థాయిలో కోలుకునే వారకు మెరుగైన వైద్యసేవలు అందించేలా నిరంతరం పర్యవేక్షించటంజరుగుతుందన్నారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే సుచరిత, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వర ప్రసాద్,మోదుగుల వేణుగోపాలరెడ్డి, డిప్యూటీ మేయర్లు బాల వజ్రబాబు, సజీలా, ఆర్డీఓ ప్రభా కర్‌రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రావణ్‌బాబు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి ఉన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్సీ శ్రేణులు

# పేద ప్రజల మరుగుదొడ్లలో రూ.23 కోట్ల అవినీతి

≫ బయలు దేరి వెళ్ళాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ లోపు పోలీసులు అశోక్‌బాబును అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు. అరెస్టును వైకాపా శ్రేణులు తీవ్ర స్థాయిలో అటకాయించారు. అయినను పోలీసులు అరెస్టు చేసి టంగుటూరులోని చెల్లెమ్మతోటలోని ఆయన నివాసానికి పోలీసు వాహనంలో ఇంటికి తరలించారు. తొలుత ఉదయానికి ఆయన పిలుపు మేరకు టంగుటూరులోని పార్టీ కార్యాలయానికి పెద్దఎత్తున వైకాపా శ్రేణులు, కార్యకర్తలు తరలివచ్చారు. పోలీసు బలగాలు కూడా భారీగా తరలివచ్చాయి. పార్టీ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు నిరసనగా చెంబులతో పార్టీ శ్రేణులు బయలు దేరి బస్టాండ్ సెంటర్లోని జాతీయ నాయకులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జగజ్జీవన ్‌రామ్, పూలే విగ్రహాలకు వారు పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఒంగోలు డీఎస్పీ నారాయణస్వామి రెడ్డి పర్యవేక్షణలో సీఐలు, ఎస్సైలు, పోలీసులు, స్పెషల్ పోలీసులు భారీగాబందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశోక్‌బాబుతో పాటు కొండపినియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే స్వామి ఆధ్వర్యంలో వైకాపా కార్యాలయం ముట్టడికి యత్నం:** వరికూటి అశోక్‌బాబు తన ఇంటి ముట్టడికి ప్రయత్నించడానికి వస్తున ్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే స్వామి తన అనుచరులతో వైకాపా కార్యాలయం ముట్టడికి యత్నించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఎమ్మెల్యే స్వామిని కూడా పోలీసులు అరెస్టు చేసి నాయుడుపాలెంలోని ఆయన నివాసానికి తరలించారు.

# రైల్వే విధుల్లోకి కొందరు రెజ్లర్లు ఆందోళన ఆగదన్న సాక్షిమాలిక్

**న్యూఢిల్లీ, జూన్ 5:** కొన్ని వారాలుగా ఢిల్లీ రెజ్లర్లుచేస్తున్న ఆందోళనలో కలక పరిణామాలు చోటు చేసుకొన్నాయి. ఒలింపిక్ పతక విజేత సాక్షి మాలిక్, బజరంగ్ పునియా, వినేశ్ ఫొగాట్ రైల్వేలో తిరిగి విధుల్లో చేరారు. రెజ్లర్ల బృందం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో భేటీ అయిన రెండు రోజుల్లోనే ఈ విషయం బయటకు రావడం విశేషం. సాక్షి భర్త సత్యవర్త్ కడియన్ ఇటీవల మాట్లాడుతూ తమకు హోంశాఖమంత్రి నుంచి ఆశించిన ప్రతిస్పందన రాలేదని నిరాశ వ్యక్తం చేశారు. మరోవైపు ఈ టాప్ రెజ్లర్లు మే 31నే విధుల్లో చేరినట్లు రైల్వే శాఖ వర్గాలు పేర్కొన్నాయి. అయితే తమ ఆందోళనలను కొనసాగిస్తామని సాక్షి పేర్కొన్నట్లు తెలిసింది. ఏప్రిల్ 23వ తేదీ నుంచి దేశంలోని టాప్ రెజ్లర్లయిన బజరంగ్ పునియా, సాక్షిమాలిక్, వినేష్ ఫొగాట్ నేతృత్వంలో రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టిన విషయం విదితమే. తమతో ఆయన దారుణంగా ప్రవర్తించేవారని, శరీరాన్ని తాకడం, అనుమతి లేకుండా దుస్తుల్లో చేతులు పెట్టడం, కౌగిలించుకోవడం, తదితర అసభ్య కార్యకలాపాలకు పాల్పడేవారని మహిళా రెజ్లర్లు ఇప్పటికే ఆయనపై పోలీసులకు ఫిర్యాదులు చేశారు. ఆరుగురు మహిళా రెజ్లర్లతో మొదటి ఎఫ్ఐఆర్, మరో మైనర్ రెజ్లర్ తండ్రి ఫిర్యాదుతో రెండో ఎఫ్ఐఆర్ ఏప్రిల్ 28న దాఖలైంది. ఇందులో పోక్సో చట్టం సెక్షన్ కూడా ఉంది. ఈ కేసు నిరూపితమైతే బ్రిజ్ భూషణ్‌కు ఏడేళ్ల వరకు జైలు శిక్ష అవకాశం ఉంది. మరోవైపు రెజ్లర్లు ఆందోళన విరమించారని జరుగుతున్న ప్రచారంపై రెజ్లర్ సాక్షిమాలిక్ ట్విట్టర్‌లో స్పందించారు. న్యాయం కోసం చేస్తున్న పోరాటంలో మేము వెనక్కి తగ్గలేదు. సత్యాగ్రహంతో పాటే రైల్వేలో నా బాధ్యతలను కూడా నిర్వర్తిస్తున్నాను. న్యాయం జరిగే వరకు పోరాటం కొనసా గుతుంది. దయచేసి ఎలాంటి తప్పుడు వార్తలు ప్రచారం చేయవద్దు అని కోరారు.

## SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:05/06/23

DAY - SINGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 183594
2nd Prize Rs.7000/- 75030
3rd Prize Rs.3500/-
11453 12954 19947 26514 29973
31641 45806 47502 47831 49728
4th Prize Rs.200/-
0524 1711 3597 3618 3762 4621 7217
7671 7751 8459
5th Prize Rs.100/-
1387 1845 1868 4897 7561 8213 8233
8259 8900 8945
6th Prize Rs.50/-
0312 1570 3491 4547 6321 8051 9508
0457 2043 3516 4804 6350 8345 9727
0538 2295 3816 4823 6806 8415 9742
0672 2428 3855 4839 6847 8437 9748
0952 2440 3889 4905 7121 8671 9756
1011 2535 4069 4906 7165 8859 9776
1024 2536 4080 5196 7447 8874 9778
1144 2547 4097 5375 7517 8877 9897
1183 2624 4198 5664 7723 9001 9943
1247 2662 4211 5683 7754 9076 9958
1267 2699 4262 5849 7780 9140
1339 2718 4279 5917 7818 9144
1350 3075 4322 6008 7847 9228
1423 3149 4356 6245 7906 9291
1472 3205 4429 6246 7966 9403

DAY - KUIL SERIES Dr No:190
1st Prize Rs.100000/- 349589
2nd Prize Rs.7000/- 55294
3rd Prize Rs.3500/-
02993 14587 18561 25913 30511
44535 48950 59841 69082 83683
4th Prize Rs.200/-
1279 1428 1552 2544 2787 3855 4278
7101 7635 7789
5th Prize Rs.100/-
0349 0456 1406 1916 2566 5467 5471
7707 7879 9055
6th Prize Rs.50/-
0035 1278 2746 4963 6042 7329 9200
0222 1373 2758 5005 6162 7563 9211
0318 1462 3069 5075 6216 7636 9234
0354 1978 3182 5347 6229 8155 9400
0517 2040 3208 5404 6277 8278 9455
0528 2073 3353 5571 6453 8284 9794
0564 2162 3363 5634 6488 8298 9819
0574 2173 3504 5660 6675 8532 9839
0779 2335 3574 5704 6804 8575 9866
0824 2346 3805 5741 6824 8758 9887
0916 2459 4042 5744 6907 8824
0944 2593 4153 5805 6931 8945
1137 2619 4199 5839 6969 8980
1157 2693 4697 5865 7128 8999
1272 2719 4912 5990 7277 9134

## ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:05/06/23

DAY - ROSA SERIES Dr No:190
1st Prize Rs.100000/- 396936
2nd Prize Rs.7000/- 16170
3rd Prize Rs.3500/-
01967 02448 08515 08606 11406
50746 51045 55215 62782 96569
4th Prize Rs.200/-
0784 1603 3455 3806 5299 6063 6984
7808 8400 8814
5th Prize Rs.100/-
0061 3417 3916 5411 5822 6678 7096
7275 7749 8963
6th Prize Rs.50/-
0111 1463 2841 3988 6633 7791 8973
0112 1482 2886 4038 6652 7879 9145
0298 1614 2918 4105 6680 7952 9337
0342 1676 3043 4261 6741 8014 9388
0447 1845 3393 4342 7014 8188 9427
0727 1871 3473 4371 7018 8258 9542
0820 1952 3579 4735 7212 8288 9638
0834 2079 3669 5095 7233 8359 9827
0870 2330 3673 5348 7272 8362 9885
0924 2364 3739 5560 7308 8518 9904
1144 2400 3808 5628 7457 8542
1175 2402 3810 5912 7500 8553
1248 2415 3843 5942 7593 8665
1442 2551 3871 6556 7645 8860
1444 2719 3927 6565 7701 8861

DAY - DEAR SERIES Dr No:190
1st Prize Rs.100000/- 725748
2nd Prize Rs.7000/- 06152
3rd Prize Rs.3500/-
21887 38540 42924 44978 46570
60092 65749 71539 84917 96081
4th Prize Rs.200/-
1263 2080 3811 4804 5137 5862 8010
8819 8977 9575
5th Prize Rs.100/-
1170 1444 1719 2729 3570 8360 8923
9000 9282 9460
6th Prize Rs.50/-
0024 1435 3700 4793 6659 7417 8791
0042 1690 3717 4817 6718 7558 8962
0077 2358 3843 4840 6761 7609 8985
0295 2391 3870 4855 6781 7828 9317
0438 2402 3881 5073 6827 7842 9450
0458 2605 3911 5141 7017 7866 9639
0648 2906 4037 5275 7021 7992 9764
0735 3123 4127 5307 7069 8032 9851
0740 3132 4209 6039 7204 8169 9859
0958 3259 4248 6137 7228 8423 9894
1008 3370 4249 6161 7229 8430
1063 3482 4478 6208 7277 8464
1144 3514 4552 6293 7310 8627
1193 3538 4596 6332 7365 8771
1211 3540 4765 6476 7409 8772

## THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:05/06/23

DAY - THANGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 467823
2nd Prize Rs.7000/- 52183
3rd Prize Rs.3500/-
04600 18765 18994 36627 52386
60030 61230 76964 77315 98328
4th Prize Rs.200/-
1418 1731 1764 2243 2840 6019 6154
6457 7258 8138
5th Prize Rs.100/-
0026 0597 0652 2292 4524 6952 7014
7525 9043 9720
6th Prize Rs.50/-
0185 1604 3866 5220 6246 7386 8767
0253 1691 3974 5265 6250 7590 8778
0303 1957 4003 5361 6318 7682 8923
0394 2349 4029 5457 6339 7754 9080
0518 2355 4311 5472 6384 7774 9081
0558 2388 4421 5532 6495 7834 9204
0582 2458 4518 5616 6649 8066 9628
0711 2644 4659 5622 6828 8122 9692
1048 2761 4776 5653 6837 8226 9707
1054 3050 4994 5698 6861 8380 9848
1088 3170 5045 5724 6900 8484
1133 3298 5069 5921 6951 8489
1399 3793 5167 5929 7186 8502
1412 3805 5170 6175 7241 8687
1527 3830 5197 6244 7306 8733

DAY - VAIRAM SERIES Dr No:49
1st Prize Rs.50000/- 531557
2nd Prize Rs.7000/- 45361
3rd Prize Rs.3500/-
36124 50713 57428 70855 71002
84448 86577 92000 92942 98389
4th Prize Rs.200/-
0346 0621 1048 2322 4572 4926 5394
8069 8442 9788
5th Prize Rs.100/-
3505 4105 4152 4553 5060 5735 6747
8517 9683 9994
6th Prize Rs.50/-
0082 1290 2783 4138 5774 7061 8903
0164 1564 2822 4506 5851 7062 9146
0383 1597 2824 4565 5896 7129 9231
0437 1728 2927 4634 6065 7256 9367
0542 1734 3016 4636 6212 7262 9408
0544 1761 3020 4661 6329 7407 9613
0556 1764 3032 4815 6398 7447 9728
0647 1961 3369 4894 6460 7459 9795
0709 2011 3480 4898 6554 7727 9856
0800 2073 3766 4949 6641 7795 9962
0813 2105 3837 5270 6667 7863
0843 2311 3853 5311 6718 8594
0854 2433 3921 5484 6840 8668
1150 2494 4029 5607 6923 8770
1264 2554 4058 5640 7007 8791

## NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:05/06/23

DAY - NALLANERAM SERIES Dr No:190
1st Prize Rs.50000/- 211514
2nd Prize Rs.7000/- 95345
3rd Prize Rs.3500/-
01054 08471 16901 18269 24093
29599 33828 36961 40501 66727
4th Prize Rs.200/-
0361 2274 4668 5044 5177 6169 7351
8597 8713 8928
5th Prize Rs.100/-
0933 1790 4380 5250 6494 7711 7799
8769 9405 9523
6th Prize Rs.50/-
0054 1721 3237 4779 6300 7485 9129
0073 1745 3238 4928 6549 7589 9152
0277 2162 3267 4941 6554 7664 9201
0438 2414 3316 5043 6742 7832 9205
0551 2712 3321 5261 6748 7901 9221
0638 2758 3550 5379 6780 7955 9591
0686 2764 3587 5622 6789 8140 9607
0763 2797 3703 5745 6937 8451 9901
1120 2812 3724 5768 6976 8631 9904
1126 2899 3770 5816 6977 8633 9915
1294 2974 4065 5820 7243 8701
1339 3097 4341 5936 7302 8755
1420 3107 4504 5948 7388 8876
1434 3111 4709 5976 7420 8913
1515 3191 4753 6251 7458 8966

DAY - MANI SERIES Dr No:49
1st Prize Rs.50000/- 439627
2nd Prize Rs.7000/- 46207
3rd Prize Rs.3500/-
01822 24772 36730 38695 50522
51365 51477 80871 91119 95359
4th Prize Rs.200/-
0811 3437 4148 4995 6808 6920 7949
8068 8605 8625
5th Prize Rs.100/-
5135 6969 7108 7549 7655 7746 7937
8198 8460 9008
6th Prize Rs.50/-
0072 1232 3008 4583 5448 6862 8621
0217 1264 3046 4639 5721 6925 8677
0272 1605 3426 4667 5782 6939 9014
0320 1652 3647 4675 5895 7242 9208
0414 1798 3683 4680 5963 7391 9485
0506 2125 3712 4836 6060 7448 9571
0585 2135 3832 4849 6234 7556 9606
0613 2419 4043 4882 6247 7706 9933
0654 2431 4092 5041 6300 7834 9957
0734 2516 4113 5043 6314 8216 9990
0763 2711 4341 5052 6427 8317
0868 2736 4407 5191 6466 8371
0919 2792 4438 5200 6519 8388
0975 2808 4484 5266 6549 8541
1165 2880 4499 5319 6621 8550

## KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:05/06/23

DAY - KUMARAN SERIES Dr No:190
1st Prize Rs.50000/- 582733
2nd Prize Rs.7000/- 69240
3rd Prize Rs.3500/-
01723 15672 36826 43304 59163
79843 88854 90376 98626 98630
4th Prize Rs.200/-
0543 0949 3716 4170 4710 6514 6592
6697 7798 9151
5th Prize Rs.100/-
1005 2931 3677 4168 4265 4456 4937
7443 8947 9066
6th Prize Rs.50/-
0120 1906 4120 4790 6340 7954 9455
0190 2333 4193 4849 6481 8008 9472
0194 2669 4216 4859 6502 8083 9657
0492 2758 4222 4913 6691 8093 9672
0722 2774 4242 4977 6771 8586 9684
0891 2894 4340 5512 6898 8616 9699
0956 2903 4486 5587 6930 8637 9729
1000 2934 4511 5680 6972 8679 9763
1125 3334 4679 5801 7045 8720 9786
1172 3368 4680 5853 7102 8885 9994
1354 3634 4681 5880 7505 8938
1407 3719 4698 5947 7535 8968
1676 3854 4709 6036 7761 9027
1743 3916 4718 6087 7810 9244
1905 4094 4761 6191 7945 9442

DAY - VISHNU SERIES Dr No:190
1st Prize Rs.50000/- 552217
2nd Prize Rs.7000/- 42499
3rd Prize Rs.3500/-
04901 24257 34187 48937 66499
69048 77337 85424 91065 97021
4th Prize Rs.200/-
0159 0351 3052 4588 5491 6158 7153
7185 7810 8227
5th Prize Rs.100/-
1277 1671 2003 2604 2890 4889 5360
8627 9486 9918
6th Prize Rs.50/-
0064 1292 4007 4967 6527 7302 8241
0350 1379 4028 5191 6549 7377 8266
0399 1440 4077 5210 6656 7482 8517
0414 1728 4086 5388 6700 7541 8629
0416 1731 4229 5418 6735 7647 9082
0535 1735 4323 5440 6754 7698 9330
0594 1739 4429 5540 6757 7773 9399
0651 2054 4514 5579 6784 7785 9429
0722 2168 4567 5793 6866 7811 9501
0739 2365 4577 5804 6909 7917 9842
0749 2442 4780 5927 6983 7995
0915 3025 4863 6220 6994 8095
1228 3439 4883 6303 7043 8169
1231 3570 4927 6429 7085 8208
1244 3911 4928 6481 7284 8211

## SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:05/06/23

DAY - SWARNALAXMI SERIES Dr No:190
1st Prize Rs.50000/- 546820
2nd Prize Rs.7000/- 92727
3rd Prize Rs.3500/-
13568 24306 24877 35414 46151
57535 68251 79321 79607 92317
4th Prize Rs.200/-
0111 0338 0700 4239 4463 5258 8454
9235 9417 9840
5th Prize Rs.100/-
1095 1508 2825 5013 5161 5257 6765
7794 8449 8569
6th Prize Rs.50/-
0090 0900 1941 3530 5375 7390 9029
0152 1030 1992 3588 5510 7490 9057
0153 1113 2034 3695 5615 7577 9301
0217 1192 2167 3791 5809 7609 9308
0238 1218 2285 3933 5833 7724 9369
0375 1320 2473 3986 6210 7838 9515
0401 1340 2521 4128 6252 7889 9738
0462 1398 2572 4386 6381 7958 9854
0565 1429 2617 4713 6463 7976 9921
0653 1557 2674 4763 6495 8190 9943
0703 1677 2728 5028 6667 8498
0748 1722 2733 5045 6954 8660
0774 1779 2940 5079 7086 8663
0788 1787 3313 5182 7141 8684
0895 1925 3363 5315 7216 9021

DAY - LION SERIES Dr No:49
1st Prize Rs.50000/- 434207
2nd Prize Rs.7000/- 67109
3rd Prize Rs.3500/-
12257 12463 23487 34641 45867
56282 67756 78976 89531 91521
4th Prize Rs.200/-
0052 2310 2615 5511 6532 6989 7381
7989 8952 9497
5th Prize Rs.100/-
1737 2580 4129 4474 5144 5189 5489
5604 5936 7717
6th Prize Rs.50/-
0054 1462 2970 4824 6453 7713 8971
0129 1564 2989 4956 6533 7728 8988
0231 1595 3153 4985 6690 7743 9153
0445 1838 3271 5172 6782 7767 9211
0460 1875 3413 5209 6789 7781 9391
0583 2079 3500 5272 6815 7838 9486
0770 2254 3617 5295 6822 8002 9561
0822 2265 3725 5314 6880 8099 9609
0970 2308 3898 5359 7127 8194 9683
1078 2329 3986 5389 7291 8225 9724
1246 2373 4143 5520 7411 8365
1288 2383 4225 5655 7416 8515
1322 2391 4229 5793 7508 8648
1335 2930 4235 5943 7525 8871
1455 2931 4821 6367 7644 8886

# చట్టం అందరికీ సమానమే : రెజ్లర్లతో భేటీలో అమిత్ షా

**న్యూఢిల్లీ, జూన్5:** లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బిజెపి ఎంపి, భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌కు వ్యతిరేకంగా ఆందోళనకు దిగిన భారత అగ్రశ్రేణి రెజ్లర్లు కేంద్ర మంత్రి అమిత్‌షాతో భేటీ అయ్యారు. బ్రిజ్ భూషణ్‌పై త్వరితగతిన చార్జ్‌షీట్ దాఖలయ్యేలా చూడాలని రెజ్లర్లు కేంద్ర మంత్రిని కోరారు. ఈ మేరకు పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అమిత్‌షాతో జరిగిన సమా వేశంలో రెజ్లర్లు బజ్‌రంగ్ పునియా, సాక్షి మాలిక్, సంగీత ఫొగాట్, సత్యవర్త్ కడియన్‌లు పాల్గొన్నారు. దాదాపు రెండుగంటలపాటు ఈ సమావేశం జరిగినట్లు తెలుస్తున్నది. బ్రిజ్‌భూషణ్ మీద వచ్చిన ఆరోపణలపై పారదర్శక దర్యాప్తు జరిపించాలని వేగంగా చర్యలు తీసుకోవాలని రెజ్లర్లు ఈ సందర్భంగా కేంద్రమంత్రిని కోరారు. అయితే చట్టం అందరికీ సమానమే. చట్టాన్ని తన పని తాను చేయనివ్వండి అని అమిత్ షా రెజ్లర్లకు చెప్పినట్లు సమాచారం . తాము కేంద్ర మంత్రితో భేటీ అయినట్లు బజ్‌రంగ్ పునియా మీడియా వద్ద ధృవీకరించారు. అయితే ప్రస్తుతానికి అంతకంటే తానేమీ చెప్పలేనని పేర్కొన్నారు. బ్రిజ్‌భూషణ్‌కు వ్యతిరేకంగా నిరసన చేస్తున్న రెజ్లర్లు ఇటీవల కొత్త పార్లమెంట్ ప్రారంభం రోజున చేపట్టిన ర్యాలీ తీవ్ర ఉద్రిక్తంగా మారింది. జంతర్‌మంతర్ నుంచి నూతన పార్లమెంట్‌కు బయల్దేరిన వీరిని పోలీసులు అడ్డుకున్నారు. బలవంతంగా అరెస్టుచేసి జంతర్ మంతర్‌ను ఖాళీ చేయించారు.ఆ సమయంలో రెజ్లర్లతో పోలీసులు ప్రవర్తించినతీరు దిగ్భ్రాంతికి గురిచేసింది.

# ముందస్తు ఎన్నికలు రావు: మంత్రి పెద్దిరెడ్డి

≫ ప్రారంభించారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ నాయకత్వంలో రాష్ట్రంలో పర్యా వరణ పరిరక్షణకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు.సింగిల్ యూజుడ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేదించామన్నారు.ఈ ఏడాది ప్లాస్టిక్ వినియోగం వల్ల ఏర్పడుతున్న కాలుష్యం,దానికి పరిష్కారాలు అనే అంశంపై ప్రపంచం అంతా పర్యావరణ దినోత్సవంను జరుపుకుంటోందని వెల్లడించారు.విద్యుత్తు పొదుపు చర్యలు,నీటి పరిరక్షణ విధానాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి పెద్దిరెడ్డి తెలిపారు.దేశంలోనే మొట్టమొదటిసారి మన రాష్ట్ర ంలో ఘన వ్యర్థాల నిర్మూలన చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.పర్యావరణహితం కోసం కృషి చేస్తున్న వ్యక్తులు సంస్థలను ప్రతి ఏటా పర్యావరణ.పరిరక్షణ దినోత్సవం రోజు ఘనంగా సన్మానిస్తామన్నారు. పర్యావరణశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నీరబ్‌కుమార్ ప్రసాద్, కాలుష్య నియంత్రణ మండలి కార్యదర్శి ఎంఎల్‌ఏ మల్లాది విష్ణు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముందు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో తమ పార్టీ బలీయంగా ఉందన్నారు.తమ పార్టీ ఎవ్వరితో పొత్తులో ఉండదనా న్నరు.జగనన్న నేతృత్వంలో మళ్ళీ,మళ్ళీ మంచి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.చంద్రబాబు ఢిల్లీ వెళ్ళి అమిత్‌షాను కలవడంపై పెద్దిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు అధికార దాహంతో ఉన్నారన్నారు.ఆయన రాజకీయంగా వైకల్యంతో ఉన్నారన్నారు.ఆయనకు ప్రజలు ఎన్నటికి నాయకత్వం అందించారన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తాను ఎటువంటి వ్యాఖ్యానం చేయనని స్పష్టం చేసారు.గత నాలుగేళ్ళలో సీఎం జగన్ నేతృత్వంలో ప్రజలకు పూర్తి స్థాయిలో సంక్షేమం అందుతుందన్నారు. ప్రజలు తమ పార్టీ చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందనే నమ్ముతున్నారన్నారు.ఇచ్చిన వాగ్దానాలల్లో 98శాతం వరకు అమలు చేసామన్నారు.ప్రభుత్వానికి ముందస్తు ఎన్నికలకు వెళ్ళాల్సి న అవసరం లేదన్నారు.వచ్చే ఏడాది పార్లమెంటుకు,రాష్ట్ర అసెంబ్లీకి ఒకే సారి ఎన్నికలు జరుగుతాయన్నారు.

# 51 గంటల్లోనే రైళ్ల ట్రయల్ రన్

≫ స్తోన్న సమయంలో రెండుచేతులు జోడించి ప్రార్థనలు చేశారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు వైరల్ అయ్యాయి. ప్రమాదం జరిగిన 51 గంటల్లోనే రైల్వేశాఖ పట్టాలను రాకపోకలకు సిద్ధం చేసింది. సోమవారం ఉదయం ఆ పట్టాలపై వందేభారత్ ఎక్స్‌ప్రెస్ కూడా ప్రయాణించింది. అక్కడ రైళ్లు తమ వేగాన్ని నియంత్రించుకుని కొంతదూరం నెమ్మదిగా ప్రయాణిస్తున్నాయని అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉంటే దెబ్బతిన్న ట్రాక్‌లనుపునరుద్ధరించడంతో పలు ప్యాసింజర్‌రైళ్లతోపాటు కొన్నిఎక్స్ ప్రెస్ రైళ్లనుకూడా పునరుద్ధరించారు.వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌రైలు ఈ ప్రమాద ప్రాంతంలో వెళు తున్నసమయంలో వేగాన్ని అతితక్కువస్థాయికి పరిమితంచేసినడిపింది. ఇతర రైళ్లను కూడా ట్రాక్ పూర్తి స్థాయిలో అమలుకు వచ్చేంతవరకూ ఇదేవేగంతో నడపాలని రైల్వే ఉన్నతాధికారులు ఆదేశాలు అమలుచేస్తున్నారు.

# 342 మంది స్వస్థలాలకు..

≫ ఈ ప్రమాదంలో వివిధ రాష్ట్రాలకు చెందిన మొత్తం 276 మంది మృతి చెందినట్లు సమాచారం ఉంది.అయితే వారిలో ఇప్పటికి వరకు 89 మందిని మాత్రమే గుర్తించారన్నారు.ఇంకా 187 మంది మృతదేహాలు అక్కడి మార్చురీల్లో ఉన్నాయన్నారు.వాటిని గుర్తించాల్సి వుందన్నారు.ఏపీకి చెందిన ఇద్ద ్రు ఐఏఎస్ అధికారులు ఇంకా భువనేశ్వర్‌లోనే ఉంటూ అవసరమైన సహాయం అందిస్తారు, ప్రస్తుతం మన రాష్ట్రంలోని కం ట్రో రూమ్‌లకు కాల్స్ ఏమీ రావడం లేదన్నారు.ఖమ్మం జిల్లాకు చెందిన అంబటి రాములు అనే వ్యక్తి విజయవాడ నుంచి కోల్‌కత్తాకు వెళ్ళారని కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదు వచ్చిం దన్నారు. దానిపై విచారణ చేయిస్తున్నామన్నారు.బాధితులు ఎవరైనా కం ట్రోల్ రూమ్, వాట్సప్ ఫిర్యాదు చేయవచ్చున్నారు.ఘటన అనంతరం ఏపీ ప్రభుత్వం సహాయక చర్యల్లో సమర్థంగా వ్యవహ రించిందన్నారు.ఈ విషయంపై రాజకీయాలు,విమర్శలు చేయడం సరికాదన్నారు.మన ప్రభుత్వం చేసినంత సాయం ఏ ప్రభుత్వం చేయలేదన్నారు. ఈ మాట కేంద్రమంత్రులే చెప్పారు. పక్క రాష్ట్రాల వారికి కుడా సహకారం అందిస్తున్నామన్నారు.బాదితులు ఆస్పత్రుల నుంచి బయటకు వచ్చేంత వరకు ప్రభుత్వమేఖర్చు భరిస్తుంది.బాధితులకు సేవచేయడం ముఖ్యం, పబ్లిసిటి కాదన్నారు.విమర్శలతో ప్రభుత్వానికి పనిలేదన్నారు.సీఎంజగన్ ఆదేశాలకు అనుగుణంగా రైలు ప్రమాద ఘటనల్లో ప్రయాణి కులను సురక్షితంగావారి స్వస్థలాలకు తీసుకుని వచ్చేందుకు అన్ని ప్రయత్నాలు రాజీపడటం లేదన్నారు.

## వారం - వర్జ్యం

**6-6-2023 మంగళవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తి రోహిణి
తదియ తె.03-29; పూర్వాషాఢ రా.02-02
వర్జ్యం మ.12-26 ల 01-56
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** విద్యార్థులకు విజయం లభిస్తుంది. ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. వ్యాపారులకు యథాతథం.

**మిథునం:** అకారణంగా ఆందోళన చెందు తారు. బంధు, మిత్రులతో మనస్పర్థలు.

**కర్కాటకం:** మనోవేదన చెందుతారు. వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి ప్రతికూలతలు.

**సింహం:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కన్య:** కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**తుల:** గృహ సౌఖ్యం. మానసిక వత్తిడికి లోనవుతారు. ఉద్యోగులకు బాగుంటుంది.

**వృశ్చికం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం.

**ధనుస్సు:** ఆకస్మిక ధన లాభం. వ్యాపారులకు పోటీ అధికంగా ఉంటుంది.

**మకరం:** భాగస్వామ్య వ్యాపారులు సానుకూలంగా విడిపోతారు. రుణాలు చేస్తారు.

**కుంభం:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి ప్రతికూలతలుంటాయి.

**మీనం:** కుటుంబ సమస్యలు అసహనం కలిగిస్తాయి. చర్చలు వాయిదా వేస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్


తిరుపతి జిల్లా తడ వద్ద మాట్లాడుతున్న తిరుపతి ఎంపి మద్దెల గురుమూర్తి

# రూ.128 కోట్లతో పులికాట్ సరస్సు ముఖద్వారం పూడికతీత

## మత్స్యకారులకు తిరుపతి ఎంపి గురుమూర్తి హామీ

**తడ, జూన్ 5 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలలో మత్స్యకారులకు ఎంతో ఉపయోగపడుతున్న పులికాట్ సరస్సు పూడికతీత పనులు త్వరలోనే చేపడ తామని తిరుపతి పార్లమెంటు సభ్యుడు మద్దెల గురుమూర్తి పేర్కొన్నారు. జిల్లాల విభజన తర్వాత తీరప్రాంతం కూడా తిరుపతి జిల్లాలో కలిసిన తర్వాత ఒక ముఖ్య మైన కార్యక్రమంలో సోమవారం ఎంపీ గురుమూర్తి పాల్గొన్నారు. ప్రపంచ పర్యా వరణ దినోత్సవం సందర్భంగా భీములవారిపాలెం పడవల రేవు సమీపంలో మడ చెట్లు నాటారు. గతంలో పులికాట్ సరస్సులో బంగాళాఖాతం నీళ్లు ఆశించినంత ప్రవహించడం లేదన్న జాలర్ల విజ్ఞప్తులకు రాష్ట్రప్రభుత్వం స్పందించినట్లు ఈ సంద ర్భంగా ఎంపీ చెప్పారు. ఇందుకు సంబంధించి కేంద్రప్రభుత్వంతో కూడా అను మతులు తీసుకున్నామని, ఏకంగా రూ.128 కోట్లతో శ్రీహరికోటకు సమీపంలోని రాయదొరువు వద్ద ముఖద్వారం పూడిక తీస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. సరస్సు తీరంలో మడచెట్లు విస్తారంగా పెంచడం వల్ల చేపలు, రొయ్యల అభివృద్ధి పెరుగు తుందని ఆయన చెప్పారు. ఇప్పటికే మన దేశంలో 70 చోట్ల మడచెట్లు పెంచుతు న్నట్లు గురుమూర్తి వివరించారు. అందులో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉందన్నారు. ప్రత్యేకించి కృష్ణా జిల్లాలో మడచెట్లు పెంచడం వల్ల మత్స్యసంపద ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతోందని ఆయన చెప్పారు. పులికాట్ సరస్సు తీరప్రాంతంలో మడ చెట్లునాటడం వరకు సరిపెట్టుకోకుండా వాటిని ఎప్పటికప్పుడు సంరక్షించుకో వాల్సిన బాధ్యత అధికారులతో పాటు మత్స్యకారులపై కూడా ఉందన్నారు. ఆంధ్రా, తమి ళనాడు సరిహద్దుల్లో పెదమాంగోడు,చినమాంగోడు ప్రాంతాల్లో చేపలు వేటాడే టప్పుడు ఉన్నసమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఎంపీ పేర్కొన్నారు. పులికాట్ సరస్సు తీరప్రాంతంలో,ముఖ్యంగా జాలర్లకుప్పాలలో ఉన్న రోడ్ల సమస్యలు జాలర్లు ఎంపీదృష్టికి తీసుకెళ్లగా అవసరమైనన్ని నిధులు మంజూరుచేయిస్తామన్నారు. పలు వురు అటవీ శాఖ అధికారులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పర్యావరణ స్పృహ, వ్యక్తిగత బాధ్యత ద్వారా ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించవచ్చు: డాక్టర్ వేణుగోపాల్

**తిరుపతి (విద్య), జూన్ 5, ప్రభాతవార్త:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్క రించుకుని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ బ్యూరో, బోర్డ్ ఆఫ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ఎడ్యుకేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆల్టర్నేటివ్స్ టు సింగిల్ యూస్ ప్లాస్టిక్స్ అనే అంశం పైన వెబినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ గ్రౌండ్‌వాటర్, వాటర్ ఆడిట్ విభాగ మాజీ డైరెక్టర్ డాక్టర్ వేణు గోపాల్ ముఖ్య అతిథిగా విచ్చేసి, కొన్ని కాలుష్యాలు సహజంగా ఏర్పడితే మరికొన్ని మానవ తప్పిదాలవల్ల ఏర్పడుతున్నాయని అలాంటి తప్పిదాలలో అతి పెద్దది ప్లాస్టిక్ వాడకం అని, ముఖ్యంగా సింగ్ యూస్ ప్లాస్టిక్ కవర్లు పర్యావరణ కాలుష్యానికి ప్రధాన మూలం అని అన్నారు. ప్రభుత్వం ప్లాస్టిక్‌ని నిషేధిస్తూ ఎన్ని మార్గదర్శకాలు సూచించినా వ్యక్తిగత బాధ్యత తీసుకోని ఎడల ఈ సమస్యను అధిగమించలేమ న్నారు. కేవలం బయో డిగ్రేడబుల్ వస్తువులను మాత్రమే చైతన్యవంతులు కావాలని, లేనిచో ప్రజల ఆరోగ్యంతో పాటు వన్యప్రాణులపైన పర్యావరణంపైన తీవ్ర దుష్ప్ర భావం చూపిస్తాయని అన్నారు. ప్రతి ఏడాది దాదాపు రెండు మిలియన్ల పక్షులు, సముద్ర జీవులు కేవలం ప్లాస్టిక్ సంచుల వల్లే చనిపోతున్నాయన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ బయోడేబుల్ కాదు కనుక ఈ భూమిలో కలవడానికి దాదాపు 500 ఏళ్లకూడా పట్టొచ్చు కనుక ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని పూర్తిగా నిషేధించి వాటి స్థానంలో జనపనార, క్లాత్ సంచులను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 3ప్రోగ్రాం అధికారిణి డా. పి. నీరజ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినే టర్, ప్రొఫెసర్ విద్యావతి, బిసిడిఈ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ కాత్యాయని, డాక్టర్ శ్రీ రజిని, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు పద్మావతి, మాధవి శిరీష, సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ లెవెల్ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచిన స్పీడ్ స్కేటింగ్ అసోసియేషన్ క్రీడాకారులు


స్టేట్ లెవెల్ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు

**తిరుపతి (క్రీడా), జూన్ 5, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ స్పీడ్ స్కేటింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈనెల మూడు,నాలుగు తేదీల్లో గుంటూరులో జరిగిన స్టేట్ లెవెల్ ఛాంపియన్‌షిప్‌లో పుత్తూరు టూరెంట్ స్కేటింగ్ అకాడమీకు చెందిన 14 మంది క్రీడాకారులు వివిధ విభాగాలలో స్వర్ణం, రజిత, కాంస్యం 15 పతకాలు సాధించారు. అదేవిధంగా ఈ ఛాంపియన్‌షిప్‌లో మూడవ ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ని కూడా సం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు ఎమ్మెల్యే మహ మ్మద్ ముస్తఫా పుత్తూరుకు చెందిన క్రీడాకారులను, కోచ్ ప్రతాప్, ప్రేమ్‌నాథ్‌ను మంచి ప్రతిభ కనబరిచారని తెలిపారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అండ్ టూరిజం మినిస్టర్ రోజా సెల్వమణి వాట్సాప్ వీడియో కాల్‌లో కనిపించి క్రీడాకారులను ఉత్సాహ పరుస్తూ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# లక్షలు వెచ్చించి గాలికి వదిలేశారు!

## పెదవి విరిచిన చైర్మన్ శ్రీనివాసులు



**శ్రీకాళహస్తి,జూన్ 5 ప్రభాతవార్త:** లక్షలు వెచ్చించి భక్తుల కోసం చేపట్టిన పథకాలపై ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని దర్శకుల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు అసంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం ఆయన భరద్వాజతీర్థంలో సుమారు రూ.10లక్షలతో నిర్మించిన మరుగుదొడ్లను గమనించి పెదవి విరిచారు. గతంలో లోబావిలో చిన్న పిల్లల పార్కుతో కళ కళ లాడేదని అయితే నేడు ఎందుకు అక్కడ కళావిహీనం అయ్యిందని పరిగణలోకి తీసుకొని అక్కడ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ లక్షలు వెచ్చించి నిర్మించిన మరుగుదొడ్లను గమనించి అధికారులను ప్రశ్నించారు. ఇవి భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసామని వివరణ చారు. మరి ఎందుకు వినియోగంలోకి తీసుకురాలేదని? ఎందుకు ప్రారంభం చేలేదంటూ? ప్రశ్నించారు. కానీ అధికారుల మౌనమే సమాధానంగా మిగిలింది. దాంతో అసంతృప్తి చెందిన చైర్మన్ అంజూరు శ్రీనివాసులు అక్కడే మాట్లాడుతూ అధికారులు కేవలం ఆలయం లోపల పూజలు,ఆదాయాలకే పరిమితం కావద్దంటూ సునిశితంగా హెచ్చరించారు. లక్షలు వెచ్చించి నిర్మించిన మరుగుదొడ్లను ముళ్ళ కంపల చెట్లు మొలిచే వరకు ఎందుకు వదలి పెట్టారని ప్రశ్నించారు. ఇక్కడ పరిశుభ్రం చేసి ముళ్ళ పొదలను తొలగించి పది రోజులలోపు భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికా రులను ఆదేశించారు. పది బాత్‌రూములు నిర్మించి వదలి పెడతారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. [illegible] కామేశ్వరరావు,ధన,బాల, కళ్యాణ్, తేజ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జీడికి మద్దతు ధర ప్రకటించాలి




**పలాస (శ్రీకాకుళం జిల్లా), జూన్ 5 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ర్యాలీ నిర్వహించారు. 80 కిలోల జీడిపిక్కల బస్తాకు మద్ధతు ధర రూ.16వేలు ప్రభుత్వం ప్రకటించాలని, అలాగే రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని జీడి రైతుసంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. మండలంలోని వజ్రపు కొత్తూరు, అక్కుపల్లి, గునుపెల్లి తదితర గ్రామాల్లో ఆదివారం పర్యటించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జీడి పంటకు గిట్టుబాటు ధర లేక ఉద్దానం రైతాంగం ఉక్కిరిబిక్కిరవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జీడి పంటకు గిట్టుబాటు ధర లేక అవసరాలు ఉన్నా అమ్ముకోలేక మంచి ధర వచ్చే వరకు నిల్వ చేసే సామర్థ్యం లేక రైతులు మానసిక సంఘర్షణకు లోనవుతున్నారని అన్నారు. పలాస కాశీబుగ్గ పట్టణానికి జీడి ఉత్పత్తులు వలనే మంచి పేరు వచ్చిందని, జీడి వ్యాపారులు ఆ దిశగా ఆలోచించి రైతులకు అండగా నిలవా లని అన్నారు. పలాసలో జీడి కార్పొరేషన్ ఏర్పాటు చేసి రైతులకు పంట రుణాలు దానిపై బతుకుతున్న వ్యాపారులకు అనుబంధ పరిశ్రమలు స్థాపనకు ప్రోత్సా హకాలు, కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. గతంలో వజ్రపు కొత్తూరు మండలంలో ఏర్పాటు చేస్తామన్న జీడిప్రాం తీయ పరిశోధన కేంద్రం పనుల కు అతీగతీలేదని అన్నా రు. రాజకీయ పార్టీలు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధాలతో రైతులు వ్యవసాయానికి దూరమయ్యే గడ్డు పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈప్రాంత రైతులకు ఉద్యమాలు కొత్తేమీ కాదని జరగబోయే ర్యాలీకి ప్రతి గ్రామం నుంచి రైతులు ప్రజలు విరివిగా పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో వజ్రపుకొత్తూరు మాజీసర్పంచ్ గురయ్య నాయుడు, తమ్మినాన భాస్కర్, కుత్తుమ వినోద్‌కుమార్, అక్కుపల్లిలో కారి పురుషోత్తం, మద్దు కామేశ్వరరావు, మద్దు శంకర్, గునుపల్లిలో వాసుపల్లి సాంబమూర్తి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మేనిఫెస్టోకు పవిత్రత తెచ్చిన వ్యక్తి సిఎం జగన్

## తాడికొండ నియోజకవర్గ వైఎస్సార్సీనేత శృంగారపాటి సందీప్

### రాజధానిలో ఇరువర్గాల మధ్య అల్లర్లకు అవకాశం ఉందని ర్యాలీని అడ్డుకున్న పోలీసులు



రాజధానిలో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్సీ నేతలు

తుళ్లూరు, జూన్6, ప్రభాతవార్తః మ్యానిఫెస్టోకు పవిత్రత తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని తాడికొండ నియోజకవర్గ వైసీపీ నేత శృంగారపాటి సందీప్ అన్నారు. సోమవారం రాజధాని తుళ్లూరు కేంద్రంలో వైఎస్సార్ సీపీ నేతలు నిన్ను నమ్మం బాబు అంటూ నిరసన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా శృంగారపాటి సందీప్ మాట్లాడుతూ 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఆయన ప్రకటించిన హామీలను ఒక్కసారైనా అమలు చేశారా అని ప్రశ్నించారు. గతంలో చంద్రబాబు ప్రకటించిన మ్యానిఫెస్టో ఏ మేరకో అమలైందో చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. గడప గడపకు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేలు వెళ్లి సీఎం జగన్ ఏం చేశారో చెప్పి ప్రజల దీవెనలు కోరుతు న్నారని.. చంద్రబాబు కూడా 14 ఏళ్ల పాలన ఎలా ఉందో చెప్పి ఓట్లు అడిగే దమ్ముందా అని సవాల్ చేశారు. సీఎం జగన్ అమలు చేస్తున్న పథకాలను టీడీపీ మ్యానిఫెస్టోలో పెట్టుకున్నారంటే అక్కడే వైఎస్సార్ సీపీ విశ్వస నీయత, సామర్థ్యం అర్థమవుతుందన్నారు. రాష్ట్రంలో యువతను చంద్ర బాబు ఆదుకుంటాడనడం పెద్ద జోక్ అని గతంలో చంద్రబాబు చేసిన మోసాన్ని యువత మర్చిపోలేదన్నారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా మళ్లీ వచ్చేది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ర్యాలీ అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి వైఎస్సార్ విగ్రహం వరకు జరుగుతుండగా పోలీసులు లైబ్రరీ సెంటర్ వద్దనే అడ్డుకున్నారు. అమరావతి రైతు శిబిరం మీదుగా వెళితే ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని ర్యాలీని అడ్డుకు న్నట్టు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు తుమ్మూరు రమణారెడ్డి, సలివేంద్ర సురేష్, నేలపాటి నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

# 10న శ్రీకాళహస్తిలో బిజెపి బహిరంగ సభ

## జెపి నడ్డా హాజరు

**శ్రీకాళహస్తి,జూన్ 5 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలో ఈ నెల 10న బిజెపి బహిరంగ సభను ఏర్పాటు చేసారు. ఈ మేరకు బహిరంగ సభ ఏర్పాట్లును సోమవారం జాతీయ కార్యవర్గ సభ్యుడు వై.సత్యకుమార్ రాష్ట్ర మీడియా ప్రతినిధి కోలా ఆనంద్‌కుమార్‌తో కలసి బేరి వారి మండపం వద్ద పరిశీలిం చారు.ఈ బహిరంగ సభకు జేపి నడ్డా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనలో భాగంగా శ్రీకాళహస్తి పట్టణంలో సాయంత్రం 4.15గంటలకు బహిరం గసభను నిర్వహించుటకు ఏర్పాటు చేస్తున్నారు. గతంలో బిజెపి నాయకుడు మాజీ ఉపరాష్ట్ర పతి వెంకయ్యానాయుడు ఇక్కడే బహిరంగ సభను నిర్వహించారు. అంతేకాక 2019ఎన్నికల సమయంలో యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఇక్కడ బహిరంగసభను నిర్వహించి ప్రభుత్వ పథకాలకు ప్రచారం చేసారు.ఈ నేపథ్యంలో ఇక్కడ మరో సారి బిజెపి బహిరంగ సభను నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ మేరకు సోమవారం వై.సత్యకుమార్ సభా స్థలిని పరిశీలించారు.కార్యకర్తలతో సమీక్షించారు.ఈ మేరకు సోమవారం ప్రచార గోడపత్రికలను సోమవారం సత్యకుమార్, కోలా ఆనంద్‌ల చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఆయనతో పాటు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బహిరంగ సభ నిర్వహణ ఇన్‌చార్జి ఎస్.విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు సన్నారెడ్డిదయాకర్‌రెడ్డి శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కోలా ఆనంద్‌కుమార్, పార్టీ కో కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యంరెడ్డి,రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాసులు జిల్లా ప్రధాన కార్యదర్శి వరప్రసాద్, బద్వేల్‌కుచెందిన సురేష్‌లు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



శ్రీకాళహస్తిలో గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న బిజెపి నాయకులు

# భోళాశంకరుని దర్శనం కోసం కడలి తరంగాల్లా కదలి వచ్చిన జనం

**శ్రీకాళహస్తి, జూన్ 5 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది.భోళాశంకరుని దర్శనంతో భక్తులు సంబరప డ్డారు.ఆలయంలో భాళాశంకరుని దర్శనానికి భక్తులు తహ తహ లాడారు. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకా లతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషే కాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం,మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.

**నిత్యకళ్యాణంకు పచ్చతోరణం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామిఅమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

**మృత్యుంజయునికి ప్రత్యేకాలంకారాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారంప్రత్యేకాభిషేకాలు,అలంకారాలు నిర్వహిం చారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్న పుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పచ్చకర్పూరంతో అబిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళ పుష్పాలు,గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలం కరించి ధూప,దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.


శ్రీకాళహస్తీశ్వరాలయంలో మృత్యుంజయుని దర్శనానికి వేచిఉన్న భక్తులు

# సిఎం జగన్‌ను కలిసిన విశాఖ పోర్టు అధారిటీ నూతన చైర్మన్



**విజయవాడ,జూన్5, ప్రభా తవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహ నరెడ్డిని విశాఖ పట్టణం పోర్టు అథారిటీ నూతన చైర్మన్ ఎం.అంగముత్తు (ఐఎఎస్) సోమవారం కలిసారు.సీఎం జగన్ వ్యక్తిగత కార్యాలయం లో అం గముత్తు ఆయనను కలిసారు.ఇటీవలే అంగముత్తు విశాఖ పట్టణం పోర్టు అథారిటీ నూతన చైర్మన్‌గా ఇటీవలే బాధ్యతలు స్వీకరించారు.ఈ సంద ర్భంగా ఆయన సీఎం జగన్ మరా ్యదపూర్వకంగా కలిసారు.తన కార్యాల యానికి విశాఖ పట్టణం పోర్టు అథారిటీ నూతన చైర్మన్ అంగముత్తు రాగానే పూలబోకే ఇచ్చి ఆహ్వానించారు.కొద్ది సేపు సీఎం జగన్‌తో మాట్లాడిన తరువాత విశాఖ పట్టణం పోర్టు అథారిటీ నూతన చైర్మన్ అంగముత్తు ఆయనకు విశాఖ పోర్టు ప్రతిమను ఉంచారు.పోర్టులో నూతన సాంకేతిక విధానాల కనుగుణంగా జరుగుతున్న పురోగతి,రవాణా పెంపుకు జరుగు తున్న కృష్టిని వివరించారు.విశాఖ పోర్టును మరింత మెరుగైన రీతిలో అభివృద్ధిచేసేందుకు ప్రభుత్వం నూతనంగా పోర్టును, జాతీయ రహదారిని అనుసంధానం చేస్తూ రోడ్లు నిర్మిస్తుంది.


సోమవారం గుంటూరు జిజిహెచ్‌లో చికిత్సపొందుతున్న క్షతగాత్రులను పరామర్శించిన కేంద్ర మంత్రి భారతి ప్రవీణ్‌పవర్. చిత్రంలో గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి తదితరులు

# వట్టిచెరుకూరు క్షతగాత్రులకు మెరుగైన వైద్యం

## వైద్యాధికారులకు కేంద్రమంత్రి భారతి ప్రవీణ్ పవర్ ఆదేశం

**గుంటూరు, జూన్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** వట్టిచెరుకూరు మండలంలో సోమవారం ట్రాక్టర్ బోల్తాపడిన దుర్ఘటనలో గాయపడి గుంటూరు సమగ్ర వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారిని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి భారతి ప్రవీణ్ పవర్, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జెసి జి.రాజకుమారితో కలిసి పరామర్శించారు. సంఘటన వివరాలను అధికా రులు, బాధిత బంధువులు నుంచి తెలుసుకున్నారు.. బాధితులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు.. ఈ సందర్భంగా కేంద్రమంత్రి భారతి ప్రవీణ్ పవర్ మాట్లాడారు.. ట్రాక్టర్ బోల్తా సంఘటనలో మృతిచెందినవారికి సంతాపం తెలియజేస్తున్నామన్నారు. గాయపడిన వారికి ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నారని, అవసరమైతే మరింత మెరుగైన వైద్యం కోసం ఎయిమ్స్‌కు తరలించేందుకు చర్యలు తీసుకుం టామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి బాధితులకు మెరుగైన వైద్యసే వలు అందిస్తాయని తెలిపారు. డిఎంహెచ్ఒ డాక్టర్ శ్రావణ్‌బాబు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి పాల్గొన్నారు.



# జమ్మూ వేంకటేశ్వర ఆలయంలో పంచగవ్యాధివాసం

## 8న మహా సంప్రోక్షణ

**తిరుమల,జూన్ 5ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు ఏడుకొం డల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనభాగ్యం జమ్మూకాశ్మీర్ ప్రాంత ప్రజలకు కల్పించేం దుకు వీలుగా సూర్యపుత్రి నదిఒడ్డున నిర్మించిన ఆలయంలో వేదోక్తంగా మహా సంప్రోక్షణ ప్రారంభ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సోమ వారం ఉదయం యాగశాలలో వైదిక కార్యక్రమాలు, అక్షిన్మోచనం,నవకలశస్నపనం, పంచగవ్యాధివాసం, సాయంత్రంయాగశాల వైదిక కార్యక్రమాలు శాస్త్రోక్తంగా చేపట్టా రు. వైదిక కార్యక్రమాల్లో భాగంగా పంచగవ్యాధివాసం చేపట్టారు. ముడిశిలను శిల్పు లు చాకచక్యంగా స్వామి,అమ్మవార్ల విగ్రహాలుగా మలుస్తారు. ఈ క్రమంలో సుత్తి, ఉలి దెబ్బలకు వేదనకు గురయ్యే విగ్రహాలకు ఉపశమనం కల్పించడం కోసం పంచగ వ్యాలైన పాలు, పెరుగు,నెయ్యి, గోమయం, గోమూత్రంతో అభిషేకించారు. అనంత రం కర్పూర హారతులిచ్చారు.శాస్త్రోక్తంగా జరుగుతున్న వైదిక కార్యక్రమాల్లో మంగళ వారం ఉదయం యాగశాల కార్యక్రమాలు, నవకలశస్నపనం, క్షీరాధివాసం, సాయం త్రంయాగశాల వైదిక కార్యక్రమాలు జరుగుతాయి.ఈ కార్యక్రమాల్లో తిరుమల శ్రీవారి ఆలయ ప్రధానఅర్చకుడు వేణుగోపాలదీక్షితులు, కంకణభట్టార్ రామకృష్ణ దీక్షితులు, డిప్యూటీఇఒలు గుణభూషణ్‌రెడ్డి, శివప్రసాద్, ఇఇ సుధాకర్, డిప్యూటీ ఇఇరఘువర్మ, ఇఇఎలక్ట్రికల్ చెంగల్రాయలు,ఎఇఒ కృష్ణారావు,ఎఇ సీతారామరాజు, సూపరిం టెం డెంట్ సుబ్రమణ్యం, ఆలయ ఇన్‌స్పెక్టర్‌సాయికృష్ణ అర్చకులు పాల్గొన్నారు.



# దేశంలోనే అత్యున్నత సుందర అడవులు శేషాచలం: టిటిడి ఇఒ

## పచ్చదనం నిర్వహణలో మూడుసార్లు పర్యావరణ అవార్డులు

**తిరుమల,జూన్ 5ప్రభాతవార్తప్రతినిధి:** భూలోకవైకుంఠంగా అలరారుతున్న తిరుమల శేషాచలం అడవులద్వారా ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా, పర్యావరణాన్ని పెంపొందించేలా ఉన్న అనేకరకాల వృక్షాలు, చెట్లుతో దేశంలోనే అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతున్నామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలక్షేత్రాన్ని కాలుష్యరహిత క్షేత్రంగా తీర్చిది ద్దడానికి అనేక చర్యలు తీసుకున్నామన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సంద ర్భంగా సోమవారం ఉదయం తిరుమలలోని స్పెషల్ టైప్ కాటేజీల వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వయంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, నరసారావుపేటకు చెందిన పద్మ, అబుదాబికి చెందిన వంశీకృష్ణతో కలసి మొక్కలు నాటారు. కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ రోజుకు లక్షమంది వరకు భక్తులు వస్తున్నారని, వారికి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు అడవులను మన దేశంలోనే అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు. టిటిడి అటవీవిభాగం ఆధ్వర్యంలో 2వేల మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. ఇందులో ఫైకాస్ డల్హౌసి అనే రావి,మర్రి జాతికి చెందిన వృక్షాలు ఉన్నట్లు తెలిపారు. ఈ జాతి వృక్షాలు తిరుమలలో నాలుగు మాత్రమే ఉన్నాయని చెప్పారు. తిరుమలలో పచ్చదనం పెంపొందించినందుకుగాను టిటిడికి ఇప్పటికే మూడుసార్లు పర్యావరణ అవార్డులు అందుకున్నట్లు తెలిపారు. శేషాచల అడవుల్లో సహజసిద్ధంగా ఎర్రచందనం మొక్కలు ఏ విధంగా పెరుగు తాయో,పశ్చిమ కనుమల్లో ఫైకాస్ డల్హౌస్ మొక్కలు అదేవిధంగా పెరుగుతా యన్నారు. సప్తగిరులలో జీవవైవిధ్యం, పచ్చదనం పెంపొందించడంలో భాగంగా 3 వేల హెక్టార్లలో శ్రీగంధం, మర్రి,రావి,మాను సంపంగి,పొగడ, కదంబం మొదలైన జాతుల వృక్షాలను నాటుతున్నట్లు తెలిపారు. ఈ మొక్కలను సంరక్షించడంతో పాటు అగ్ని ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు,భూమిలో నీటిశాతం పెంచేందుకు చర్యలుచేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిఎఫ్ఒ శ్రీనివాసులు, ఇఇ 1 జగన్మోహన్‌రెడ్డి, ఇఇ ఎఫ్ఎంఎస్ శ్రీనివాసరావు, డిప్యూటీ ఇఒ ఆర్ 2 భాస్కర్, ఎఫ్ఆర్ఒలు వెంకటసుబ్బయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరులో గ్రీన్ ర్యాలీ

## ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పార్థసారధి

**గుంటూరు, జూన్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సంద ర్భంగా సోమవారం గుంటూరు జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, జిల్లా అటవీశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీన్ ర్యాలీని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవీఎస్‌బిజీ పార్థసారధి, గుంటూరుతూర్పు' ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, జిల్లా అటవీ శాఖ అధికారి కేఎం. బాషా, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ ఎం. నారాయణతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడారు. భూమిమీద ప్రజల మనుగడకు పర్యావరణ పరిరక్షణ తప్పనిసరి అన్నారు. మొక్కలను విరివిగా నాటాలని, ప్లాస్టిక్ వస్తువుల వినియోగాని ్నప్రజలు గణనీయంగా తగ్గించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు అవలంభించాల్సిన విధానాలపై ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించి అమలు చేయించటం ద్వారా భవిష్యత్ తరాలకు కాలుష్యరహిత సమాజాన్ని అందించవచ్చన్నారు. జిల్లా అటవీశాఖ అధికారి కేఎం బాషా మాట్లాడుతూ, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ హిత జీవనవిధానంలపై ప్రజలకు గతనెలరోజులుగా వివిధ కార్యక్రమాల ద్వారా విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్ర మాలు నిర్వహించటం జరిగిందన్నారు. ఇంధన పొదుపు, నీటిని పొదుపుచేయటం, ఒకసారి వినియోగించిన ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించటం, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తగ్గించటం, సుస్థిరమైన ఆహార పద్ధతులను అలవర్చు కోవటం, వ్యర్థాలను తగ్గిం చటం, ఆరోగ్యకరమైన జీవన విధానాలను అలవర్చుకోవటం వలన పర్యావరణ సమతుల్యంగా ఉండి ప్రజలు ఆరోగ్యకరంగా జీవించవచ్చన్నారు. తొలుత జిల్లా కలె క్టర్ కార్యాలయం నుంచి ఆరంభమైన ర్యాలీ హిందూ కళాశాల సెంటర్, ఏసీ కళా శాల వరకు సాగిన గ్రీన్ ర్యాలీలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, అటవీశాఖ, ప్రజా రోగ్యశాఖ,పరిశ్రమలశాఖ,మునిసిపల్‌శాఖ,సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.


ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం గుంటూరు సిటీలో గ్రీన్ ర్యాలీని ప్రారంభించినగుంటూరుజిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవీఎస్‌బిజీ పార్థసారధి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా & పారిశుధ్య శాఖ
నెం.20/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ స్వల్పకాలిక టెండరు నోటీసు తేది: 31.05.2023
అనకాపల్లి జిల్లా గ్రా.నీ.స కార్యనిర్వాహక ఇంజనీరు వారిచే 1 పనికి గాను అంచనా విలువ: రూ.10.00 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు పిలువబడినవి. టెండర్ షెడ్యూల్ లభ్యత : 05.06.2023, ఉ.11గం. నుండి 12.06.2023, సా.4గం. వరకు. తదుపరి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ http://www.apeprocurement.gov.in లో చూడగలరు. ఫోన్: 9100120814.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుధ్యం, అనకాపల్లి.
DIPR.No. 9701/CL/Advt/1/1/2022-23 తేది: 05.06.2023

6-6Pg4 :Layout 1 6/6/23 12:21 AM Page 1



వార్త


అవినీతి అనేది ఊబి వంటిది అంటుకుంటే వదలదు.

- ఛార్లెస్ కాలెబ్ కాల్టన్

# ఈ పాపం ఎవరిది?

దేశ రైల్వేల చరిత్రలో మూడో అతిపెద్ద ప్రమాదం జరిగింది. వందలాది మంది క్షతగాత్రులయ్యారు. 280 మంది వరకూ చనిపోయిన ఈ సంఘటనకు ప్రధాన బాధ్యులు ఎవరన్నది ఇప్పటికీ నిర్ధారించలేకపోతున్నారు. సిగ్నలింగ్ వ్యవస్థలో సాంకేతిక లోపాలని కొందరు, ఇంటర్‌లాకింగ్ వ్యవస్థలో వచ్చిన మార్పులని మరికొందరు, లూప్‌లైన్ లోకి ప్రవేశించడంవల్లనే ఈ ఘోర ప్రమాదం జరిగిందని ఇంకొందరు ఇలా రకరకాలుగా చెపుతూ పోతున్న ఈ ప్రమాదంలో ఇప్పటికీ క్షతగాత్రులు ఆసుపత్రుల్లో కదల్లేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. వారి కుటుంబీకుల కోసం ఆర్తిగా ఎదురుచూస్తున్నారు. నైతిక బాధ్యత ఎవరు వహించినా హరించిన ప్రాణాలు తిరిగి తీసుకు రాలేరు. అసలు లూప్‌లైన్‌లోకి శరవేగంతో వెళుతున్న కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ఎలా వెళ్లింది? ఈ ఎక్స్‌ప్రెస్ రైలుకోసం మార్గం సుగమమంచేసి ఉంచిన ట్రాక్‌పైకి రాకుండా నేరుగా లూప్‌లైన్‌లోకి వెళ్లి ఢీకొనడం వల్లనే ఈ ఘోరప్రమాదం జరిగింది. ప్రమాద వేగానికి ఎగిరి పడిన బోగీలు మరో ట్రాక్‌పైకి పడటంతో అటువైపుగా వస్తున్న యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌సైతం ఈ బోగీలను ఢీకొనడంతో మరికొన్ని బోగీలు దెబ్బతిన్నాయి. మొత్తంగా 21 బోగీలు ఈప్రమాదంలో తీవ్ర నష్టానికి గురయ్యాయి. కవచ్ వ్యవస్థ ఉన్నా ఈ ప్రమాదం నిలిపే స్థాయి ఉండేది కాదని నిపుణులుసైతం చెపుతున్నారు. ఈ ప్రమాదానికి మూల కారణంగా చెపుతున్న ఇంటర్‌లాకింగ్ వ్యవస్థలో మార్పులుచేయడం వల్లనే ఈ దుర్ఘటన సంభవించిందని సాక్షాత్తూ కేంద్ర మంత్రి అశ్వినివైష్ణవ్ వెల్లడించారు. వాస్తవానికి మూడునెలల క్రితమే ఈ ఇంటర్‌లాకింగ్ వ్యవస్థ వైఫల్యాలను సంబంధిత అధికారులు గుర్తించారు. గతంలో కూడా సంపర్క్‌క్రాంతి ఎక్స్‌ప్రెస్‌కు ఈ వ్యవస్థకారణంగానే తృటిలో ప్రమాదం తప్పింది. అప్ మెయిన్‌లైన్‌లో వెళ్లేందుకు రైలుకు అనుమతి లభించింది. కొద్దిదూరం వెళ్లాక డౌన్‌మెయిన్‌లైన్‌లో వెళ్లేలా ఇంటర్ లాకింగ్ ఉన్నట్లు గుర్తించారు. గుర్తించిన లోకోపైలట్ అప్రమత్తం అయ్యారు. రైలును వెంటనే నిలిపివేసారు. ఈ వ్యవస్థ చూపించిన సంకేతాల ఆధారంగా వెళితే ఘోరప్రమాదం జరిగేదే. సిగ్నలింగ్ వ్యవస్థలో లోపాలున్నాయని ఈ వ్యవస్థ స్పష్టంగా తెలియజేస్తోంది. తక్షణం దిద్దుబాటు చర్యలు చేపట్టాలని నైరుతి రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేటింగ్ మేనేజర్ ఉన్నతాధికారులకు సవివరమైన లేఖరాసినా వాటిని సవరించే చర్యలు ఇప్పటికీ చేపట్టలేదు. అందువల్లనే ఈ వ్యవస్థ సాంకేతిక లోపాలతో మూడురైళ్లు ఢీకొని అపార ప్రాణనష్టం జరిగింది. పైగా ఈ ప్రమాదంలో ఎక్కువమంది విగతజీవులుగా మారింది వలసజీవులే. కోల్‌కత్తానుంచి బెంగళూరు,మద్రాసులకు దినసరికూలీలు, ఇతరత్రా తమకు అనువైన రంగాల్లో పనిచేసేందుకు ఎక్కువ జనరల్‌బోగీల్లోనే ప్రయాణిస్తారు. ప్రమాదం జరిగిన సమయంలో ఎక్కువమంది వీరే గాయపడ్డారు. అత్యధిక సంఖ్యలో మృతులు కూడా ఉన్నారు. వీరిలో ఎక్కువమంది బీహార్, పశ్చిమబెంగాల్, ఒడిశాలనుంచి చెన్నైకి వెళ్లేవారు కొందరైతే ఈప్రాంతాల నుంచి స్వస్థలం బెంగాల్‌కు వచ్చేవారు మరికొందరున్నారు. వీరి కుటుంబాల్లో ఇపుడు ఉపాధి కరువయింది. కుటుంబ పెద్దకు వైకల్యం వచ్చిపడటంతో ఆ కుటుంబాలకు ఇపుడు దిక్కుతోచడంలేదు. ఇక మానవ తప్పిదమా? సాంకేతిక లోపమా? కుట్రకోణం దాగి ఉందా? ఉద్దేశ్యపూర్వకంగా ఎందుకు చేయాల్సి వచ్చింది. అపార ప్రాణనష్టం జరగాలని ముందే కుట్రకు పథకం వేసారా? అన్న అంశాలపై ఇపుడు దర్యాప్తు చేయాల్సిఉంది. ఇంటర్‌లాకింగ్ వ్యవస్థలో మార్పులు అప్పటికప్పుడు ఎందుకు చేయాల్సి వచ్చిందన్నదే ఇపుడు అందరిలోను వస్తున్న అనుమానాలు? ఈప్రశ్నలన్నింటికీ రైల్వే బోర్డు లేదా రైల్వే మంత్రి వద్ద స్పష్టమైన సమాధానాలు లేవు. దర్యాప్తుసంస్థ ఇచ్చే నివేదికతోనే ఈప్రమాదంపై ఒక స్పష్టతకు వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా ప్రమాదం జరిగిన మార్గంలో యాంటి కొలిజన్ వ్యవస్థ కవచ్‌ను అందుబాటులోకి తీసుకురాలేదు. అటు సిబిఐ దర్యాప్తుతోపాటు ఒడిశా పోలీసులుసైతం ఈ బహనాగస్టేషన్ ప్రమాదంపై కేసులునమోదుచేసారు. నిర్లక్ష్యంతోప్రాణాలకు హాని కలిగించారని, అనేకమంది మరణాలు, వందలాది మంది తీవ్రగాయాల పాలయ్యేందుకు కారకులయ్యారని కేసులు నమోదుచేసారు. అయితే ఈకేసులు ఎవరిపై నమోదయినట్లు? కోరమాండల్ రైలును నడిపిన లోకోపైలట్ ఆసుపత్రిలోనే చనిపోయాడు. అసిస్టెంట్ పైలట్ ఐసియులో ఇప్పటికీ ఆందోళనకర పరిస్థితులో కొన సాగుతున్నాడు. ఇక సిగ్నల్ వ్యవస్థల ఇన్‌ఛార్జిపైనా, లేక ఆ స్టేషన్ మేనేజర్‌పైనా ఎవరిపై ఈ కేసులు నమోదు చేసారన్నది స్పష్టత లేదు. కొత్త టెక్నాలజీపై పూర్తి అవగాహనకు రాలేకపోవడం, ట్రాక్స్ నిర్వహణ, అపరిమిత వేగంతో వచ్చే రైళ్లకు అనుగుణంగా ట్రాక్‌ల ఆధునీకరణ వంటివి లేకపోవడం కూడా ఈ ప్రమాదాలకు కారణాలవుతున్నట్లు తెలుస్తోంది. ఏదేమైనా 275 మంది విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. వందలాది మంది ఇప్పటికీ ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో క్షతగాత్రులుగా పడి ఉన్నారు. ఆసుపత్రుల్లో గుట్టలు గుట్టలుగా మృతదేహాలు గుర్తుపట్టేందుకు వీలులేని స్థితిలో పడి ఉన్నాయి. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా రైల్వే అధికారులు తీసుకునే జాగ్రత్తలే ఇపుడు భవిష్యత్తు భద్రతకు దిక్సూచిగా నిలుస్తాయి. నిష్పాక్షిక దర్యాప్తుతో మూలకారణాలను వెలికితీసి వాటిని నివారించే దిశగా రైల్వేలు దృష్టిసారించకపోతే భవిష్యత్తులో మరిన్ని విపరీతాలు సంభవించే ప్రమాదం లేకపోలేదు. రాజకీయాలను పక్కనపెట్టి ముందున్న తక్షణ కర్తవ్యాన్ని ఏకైక లక్ష్యంగా పాలకులు చేపట్టకపోతే రైల్వేల్లో ప్రయాణం అంటేనే భయపడిపోయే రోజులు మనం చూడాల్సి వస్తుందని భావించవచ్చు.

> గొప్పగొప్ప వివాదాలను పరిష్కరించగలిగేది సమర్థులు లేదా వ్యతిరేకులు మాత్రమే. తటస్థులు కాదు.
>
> సిసిరో



> వేడిగా ఉన్నప్పుడే ఇనుమును వంచాలి. విశ్రాంతిగా దానికి మెరుగులు దిద్దుకోవచ్చు.
>
> జాన్ డ్రైడన్



## ప్రజావాక్కు



### పరిస్థితి తారుమారైతే?

గోదావరి డెల్టాకు ఆర్భాటంగా ముందస్తుగా నీటిని విడుదల చేశారు. రైతులపరిస్థితి చూస్తేపూర్తిగాఅప్పుల్లో కూరుకుపోయి, కుటుంబాలు గడవక ఇబ్బంది పడుతున్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు,రుణసౌకర్యం, భూసార పరీక్షలు గాలికి వదిలేశారు. గత సంవత్సరం ఏరువాక ప్రారంభమైన రోజు నుంచి సీజన్ ముగిసే వరకు అధిక వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు.పంటల బీమా ప్రచారానికి తప్పితే రైతు లకు రూపాయి వచ్చింది లేదు. సాగునీటి సరఫరా వ్యవస్థ అధ్వాన్నస్థితిలో ఉంది. మరమ్మత్తులకు నోచుకోక నీటి వృధా అరికట్టే పరిస్థితి లేదు. ఎగువన జల విద్యుత్ ఉత్పత్తికి ఉన్న నీటిని వినియోగించేస్తున్నారు. గోదావరిలో నీటి నిల్వలు అడుగంటితే రైతులకు సాగునీరు అందే అవకాశం లేదు.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరుజిల్లా

### ఉద్దానం కిడ్నీ సమస్య

గత పాతికేళ్లుగా శ్రీకాకుళంజిల్లా ఉద్దానం కిడ్నీ వ్యాధులతో మరణాలతో సతమతమవుతోంది. ఈ ప్రాంతవాసులు నిత్యం పేదరికంతో పొట్టకూటికోసం దేశవిదేశాలకు వలసపోతున్నారు. కిడ్నీ వ్యాధుల బారినపడి వేలసంఖ్యలో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.అక్కడ ఏగ్రామాన్ని పలకరించినా ఏడు సంవత్సరాల వయసు నుండి 60 సంవత్సరాల పైబడిన వారి వరకు స్త్రీ, పురుష భేదంలేకుండా నిత్యం కిడ్నీ వ్యాధిగ్రస్తులతో అట్టుడుకిపోతోంది.అటు ఇచ్ఛాపురం నుండి ఇటు టెక్కలి మండలం వరకు ఉద్దానం గ్రామాలలో ఈ సమస్య తీవ్రంగా ఉంది. గత 25 సంవత్సరాలలో దాదాపుగా 35వేల మరణాలు సంభవించాయని సర్వేలు చెబుతున్నాయి.ప్రభుత్వం వెంటనే స్పందించి వ్యాధిగ్రస్తులను గుర్తించి పరీక్షలు చేయించి ముందుగానే ఈ వ్యాధిబారిన పడకుండా చర్యలు చేపట్టాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఘోరమైన ప్రమాదం

ఒరిస్సా రాష్ట్రంలో జరిగిన రైల్వే ఘటన ఘోరమైనది. ముందెన్నడూ జరగని రీతిలో మూడు రైళ్ల ఒకే ప్రదేశంలో ప్రమాదానికి గురై వందకుపైగా మరణాలు సంభవించడం విచారకరం. ఈ దారుణానికి కారణాలని స్వతంత్ర అధికారులతో విచారణ చేపట్టాలి. ఉద్యోగులబాధ్యతారాహిత్యం అనితేలితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. బాధ్యత పూర్తిగా రైల్వేశాఖదే. మరణించిన వ్యక్తుల కుటుంబానికి రైల్వేశాఖ తూతూ మంత్రంగా ఎక్స్‌గ్రేషియా ప్రకటించకుండా ఎక్కువ మొత్తంలో ప్రకటించాలి. వారి కుటుంబంలో ఒకరికి వారి శాఖలో ఉపాధి కలిగించాలి.

-డి.జె.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

### విద్యుత్ ఛార్జీలు పెంచవద్దు

తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఐదు సంవత్సరాలలో 24/7సరఫరాతోపాటు ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదు. ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఈ నాలుగేళ్లలో ఎనిమిదిసార్లు కరెంట్ ఛార్జీలు పెంచి కార్మికులు, సామాన్య ప్రజలనడ్డి విరగ్గొడుతున్నారు. చిన్నపరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు కరెంటు సరఫరా లేని మూలంగా పనులు లేక రోడ్డున పడుతున్నారు. బోర్లుపనిచేయక చేతికి వచ్చిన పంటలు ఎండిపోయి కర్షకులపరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఎన్నికల ముందు పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి ఛార్జీలు పెంచబోమని, ఇరవైనాలుగు గంటలు నాణ్యమైనవిద్యుత్ సరఫరా చేస్తామని, అల్పాదాయ వర్గాలకు రెండువందల యూనిట్ల వరకు ఉచితంగా ఇస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పి ఏరుదాటక బోడి మల్లయ్యగా మారడంతోపాటు వేల కోట్ల భారం ప్రజలపై వేయడం దారుణం. పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలి.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

### ఉద్యమ ఆకాంక్ష నెరవేరలేదు

నీళ్లు, నిధులు, నియామకాలు ఈ నినాదాలే ప్రత్యేక తెలంగాణ ఉద్యమట్యాగ్‌లైన్. ఇవే ఉద్యమానికి ప్రాణం పోశాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి ఎందరో విద్యార్థులు ఆత్మబలిదానాలు చేసుకుని,ఎందరో విద్యార్థులు,యువత విరోచితమైన పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణలో ఉద్యమ ఆకాంక్షమాత్రం నెరవేరలేదు.ఉద్యమకారుల పట్లముఖ్యమంత్రికి కనికరం లేకుండాపోయింది.ఇప్పటికైనా ఆకాంక్షలను గుణంగా పాలన చేస్తూ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకారులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

-ముడితనపల్లి ప్రభాకర్, భూపాలపల్లిజిల్లా

### సినిమా హీరోల ప్రజాసేవ

ఒకప్పటి రోజుల్లో జనాలు సినిమా హీరోల పట్ల వీరాభిమానం చూపేవారు.వాళ్లని దేవుళ్లలా భావించేవారు. ముఖ్యంగా మాస్ హీరోల పట్ల పౌరాణిక పాత్రలు చేసేవారి పట్ల మరీ ఎక్కువగా అభిమానం చూపుతుంటే వారు రాజకీయాల్లోకి వచ్చిన హీరోకి అడుగడుగునా నీరాజనాలు అర్పిస్తూ బ్రహ్మరథం పట్టేవారు. దానికి తగ్గట్టుగానే ఎన్నికల సమయంలో తమ సినిమాలను విడుదల చేయిస్తూ ప్రజల అభిమానాన్ని క్యాష్ చేసుకునేవారు. అయితే అభిమానుల ఆలోచనాసరళిలో ఇప్పుడు చాలా మార్పు వచ్చింది.వారు రాజకీయాలను సినిమాలను వేర్వేరుగా చూస్తున్నారు.అందువల్లనే నేటితరం హీరోలు రాజకీయాల్లో రాణించలేకపోతున్నారు. తమకున్న గోల్‌ని సాధించలేకపోతున్నారు.

-రాశి, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# చదువుల్లో నాణ్యత ప్రభుత్వాల బాధ్యత!

**ఏ విషయాన్ని అవగాహన చేసుకో వాలన్నా భాషపై పట్టురావాలి. భాషాపరమైన వెనుకబాటు ఉంటే ఇతర సబ్జెక్టుల్లో రాణించలేరు. ఈ సమస్య పరిష్కరించబడాలన్నా పాఠశాల విద్య బాగుపడాలన్నా క్షేత్రస్థాయిలో ఇన్నాళ్ల నిర్లక్ష్యం వీడి ప్రభుత్వాలు టైం బాండ్ ప్రోగ్రాంతో బడులను సకల సౌకర్యాలతో ఎలాంటి ఖాళీలు, సమస్యలు లేనివిధంగా సర్వహంగులతో తయారు చేయాల్సి ఉంది. ప్రభుత్వబడంటే? సమాజ ఆస్తి. అది విలువలు, సమానత్వం, నైతికత పరిపూర్ణమైన వ్యక్తిత్వంగల పౌరులను తయారు చేసే కేంద్ర బిందువు. జీవితాన్ని నిలబెట్టే నాణ్యమైన విద్య పొందడం బాలబాలికల ప్రాథమిక హక్కు. విద్యావ్యాపారాన్ని ఆపి కామన్ స్కూల్ విధానంలో అందరికీ ఉచిత నాణ్యమైన విద్యను అందించాలి.**



మెకిరి దామోదర్

ఏ దేశాన్నైనా నాశనం చేయాలంటే ఆయుధాలు, బయోవెపన్లు ప్రయోగించనవసరం లేదు. ప్రజలకు నాణ్యమైన విద్యనుదూరం చేసి, వారిచ్చే అసమర్థ నాయకులను అధికార పీఠంపై కూర్చోబెట్టాలా చేస్తే చాలు దానికదే సర్వనాశనమైపోతుంది అంటున్నారు నిపుణులు. దీన్ని బట్టి విద్యావ్యవస్థ ప్రాధాన్యత ఎంతో ఉందని తెలుస్తోంది. జ్ఞానానికి జన్మనిస్తుంది. జాతిభవితను నిర్మిస్తుంది. సరైన నిర్ణయాలకు, సామాజిక విలువలకు ప్రాణం పోస్తుంది. అజ్ఞానాన్ని నిర్మూలించే అత్యంత ప్రాముఖ్యత గల బడులు అనతికాలంలోనే పునఃప్రారంభం కాబోతున్నవేళ బడుల సర్వహంగులతో సిద్ధంగా ఉన్నాయా? సకల సమస్యలతో కూనరిల్లుతున్నాయా, ఉచిత, నాణ్యమైన చదువులు అందుకోబోతున్న తరుణంలో ప్రభుత్వ విధానాలు, బాధ్యతలను పరిశీలిద్దాం. ఉపాధ్యాయులు చదువులు చెప్పగలరు కానీ పాలకుల స్వభావాన్ని, విధానాలను మార్చలేరు. ప్రపంచంలోనే అతిపెద్ద పాఠశాల విద్యావ్యవస్థ మన దేశంలోనే ఉంది. దేశవ్యాప్తంగా సుమారు 15 లక్షల పాఠశాలలున్నాయి. వీటిలో 25 కోట్ల మందికి పైగా విద్యార్థులకు 85 లక్షల మంది ఉపాధ్యాయులు బోధిస్తున్నారు. మైనం ముద్ద లాంటి చిన్నారులను భావిభారత నిర్మాతలుగా మలచడంలో సర్వహంగులున్న పాఠశాలలు, గురువుల పాత్ర కీలకం. ఆహ్లాదకరమైన తరగతి గదిలో వృత్తి నిబద్ధత గల ఉపాధ్యాయుల బోధనలను అందిపుచ్చుకున్న జ్ఞానమే విద్యార్థుల భవిష్యత్తుకు చుక్కానిగా నిలుస్తుంది. వీరి ప్రతిభాపాటవాలే రేపటి దేశ అభివృద్ధికి దోహదపడుతుంది. కానీ పాలకులకు విద్యావ్యవస్థ మీద ఉన్న ఉదాసీన విధానాలకు తోడుగా, కొవిడ్ మహమ్మారి మరణ విజృంభణతో పాఠశాలలు దీర్ఘకాలం మూతబడినాయి. ఆ తర్వాత ఆన్‌లైన్ చదువుల పుణ్యాన చదువుల్లో అభ్యసన సామర్థ్యాలు, విద్యాప్రమాణాలు పాతాళానికి దిగజారిపోతున్నాయి. బడిగడప తొక్కకుండానే నేరుగా ఆ కాలంలోని విద్యార్థులు వయసు ఆధారం చేసుకొని మూడోతరగతిలోకి చేర్చుకోవలసి వచ్చింది. అలా ప్రాథమిక,ఉన్నత పాఠశాలలో భాష, గణిత తదితర విషయాల్లో విద్యార్థుల్లో కనీస అభ్యాసన స్థాయిలైన పఠనం,లేఖనం, నైపుణ్యాలు ఘోరంగా తగ్గిపోయిన చేదు వాస్తవాలను అనేక నివేదికలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ సంక్షోభం ప్రైవేట్, ప్రభుత్వం అనే తేడా లేకుండా అందరిని కుదిపేసి దెబ్బతీసినది. ఆ తర్వాత ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల కోసం వారి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ట్యూషన్లు పెట్టించడం వల్ల అభ్యసన మెరుగైనట్లు తెలుస్తుంది. కానీ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల్లో అత్యధికులు రెక్కాడితే కానీ డొక్కాడని పేద, బడుగు, మధ్యతరగతికి చెందిన పిల్లలు చదువుతున్నారు. వారి తల్లిదండ్రులు వారి బతుకు తెరువు, జీవనోపాధిపై పెట్టినంత శ్రద్ధ వారి పిల్లల చదువులపై పెట్టలేదు. ట్యూషన్లు లాంటివి సమకూర్చలేకపోయారు. వారి ఆర్థికపరిస్థితులు వారికి సహకరించవు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రాథమిక విద్యలో నాణ్యతలేమి వీరికి శాపంగా మారింది. వీరు విజ్ఞాన పోటీ ప్రపంచంలో తట్టుకోలేకపోతున్నారు. దీనిమూలంగా వీరి తల్లిదండ్రులతోపాటు ఈతరం పిల్లలను కూడా విజ్ఞాన,ఆర్థిక, సామాజిక అసమానతలు వెంటాడబోతున్నాయి. ఇది ముమ్మాటికి దేశాభివృద్ధికి రేపటి తరానికి గొడ్డలిపెట్టుగా మారనుంది. ఈ ఉపద్రవాన్ని గుర్తించిన పాలకులు పలు నివేదికల, సూచనల మేరకు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి మూలమైన ప్రాథమిక తరగతుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంచాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం గత విద్యాసంవత్సరం నుండి ఫౌండేషన్ లిటరసీన్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) పేరిట అన్ని రాష్ట్రాల్లో ప్రత్యేక కార్యక్రమాన్నిఅమలు చేస్తుంది. తెలంగాణలో తొలిమెట్టు పేరుతో 2022 ఆగస్టు 15న




దీనికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించే ముందే అభ్యసన సామర్థ్యాలు ఎలా ఉన్నాయో? దేశవ్యాప్తంగా మౌఖిక, రాతపూర్వకంగా మొత్తం 20 మాతృభాషలు, గణితంలో మూడో తరగతి విద్యార్థుల ప్రగతిని జాతీయవిద్యాపరిశోధన శిక్షణమండలి (ఎన్సీఈఆర్టీ) పరిశీలించారు.దేశంలోని 10వేల ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో 3వ తరగతి చదువుతున్న 86వేల విద్యార్థుల అధ్యయన పరిశీలన నివేదిక ఇది.ప్రపంచ స్థాయి ప్రమాణాల ప్రకారం నిమిషంలో 8 పదాలలోపు మాత్రమే చదవగలిగిన వారిలో కనీస ప్రాథమిక పరిజ్ఞానం లేదని అర్థం.9-26 మధ్యపదాలను తప్పుల్లేకుండా చదివితే, ప్రపంచకనీస ప్రమాణాలను పాక్షికంగా అందుకున్నట్లు. 27-50 పదాలు చదవగలిగితే ప్రపంచ కనీస సామర్థ్యాలు కలిగి ఉన్నారని లెక్క.రెండు తెలుగు రాష్ట్రాల్లో పాఠశాల విద్యార్థులపై ఎన్సీఈఆర్టీ పరిశీలనా నివేదికల మేరకు సగటున 52 శాతం మంది విద్యార్థులలో కనీస అభ్యసన సామర్థ్యాలు లేవని స్పష్టమైనది. అబ్బాయిల కంటే అమ్మాయిలు చాలా వరకు మెరుగ్గా ఉన్నారు. మూడో తరగతిలో మాతృభాషను చదవలేకపోతున్నారు. 19శాతం మంది ఒక్క తెలుగు పదం కూడా చదవలేకపోవడం ఆందోళన కలిగిస్తుంది. మన రాష్ట్రప్రభుత్వం పాఠశాల విద్యలో ఒక్కొక్క విద్యార్థిపై చేసే సగటు ఖర్చు అరవై వేలు దాటుతుంది అని చెప్తుంది.విద్యాప్రమాణాలు మాత్రం వెనుకబాటులో నాసిరకంగా ఉంటుందనే ప్రభుత్వాల వాదనలు ఇలా ఉంటే? వాస్తవ పరిస్థితులను పరిశీలిద్దాం. పాఠశాల విద్యాబడ్జెట్ పెరుగుతున్నా అందులో సుమారు 90 శాతం నిధులు జీతభత్యాలకు పోను, మిగిలిన 10 శాతం ఇతర సదుపాయాలకు వెచ్చిస్తున్నట్లు తెలుస్తుంది.పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం ఉద్దేశించిన 'మన ఊరు, మనబడి' ' మనబస్తీ, మనబడి' పనుల్లో కూడా వేగం పుంజుకోవడం లేదు.ఇప్పటికీ 85శాతం బడుల్లోకంప్యూటర్లు లేవు.ఉపాధ్యాయుల కొరత ఉన్నా నియామకాలు చేపట్టడం లేదు. 6వేలకుపైగా బడుల్లో ఒక్క ఉపాధ్యాయుడే ఐదు తరగతులు బోధించాల్సి వస్తుంది.బడి పారిశుధ్యం నిర్వహణ కోసం స్కావెంజర్లు లేరు. వాచ్మన్లు లేరు. పాఠ్యపుస్తకాలు, దుస్తులు సకాలంలో అందడం లేదు. గత అనుభవాలు, వివిధ రకాల ఖాళీలతో పాఠశాలల పర్యవేక్షణ పడకేసింది. 602 మండలాల్లో కేవలం 17 చోట్ల మాత్రమే రెగ్యులర్ ఎంఈఓలు ఉన్నారు. పిజిహెచ్ఎమ్‌లకు ఒక్కొక్కరికి నాలుగు, ఐదు మండలాలచొప్పున అదనపు బాధ్యతలు ఇవ్వడంతో అటు ఉన్నతపాఠశాల, ఇటు ప్రాథమిక పాఠశాలలో పర్యవేక్షణ కుంటుపడుతుంది. ప్రాంతీయ విద్యాధికారులు, జిల్లా విద్యాధికారులు, జిల్లా ఉప విద్యాధికారుల పోస్టులు ఇలా విద్యావ్యవస్థ మొత్తం ఖాళీలతో కూనరిల్లుతూ, పర్యవేక్షణలోపాలతో ప్రమాణాలు పడిపోతున్నట్లు అసర్ సర్వే 2022 చెప్తుంది. అంతేకాదు గతంకంటే గణనీయంగా పడిపోయినట్లు తెలిపింది. ఇలా ప్రభుత్వం లోపాలను కప్పిపుచ్చుకుంటూ సమస్యల పరిష్కారం చేయకుండా ఉపాధ్యాయులను సమాజంలో తక్కువ చేయడం భావ్యమా!ప్రభుత్వ బడిని ప్రయోగశాలగా మార్చినారు.ఇవిప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు పిల్లలు వెళ్లడానికి తోడ్పాటు కావా! అది మీకు తెలియదా! కరోనా మహమ్మారి మరణ మృదంగం వెరిసి విద్యార్థుల్లో మాతృభాష, గణితం మిగతా విషయాలలో కనీస సామర్థ్యాల వెనుకబాటతనంతో విద్యార్థులు కాలం వెల్లదీస్తున్నారు. మరోవైపు భాషా పరిజ్ఞానంలో బలమైన పునాదుల కోసం ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక గ్రంథాలయాల ఏర్పాటు కోసం అమెరికాకు చెందిన జాన్‌ఉడ్ సంస్థ మనదేశంలో 17రాష్ట్రాల్లో పనిచేస్తుండగా వాటిలో తెలంగాణ ఒకటి. ఇక్కడ ఎనిమిది వందల పాఠశాలలో ఈ తరహా గ్రంథాలయాలు ఇప్పటికే ఉండగా, ప్రభుత్వంతో కలిసి మరో 2,400 పాఠశాలలో గ్రంథాలయాలు ఏర్పాటు చేయబోతుంది. వీటి ద్వారా సుమారు 1.8 లక్షల మంది విద్యార్థులు లబ్ధి పొందనున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుంచి ఐదవ తరగతి విద్యార్థులకు మాతృభాష లేదా ప్రాంతీయ భాషల్లో చదవడం, రాయడం భాషా ప్రయోజనాలు చేకూర్చడం, జ్ఞాపకశక్తిని పెంచడం వంటి అంశాలపై రీడ్ టు రూమ్ దృష్టి పెడుతుంది. ఆకర్షణీయ పుస్తకాలు ఆకట్టుకునే కథలు ఉండేలా చూస్తున్నారు. ప్రాథమిక స్థాయిలో ఈ ప్రత్యేక గ్రంథాలయాల ద్వారా 2025 నాటికి 5వ తరగతిలోపు విద్యార్థులందరిలో భాషా నైపుణ్యాలను నేర్పడం లక్ష్యంగా రీడ్ టురూమ్ గ్రంథాలయాలు పనిచేయబోతున్నాయని తెలియచేస్తున్నారు. ఏ విషయాన్ని అవగాహన చేసుకోవాలన్నా భాషపై పట్టురావాలి. భాషాపరమైన వెనుకబాటు ఉంటే ఇతర సబ్జెక్టుల్లో రాణించలేరు. ఈ సమస్య పరిష్కరించబడాలన్నా పాఠశాల విద్య బాగుపడాలన్నా క్షేత్రస్థాయిలో ఇన్నాళ్ల నిర్లక్ష్యం వీడి ప్రభుత్వాలు టైం బాండ్ ప్రోగ్రాంతో బడులను సకల సౌకర్యాలతో ఎలాంటి ఖాళీలు, సమస్యలు లేనివిధంగా సర్వహంగులతో తయారు చేయాల్సి ఉంది. ప్రభుత్వబడంటే? సమాజ ఆస్తి. అది విలువలు, సమానత్వం, నైతికత పరిపూర్ణమైన వ్యక్తిత్వం గల పౌరులను తయారు చేసే కేంద్ర బిందువు. జీవితాన్ని నిలబెట్టే నాణ్యమైన విద్య పొందడం బాలబాలికల ప్రాథమిక హక్కు. విద్యావ్యాపారాన్ని ఆపి కామన్ స్కూల్ విధానంలో అందరికీ ఉచిత నాణ్యమైన విద్యను అందించాలి. ●

# రష్యాతో శాంతి సమావేశం జరిగేనా?

కనుమ ఎల్లారెడ్డి

యుద్ధంతో అలసిపోయి రెండు దేశాలు ఇప్పుడు శాంతి సమావేశం కోసం ఎదురుచూస్తున్నాయి. ఈ విషయంలో రష్యా కంటె ఉక్రెయిన్ ముందు వరుసలో ఉంది. మొన్నటికీ మొన్న రష్యా భీకర దాడులతో దద్దరిల్లిన ఉక్రయిన్ చిగురుటాకులా వణికిపోయింది. ఉక్రెయిన్ మునుపెన్నడూ లేని భారీ నష్టాన్ని మూటగట్టుకుంది. ఉక్రెయిన్ ఓ మరుభూమిని తలపిస్తోంది. పాపం జెలెన్‌స్కీకి ఏమి తోచడం లేదు. అమెరికా అందించిన సహాయంతో రష్యాపై దాడిచేసినా భారీ నష్టం ఉక్రెయిన్‌కే సంభవించింది. ఇప్పుడు ఎటూ తేల్చుకోలేని స్థితిలో జెలెన్‌స్కీ ఉన్నాడు. యుద్ధంలో రష్యా కంటే ఉక్రెయిన్ ఎక్కువగా నష్టపోయింది. యుద్ధం జులై నెల నాటికి ముగిసిపోవాలని జెలెన్‌స్కీ భావిస్తున్నాడు. 'నాటో'లో సభ్యత్వంపై, యూరోపియన్ యూనియన్‌లో ఉక్రెయిన్ చేరికపై ఓ స్పష్టమైన ప్రకటన వస్తుందని జెలెన్‌స్కీ భావిస్తున్నాడు. అయితే ఇది అంత సులభమైనది కాదని విశ్లేషకుల అభిప్రాయం. దీన్నిబట్టి చూస్తే జెలెన్‌స్కీ వెనక్కి తగ్గినట్లుగా తెలుస్తోంది. జులై మాసంలో మల్దవాలో జరిగే నాటో సమావేశంలో మాకు ఓ ఉపయుక్తమైన నిర్ణయం వస్తుందని వెల్లడించాడు. ఎటుతిరిగి రష్యాతో యుద్ధం ముగించడానికే మొగ్గు చూపుతున్నాడు. ఈ దిశలో రష్యాతో శాంతిసమావేశం కోసం తాను సిద్ధమని ప్రకటించాడు. ఉక్రెయిన్ నాటోలో చేరకుండా ఎప్పటిలా రష్యాతోనే ఉండాలి. లేదా స్వతంత్రంగా ఉంటూ రష్యాకు అనుకూలంగా ఉండాలి. అప్పుడే శాంతి సమావేశం అని రష్యా భావిస్తుంది. కానీ ఈ శాంతి సమావేశంలో ఇరునేతలు తమతమ వైఖరి ప్రకటిస్తారా అనేది ప్రశ్న. మేము



ముందు నుంచి చెప్పేది ఉక్రెయిన్ నాటోలో సభ్యత్వం ఉండకూడదనే విషయాన్ని రష్యా గట్టిగా ప్రస్తావించవచ్చు. మరి ఏమి ఆశించి జెలెన్‌స్కీ శాంతి సమావేశం అంటున్నాడు అర్థం కాని విషయం. ఒకవేళ రష్యా శాంతి సమావేశం ప్రతిపాదన తీసుకువస్తే ఉక్రెయిన్ నాటోలో చేరడానికి ఏమాత్రం ఇష్టపడదు. శాంతికోసం పలు దేశాలు ప్రయత్నం చేశాయి. వచ్చిన ప్రతి అవకాశాన్ని జెలెన్‌స్కీ జారవిడుచుకున్నాడు. ఇప్పుడు రష్యాతో శాంతి సమావేశం అని ఎలా అనగలుగుతున్నాడు. పైగా నాటో సమావేశంలో నలభై దేశాల యూరోపియన్ ప్రతినిధులు పాల్గొంటున్నారు. ఈ సమావేశంలోనే యుద్ధం ముగింపుపై మంచి నిర్ణయం వెలువడుతుందని ఉక్రెయిన్ ఆశాభావం. శాంతి సమావేశంపై ఉక్రెయిన్ గంపెడంత ఆశపెట్టుకుంది. అయితే ఇది ఉక్రెయిన్ అనుకున్నట్లుగా ఉండదు. ఉక్రెయిన్ నాటోలో చేరడం రష్యాకు సుతరాము ఇష్టం లేదు.అది ఉక్రెయిన్ ముందుగా గ్రహించి రష్యాతో సానుకూల దృక్పథంతో వ్యవహరించి ఉంటే పరిస్థితి ఇంతవరకు వచ్చేది కాదు. ఇప్పుడు జెలెన్‌స్కీ యుద్ధ నష్టాన్ని, భయానక వాతావరణాన్ని చవిచూశాడు. ముఖ్యంగా పౌరులు వ్యతిరేక భావంతో ఉన్నారు. అక్కడి ప్రజల ఉద్దేశం జెలెన్‌స్కీ పశ్చిమ దేశాల ఉచ్చులో పడి ఉక్రెయిన్‌ను ఇంతవరకు తీసుకువచ్చాడని అభిప్రాయపడుతున్నారు. ఉక్రెయిన్ ప్రజలు కూడా యుద్ధానికి అలవాటు పడి బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. రష్యా శాంతి సమావేశంలో నాటో ప్రతినిధులు పాల్గొంటారు. కనుక రష్యా చెప్పే అంశాన్ని ఉక్రెయిన్ గ్రహించాలి. అంగీకరించాలి. అప్పుడే శాంతి సమావేశం సఫలం కాగలదు. లేదంటే రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఆగకుండా కొనసాగుతూనే ఉంటుంది. ●

# రాజ్యాధికారంలో బిసిల వాటా ఎంత?

పోలం సైదులు

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76సంవత్సరాలు అయినప్పటికీ అటు దేశంలో, ఇటురాష్ట్రంలో సగానికిపైగా బిసిల జనాభా ఉన్నప్పటికి రాజ్యాధికారంలో వారికి రావాల్సిన వాటా దక్కకపోవడం దురదృష్టకరం. 1956 నవంబర్ 1న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరించాక మొట్టమొదటగా ప్రజానేత, దళితుడు నీలంసంజీవయ్య ఉమ్మడి రాష్ట్రానికి రెండు సంవత్సరాలుపాటు ముఖ్యమంత్రి పీఠం అధిరోహిస్తే, 2014 జూన్ 2న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించేంతవరకు 16 మంది ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహిస్తే అందులో 15 మంది 10 శాతంలోపు జనాభా కలిగిన అగ్రవర్ణాల సామాజికవర్గం అయితే ఒక్కే ఒక్కరు నీలం సంజీవయ్య కావడం గమనార్హం. 1958 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిసి జాబితాలో 93 కులాలు ఉంటే 2014లో తెలంగాణ ఏర్పడే నాటికి వాటిసంఖ్య 138కి చేరింది.కానీ ప్రత్యేకతెలంగాణ రాష్ట్రంఏర్పడ్డాక ప్రభుత్వం ఆగస్టు 16, 2014న బిసి జాబితాలోని 26కులాలు కేవలం ఆంధ్రప్రదేశ్‌కు చెందినవని వాటిని తొలగించి 112 కులాలున్నట్లు ప్రకటించింది. 2021లో పార్లమెంటులో 127వ రాజ్యాంగ సవరణ చేస్తూ మరికొన్ని కులాలను బిసిల జాబితాలో కల్పగా ఆ తర్వాత మరో 17 బిసి ఉపకులాలను ఈ జాబితాలో కలుపుతూ మొత్తం 129 బిసి కులాలున్నట్లు నిర్ధారించింది. ఆ తర్వాత మరికొన్ని బిసి ఉపకులాలు మమ్మల్ని బిసిజాబితాలో చేర్చాలని దేశంలోని అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కో విధంగా ఉన్నది.కావున ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను ఆశ్రయించాలని కోరగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వానికి మరో 26 బిసి ఉపకులాలు తమను బిసి జాబితాలో చేర్చాలని విన్నవించుకోవడం జరిగింది. ఒకవేళ ప్రభుత్వం సానుకూలంగా స్వీకరిస్తే బిసి ఉమ్మడి జాబితాలో మొత్తం 155 కులాలకు చేరుకోవడం జరుగుతుంది. ప్రస్తుతం రాష్ట్రంలోనే బిసి జాబితాలోని గ్రూపులను పరిశీలిస్తే 57 కులాలు 9 శాతం జనాభాతో బిసి-ఎలో కొనసాగుతూ ఏడుశాతం రిజర్వేషన్ పొందుతుండగా, 28 కులాలు, 15 శాతం జనాభాతో బిసి-బిలో ఉంటూ 10శాతంరిజర్వేషన కలిగి ఉంటే,40 కులాలు 28 శాతం జనాభాతో బిసి-డీలో కొనసాగుతూ కేవలం 7 శాతం రిజర్వేషన్స్‌కు నోచుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత బిసి జాబితాలో మొత్తం 125కులాలు 52 శాతం జనాభాతో 24 శాతం రిజర్వేషన్ పొందుతూ రోజురోజుకు అత్యంత వెనుకబాటుతనానికి గురవుతూ వస్తున్నదని అవగతమవుతుంది. రిజర్వేషన్లకు, రాజ్యాధికారానికి మధ్య అవినాభావ సంబంధం ఉంటుంది. నేడు బిసికులాలు రాజ్యాధికారంలో తమకు రావాల్సినవాటా పొందలేకపోవడానికి కారణం విద్య, ఉద్యోగ, ఆర్థిక సామాజిక రంగాలలో వెనుకబాటుతనానికి గురికావడం. అందుకే భారత రాజ్యాంగంలోనే ఆర్టికల్ 15(4), 16(4)లలో వెనుకబడిన కులాలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించి సామాజిక న్యాయం చేయాలని, అలాగే 243డి-(6) 243టి-(6) ప్రకారం స్థానికసంస్థలలో వారికి రిజర్వేషన్లు కల్పించాలని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆనాడే రాజ్యాంగంలో పొందుపరచడం జరిగింది. కానీ పాలకపక్షాలు వెనుకబడిన తరగతులపై చూపిన కపటప్రేమ ప్రతి ఒక్కరికి అర్థంకాకమానదు. నిజంగానే పాలకపక్షాలకు బిసిలపట్ల ప్రేమ ఉంటే స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ప్రతి పదిసంవత్సరాలకు ఒకసారి జనాభా లెక్కలను చూపే పాలకపక్షాలకు కులాలవారీగా విడుదల చేయకపోవడానికి గల కారణాలు ఏమిటి? ప్రతిపక్షాలు మేము అధికారంలోకి వస్తే కులజనగణన చేపడతామని చెప్పడం, అధికారంలోకి వచ్చాక పట్టించుకోకపోవడం మరల ప్రతిపక్షంలోఉన్నవారు అదేమాట చెప్పడం వెనకాలగల మతలబుఏమిటి? అంతెందుకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రభుత్వం 'సమగ్ర కుటుంబసర్వే' పేరిట ఒక్కరోజులోనే ప్రజల నుండి అన్నిరకాల వివరాలను సేకరించి నమోదుపరిచి దేశంలోనే రికార్డు సాధించిన ప్రభుత్వం కులాలవారిగా వాటి వివరాలను ప్రజలకు అందుబాటులోకి తేకపోవడానికి గలకారణంఏమై ఉంటుందో అందరికీ అర్థమవుతూనే ఉన్నది. 10శాతం జనాభా లోపు ఉన్న అగ్రవర్ణాలకు ఈడబ్ల్యూఎస్ పేరుతో ఎవ్వరు అడగక మునుపే రాత్రికిరాత్రి పార్లమెంటులో చట్టం చేసి పదిశాతం రిజర్వేషన్ కల్పించడం మన రాష్ట్రంతోపాటు పలురాష్ట్రాలలో అమలు పరచడం జరిగిపోయింది.ఈ మధ్యన రాష్ట్రంలో భర్తీచేసిన నియామకాల రోస్టర్ విధానం పరిశీలిస్తే వెనుకబడిన తరగతుల కంటే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కారణంగా అగ్రవర్ణాలకే అత్యధికపోస్టులు ఉండడం, 52శాతం జనాభా కలిగిన బిసిలకు 24 శాతం రిజర్వేషన్స్ ఉండడం, బిసిలలో సైతం కొన్నికులాలకు రిజర్వేషన్ ఫలాలు అందక సాగిస్తున్న పోరాట ఉద్యమాలు ప్రభుత్వాలకు ఎందుకు కనిపించడంలేదో అర్థంకాని పరిస్థితి. ప్రజాస్వామిక దేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతిపౌరుడికి ఓటుహక్కు పొందడం స్థానిక సంస్థలలో 21 సంవత్సరాలకు చట్టసభలలో 25సంవత్సరాలకు పోటీ చేయడానికి ప్రతిఒక్కరికి రాజ్యాంగపరంగా అర్హత ఉన్నప్పటికీ రాజకీయరంగంలో బిసిలు వెనుకబడటానికి అనేక కారణాలు లేకపోలేవు. రాష్ట్రంలో 52 శాతం, బిసిలు ఏకమైతే రాజ్యాధికారం ఎటుపోదు.కానీ బిసిలు కేవలం ఓటుబ్యాంకుగా మారడానికి ప్రత్యేక కారణం ముమ్మాటికి అగ్రవర్ణాలు ప్రధానకారణమైన బిసి కులాల మధ్య చిచ్చుపెట్టడం, ఐక్యతగా ఏర్పడకుండా విభజించు పాలించు అనే ధోరణి అవలంబించడం, అగ్రవర్ణాలకు చెందినవారే రాజకీయ పార్టీలను స్థాపించి అధ్యక్షులుగా కొనసాగుతూ వారి సామాజిక వర్గానికి అత్యధిక ప్రాధాన్యతగా సీట్లు కేటాయించడం, విద్యా, ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించకుండా ఆర్థిక వెనుకబాటు తనానికి గురిచేయడం,రాజకీయాలంటే కేవలం డబ్బున్న వాళ్లకే సాధ్య మనేలా వాతావరణాన్ని సృష్టించడం, సమాజంలో జరుగుతున్న అసమానతను, సామాజిక రుగ్మతలకు గల కారణాలను వివరిస్తూ ప్రజలను చైతన్యపరిచే బిసినాయకులను ఇబ్బంది పెట్టడం, బెదిరించడం, అప్పటికీ వీలుకాకపోతే లేనిపోని ఆశలను ఎరగావేసి తమవైపు తిప్పుకోవడం, అధికారయంత్రాంగాన్ని ఉపయోగించు కుంటూ రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ, రాజ్యాధికారాన్ని బిసిలకు అందనిద్రాక్షగా మిగిల్చారని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు. ●

## పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణకు... -మేయర్ ఆటోలో, కమిషనర్ సైకిల్ పై...



### నగర ప్రజల సహకరించాలని సూచన

విశాఖపట్నం, జూన్ 5, ప్రభాతవార్త

కాలుష్య నియంత్రణకు నగర ప్రజలంతా సహరించాలని మేయర్ గొలగాని హరివెంకటకుమారి, జీవీ ఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ విజ్ఞప్తి చేశారు. వారాని కొక్కరోజైనా మిగతా 7లో

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శ్రీ సత్యసాయి భజన మండలి మొక్కలు నాటడం కార్యక్రమం

విశాఖపట్నం, జూన్ 5, ప్రభాతవార్త

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శ్రీ సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో జరిగిన మొక్కలు నాటడం కార్యక్రమం మంచి శుభపరిణామం ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ వెచలపు దొరబాబుకి ఉప సర్పంచ్ కోరుకోలు లక్ష్మికి వార్డు మెంబర్స్‌కి గ్రామ సెక్రటరీ భాగ్యలక్ష్మి, సత్యసాయి సభ్యులు కిల్లాడా కృష్ణ గొరిపాటి రాము వీరికి మిగతా 7లో



# భూములను విచ్చలవిడిగా దోచుకున్న వైసీపీ

### మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు



7లో

# నాడు తండ్రి ఉత్తరాంధ్ర టైగర్... నేడు తనయుడు అమర్నాధ్ అదే బాట..

- జగనన్న ఆశయాలను పాటిస్తూ ప్రజల్లో నమ్మకం కలిగించిన అమర్ - ఒడిశా రాష్ట్రంలో రైలు ప్రమాద బాధితులకు అండగా....
- అమర్నాధ్‌ను శభాష్ అన్న ప్రజలు... - మంత్రి అమర్నాధ్‌ను మెచ్చుకున్న జగన్...





7లో

# మురుగు తీసేందుకు ప్రత్యేక వాహనం

-భవిష్యత్తులో అన్ని రంగాల్లోనూ ఏపీ నంబర్ 1 కావాలి : వైవి సుబ్బారెడ్డి - జీవిఎంసీ ఆధ్వర్యంలో ఎకో-వైజాగ్‌కు హాజరైన మేయర్, కలెక్టర్ సహా ప్రముఖులు




7లో



## అనేక మైలురాళ్లు, కొన్ని విషాదాలతో నిండిన భారత రైల్వేల 170 ఏళ్ల చరిత్ర

### మద్రాసులో 1837లో కదిలిన మొదటి సరకు (గ్రానైట్) రవాణా రైలు

### ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, జూన్ 5, ప్రభాతవార్త

ఒడిశాలో శుక్రవారం జరిగిన ఘోర రైలు ప్రమాదంపై అంతర్జాతీయ మీడియా దృష్టి సారించిందని, 21వ శతాబ్దంలో జరిగిన ఈ అతి పెద్ద రైలు దుర్ఘటన వివరాలు ఇస్తూనే భారత రైల్వేల చరిత్రను, దాని విశిష్టతను ఈ ప్రపంచ వార్తా సంస్థలు అందరికీ తెలియజేస్తున్నాయని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా సోమవారం ఈ అంశానికి సంబంధించి పలు విషయాలు వెల్లడించారు. బ్రిటీష్ వారి పాలనలోని భారతదేశంలో 1853లో అంటే 170 ఏళ్ల క్రితం ప్రవేశపెట్టిన భారత రైల్వే వ్యవస్థ శరవేగంతో అభివృద్ధి సాధించింది. దేశంలో ప్రయాణికులను వారి గమ్యాలకు చేర్చడమే గాక, ఇతర సాంప్రదాయ సరకు రవాణా పద్ధతులతో పోల్చితే రైల్వేలు అంతే సామర్థ్యతో, ఇంకాస్త చౌకగా వస్తు రవాణా చేయడం ద్వారా భారత ప్రగతిలో కీలకపాత్ర పోషిస్తోందని అన్నారు. 1991 నుంచి దేశ ఆర్థిక వ్యవస్థతో పాటే రోడ్డు మార్గాలు విపరీతంగా విస్తరించినా గాని పెరుగుతున్న వాణిజ్య అవసరాలకు అనుగుణంగా భారత రైల్వేలు వృద్ధి చెందాయే గాని వెనుకబడ లేదు. భారతదేశంలో మిగతా 7లో

## డాక్టర్ స్వామిని ఇంత అమానవీయంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను... మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం, జూన్ 5, ప్రభాతవార్త

రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం వచ్చాక దళితులపై దాడులు, దౌర్జన్యాలు అధికమయ్యాయని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. దళిత మేధావి డా.బాలవీరాంజనేయ స్వామి జగన్ సర్కారు అవినీతిని ప్రశ్నిస్తున్నారనే నెపంతో టార్గెట్ చేసి మరీ వేధిస్తున్నారని ఇది వైసీపీ నేతలు దళితులపైన చేస్తున్న దుర్మార్గమైన చర్యలకు ఇది పరాకాష్ట అని ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రతిపక్షాలు పోరాడటం సర్వసాధారణం అని కానీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒక ప్రతిపక్ష ఎమ్మెల్యే ఇంటిముట్టడికి అధికార పార్టీ పిలుపునివ్వడం హాస్యస్పదంగా ఉందని ఆయన అన్నారు. నాడు అసెంబ్లీలో దాడి నుంచి ఈ రోజు ఎమ్మెల్యే ఇల్లు ముట్టడించడం, దాడి చేసి చొక్కా చిపి అవమానించడమే కాకా మళ్లీ ఆయన్నే అరెస్ట్ చేయడం దళిత నాయకుడైన స్వామి గొంతు నొక్కేందుకు ఈ ప్రభుత్వం చేస్తున్న కుట్ర ఇది అని డా.స్వామిని ఇంత అమానవీయంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను అని ఆయన తెలిపారు.

## ప్రేమ విఫలమై యువకుడు ఆత్మహత్య 7లో

# రైలు ప్రమాద ఘటనలో క్షతగాత్రులకు చెక్కులు అందజేసిన మంత్రి అమర్నాధ్

### బాధిత కుటుంబాలకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా





7లో

# కాలుష్యరహిత ఆంధ్రప్రదేశ్‌కు సహకరిద్దాం

### నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు



7లో



## నిషేధిత భూములపై ప్రభుత్వం కీలక ముందడుగు

- 22ఏ దరఖాస్తుల పరిష్కారానికి రిటైర్డ్ జడ్జిల నేతృత్వంలో కమిటీలు -తొలుత విశాఖ, విజయవాడ, తిరుపతిలో ఏర్పాటు - కమిటీలు సిఫార్సులు ఆధారంగా నిషేధిత భూములపై కలెక్టర్లకు నిర్ణయాధికారం - విలువ రూ. 50 కోట్లకు పైగా ఉంటే ప్రభుత్వానికి సమాచారం ఇవ్వాలి - జీవో నెంబర్ 681 విడుదల - దీర్ఘకాలిక కేసుల పరిష్కారానికి తొలగిన అడ్డంకులు

విశాఖపట్నం, జూన్ 5, ప్రభాతవార్త

దీర్ఘకాలంగా నిషేధిత ఆస్తుల జాబితాలో ఉన్న భూములు (22-ఏ) సమస్యలను పరిష్కరించే దిశగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడగు వేసింది. ఏళ్ల తరబడి పెద్దఎత్తున పేరుకుపోయిన 22ఏ దరఖాస్తులను వేగంగా పరిష్కరించడమే లక్ష్యంగా రిటైర్డ్ జిల్లా జడ్జిల నేతృత్వంలో ప్రత్యేక కమిటీలను నియమించాలని నిర్ణయించింది. తొలుత విశాఖపట్నం విజయవాడ, తిరుపతి జిల్లాల్లో ఏర్పాటయ్యే ఈ కమిటీలు 22ఏ దరఖాస్తులను పరిశీలించి క్లియరెన్స్‌కు జిల్లా కలెక్టర్లుకు స్పష్టమైన మిగతా 7లో

## తహాశీల్దార్లకు బదిలీలు 7లో

## కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటన వాయిదా

11న విశాఖలో బహిరంగ సభతో పాటు పర్యటన
: భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ



7లో

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

-ఘనంగా పర్యావరణ పరిరక్షణ ర్యాలీ
-ప్రతి మొక్క ఒక ఆక్సిజన్ సిలిండర్



7లో



## విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ట గోడ పత్రికా ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం



మాడుగుల, జూన్ 5, ప్రభాతవార్త

దేవరపల్లి మండలం ఎం.అలమండ గ్రామంలోని శ్రీ గణపతి సహిత శ్రీ సీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయ శ్రీ శిరిడి సాయినాథ విగ్రహ ధ్వజ స్తంభ సహిత శీఘ్ర ప్రతిష్ట మహోత్సవ వేడుక ఆహ్వాన గోడ పత్రికను సోమవారం తారువలోని క్యాంపు కార్యాలయంలోఉప ముఖ్యంత్రి బూడి ముత్యాలనాయుడు ఆవిష్కరించారు. ఈ నెల 10న ఈ కార్యక్రమాన్ని అతి వైభవంగా ఆలయ కమిటీ వారు నిర్వహించనున్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పోతల లక్ష్మీ శంకరరావు, గ్రామ సర్పంచ్, గవర కార్పోరేషన్ డైరెక్టర్ దాడి జగన్, పోతల నానాజీ, బొడ్డు రాధకృష్ణ పాల్గొన్నారు.

## వాడవాడలా పర్యావరణ దినోత్సవ వేడుకలు



మాడుగుల, జూన్ 5, ప్రభాతవార్త

అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవ వేడుకలు సోమవారం మాడుగుల ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన మొక్కల నాటి కార్యక్రమాన్ని నిర్వహించారు. మాడుగుల ప్రాజెక్టు పరిధిలో గల అన్ని అంగన్వాడి కేంద్రాలలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామంటూ సిడిపిఓ ఆధ్వర్యంలో ప్రతిన బూనారు.

## అమ్మలు గన్న అమ్మ మాడుగుల మోదకొండమ్మ

**కోర్కెలు తీర్చే కల్పవల్లి మోదమ్మ -నేడు అమ్మవారి జాతర.. ఏర్పాట్లు పూర్తి -వీధి వీధిన సంస్కృతి కార్యక్రమాలు -పెద్ద ఎత్తున పోలీస్ బందోబస్తు**



మాడుగుల, జూన్ 5, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం, ఈ ప్రాంత ఇలవేల్పు శ్రీ మాడుగుల మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అని ఏర్పాట్లు చేశారు. అమ్మలగన్న అమ్మగా, కోరికలు తీర్చి కల్పవల్లిగా అమ్మవారిని కోట్లాదిమంది భక్తులు కొలుస్తూ ఉంటారు. దీంతో ప్రతిరోజు కూడా అమ్మను దర్శించేందుకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ఉభయ గోదావరి జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి దర్శించుకుంటారు. అత్యంత ప్రతిష్టకరమైన ఈ జాతర పూర్తి విజయవంతం అయ్యేందుకు ఇప్పటికే ఉపముఖ్యమంత్రి ఆలయ గౌరవ అధ్యక్షులు బూడి ముత్యాలనాయుడు అధ్యక్షతన అధికారులు ప్రజాప్రతినిధులు ఆలయ కమిటీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం కూడా నిర్వహించి తమ చర్యలు చేపట్టారు. గత నెల తొమ్మిదో తేదీన కొలువు ప్రారంభించారు. ఈనెల 6వ తేదీ అమ్మవారి ముగింపు జాతరతో కొలువు ముగుస్తుంది. ఎందుకు సంబంధించి గ్రామ ప్రధాన రహదారిలో విద్యుదీకరణ భారీ కటౌట్లు ఏర్పాటు చేశారు. విశాఖ డైరీ సహకారంతో గ్రామంలో మంచినీటి సరఫరా ప్రారంభించారు. గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో గ్రామంలో ముమ్మర పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అలాగే పండగ రోజు ప్రత్యేక వైద్య శిబిరాలు చలివేంద్రాలు నిర్వహించనున్నారు. వివిధ సంస్థలు సంఘాలు ఆధ్వర్యంలో ఉచిత భోజన సౌకర్యాలు మజ్జిగ పంపిణీ వంటి సేవ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. జాతర సందర్భంగా ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు ఉన్నతాధికారుల ఆదేశాలతో కేకోటపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ తాతారావు ఆధ్వర్యంలో సుమారు 230 మంది పోలీసు బందోబస్తు ప్రత్యేక గస్తీ నిర్వహిస్తున్నారు. పండగ రోజు ఎలాంటి వాహనాలు బస్టాండ్‌కి రాకుండా హైస్కూల్ నుంచి గ్రామంలోకి వెళ్లేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. స్థానిక ఎస్సై దామోదర్ నాయుడు ఆధ్వర్యంలో గ్రామంలో వివిధ ప్రాంతాలు పరిశీలించి వాహనాలు నిలిపి చేసేందుకు ఏర్పాట్లు చేశారు. సోమవారం సిఐ తాతారావు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పుప్పల అప్పలరాజు ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. పండుగ రోజు ఎటువంటి సంఘటనలు ఎదురుగాకుండా ప్రజలందరూ సహకరించాలని ఇటు పోలీసు వారు కమిటీ వారు కోరుతున్నారు. నర్సీపట్నం డిఎల్పిఓ ఆధ్వర్యంలో మాడుగులలో ప్రత్యేక పారిశుధ్య పనులు పర్యవేక్షిస్తున్నారు. ఈ ఏడాది హైదరాబాద్ వారి సురభి నాటకోత్సవాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ నెల ఏడో తేదీ వరకు ఈ కార్యక్రమాలు కొనసాగిస్తారు. పండగ రోజు దుర్గమ్మ గుడి, దేవి స్టేజి, సతకం పట్టు, రావి చెట్టు జంక్షన్, గవరవీధి, జవ్వాది గెడ్డ జంక్షన్, పశువుల ఆస్పత్రి, శ్రీనివాస థియేటర్ చోట్ల సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సాయంత్రం 6 గంటలకు అమ్మవారి శతకం పట్టు నుంచి పెద్ద ఎత్తున నేల వేషాలు, మేళ తాళాలు, కోలాటాలు తప్పిడి గుళ్ళు బల్ల వేషాలతో గ్రామపరవీధుల్లో అమ్మవారి జాతర అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉత్సవ సందర్భంగా ఆలయం వద్ద జంతుబలి నిషేధించారు. అమ్మవారి జాతరను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు పుప్పల అప్పలరాజు, సభ్యులు యస్ శ్రీనివాసరావు, డి సూర్యారావు, బీహెచ్ పైడయ్యనాయుడు, ఇతర కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## పారిశుధ్య పనులను పరిశీలించిన డిపిఓ శిరీష రాణి



మాడుగుల, జూన్ 5, ప్రభాతవార్త

మాడుగుల గ్రామంలో మంగళవారం గ్రామదేవత శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర నిర్వహిస్తున్న నేపథ్యంలో పంచాయితీలో జరుగుతున్న ప్రత్యేక పారిశుధ్య పనులను జిల్లా పంచాయితీ అధికారిణీ ఆర్ శిరీష రాణి సోమవారం సాయంత్రం పరిశీలించారు. నర్సీపట్నం డివిఎల్పిఓ, గ్రామ సర్పంచ్ కళావతితో కలిసి ఆమె వివిధ వీధుల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించి సిబ్బందికి అధికారులకు తగు సూచనలు చేశారు. ముఖ్యంగా పండగ రోజు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు రోడ్లపై చెత్తాచెదారాలు ప్లాస్టిక్ బాటిల్స్ వాటర్ ప్యాకెట్లు వంటివి రోడ్లు ఇరువైపున బ్లీచింగ్ చల్లాలని, కాలువల్లో ఫినాయిల్ పిచికారి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి సిబ్బందితో సమీక్ష జరిపారు. ఆలయ కమిటీ వారు కూడా డిపిఓను మర్యాదపూర్వంగా కలుసుకున్నారు.

## ఘనంగా శ్రీ పైడితల్లి అమ్మవారు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం



మాడుగుల, జూన్ 5, ప్రభాతవార్త

దేవరాపల్లి మండలం కొత్తూరు ముత్యాలంపాలెం గ్రామం శివారు దొరలు కల్లాలులో శ్రీ పైడితల్లి అమ్మవారు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ ఉత్సవానికి మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేయగా కమిటీ వారు పైలాను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎ.కొత్తపల్లి మాజీ సర్పంచ్ పెద్దాద వెంకటరమణ, కె.ఎం.పాలెం మాజీ సర్పంచ్ గంధం జగన్, కృష్ణ, గురువునాయుడు, చిన ఎరుకునాయుడు, లెక్కల సత్యనారాయణ, గ్రటేడ్డి కొండలరావు. గ్రామ యువకులు పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి శిక్షణ శిబిరం



మాధవధార, జూన్ 5, ప్రభాతవార్త

జీవీఎంసీ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల కే.కాలనీ నందు వేసవి శిక్షణ శిబిరం గత నెల అనగా 22న ప్రారంభమై 15 రోజులు పాటు దిగ్విజయంగా నిర్వహించబడింది. శిక్షణ శిబిరం మొత్తంగా ఫిజికల్ డైరెక్టర్ స్వరూపారని ఆధ్వర్యంలో జరిగింది. ముగింపు కార్యక్రమాన్ని పాఠశాల స్థాయిలో ప్రధానోపాధ్యాయిని సాయిలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. క్రీడాకారులను (విద్యార్థులను) ప్రోత్సహించిన ఫిజికల్ డైరెక్టర్ స్వరూపారాణిని, అదేవిధంగా మూడు క్రీడలు అనగా బాక్సింగ్, చెస్ బాక్సింగ్, క్యారమ్స్, ఆటలలో ప్రతిభను కనపరచడానికి శిక్షణనిచ్చిన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నుండి మల్లికార్జున, చెస్ బాక్సింగ్లో పాఠశాల పూర్వ విద్యార్థిని నవ్య, క్యారమ్స్‌లో ఫిసికల్ డైరెక్టర్ స్వరూపారాణి, విద్యార్థులకు చక్కటి తర్ఫీదును అందజేశారని, వారి సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో భాగస్వాములైన సచివాలయ ఆరోగ్య కార్యదర్శి, ఎమినిటీస్ కార్యదర్శి, ఇతర కార్యదర్శులు పాల్గొని విద్యార్థులకు ప్రతిరోజూ కార్పొరేషన్ తరపున డైట్ సకాలంలో అందించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. జీవీఎంసీ పరిధిలో ఉన్న మొత్తం శిక్షణ శిబిరాలలో పాల్గొన్న వారికి 7న స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో మేయర్, కమిషనర్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్స్ అందజేయబడతాయని ఆరోజు అందరూ పాల్గొనాలని కోరుతూ కార్యక్రమాన్ని ముగించారు.

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వినతుల వెల్లువ

**వినుతుల పరిష్కారానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే గొల్ల బాబురావు**



కోటవురట్ల, జూన్ 5, ప్రభాతవార్త

కోటవురట్ల మండలంలో పలు గ్రామాల్లో ఎమ్మెల్యే గొల్ల బాబురావు పర్యటించారు. సోమవారం కోటవురట్ల మండలం పాములవాక సచివాలయం పరిధిలో ఉన్న భీమిరెడ్డిపాలెం, కన్నూరుపాలెం, సుర్లవానిపాలెంలో ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు అన్నారు. ఆయన గ్రామంలో పర్యటించి ప్రజలను కలిసి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తన వద్దకు తీసుకు వచ్చిన అడవి రాజులు బాబు గుడి నిర్మాణం పూర్తి చేయాలని సుర్లవానిపాలెం ప్రజలు ఎమ్మెల్యేను కోరారు. కరెంటు సమస్య అధికంగా ఉన్నందున వాటర్‌కి ఇబ్బందిగా ఉందని ఒక హ్యాండ్ బోర్ వెయ్యాలని, అంగన్వాడి ఆయ పోస్టును నియమించాలని భీమిరెడ్డి పాలెం గ్రామ ప్రజలు ఎమ్మెల్యేను కోరారు. పలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామస్తులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేసేందుకే ఈ ప్రభుత్వం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మండల అధికారులు, వైఎస్సార్ పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీతంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు



మాధవధార, జూన్ 5, ప్రభాతవార్త

స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో 50వ వార్షిక ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు అతిథిగా స్థానిక లెప్రసీ మిషన్ ప్రిన్సిపాల్ హేమ దినకరన్, సుమన్ టీవీ రిపోర్టర్ పద్మ విచ్చేశారు. అంతరిక్షం భూమి జలాలు, ఔషధాలు, వనాలు, వన్యప్రాణులు అన్ని పర్యావరణంలో భాగమేనని అన్నింటినీ సంరక్షించుకొనేందుకు విద్యార్థి దశ నుండే అవగాహన పెంపొందించుకోవాలని హన్నా దినకరన్ విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ కళాశాల సంచాలకులు మజ్జి శశిభూషణ్ రావు మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధం ద్వారా, జాగ్రత్తగా ఆలోచించడం ద్వారా, పర్యావరణాన్ని మనం అందరం సంరక్షించుకోవాలని, దానిని ముఖ్య ఉద్దేశంగా పెట్టుకొని విద్యార్థులందరూ ఆచరించాలని చెప్పారు. నిషేధానికి ప్రతీకగా ప్లాస్టిక్ బాటిల్‌లను విరవడం, నలపడం ద్వారా ప్లాస్టిక్ నిషేధ పద్ధతిని తెలిపారు. ప్లాస్టిక్ నిర్మూలనకు సంకేతంగా విద్యార్థులకు పర్యావరణహిత బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బైక్ యాక్సిడెంట్‌లో గాయపడిన పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



అరకులోయ, జూన్ 5, ప్రభాతవార్త

అరకు నియోజకవర్గం అరకువేలి మండలం పెదలబుడు పంచాయితీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, అయన భార్య, కుమార్తె ద్విచక్ర వాహన ప్రమాదంలో గాయపడ్డారని విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ సోమవారం హుటాహుటిన పెదలబుడు గ్రామానికి చేరుకుని సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, కుటుంబ పరిస్థితి చూసి జరిగిన సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్య ఉన్న తమకు తెలియజేయాలనీ దగ్గరుండి ధైర్యం చెప్పి సర్పంచ్ దాసుబాబు కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం ఉండాలని మనో ధైర్యాన్ని నింపి ఏ ఇబ్బంది కలిగిన తక్షణమే తెలియజేయాలనీ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ వెంట మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు, మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజేషన్ కార్యదర్శి కిల్లో సాయిరాం టీడీపీ మహిళా నాయకురాలు ఎల్‌బి కళావతి, కొర్రా నీరజ, టీడీపీ యువ నాయకులు కిల్లో శ్యామ్, చట్టు అప్పలరాజు, రమేష్ కామేష్, నగేష్, గుండన్న, రాజు పాల్గొన్నారు.

## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



మోతుగూడెం/చింతూరు జూన్ 5, ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వృక్ష శాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.రత్నమాణిక్యం పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాలను ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనకు పాటించవల్సిన పద్ధతుల గురించి విద్యార్థులకు వివరించారు. ఎకనామిక్స్ విభాగాధిపతి జి.వెంకట్రావు ప్లాస్టిక్‌ను ఉపయోగించడం వలన మానవులకు, పర్యావరణంకు ఎలాంటి హాని జరుగుతుందో విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డా.వై.పద్మ, కె.శైలజ ఎం.నాగ మోహనరావు కె.శ్రీలక్ష్మి, కె.శ్రీదేవి, సి.హెచ్.రాజబాబు నూనె రమేష్, ఆర్.మౌనిక పి.గౌతమి జి.సాయి కుమార్ వై.ఇమ్మానుయేలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గంజాయి నిల్వలపై డిఎస్పి తనిఖీ



గొలుగొండ, జూన్ 5, ప్రభాతవార్త

కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడి నిల్వ ఉంచిన గంజాయిని సోమవారం ఎస్సీ, ఎస్టీ సెల్ విభాగ డి.ఎస్.పి కే శ్రీనివాసరావు తనిఖీలు చేశారు. స్టేషన్ పరిధిలో 13కేసుల్లో పట్టుబడిన 308 కిలోల గంజాయిని ఓపెన్ వేసి సరి చూశారు. పట్టుబడిన గంజాయి హెచ్ తగ్గులను సరి చూసిన అనంతరం డిఎస్పి మాట్లాడుతూ త్వరలో దహనం చేస్తామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో తనిఖీలు చేపట్టడం జరిగిం దని డిఎస్పీ తెలిపారు. కేడీపేట ఎస్ఐ ఎం.ఉపేంద్ర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫలించిన సిపిఎం పోరాటం.. కలుషిత నీటి నుండి విముక్తి

**వలస ఆదివాసీలకు చెంతకు తాగునీరు**



వి.ఆర్.పురం, జూన్ 5, ప్రభాతవార్త

రెండు దశాబ్దాలుగా తమ గ్రామాల్లో కనీసం తాగేందుకు నీటి సౌకర్యం లేక వాగులు, వర్రెలను ఆశ్రయించి కలుషిత నీటినే తాగుతు, కలుషిత నీరు కారణంగా అంటు వ్యాదుల బారినపడ్డ అభాగ్యులు వారు. అదే కలుషిత నీరు కారణంగా తమ ఆప్తులను కోల్పోయిన అమాయక గిరిజనులు. ఇంకా చెప్పాలంటే స్వదేశంలోనే పరదేశీయుల్లా అదికారుల అరాచకాల క్రింద నలిగిన బడుగు జీవులు వారు. వివరాల్లో వెళ్తే..... ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రానికి చెందిన ఆదివాసి గిరిజనులు మావోయిష్టులు, పోలీసుల నడుమ నలిగిపోయి, బ్రతుకు జీవుడా అంటు గత రెండు దశాబ్దాల క్రితం వి.ఆర్.పురం మండలానికి వలస వచ్చారు. అలా వచ్చిన బాదిత గిరిజనులు అడవిలో పోడు కొట్టుకొని సున్నం మట్క, సోడేరుపాడు, దర్భలంక, నాగేంద్రపురం, రామాపురం అనే అయిదు గ్రామాలు ఏర్పాటుచేసుకొని, ఇంతకాలం అభివృద్ధికి ఆమడదూరంలో (కనీసం తాగు నీటికి) నోచుకోక జీవించారు. ఈ క్రమంలో బాదిత గిరిజనులు తాగునీటి కోసం బావులు తవ్వినా, బోర్లు వేయించుకున్నా, అటవిశాఖవారు కర్కషయం లేకుండా వాటిని పూడ్చిన సందర్భాలు మరవలేనివి.

**ఫలించిన సిపిఎం నాయకుల పోరాటం........**

స్వదేశంలో పరదేశీయుల్లా బ్రతుకుతున్న వలస ఆదివాసీల గ్రామాల్లో చేతి పంపులు ఏర్పాటుచేసి, వారికి తాగేందుకు తాగునీరైనా అందించాల్సిన బాద్యత ప్రభుత్వంపై ఉందని సిపిఎం సహకారంతో, భద్రాచలం మాజీ ఎంఎల్ఎ కుంజా బొజ్జి తనయుడు కుంజా నాగిరెడ్డి ఎందరో అధికారులను కలిశారు. మానవ హక్కుల సంఘం ప్రతినిధుల దృష్టికి సమస్యను తీసుకొని వెళ్ళారు. సుప్రీంకోర్టును సైతం ఆశ్రయించిన సందర్భాలు ఉన్నాయి. ఎట్టకేలకు సిపిఎం నాయకుల పోరాటం ఫలించింది. అమాయక వలస ఆదివాసీ గిరిజనుల చెంతకు తాగునీరు చేరింది.

**అయిదు బోర్లకు రిగ్గులు - అడవి బిడ్డల్లో ఆనందం..**

మండలంలోని వలస ఆదివాసీ గిరిజన గ్రామాలైన సున్నం మట్క, సోడేరుపాడు, దర్భలంక, రామాపురం, నాగేంద్రపురం అయిదు గ్రామాల్లో, గ్రామానికి ఒక బోరు చొప్పున ఎంపిపి నిధుల నుండి మంజూరయ్యాయి. సోమవారం ఎంపిపి కారం లక్ష్మి సంభందిత బోర్ల ఏర్పాటుకు టెంకాయలు కొట్టి రిగ్గులు ప్రారంభించారు. దీంతో ఇంతకాలం గుక్కెడు తాగునీటి కోసం అల్లాడిన ఆ అదవి బిడ్డల్లో ఆనందం వెల్లి విరిసింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యాదర్శి సోయం చిన్నబాబు, జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, మండల నాయకులు కుంజా నాగిరెడ్డి, వడ్లాది రమేష్, కారం సుందరామయ్య, కారం సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గిడుతూ సచివాలయంలో మొక్కలు నాటుతున్న ఎంపీడీవో



మాకవరపాలెం, జూన్5, ప్రభాతవార్త

వాతావరణ సమతుల్యం కాపాడుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలని ఎంపీడీవో ఎం.అరుణశ్రీ అన్నారు. ఈ మేరకు మండలంలోని గిడుతూరు సచివాలయ పరిధిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ సమస్త జీవకోటికి ఎంతో అవసరమన్నారు. విధిగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పంచాయితీ విస్తరణ అధికారి సీతామహాలక్ష్మి మాట్లాడుతూ మండలంలోని ప్రతి సచివాలయ పరిధిలోని మొక్కలు నాటాలని నిర్ణయించడం జరిగిందన్నారు. పంచాయితీ కార్యదర్శి రాజారావు ఉపాధి హామీ పథకం ఇంజనీరింగ్ అధికారి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్పందన ఫిర్యాదులు సత్వర పరిష్కారం : నర్సీపట్నం ఆర్డీవో జయరాం




నర్సీపట్నం,జూన్5, ప్రభాతవార్త

స్పందన ఫిర్యాదులు సత్వర పరిష్కారం చేయడం జరుగుతుం దని నర్సీపట్నం ఆర్డీవో జయరాం అన్నారు. సోమవారం ఆర్డీవో స్పందన కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలను సావధా నంగా విని వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సంద ర్భంగా ఆర్డీ వో మాట్లాడుతూ స్పందన సమస్యలను అధికారులు త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 75వ వార్డులో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



గాజువాక, జూన్ 5, ప్రభాతవార్త

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటడ్ వారు సోమవారం 75వ వార్డులో నెల్లిముక్కు గ్రామంలో ఉన్న బాలికల వసతి గృహంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీభాయి వెంకటరమణారెడ్డి హాజరై ఆమె చేతుల మీదుగా మొక్కలు నాటడం జరిగింది. అలాగే ప్లాస్టిక్ వాడకానికి బదులు నార సంచులు వాడాలని బాలికలకు, వసతి గృహం నిర్వాహకులకు నార సంచులను అందించడం జరిగింది. కార్యక్రమంలో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటడ్ అధికారులు, స్థానిక యువతీ యువకులు, నాయకులు దొమ్మేటి పెరుమాళ్, అప్పలరెడ్డి, రాజు, రమణ, రోరమండల్ ఇంటర్నేషనల్ ఉదో్యగులు పాల్గొన్నారు.

## చేయి చేయి కలిపి తాత్కాలిక రహదారి నిర్మించుకుంటున్న చీడిగొంది గ్రామస్తులు

**గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో హామీలను గాలికొదిలేసిన ప్రజా ప్రతినిధులు**



గూడెంకొత్తవీధి, జోన్ 5, ప్రభాతవార్త

మండల కేంద్రానికి 10కి.మీ దూరంలో ఉన్నటువంటి చీడిగొంది గ్రామానికి ఇప్పటివరకు రహదారి నిర్మాణం జరగలేదు. ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకున్న తమ సమస్యను అధికార ప్రజాప్రతినిధులు ఎవ్వరు కన్నెత్తి కూడా చూడలేదు. ఈ మధ్యకాలంలో పాడేరు నియోజకవర్గ శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో చీడిగొంది గ్రామానికి విచ్చేసి రహదారికి నిర్మాణాలు చేపడతామని హామీ ఇవ్వడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. రోజులు గడుస్తున్నా రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టకపోవడంతో గ్రామస్తులంతా ఏకమై తాత్కాలిక రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టాలనే సంకల్పంతో ముందుకు సాగారు. ద్విచక్ర వాహనాలు తమ గ్రామానికి చేరుకునే విధంగా రహదారి నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ స్వలాభాల కోసం ఓట్లు దండుకునే రాజకీయ నాయకులు మా గ్రామానికి ఏ న్యాయం చేయలేదని అనేక మౌళిక సదుపాయాలు ఇబ్బంది పడుతున్న మా గ్రామానికి ఎటువంటి ప్రభుత్వ నిధులు మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. హామీలతో సరిపెట్టడమే కాకుండా ప్రజలకు ఇచ్చిన హామీల పనులు చేసేలాగా చర్యలు చేపట్టాలని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మిని కోరుతున్నారు.

## వైద్యాధికారుల మీద నిందలు మోపడం తగదు : వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి



చింతపల్లి, జూన్ 5, ప్రభాతవార్త

నివసించడానికి సరైన వసతి సౌకర్యాలు లేని గిరిజన గ్రామాల్లో చిన్న యిల్లు అద్దెకు తీసుకుని కుటుంబాలతో నివసిస్తూ తన వృత్తి ధర్మాన్ని నెరవేస్తున్న వైద్యాధికారుల మీద నిందలు మోపడం జనసేన పార్టీ నాయకులకు తగదని వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి అన్నారు. శనివారం లోతుగెడ్డ ఆసుపత్రి పై వచ్చిన వార్తను ఆయన పూర్తిగా ఖండించారు. లోతుగెడ్డ ఆసుపత్రిలో వైద్యాధికారిగా పనిచేస్తున్న లక్ష్మీకాంత్ తన వృత్తికి న్యాయం చేస్తున్నారన్నారు. దివంగత వైద్యాధికారి సత్యనారాయణ తరువాత లక్ష్మి కాంత్ పనితీరు చూసి చిన్నపాటి అనారోగ్యం వచ్చిన ప్రజలు లోతుగెడ్డ వెళుతున్న సందర్భం చూస్తున్నామన్నారు. జి.మాడుగుల, లమ్మసింగి, గూడెం, ఆఖరికి చింతపల్లి ప్రాంతం నుండి రోగులు లోతుగెడ్డ వచ్చి వైద్యం చేయించుకుంటున్నారన్నారు. ఏమీ ఆయా ప్రాంతాల్లో ఆసుపత్రులు లేవా? చింతపల్లి ఏరియా ఆస్పత్రికి కూడా రాని రోగులు నేడు లోతుగెడ్డ ఆసుపత్రికి నిత్యం 150 నుండి 200 వరకు వస్తున్నారన్నారు. దివంగత వైద్యాధికారి సత్యనారాయణ సేవలు ఈయన ద్వారా అందుతున్నాయని ప్రజలు చెపుతున్నారన్నారు. దయచేసి మంచిగా పని చేస్తున్న అధికారులపై నిందలు మోపవద్దని ఆయన హితవు పలికారు. మన మందరం కలసి అధికారులకు సహకరించాలన్నారు. ఏ అధికారిపైనైనా ఆరోపణలు చేసే ముందు ఆ అధికారి పని తీరు పరిశీలించిన తరువాత ఆరోపణలు చేస్తే మంచిదని ఆయనన్నారు.

## క్రీడా మైదానంలో హైమాస్ట్ లైట్లు ప్రారంభం



గాజువాక, జూన్ 5, ప్రభాతవార్త

నడుపూరు హైస్కూల్ పక్కనున్న కొత్త క్రీడా మైదానంలో సాయింత్రం నడకకు వచ్చే వారికి ఇబ్బంది కలగకుండా చీకటి పడ్డాక ఎటువంటి అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా మూడు వారాల కిందట ఎలక్ట్రికల్ పోలులు ఏర్పాటు చేసి వాటికి హైమాస్ట్ లైట్స్ అమర్చడం జరిగింది. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీభాయి వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వార్డు అభివృద్ధి కోసం కార్పొరేటర్ లక్ష్మీభాయి కృత నిశ్చయంతో ఉన్నారని, ఆవిడ పట్టుదలకు సహాయంగా రాకీయాలకు అతీతంగా ఈ వార్డు అభివృద్ధికి అవసరం అయిన అన్ని నిధులు మంజూరు చేసిస్తున్నానని రానున్న కాలంలో సుమారు రెండు కోట్ల రుపాయల మేర అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పులి వెంకటరమణారెడ్డి, మార్టుపూడి పరదేశి, పిట్టారెడ్డి, గొందేశి శ్రీనివాసరెడ్డి, జీవీ రమణారెడ్డి, పెదరెడ్డి, పెద్దాడ సోమునాయుడు, శ్రీముసిరి శ్రీనివాస్‌రావు, దొమ్మేటి పెరుమాళ్, కనకరాజు పిట్ట, గురునాధ్‌రెడ్డి, అప్పన్నరెడ్డి, రామునాయుడు, ములకలపల్లి పెంటయ్య, సింహాద్రి, మురళి, ఝాన్సీ రాణి, కిరణ్, రావు, వహీద్, అప్పారావు, మురళి స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వ్యాను బోల్తా 200 బీరు సీసాలు నేలపాలు



కశింకోట, జూన్ 5, ప్రభాతవార్త

కశింకోట మండలం బయ్యవరం వద్ద గల హెరిటేజ్ వద్ద బీరు సీసాలతో వెళ్తున్న వ్యాన్ అదుపుతప్పి సోమ వారం బోల్తా పగింది.సుమారు 200వందల బీరు సీసాలు ద్వంసం అయ్యాయి.అనకాపల్లి డిపో నుంచి నర్సీ పట్నం వెళ్తుండగా ప్రమాదం జరిగింది.సంగటనా స్థలంలో బీరు సీసాలను తీసుకెళ్ళడానికి స్థానికులు ఎగబడ్డారు.

## యువకులు క్రీడల్లో రాణించాలి : నేను సైతం ట్రస్టు వ్యవస్థాపకులు కె.శివప్రసాద్



రాజవొమ్మంగి, జూన్ 5, ప్రభాతవార్త

యువకులు క్రీడల్లో రాణించాలని అరకు యంపి భర్త, నేను సైతం చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు కుసిరెడ్డి శివప్రసాద్ అన్నారు. సోమవారం రాజవొమ్మంగి వచ్చిన ఆయన ట్రస్టు ద్వారా వాలీబాల్ కిట్లను యువకులకు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ట్రస్టు ద్వారా చాలా గిరిజన గ్రామాల్లో వందలాదిమంది యువకులు వాలీబాల్ కిట్లను పంపిణీ చేసామన్నారు. విద్య, వైద్యం, తో బాటు ఆపత్కాలంలో వెంటనే సేవలను అందించడానికి నేనుసైతం ట్రస్టు ముందుంటుందని శివప్రసాద్ అన్నారు. ఈకార్యక్రమంలో సోముల కిషోర్‌కుమార్, సాయి, రాజు, చందు, నాగేంద్ర, దుర్గ పాల్గొన్నారు.

## టైక్వాండో రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొన్న 16మందికి మెడల్స్ రావడం గర్వకారణం

**టైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ కొండలరావు**



నక్కపల్లి, జూన్ 5 ప్రభాతవార్త

ఈనెల 3,4 తేదీలలో విజయనగరం జిల్లా కొత్తవలసలోని నిర్వహించిన 3వ ఏపిస్టేట్ టైక్వాండో కొరిగి, పూమ్స్ ఛాంఫియన్సిఫ్ 2023లో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడాపోటీలలో అడ్డురోడ్డు టైక్వాండో క్లబ్‌కు చెందన తిమ్మాపురంగ్రామ క్రీడాకారులు 16 మంది పాల్గొన్నట్లు అనకాపల్లిజిల్లా టైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ కొండలరావు తెలియజేశారు. వారిలో 4 బంగారు పతకాలు, 5 రజిత పతకాలు, 7కాంస్యపతకాలు సాధించారని తెలిపారు. వెళ్ళిన 16 మందికిగాను 16 మందికీ మెడల్సు రావడం గర్వకారణంగా తెలిపారు. సబ్‌జూనియర్ విభాగంలో ఎంగ్రేసీ బంగారుపతకం సాధించింది. క్యాడిల్ విభాగంలో జెహేమంత్, సిహెచ్ఆర్ సంతోష్‌కుమార్, కెవిఎల్ యశస్విని బంగారు పతకాలు సాధించారు. వీరందరూ వచ్చేనెలలో చెన్నైలో జరగబోయే జాతీయస్థాయి టోర్నమెంటట్లో పాల్గొంటారని అనకాపల్లిజిల్లా టైక్వాండో అసోసియేషన్ సెక్రటరీ రెడ్డిరామచరణ్, చైర్మన్ రెడ్డిపవన్‌కుమార్ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కోచ్‌హేమంత్ పాల్గొన్నారు.

## అరకులోయలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**రేంజర్ శ్రీనివాసరావు ఆద్వర్యంలో విద్యార్ధులతో భారీ ర్యాలీ**

అరకులోయ, మే 5, ప్రభాతవార్త

అరకులోయ మండల కేంద్రంలో సోమవారం నాడు అటవీ శాఖ అరకు (టి) రేంజ్ రేంజర్ ఆద్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఘనంగా జరిగింది. దీనిలో బాగంగా స్థానిక ఆర్ఐటిఐ ప్రాంగణంలో రేంజర్ శ్రీనివాసరావు ఆద్వర్యంలో ఆర్ఐటిఐ ప్రిన్సిపాల్ డి వెంకటేశ్వరావు, అటవీ శాఖ ఫారెస్ట్ సెక్షన్ అధికారి కృష్ణం నాయుడు, రామారావు, పోతురాజు పడాల్, భాస్కర్‌రావు, ఫారెస్టు బీట్ అధికారులు ఉద్దంగి, అభిలాష్, రామచంద్రావు, రేణుక,మౌనిక, సిబ్బంది ఎం రమేష్, వి గంగదరం తదితరులు మొక్కలు నాటారు. అనంతరం ఆర్ఐటిఐ నుండి అరకులోయ ప్రధాన రహదారి మీదుగా విద్యార్థులతో భారీ ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరూ తమ సహాయ సహకారాలు అందివ్వాలని కోరారు. పర్యావరణహితంగా జీవించడం అలవరుచుకోవాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని నివారిస్తూ పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ సుస్థిరమైన పర్యావరణాని్న బావితరాలకు అందించడానికి కృషి చేయాలన్నారు. చెట్లు వాతావరణంలో మార్పులు తీసుకువస్తాయని, చల్లటి గాలితో పాటు ఆరోగాన్ని , సోలార్ శక్తిని ఇస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ విద్యార్థులు, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం



పాయకరావుపేట, జూన్ 5 ప్రభాతవార్త

పాయకరావుపేట శ్రీసత్యసాయిభజన మండలి ఆధ్వర్యంలో ప్రేమతరు కార్యక్రమంలో భాగంగా స్థానిక పిహెచ్‌సి కార్యాలయం ఆవరణలో సోమవారం మొక్కలునాటే కార్యక్రమం చేపట్టారు. ప్రేమతరు కార్యక్రమంలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్స వం పురస్కరించుకుని మొక్కలు నాటుతున్నట్లు వీరు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయిభజనమండలి కన్వీనర్ డాక్టర్ ఎల్ఎస్‌వైవి శర్మ, రమణరాజు, సురపురాజు, శివరామకృష్ణ, ఎసాయికుమారి, సుధ, కార్తీక వీరితోపాటు పిహెచ్‌సి యుడిసి, ఇవో వెంకటరమణ, హెచ్ఎస్‌నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శ్రీ సత్యసాయి భజన మండలి మొక్కలు నాటడం కార్యక్రమం

5వ పేజీ తరువాయి

గ్రామ తరువున ధన్యవాదములు తెలిపారు. మొక్కలను అందించిన కోరుపోలు స్వామినాయుడు జురెడ్డి రామకృష్ణ (టీచర్) కోరుపోలు స్వామినాయుడు (చిన్నదేముడు)కి కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఇంకా ఇలాంటి మంచి కార్యక్రమాలు ఎన్నో చేయాలని భగవాన్ శ్రీసత్యసాయి బాబా ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు.

## భూములను విచ్చలవిడిగా దోచుకున్న వైసీపీ

విశాఖపట్నం, జూన్ 5, ప్రభాతవార్త

వైసీపీ వాళ్ళు విచ్చలవిడిగా భూములను దోచుకున్నారని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆరోపించారు. సిరిపురం కూడలి సిటిసిఎస్సి భూములలో జరుగుతున్న నిర్మాణ వివరాలు కావాలని సమాచార హక్కు చట్టం కింద కలెక్టర్ కార్యాలయంలో ఒక దరఖాస్తు జీవీఎంసీ కార్యాలయంలో ఒక దరఖాస్తు మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ విశాఖలో భూములు వైసీపీ వాళ్ళు విచ్చల విడిగా దోచుకున్నారని అన్నారు. వాటికి వివరణ ఇవ్వాల్సిన బాధ్యత అధికారులపై వుంది ఇచ్చిన అర్జీలకే దిక్కులేదన్నప్పుడు జగనన్నకు చెబుతాం అనే కార్యక్రమం దేనికి అని దుయ్యబట్టారు. సిరిపురంలో వున్న క్రిస్టియన్ సంస్థకు చెందిన సిటిసిఎస్సి భూముల్లో 18వేల చ.గల స్థలంలో వున్న భవనాన్ని కూల్చేసి వాటి స్థలంలో 3,600 చదరపు గ స్థలం సోషల్ వెల్ఫేర్ విభాగానికి ఇచ్చారు. అక్కడ విపరీతంగా తవ్వుతున్నారు. దేనికోసం అడిగితే అధికారులు నవ్వుతూ సమాధానం దాట వేస్తున్నారు. అని చెప్పారు. 2006 సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసిన విషయాన్ని లిఖితపూర్వకంగా సదరు అధికారులకు తెలిపాను భూమి ఎవరిది? ఎవరు తవ్వకాలు చేస్తున్నారో? అడిగాను స్థలం ఎవరిదో తెలియకుండా ప్రైవేటు వారికి అపార్ట్మెంట్ కట్టడానికి ఎలా అనుమతులు ఇచ్చారో తెలియాలి హిందువుల భూములు ఆక్రమించుకున్నారు. ముస్లిం భూములను కూడా ఆక్రమించుకున్నారు. అని అన్నారు. ఏ 2 సమాధానం చెప్తారా మంత్రులు సమాధానం చెపుతారా ఎవరో ముందుకు వచ్చి చెప్పండి అని అన్నారు. 30 రోజుల్లో సమాధానం రావాలి లేదంటే అప్పీల్ అథారిటీకి వెళతాను అప్పటికీ ఇవ్వకపోతే ఇదే విషయంపై హైకోర్టు కూడా వెళతాను అని చెప్పారు. ఆనం వెంకటరమణ రెడ్డిపై దాడి అమానుషం ఇంటిమీదకు వెళ్లి దాడి చేస్తారా ప్రజాస్వామ్యంలో గొంతుకోస్తే వాక్కు ఎవరికి లేదు రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తుందా అంబేద్కర్ రాజ్యాంగం నడుస్తుందా అని ప్రశ్నించారు. ప్రజలను దారుణంగా మోసం చేస్తేంటే ప్రశ్నించకూడదా అని అన్నారు. నామీదే 14 కేసులు పెట్టారు. ప్రభుత్వ దౌర్జన్యాల వల్ల ప్రజల్లో తిరుగుబాటు వచ్చిందని మన్మోహన్ సింగ్ ప్రధానిగా వున్నప్పుడు కేంద్రమంత్రులపై సిబిఐ అరెస్టులు జరిగాయని అవినాష్ రెడ్డిని అరెస్ట్ ఎందుకు చేయలేకపోతున్నారు. అని అన్నారు. అరెస్టు చేయకపోవడానికి కారణాలేంటి గతంలో సి.ఎమ్ నే సిబిఐ అరెస్ట్ చేసింది. డిజిపి ఏమి చేస్తున్నారు కర్నూలు ఎస్పీ చేసిన పనేమిటి వున్న వ్యక్తిని అరెస్ట్ చేయకపోవడం సిగ్గులేదు కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా సమాధానం చెప్పాలి. అమిత్‌షా సమాధానం చెప్పిలి అమిత్‌షా బాబు కలయికలో పబ్లిక్ ఇంట్రస్ట్ కోసం అయ్యి వుండవచ్చు. దుర్మార్గుడిని తరిమికొట్టడానికి అందరూ కలవాలి రావణ సంహారానికి రాముడు ఉడత సాయం తీసుకున్నారు. హనుమంతుడు సాయం తీసుకున్నాడు విభీషణుడు సాయం కూడా తీసుకున్నాడు...అదే పని ఇప్పుడు జరగాలి అప్పుడే ఈ దుర్మార్గుడు ఓడిపోతాడు తర్వాత ఈ రాష్ట్ర ప్రజలకు విముక్తి కలుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి పిఎస్ నాయుడు విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జాన్ పాల్గొన్నారు.

## నాడు తండ్రి ఉత్తరాంధ్ర టైగర్... నేడు తనయుడు అమర్నాథ్ అదే బాట..

విశాఖపట్నం, జూన్ 5, ప్రభాతవార్త

తండ్రి తగ్గ తనయుడని జగనన్న నమ్మిన బంటుగా రాజకీయాల్లో తన ముద్ర వేసుకుంటూ ప్రజల్లో కష్టం వస్తే నేనున్నానంటూ ప్రజల్లో నిత్యం ఉంటున్న మంత్రి అమర్నాథ్ ఒడిశాలోని బాలాసోర్ వద్ద జరిగిన ఘోర రైలు ప్రమాదంలో క్షతగాత్రులను ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు ఇవ్వడంతో హుటాహుటిన ఒడిశా రాష్ట్రానికి సంబంధించిన ప్రయాణికుల క్షేమాలను తెలుసుకొని వారికి కావలసిన వైద్య సేవలను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందించడం జరిగింది. ఏ రాష్ట్రం చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 50 అంబులెన్సులు వైద్య సిబ్బందిని పంపించి ప్రయాణికులకు మెరుగైన వైద్యసేవలు అందించారు. సాక్షాత్తు రైల్వే మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని అభినందించారు. జగన్ అప్పచెప్పిన పనిని మంత్రి అమర్నాథ్ చిత్తశుద్ధితో పనిచేయడంతో పాటు అక్కడే ఉండి ప్రయాణికుల సమాచారం పూర్తిగా సేకరించి ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రయత్నించారు వైద్యులతోనూ మాట్లాడుతూ ప్రయాణికులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మంత్రి పనితనాన్ని చూస్తూ జగనన్న బంటుగా అందరూ చర్చించుకోవడం విశేషం జగనన్న పేదవాడు కష్టం వస్తే ఎలా ఉండాలో మంత్రి అమర్నాథ్ కూడా పేదవాడికి కష్టం వస్తే అమర్నాథ్ కూడా అదేవిధంగా స్పందిస్తారని పలువురు వాపోయారు. తండ్రికి తగ్గ తనయుడిగా ఉత్తరాంధ్రలో గుడివాడ గురునాథరావు అంటే ఒక ఉన్నతమైన రాజకీయ నాయకుడు అని అంటారు. ఎంతోమందికి రాజకీయ ఓనమాలు నేర్పిన గురువుగా పేరుపొందారు కూడా ఉండేవారు నేడు తండ్రికి తగ్గ తనయుడుగా ఉత్తరాంధ్రలో రాజకీయంగా బలపడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆశయ సాధనగా ఉత్తరాంధ్రలో పార్టీ అభివృద్ధికి కష్టపడుతూ జగన్ ఇచ్చిన పనిని ఫలితాలను చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. అటు ప్రత్యర్థులపై విరుచుకుపడుతూ జగన్ ఇచ్చిన పనిని మంచి ఫలితాలను చేస్తూ జగనన్న మనసులో స్థానం సంపాదించారు ఉత్తరాంధ్రలో జగన్ మెచ్చిన యువ నాయకుడు అమర్నాథ్ దూసుకుపోతున్నాడు ఘోర రైలు ప్రమాదంలో ఉత్తరాంధ్ర ఎంతో రాజకీయ అనుభవం ఉన్న జగన్ నమ్మిన బంటుగా అమర్నాథ్‌తో అధికారుల బృందాన్ని పంపించి రైలు ప్రమాద బాధితులను ఆదుకోవడంలో అమర్నాథ్ బృందానికి ప్రాధాన్యత జగన్ ఎవరికి ఇవ్వలేదు. జగన్ ఇచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకొని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో మంత్రి అమర్నాథ్ బృందం సక్సెస్ అయింది. దీంతో జగన్ దగ్గర అమర్నాథ్ ప్రాధాన్యత పెరిగింది. నాడు తండ్రి ఉత్తరాంధ్రలో కింగ్ అని నేడు అమర్ కూడా అలా తయారవుతున్నారని కార్యకర్తలు, ఆనందోత్సాహాలు నిర్వహించుకున్నారు.

### మంత్రి అమర్నాథ్‌ను మెచ్చుకున్న ముఖ్యమంత్రి జగన్...

ఉత్తరాంధ్రలో ముఖ్యమంత్రి జగన్‌కు అత్యంత ఆప్తుడుగా అమర్నాథ్ ఇటీవల జి 20 వేడుకలు గాని భోగాపురం ఎయిర్పోర్ట్ ప్రారంభోత్సవం గాని రైలు ప్రమాద బాధితులను అండగా వ్యవహరించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మంత్రి అమర్నాథ్‌ను శభాష్ అనిపించుకున్నారు. ఉత్తరాంధ్రలో తిరుగులేని నాయకుడిగా జగనన్న కుడి భుజంగా పార్టీ ఆదేశించిన ఏ పని అయినా విజయవంతంగా పనిచేస్తున్నారని అమర్నాథ్‌ని కొనియాడారు.

## రైలు ప్రమాద ఘటనలో క్షతగాత్రులకు చెక్కులు అందజేసిన మంత్రి అమర్నాథ్

విశాఖపట్నం, జూన్ 5, ప్రభాతవార్త

ఒడిశా రైలు ప్రమాద ఘటనలో గాయపడిన మరణించిన వారి కుటుంబాలకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఒడిశాలోని రైలు ప్రమాద దుర్ఘటనలో గాయపడిన విశాఖలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను మంత్రి అమర్నాథ్ సోమవారం అందజేశారు. బాధితులకు అందుతున్న చికిత్స గురించి అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యం అందించి వీలైనంత త్వరగా కోలుకునే విధంగా చూడాలని డాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ శుక్రవారం రాత్రి జరిగిన ఒడిశాలోని రైలు ప్రమాద దుర్ఘటన దేశాన్ని కుదిపివేసిందని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి స్పందించి తనతో పాటు ముగ్గురు ఐఏఎస్ ముగ్గురు ఐపీఎస్ అధికారులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేశారని అధికారులతో కలిసి తాము 10 గంటల్లోనే ప్రమాద ప్రదేశానికి చేరుకున్నామని చెప్పారు. అధికారులు హుటాహుటిన రంగంలోకి దిగి 342 మంది ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బాధితులు ఉన్నారని గుర్తించారని చెప్పారు. వారిని భువనేశ్వర్‌లోని వివిధ ఆసుపత్రులకు తరలించామని అమర్నాథ్ చెప్పారు. ఈ ప్రమాదంలో గురుమూర్తి అనే వ్యక్తి మాత్రమే మరణించారని, తమకున్న సమాచారం ప్రకారం పెద్దగా ప్రాణనష్టం ఉండకపోవచ్చన్న ఆశాభావం అమర్నాథ్ వ్యక్తం చేశారు. బాధితులకు తక్షణ సహాయం అందించే విషయంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న చొరవను రైల్వే శాఖమంత్రి అశ్విన్ వైష్ణవ్ అభినందించారని అమర్నాథ్ తెలియజేశారు. ఈ ప్రమాదంపై మిగిలిన రాష్ట్రాలు కూడా ఏపీ ప్రభుత్వం మాదిరి స్పందించి ఉంటే మృతదేహాలను కానీ క్షతగాత్రులను గాని త్వరితగతిన గుర్తించి ఉండేవాళ్ళమని మంత్రి వైష్ణవ్ అభిప్రాయపడినట్లు ఆయన చెప్పారు. ఒడిశాలోని వివిధ మార్చురీలలో 150మృతదేహాలకు సామూహిక అంత్యక్రియలు నిర్వహిస్తామని ఒడిశా ప్రభుత్వం ప్రకటించినట్టు మంత్రి అమర్నాథ్ వెల్లడించారు కాగా ఇప్పటికీ మన రాష్ట్రంలోని ప్రధాన నగరాలలో కంట్రోల్ రూమ్‌లు కొనసాగుతున్నాయని అలాగే 50 అంబులెన్సు మహాప్రస్థాన వాహనాలు భువనేశ్వర్‌లో అందుబాటులో ఉంచామని ఆయన తెలియజేశారు. ఇదిలా ఉండగా ప్రమాద ఘనటకు సంబంధించి మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ భారతీయ రైల్వేలో పటిష్టమైన సిగ్నలింగ్ వ్యవస్థ ఉండి కూడా ఇటువంటి ఘోరం ప్రమాదంలో మృతుల కుటుంబాలకు మంత్రి అమర్నాథ్ సానుభూతి తెలియజేశారు. రైలు ప్రమాదంలో గాయపడిన శ్రీకాకుళం జిల్లా రణస్థలం పాతర్లపల్లి గ్రామానికి చెందిన అలుగోలు శంకర్రావు విశాఖకు చెందిన బి భారతి, మాధవరావు, కే అరుణ కె రాజు, కే పూజకు మంత్రి అమర్నాథ్ చెక్కులు అందజేశారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత

### సీనియర్ సివిల్ జడ్జి సాయికుమారి

యలమంచిలి, జూన్ 5 ప్రభాతవార్త




యలమంచిలి పురపాలక సంఘంలో ప్రపంచపర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం సీనియర్ సివిల్‌జడ్జి సాయికుమారి, మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి, వైస్‌చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, గుప్తా, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు భాస్కర్ అలాగే సిబ్బంది ఆధ్వర్యంలో ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్ నుంచి దిమిలి రోడ్‌వరకూ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు మెప్మా సిబ్బందితో ప్లకార్డులప్రదర్శన పర్యావరణ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ కాంప్లెక్సు కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి మున్సిపల్ కమిషనర్ అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటుచేసారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్‌జడ్జి సాయికుమారి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యతగా అలాగే ప్రతిజ్ఞ చేసిన విధంగా పాటించాలని పిలుపు ఇచ్చారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు భాస్కర్ మాట్లాడుతూ 50 సంవత్సరాలుగా పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నామని ఈ ఏడాది ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణ ముఖ్యనినాదంగా ప్లాస్టిక్ వాడకాన్ని రెడ్యూస్ రీయూస్, రీసైకిల్ పద్ధతిలో నియంత్రించాలని తెలిపారు. సమావేశం అనంతరం శ్మశానరోడ్డులో మొక్కలు నాటేకార్యక్రమం వీరంతా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఓనీలిమ, సీఎంఎంపద్మ, శానిటరీ సెక్రటరీలు, శానిటరీ మేస్త్రిలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణకు...

### -మేయర్ ఆటోలో, కమిషనర్ సైకిల్‌పై...

5వ పేజీ తరువాయి

ప్రజలంతా తమ సొంత వాహనాలు వదలి ప్రజా రావాణా వ్యవస్థను ఉపయోగించుకోవాలని కోరారు. జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు, ప్రతి సోమవారం నో వెహికల్ జోన్ పాటిస్తున్నట్టు గుర్తు చేశారు. మేయర్ తన క్యాంపు కారా ్యలయం నుంచి జీవీఎంసీ ప్రధాన కార్యాలయం నుంచి జీవీఎంసీ ప్రధాన కార్యాలయం వరకు సోమవారం ఆటోలో ప్రయాణించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. అనంతరం జగనన్నకు చెబుదాం మరి ఇతర కార్యక్రమాల్లో పాల్గొని ఆ తర్వాత ఇంటికి కూడా ఆటోలోనే చేరుకున్నారు. సైకిల్‌తో రోడ్డు మార్గాన జీవీఎంసీ కమిషనర్ కాలుష్య నియంత్రణలో భాగంగా జీవీఎంసీ కమిషనర్ కూడా తన బంగ్లా నుంచి జీవీఎంసీ ప్రధాన కార్యాలయం వరకు సైకిల్ తొక్కుతూ రోడ్డు మార్గాన్ని వెళ్లడం అందిరిలోనూ ఆసక్తి రేకెత్తించింది. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ ముఖ్యంగా వాయి శబ్ధ కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.

## అనేక మైలురాళ్లు, కొన్ని విషాదాలతో నిండిన భారత రైల్వేల 170 ఏళ్ల చరిత్ర

5వ పేజీ తరువాయి

నలుమూలలకూ విస్తరించిన భారత రైల్వేల రైలు పట్టాల వ్యవస్థ మొత్తం విస్తీర్ణం 2022 మార్చి 31 నాటికి 1,28,305 కిలోమీటర్లు కాగా, రైళ్లు నడిచే పట్టాల (రైలు ట్రాక్) పొడవు 1,02,831 కిమీ. అందులో అన్ని రైలు మార్గాల రూట్లు కలిపి చూస్తే వాటి మొత్తం పొడవు 68,043 కిమీ. 1853లో మొదలైన భారత రైల్వేల ప్రయాణం వేగంగా ముందుకు సాగడంతో 1880 నాటికి 9000 మైళ్ల పొడవైన రైలు మార్గాల స్థాయికి చేరిందని అన్నారు.

### దక్షిణాది నగరం మద్రాసులోనే కదిలిన మొదటి (గ్రానైట్ లోడుతో) భారత రైలు

1953 ఏప్రిల్ 16న భారత రైల్వేల మొదటి రైలు బొంబాయి నుంచి ఠాణె మధ్య లాంఛనంగా పట్టాలపై నడవడంతో ప్రారంభోత్సం జరిగిందని చరిత్ర చెబుతోందని అన్నారు. నాటి నగరం, బొంబాయితో సమీపంలోని ఠాణె, కల్యాణ్ వంటి ప్రాంతాలను రైలు మార్గాల ద్వారా కలపాలనే ఆలోచన 1843లో బొంబాయి ప్రభుత్వ చీఫ్ ఇంజనీర్ జార్జ్ క్లార్క్ బొంబాయి సమీపంలోని భాండప్ ప్రాంతానికి వచ్చినప్పుడు కలిగింది. వెంటనే రైలు మార్గాల నిర్మాణ ప్రయత్నాలు మొదలబెట్టడంతో ఈ ఆలోచన పదేళ్లకు వాస్తవ రూపం దాల్చింది. 21 మైళ్ల దూరం ఉన్న ఈ రూటు మొదటి రైలులోని 14 బోగీల్లో దాదాపు 400 మంది అతిథులు బోరీ బందర్‌లో రైలెక్కి ప్రయాణించారు. తర్వాత తూర్పు తీరంలోని బెంగాల్‌లో కలకత్తా నగరం సమీపంలోని హౌరా (బెంగాలీలో హావ్డా) నుంచి హుగ్లీకి మొదటి ప్రయాణికుల రైలు 1954 ఆగస్టు 15న బయల్దేరింది. ఈ రెండు కొత్త రైల్వేస్టేషన్ల మధ్య దూరం 24 మైళ్లు. భారత ఉపఖండం తూర్పు భాగానికి మొదటి రైలు మార్గాన్ని ఈస్టిండియన్ రైల్వే సంస్థ ఇలా ప్రారంభించింది. తర్వాత దక్షిణాదిలో మొదటి రైల్వే లైన్ ప్రారంభించారు. 1856 జూలై 1న మద్రాస్ రైల్వే కంపెనీ మద్రాసు నగరంలోని వ్యాసరపాడి జీవ నిలయం (వెయసరపాండి), వాలాజారోడ్డుమధ్య మొదటి ప్రయాణికుల రైలు నడిపింది. ఈ రైలు మార్గం దూరం 63 కిమీ. దేశంలో మొదటి రైలు 1853లో నాటి బొంబాయి నగరంలో బయల్దేరిందని చెబుతారు గాని అసలు, రైలు అనేది రైలు మార్గంపై నడించింది మాత్రం నాటి మద్రాసు నగర ప్రాంతంలోనే. 1837లోనే నగరంలోని రెడ్ హిల్స్ నుంచి చింతాద్రిపేట్ బ్రిడ్జికి మొదటి రైలును రెడ్ హిల్ రైల్వే సంస్థ నడిపింది. కానీ, ఇది ప్రయాణికుల రైలు కాదు, ప్రఖ్యాత ఈస్టిండియా కంపెనీ ఇంజనీరు సర్ ఆర్థర్ కాటన్ మహాశయుడు గ్రానైట్ రవాణా చేయడానికి ఈ రైలును తయారు చేశాడని అన్నారు.

### గ్రానైట్ రవాణాతో మొదటైన గూడ్స్‌రైళ్లే భారత రైల్వేలకు తెచ్చేది 74 శాతం ఆదాయం

పైన వివరించినట్టు మద్రాసు నగరంలో గ్రానైట్ రాయి రవాణాతో మొదలైన భారత రైల్వేల గూడ్స్ రైళ్లు 1837 నుంచి అనూహ్య రీతిలో విస్తరించాయని విజయసాయిరెడ్డి తెలిపారు. ఫలితంగా ప్రస్తుతం భారత రైల్వేల ఆదాయంలో 74 శాతం సరకు రవాణా గూడ్స్ రైళ్ల వ్యవస్థ ద్వారానే ప్రభుత్వానికి వస్తోంది. ఆసక్తికర అంశం ఏమంటే చివరికి ఆటోమొబైల్ కంపెనీలు సైతం తమ వాహనాలను గూడ్స్ రైళ్ల ద్వారా వివిధ ప్రాంతాలకు పంపుతున్నాయి. 2027 నాటికి ఇలాంటి రవాణాను 30 శాతం పెంచాలని ఈ ఆటోమొబైల్ కంపెనీలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఇలా అన్ని రంగాల్లో సర్వతోముంఖాభివృద్ధి సాధిస్తున్న భారత రైల్వేలు 2019 నుంచి మరింత వేగంతో ప్రయాణికును వారి గమన్యాలకు చేరవేసే వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టడం ద్వారా గత ఐదేళ్లుగా పత్రికల మొదటి పేజీ వార్తల్లో నిలుస్తున్నాయి. ఇది వందే భారత్ యుగమని ప్రజలు ఆనందిస్తున్న సమయంలో ఒడిశాలో శుక్రవారం జరిగిన అతిపెద్ద రైలు ప్రమాదం ఒక్కసారిగా దేశాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టివేసింది. భారత రైల్వేలు ఇలాంటి అనేక సవాళ్లను తట్టుకుని ధైర్యంగా నిలబడ్డాయి. ప్రతి దుర్ఘటన తర్వాత ఎన్నో పాఠాలు నేర్చుకుని ముందుకుసాగుతున్నాయి. ఒడిశా ప్రమాదం నుంచి కూడా ఎంతో నేర్చుకుని భారత రైల్వేలు శరవేగంతో ముందుకు పరుగెడతాయనడంలో ఎలాంటి సందేహం లేదని విజయసాయిరెడ్డి అన్నారు.

## మురుగు తీసేందుకు ప్రత్యేక వాహనం

విశాఖపట్నం, జూన్ 5, ప్రభాతవార్త

ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా విశాఖ బీచ్‌రోడ్డులో జీవీఎంసీ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటుచేసిన ఎకో-వైజాగ్ కార్యక్రమాలు అన్ని వర్గాల్ని ఆకట్టుకున్నాయి. పంచసుత్రాలు అన్నట్లు ఐదు రకాలుగా విశాఖలో పచ్చదనం పెంపొందించేందుకు జీవీఎంసీ కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ చేపట్టిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీటీడీ చైర్మన్ ఉమ్మడి విశాఖ జిల్లాల వైసీపీ సుబ్బారెడ్డి హాజరయ్యారు. పర్యావరణాన్ని కాపాడుకోవాలంటూ మేయర్ గొలగాని హరివెంకటకుమారి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ మల్లికార్జున ఆధ్వర్యంలో కాళికామాత గుడి నుంచి వైఎస్సార్ విగ్రహం వరకు చేపట్టిన ర్యాలీ విజయవంతమైంది. ఈ సందర్భంగా బీచ్ రోడ్డులో ఏర్పాటు చేసిన జీవీఎంసీ స్టాళ్ల ప్రదర్శన కూడా ఆకట్టుకుంది. రూ. 10వేస్తే క్లాత్ బ్యాగ్ రావడం, ప్లాస్టిక్ వ్యర్థాలతో తయారు చేసిన షూస్‌తో పాటు వివిధ రకాల వస్తు సామగ్రి (ఆడిడాస్, పార్లె కంపెనీల సంయుక్తంగా) సీడ్‌బాల్స్ సహా పిచ్చుకల కోసం బౌల్స్ వంటివి ఆకట్టుకున్నాయి. పర్యావరణ పరిరక్షనలో దేశ వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానంలో ఉందని అధికారులు ప్రకటించగా సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చొరవతో దానిని ఒకటో స్థానానికి తీసుకువచ్చేందుకు అంతా ప్రయత్నించాలని వై వి సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు. నగర మేయర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు కాలుష్య నియంత్రణకు జీవీఎంసీ యంత్రాంగం ఎంతో కృషి చేస్తుందన్నారు. అందరూ సమిష్టిగా కాలుష్య నియంత్రణకు మొక్కలు నాటి కాలుష్యాన్ని అరికట్టాలని తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించగలుగుతామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విశాఖనగరం ఎంతో సుందరమైన నగరం అని ఇక్కడకి దేశ విదేశాల నుంచి ఎంతోమంది పర్యాటకులు వస్తారని వారందరికీ ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు అందరూ కృషి చేయాలనానరు. ఇప్పటికే జీవీఎంసీ యంత్రాంగం ఐదు సూత్రాల ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తుందని తెలిపారు జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా కాలుష్యనియంత్రణతో పాటు స్వచ్ఛందంగా ప్లాస్టిక నిర్మూలనకు పర్యావరణపై ప్రజలందరికీ అవగాహన కలిగే విధంగా పలు సంస్థలు కృషి చేయవలసిన అవసరం ఉందన్నారు. విశాఖలో కాలుష్యనియంత్రణ తక్కువ మోతాదు కలిగిన ప్లాస్టిక విక్రయించేవారిపై నిఘా పచ్చదనం పెంపు నిబంధనలపై అవగాహన పెంచేందుకు జీవీఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 10 ప్రత్యేక వాహానాల్ని అతిధులు ఆవిష్కరించారు అంతేకాకుండా భూగర్భ మురుగును వెలికి తీసేందుకు అత్యాధునిక సాంకేతికతో ముంబయి తరహా ఇక్కడా ఓ వాహనాన్ని అందుబాట్లోకి తెచ్చారు. అనంతరం పర్యావరణాన్ని పరిరక్షిస్తా మంటూ అంతా కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఇంటి పైనే మొక్కలు పెంచేందుకు పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అవగాహన కలి ్పంచారు. మొత్తానికి జీవీఎంసీ చేపట్టిన పలు కార్యక్రమాన్ని అంతా కొనియాడారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఎం పీ బెల్లాన చంద్రశేఖర్‌తో పాటు ఎమ్మెల్సీలు పాకలపాటి రఘువర్మ, కార్పొరేటర్లు వైసీపీ యూత్ అధ్యక్షుడు కొండా రాజీవ గాంధీ విశాఖ జిల్లా జేసీ విశ్వనాథన్, కాలుష్య నియంత్రన మండలి అధికారులు జీవీఎంసీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

జగదాంబ, జూన్ 5, ప్రభాతవార్త

ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ పిఠాపురం వారి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 6.30 గంటల నుండి 7.30 వరకు విశాఖపట్నం ఆర్కేబీచ్ నుంచి వుడాపార్కు వరకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని గీతమ్ విశ్వవిద్యాలయం అధ్యక్షులు భరత్, అజీమా జెహరమ్మట్రస్టు చైర్మన్ అహమ్మద్ ఆలీషా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం అక్కడే ప్రజలకు గుడ్డసంచులను, మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీభరత్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకునే భాధ్యత ప్రతిఒక్కరి పై ఉందని పర్యావరణ పరిరక్షణ చేసి, వితరాలకు మంచి వాతావరనాన్ని అందించాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్‌ను అభినందించారు. ఈ సందర్భంగా అహమద్ ఆలీషా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రెండు మొక్కలు నాటి, వాటిని పెంచి పెద్దచేయాలని, ప్లాస్టిక్ క్యారీబ్యాగుల వాడకాన్ని మానవేయాలని, గుడ్డ సంచుల వాడకాన్ని పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉమర్‌ఆఈషా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్, కన్వీనర్ డా.ఆనందకుమార్ పింగళి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ నినాదాలతో ర్యాలీ నిర్వహించామని, ప్రతి సంవత్సరం పెరుగుతున్న ఉష్ణోగ్రతను అదుపుచేయాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, ప్రతి మొక్క ఒక ఆక్సిజన్ సిలిండరు వంటిదని, మొక్కలను నరికివేస్తే మనమే మన ప్రాణవాయువును పోగొట్టుకుంటున్నామని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజలలో పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతపై అవగాహన కల్గించుట, ప్లాస్టిక్‌క్యారీ బ్యాగ్‌లకు బదులుగాగుడ్డతో తయారైన క్యారీ బ్యాగ్‌లను వాడుకలో తెచ్చేందుకు కృషిచేయడము జరిగిందన్నారు. ట్రస్టుచైర్మన్ డా.ఉమర్‌ఆలీషా పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల పర్యావరణ అవగాహనా ర్యాలీలు నిర్వహించి ప్రజలలోచైతన్యం కల్గిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు కార్యకర్తలు పి.మంజుల, సంధ్య మణికంఠ, ఉమా, డి.సత్యనారాయణరావు, పి.వి.రమారెడ్డి, ట్రస్టు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారిని దర్శించుకున్న పాట్నా హైకోర్టు న్యాయమూర్తి దంపతులు

పాడేరు, జూన్ 5,ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి అమ్మవారిని బీహార్ రాష్ట్రం పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రభాత్‌కుమార్ సింగ్ వారి సతీమణితో అమ్మవారిని దర్శించుకున్నారు.అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన పాట్నా హైకోర్టు న్యాయమూర్తి ప్రభాత్‌కుమార్ సింగ్ దంపతులకు ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతూ అమ్మవారి గర్భగుడిలోకి తీసుకువెళ్లి జడ్జి దంపతులు పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాన్ని అందజేశారు.



అనంతరం జడ్జి ప్రభాత్ కుమార్ సింగ్ దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు కొట్టగుల్లి రామారావు,ఉప్పల వెంకటరత్నం శాలువాతో సత్కరించి శ్రీ మోదకొండమ్మ అమ్మవారి చిత్రపటాన్ని అందజేసారు.అనంతరం పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి చరిత్రను జడ్జి కి ప్రధాన అర్చకులు శర్మ వివరించారు.ఈ కార్యక్రమంలో పాడేరు పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ రంజిత్,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్యరహిత ఆంధ్రప్రదేశ్‌కు సహకరిద్దాం

విశాఖపట్నం, జూన్ 5, ప్రభాతవార్త

కాలుష్యరహిత ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడానికి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీసుకుంటున్న అనేక విప్లవాత్మక నిర్ణయాలకు మనమందరం సహకరించాలి భావితరాలకు బంగారు భవిష్యత్తును అందిద్దామని నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పిలుపునిచ్చారు రాష్ట్ర ఇంధన శాఖ ప్రధాన కార్యదర్శి వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ నెడ్ క్యాప్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ నెడ్ క్యాప్‌విశాఖ విభాగం వారు గో ఎలక్ట్రిక్ కాంపెయిన్‌ను గురుద్వారా వద్ద ఉన్న ఏపీఈపీడీసీఎల్ కార్పొరేటర్ కార్యాలయం ఆవరణలో సోమవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యుత్ ద్విచక్ర వాహన శ్రేణిలో ఏథెర్, ఎనర్జీ ఓలా ఎలక్ట్రిక్ టెక్నాలజీస్, హీరో ఎలక్ట్రిక్ వెహికల్స్ టీవీఎస్ మోటార్స్ బూమా ఇన్నోవేటివ్ ట్రాన్స్పోర్ట్ సొల్యూషన్స్ కైనెటిక్ గ్రీన్ ఎనర్జీ పవర్ సొల్యూషన్స్ విద్యుత్ కార్ల వాహన శ్రేణిలో ఎంజి మోటార్స్ వంటి అనేక కంపెనీలకు చెందిన విద్యుత్ వాహనాల ప్రదర్శన ఏర్పాటు చేసి వాటి వినియోగ ఆవశ్యకత ప్రయోజనాల గురించి సంస్థ ఉద్యోగులకు వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు మాట్లాడుతూ విద్యుత్ వాహనాల వినియోగం ద్వారా పర్యావరణానిన కాపాడవచ్చని తద్వారా పెట్రోల్ దిగుబడులను శబ్ధకాలుష్యాన్ని శ్వాసకోశవాధ్యులను విద్యుత్ వాహనాల వాడకం వలన రవాణా ఖర్చును దేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయడమే కాకుండా ఇంధన వనరులను పొదుపు చేయడం ద్వారా దేశ ప్రగతికి తోడ్పడవచ్చన్నారు. మన రాష్ట్రంలో పెట్రోల్/డీజిల్‌ను వినియోగించే వాహానాలు సుమారు కోటి 30 లక్షలున్నయని వీటిలో అత్యధిక భాగం ద్విచక్ర వాహానాలదేనన్నారు. వీటి వలన లక్షల టన్నుల బొగ్గు పులుసు వాయావు ప్రతీరోజు వాతావరణంలోకి విడుదల కావడమే కాకుండా వివిధ రకాల ఆర్థిక ఆరోగ్యకరమైన ఇబ్బందులు కలుగుతున్నా యన్నారు. వీటిని నివారించడానికి నెడ్ క్యాప్ ద్వారా గో ఎలక్ట్రిక్ కాంపెయిన్ ను అన్ని జిల్లాల్లో నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, ఈపీడీసీఎల్ నెడ్ క్యాప్ ఉన్నతాధికారులు సిబ్బంది అందరితో సాంప్రదాయేతర ఇంధన వనరులను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పాటుపడతామని ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈపీడీసీఎల్ డైరెక్టర్లు డి చంద్రం, ఎ వి వి సూర్యప్రతాప్, సిజిఎంలు ఓ సింహాద్రి డి సుమన్, కళ్యాణి, అచ్చి రవికుమార్, ఎం రామకృష్ణ, ఈపీడీసీఎల్ సిబ్బంది నెడ్ క్యాప్ జిల్లా నిర్వాహకులు ఎంవి కె రాజు, ఫీల్డ్ ఆఫీసర్ ఎన్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత భూములపై ప్రభుత్వం కీలక ముందడుగు

5వ పేజీ తరువాయి

సిఫార్సులు చేస్తాయి వాటిని బట్టి కలెక్టరు ఆ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో 22-ఏ భూముల వ్యవహారం సంక్లిష్టంగా మారిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది

### కలెక్టర్‌కు అధికారాలి-చ్చినా:

ఎక్స్‌సర్వీస్‌మెన్ రాజకీయ బాధితులు స్వాతంత్ర్య సమరయోధులకు ప్రభుత్వం కేటాయించిన భూములతోపాటు 1954కి ముందు పేదలకు కేటాయించిన భూముల పలు రకాల కారణాలతో మరికొన్ని భూములను 1908 రిజిస్ట్రేషన్ల చట్టం సెక్షన్ 22ఏ నిషేధిత జాబితా కింద చేర్చారు. ఈ జాబితాలో ఉన్న భూములను రిజిస్ట్రేషన్ శాఖ రిజిస్టర్ చేయదు దీంతో వీటి క్రయవిక్రయాలు సాధ్యం కావడంలేదు. నిషేధిత జాబితా నుంచి తమ భూములను తొలగించాలని భూ యజమానులు చేసుకుంటున్న దరఖాస్తులు రాష్ట్రవ్యాప్తంగా లక్షల సంఖ్యలో పేరుకుపోతున్నాయి. చిక్కులు వివాదాల కారణంగా రెవెన్యూ యంత్రాంగం వాటిపై నిర్ణయం తీసుకునేందుకు వెనుకాడుతోంది. ఈ నేపథ్యంలో కొద్ది నెలల క్రింతం వీటిపై నిర్ణయం తీసుకునే అధికారాన్ని ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు అప్పగించింది. ఇందుకోసం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి కలెక్టర్‌కు అధికారాలిచ్చినా 22ఏ దరఖాస్తుల పరిష్కారంలో సరైన పురోగతి లేదని ఇటీవల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్వహించిన సమీక్షలో ప్రస్తావనకు వచ్చింది వీటికి సంబంధించి ప్రభుత్వ ం సీసీఎల్ఏకి అందే విజ్ఞాప్తుల పరిస్కారం ఆశించిన స్థాయిలో జరగడం లేదని గుర్తించారు ఈనేపథ్యంలో 22ఏ దరఖాస్తులను వేగంగా పరిష్కరించేందుకు రిటైర్డ్ జిల్లా జడ్జిల నేతృత్వంలో ప్రత్యేక కమిటీలను నియమించాలని నిర్ణయంచారు.తొలుత విశాఖపట్నం (విశాఖ, అనకాపల్లి జిల్లాలకు) విజయవాడ (ఎన్టీఆర్ కృష్ణా గుంటూరు జిల్లాలకు)తిరుపతి నెల్లూరు జిల్లాలకు) ఈ కమిటీ లు ఏర్పాటవుతాయి.

## తహశీల్దార్లకు బదిలీలు

విశాఖపట్నం, జూన్ 5, ప్రభాతవార్త

పలువురు తహశీల్దార్లకు స్థానచలనం కలిగింది. ఈ మేరకు విశాఖ కలెక్టర్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ అయా ్యయి. బదిలీ అయిన అధికారులు తక్షణమే తమ కొత్త స్థానాల్లో చేరాలని ఉన్నతాధికారులు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ మేరకు కలెక్టర్ అండ్ నోడల్ అథారిటీ ఫర్ సర్వీసెస్, ఈర్స్‌వైల్ విశాఖ జిల్లా పేరిట ఉత్తర్వులు జారీ అయ్యాయి. సీసీఎల్‌ఏ ఆదేశాల మేరకు పాలనా సౌలభ్యం కోసం ఈ బదిలీ జరిపినట్లు అధికారులు పేర్కొన్నారు. అనకాపల్లి కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న సీహెచ్ చంద్రశేఖర్‌రావును అనకాపల్లి ఆర్‌డివో కార్యాలయంలోని డీఏవోగా బదిలీ చేశారు. అనకాపల్లి తహశీల్దార్‌గా పని చేస్తున్న ఎ.శ్రీనివాసరావును కలెక్టరేట్‌లోని అడ్మిన్ విభాగ సూపరింటెండెంట్‌గా బదిలీ చేశారు. కోటవురట్లలో తహశీల్దార్‌గా పని చేస్తున్న వైఎస్‌వీవీ ప్రసాదరావును గొలుగొండ తహశీల్దార్ బదిలీ చేశారు. రీసర్వే ఓఎస్‌డీగానూ ఆయన డిప్యూటేషన్‌పై పనిచేయాల్సి ఉంటుంది. అనకాపల్లి ఆర్డీవో కార్యాలయ డీఏపీగా పని చేస్తున్న పీవీఎల్‌ఎన్ గంగాధర్‌రావును అనకాపల్లి తహశీల్దార్‌గా వేశారు. నాతవరం తహశీల్దార్ పి.కనకారావును పరవాడ తహశీల్దార్‌గా నియమించారు. పరవాడ తహశీల్దార్ పి.ప్రకాశరావును మునగపాక తహశీల్దార్‌గా నియమించారు. బుచ్చయ్యపేట తహశీల్దార్ ఎస్‌వీ అంబేద్కర్‌ను నక్కపల్లి తహశీల్దార్‌గా బదిలీ చేశారు. రోలుగుంట తహశీల్దార్ కె.వెంకటేశ్వరరావుకు బుచ్చయ్యపేట తహశీల్దార్‌గా స్థాన చలనం కలిగించారు. అల్లూరి జిల్లాలో తహశీల్దార్‌గా పనిచేస్తున్న ఎస్.జానకమ్మను కోటవురట్ల తహశీల్దార్‌గా వేశారు. ల్యాండ్ అక్విజేషన్ (ఎల్ఎ) స్పెషల్ తహశీల్దార్ (విశాఖ రెవెన్యూ డివిజన్) జె.తారకేశ్వరిని రోలుగుంట తహశీల్దార్‌గా నియమించారు.

## ప్రేమ విఫలమై యువకుడు ఆత్మహత్య....

ఎస్.రాయవరం, జూన్ 5, ప్రభాతవార్త

మండల కేంద్రమైన ఎస్.రాయవరం గ్రామంలో తపాలా శాఖలో ఏబీపీఎంగా పనిచేస్తున్న రామ్ జనీత్ అనే యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తండ్రి రామ్ మనోహరం తెలిపిన వివరాల ప్రకారం తన మూడవ కుమారుడైన రామ్ జనీత్ గత సంవత్సరం నుండి ఎస్.రాయవరంలో గల పోస్టుఆఫీస్‌లో ఏబిపిఎంగా ఉద్యోగం నిర్వహిస్తూ అదే గ్రామంలో అద్దెకు ఇల్లు తీసుకుని ఉంటూ వారాంతపు రోజుల్లో చోడవరం గ్రామంలో బాలాజీ నగరాల్లోగల ఇంటివద్దకు వచ్చేవాడని, గత కొంత కాలంగా తాను ఒక ప్రేమ వ్యవహారంలో మానసికంగా బాధపడుతూ ఉండేవాడని, తన ఉద్యోగానికి వెళ్లకుండా ఇంటివద్దనే ఉండేవాడని ఈ నెల శనివారం తన శాఖ అధికారి పోస్టల్ ఇన్‌స్పెక్టర్ వారిని కలిసి తిరిగి డ్యూటీలో జాయిన్ అవుతానని తెలిపి ఇంటివద్ద నుండి బయలుదేరాడని, శనివారం సాయంత్రం నుండి ఎన్నిసార్లు తన ఫోన్‌కి ఫోన్ చేసినా తీయలేదని, సోమవారం తన కుమారుడు అద్దెకు ఉంటున్న ఇంటి యజమానికి ఫోన్ చేయగా తన ద్విచక్ర వాహనం ఇక్కడే ఉన్నదని బహుశా తన గదిలో నిద్రపోయి ఉండవచ్చునని తెలిపారు. అనంతరం మరికొంతసేపటికి ఇంటి యజమాని ఫోన్ చేసి ఇంట్లో నుండి దుర్వాసన వస్తుందని తెలుపగా, చోడవరం నుండి హుటాహుటిన బయలుదేరి ఎస్.రాయవరం తన ఇంటి వద్దకు చేరుకొని చూడగా, తను ఉండే గదికి లోపలి నుండి గడియ వేసుకుని, సీలింగు ఫ్యానుకు ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించగా, స్థానికుల సహాయంతో ఇంటి తలుపులు బ్రద్దలుకొట్టి లోపలికి వెళ్లి చూడగా తన కుమారుడు దుప్పటితో ఫ్యానుకు ఉరివేసుకుని మృతిచెంది ఉన్నాడని, తన శరీరం ఉబ్బిపోయి గుర్తుపట్టలేనంతగా మారిందని, తనకుమారుడు ప్రేమ వ్యవహారంలో విఫలమై, మానసికంగా బాధపడుతూ ఆత్మహత్య చేసుకుని మరణించాడని తెలిపారు. కేసు నమోదు చేసుకున్న ఎస్.రాయవరం పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పర్యటన వాయిదా

(విశాఖ క్రైమ్ -ప్రభాతవార్త)

కేంద్ర హోం మంత్రి అమిత్ షా విశాఖ పర్యటన వాయిదా పడింది. బిజీ షెడ్యూల్ వల్ల రాలేకపోతున్నట్టు ఏపీ బాజాపా నాయకులకు ఆయన సమాచారం ఇచ్చారు. ఈ నెల 11న విశాఖకు రానున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా విశాఖ పర్యటన, బహిరంగ సభ సందర్భంగా భద్రతా ఏర్పాట్లను సోమవారం విశాఖ నగర పోలీసు కమిషనర్ డా.సి.ఎం.త్రివిక్రమ వర్మ పరిశీలించారు. మద్రిపాలెం జాతీయ రహదారి సమీపంలో ఉన్న శారదా బేకరీ గ్రౌండ్స్ నందు కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాల్గొననున్న బహిరంగ సభ వద్ద భద్రతా చర్యలను ఇతర అంశాలను పరిశీలించారు. కేంద్ర హోం మంత్రి పర్యటించనున్న ఇతర ప్రాంతాలను పరిశీలించి తగు అదేశాలను జారీ చేశారు. పలు ప్రాంతాల నుండి బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా, కేంద్ర హోం మంత్రి నగర పర్యటన సజావుగా సాగేలా ఈ బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నగర పోలీసు ఉన్నతాధికారులు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులకు స్కూటీలను పంపిణీ

పాడేరు, జూన్ 5,ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ వికలాంగుల సంక్షేమ శాఖ కార్పోరేషన్ ద్వారా పాడేరు నియోజకవర్గం ఆరుగురు దివ్యాంగులకు మోటరైజ్డ్ వెహికల్స్ ను జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో సోమవారం పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో అల్లూరిసీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి హాగ్యలక్ష్మి,ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు చేతుల మీదుగా దివ్యాంగులకు స్కూటీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి విజయలక్ష్మి,సర్పంచ్ వంతాల సీత, అల్లూరి జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జె.మాధవి,జూనియర్ అసిస్టెంట్ అప్పలనాయుడు, గోవింద్, ఎన్జీఒ సంస్థల నుండి ధర్మరాజు,జోజి తదితరులు పాల్గొన్నారు.

## కశింకోట ఎంపిడిఓగా వివి రవికుమార్ బాధ్యతల స్వీకరణ



కశింకోట, జూన్ 5, ప్రభాతవార్త

కశింకోట మండల పరషత్ అభివృద్ది అధికారిగా వి.వి.రవికుమార్ సోమవారం భాధ్యతలు స్వీకరించారు.ఈయన విజయగరం జిల్లా మెంటాడ గ్రామ పంచాయితీ కార్యదర్శిగా భాధ్యతలు నిర్వహించారు.పదోన్నతిపై కశింకోట ఎంపిడిఓగా పదోన్నతిపై రవికుమార్ కశింకోట ఎంపిడిఓగా భాద్యతలు చేపట్టారు.రవికుమార్ మెంటాడలో విధి నిర్వహాణలో భాద్యాతాయుగా సనిచేసారని అక్కడ ప్రజలు చెప్పుకుంటున్నారు.ఈయనకు పదోన్నతి రావడంపై పలువురు అభినందనలు తెలిపారు.

06-06Pg6exHMNWJQE:Layout 1 6/6/23 12:15 AM Page 1



# 400 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం వేలంకు నిర్ణయం

## అంతర్జాతీయ బిడ్డింగ్‌కు ఎపిఎఫ్‌డిసి ఉత్తర్వులు

## ఈ నెల 15న ప్రీ బిడ్ సమావేశం

## 200 కోట్ల ఆదాయంపై జగన్ సర్కార్ దృష్టి

**రాజంపేట అర్బన్, జూన్ 4 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ఖజానాను నింపేందుకు మరోసారి ఎర్రచందనం దుంగల వేలానికి నిర్ణయించింది. స్మగ్లర్ల నుంచి స్వాధీనం చేసుకొన్న ఎర్రచందనం దుంగల వేలం వేసేందుకు ఇప్పటికే తిరుపతి సెంట్రల్ డిపోలో సరకు సిద్ధం చేశారు. విదేశాలలోని సంస్థలకు కూడా ఎర్రచందనం విక్రయం గురించి తెలిసేందుకు అంతర్జాతీయ బిడ్డింగ్‌ను రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ వైస్ ఛైర్మన్‌ను ప్రదీప్‌కుమార్ ఆహ్వానించారు. 400.876 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం దుంగలు ఈ టెండర్ కమ్ ఈ వేలం ప్రక్రియ ద్వారా విక్రయించాలని టెండర్ నోటిఫికేషన్ వెలువడింది. ఈ యేడాది ఫిబ్రవరిలో కూడా ఇదేవిధంగా ప్రభుత్వం 15వ విడత ఎర్రచందనం విక్రయించింది. 423 మెట్రిక్ టన్నుల విక్రయానికి పెట్టగా వ్యాపారులు 329 టన్నులు ఎర్రచందనం దుంగలు కొనుగోలు చేశారు. తద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి 175 కోట్ల ఆదాయం లభించింది. దీంతో మరలా ఎర్రచందనం విక్రయానికి రంగం సిద్ధం చేసింది. ఈ గ్లోబల్ టెండర్లకు సంబంధించి ఈనెల 15న తిరుపతిలో ప్రీ బిడ్డింగ్ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎపిఎఫ్‌డిసి వర్గాలు తెలిపాయి. యేడాదిలో అందులోనూ 6 నెలల వ్యవధిలో రెండుసార్లు దుంగలు వేలం వేయడం ఎపిఎఫ్‌డిసి చరిత్రలో మొదటిసారి.

# అనేక మైలురాళ్లు, విషాదాలతో నిండిన భారతీయ రైల్వే

## 170 యేళ్ల చరిత్ర - మద్రాసులో 1837లో కదిలిన మొదటి సరకు రవాణా రైలు - ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, జూన్ 5, ప్రభాతవార్త:** ఒడిశాలో శుక్రవారం జరిగిన ఘోర రైలు ప్రమాదంపై అంతర్జాతీయ మీడియా దృష్టి సారించిందని, 21వ శతాబ్దంలో జరిగిన ఈ అతి పెద్ద రైలు దుర్ఘటన వివరాలు ఇస్తూనే భారత రైల్వేల చరిత్రను, దాని విశిష్టతను ఈ ప్రవంచ వార్తా సంస్థలు అందరికీ తెలియజేస్తున్నాయని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా సోమవారం ఈ అంశానికి సంబంధించి పలు విషయాలు వెల్లడించారు. బ్రిటీష్ వారి పాలనలోని భారతదేశంలో 1853లో అంటే 170 ఏళ్ల క్రితం ప్రవేశపెట్టిన భారత రైల్వే వ్యవస్థ శరవేగంతో అభివృద్ధి సాధించింది. దేశంలో ప్రయాణికులను వారి గమ్యాలకు చేర్చడమే గాక, ఇతర సాంప్రదాయ సరకు రవాణా పద్ధతులతో పోల్చితే రైల్వేలు అంతే సామర్థ్యంతో, ఇంకాస్త చౌకగా వస్తు రవాణా చేయడం ద్వారా భారత ప్రగతిలో కీలకపాత్ర పోషిస్తోందని అన్నారు. 1991 నుంచి దేశ ఆర్థిక వ్యవస్థతో పాటే రోడ్డు మార్గాలు విపరీతంగా విస్తరించినా గాని పెరుగుతున్న వాణిజ్య అవసరాలకు అనుగుణంగా భారత రైల్వేలు వృద్ధి చెందాయే గాని వెనుకబడ లేదు. భారతదేశంలో నలుమూలలకూ విస్తరించిన భారత రైల్వేల రైలు పట్టాల వ్యవస్థ మొత్తం విస్తీర్ణం 2022 మార్చి 31 నాటికి 1,28,305 కిలోమీటర్లు కాగా, రైళ్లు నడిచే పట్టాల (రైలు ట్రాక్) పొడవు 1,02,831 కిమీ. అందులో అన్ని రైలు మార్గాల రూట్లు కలిపి చూస్తే వాటి మొత్తం పొడవు 68,043 కిమీ. 1853లో మొదలైన భారత రైల్వేల ప్రయాణం వేగంగా ముందుకు సాగడంతో 1880 నాటికి 9000 మైళ్ల పొడవైన రైలు మార్గాల స్థాయికి చేరిందని అన్నారు. దక్షిణాది నగరం మద్రాసులోనే కదిలిన మొదటి (గ్రానైట్ లోడుతో) భారత రైలు 1953 ఏప్రిల్ 16న భారత రైల్వేల మొదటి రైలు బొంబాయి నుంచి ఠాణె మధ్య లాంఛనంగా పట్టాలపై నడవడంతో ప్రారంభోత్సం జరిగిందని చరిత్ర చెబుతోందని అన్నారు. నాటి నగరం, బొంబాయితో సమీపంలోని ఠాణె, కల్యాణ్ వంటి ప్రాంతాలను రైలు మార్గాల ద్వారా కలపాలనే ఆలోచన 1843లో బొంబాయి ప్రభుత్వ చీఫ్ ఇంజనీర్ జార్జ్ క్లార్క్ బొంబాయి సమీపంలోని భాండప్ ప్రాంతానికి వచ్చినప్పుడు కలిగింది. వెంటనే రైలు మార్గాల నిర్మాణ ప్రయత్నాలు మొదలుపెట్టడంతో ఈ ఆలోచన పదేళ్లకు వాస్తవ రూపం దాల్చింది. 21 మైళ్ల దూరం ఉన్న ఈ రూటు మొదటి రైలులోని 14 బోగీల్లో దాదాపు 400 మంది అతిథులు బోరీ బందర్‌లో రైలెక్కి ప్రయాణించారు. తర్వాత తూర్పు తీరంలోని బెంగాల్‌లో కలకత్తా నగరం సమీపంలోని హౌరా (బెంగాలీలో హావ్డా) నుంచి హుగ్లీకి మొదటి ప్రయాణికుల రైలు 1954 ఆగస్టు 15న బయల్దేరింది. ఈ రెండు కొత్త రైల్వేస్టేషన్ల మధ్య దూరం 24 మైళ్లు. భారత ఉపఖండం తూర్పు భాగానికి మొదటి రైలు మార్గాన్ని ఈస్టిండియన్ రైల్వే సంస్థ ఇలా ప్రారంభించింది. తర్వాత దక్షిణాదిలో మొదటి రైల్వే లైన్ ప్రారంభించారు. 1856 జులై 1న మద్రాస్ రైల్వే కంపెనీ మద్రాసు నగరంలోని వ్యాసరపాడి జీవ నిలయం (వెయసరపాండి), వాలాజారోడ్డుమధ్య మొదటి ప్రయాణికుల రైలు నడిపింది. ఈ రైలు మార్గం దూరం 63 కిమీ. దేశంలో మొదటి రైలు 1853లో నాటి బొంబాయి నగరంలో బయల్దేరిందని చెబుతారు గాని అసలు, రైలు అనేది రైలు మార్గంపై నడించింది మాత్రం నాటి మద్రాసు నగర ప్రాంతంలోనే. 1837లోనే నగరంలోని రెడ్ హిల్స్ నుంచి చింతాద్రిపేట్ బ్రిడ్జికి మొదటి రైలును రెడ్ హిల్ రైల్వే సంస్థ నడిపింది. కానీ, ఇది ప్రయాణికుల రైలు కాదు, ప్రఖ్యాత ఈస్టిండియా కంపెనీ ఇంజనీరు సర్ ఆర్థర్ కాటన్ మహాశయుడు గ్రానైట్ రవాణా చేయడానికి ఈ రైలును తయారు చేశాడని అన్నారు. గ్రానైట్ రవాణాతో మొదలైన గూడ్స్‌రైళ్లే భారత రైల్వేలకు తెచ్చేది 74 శాతం ఆదాయం పైన వివరించినట్లు మద్రాసు నగరంలో గ్రానైట్ రాయి రవాణాతో మొదలైన భారత రైల్వేల గూడ్స్ రైళ్లు 1837 నుంచి అనూహ్య రీతిలో విస్తరించాయని విజయసాయిరెడ్డి తెలిపారు. ఫలితంగా ప్రస్తుతం భారత రైల్వేల ఆదాయంలో 74 శాతం సరకు రవాణా గూడ్స్ రైళ్ల వ్యవస్థ ద్వారానే ప్రభుత్వానికి వస్తోంది. ఆసక్తికర అంశం ఏమంటే చివరికి ఆటోమొబైల్ కంపెనీలు సైతం తమ వాహనాలను గూడ్స్ రైళ్ల ద్వారా వివిధ ప్రాంతాలకు పంపుతున్నాయి. 2027 నాటికి ఇలాంటి రవాణాను 30 శాతం పెంచాలని ఈ ఆటోమొబైల్ కంపెనీలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఇలా అన్ని రంగాల్లో సర్వతోముంఖాభివృద్ధి సాధిస్తున్న భారత రైల్వేలు 2019 నుంచి మరింత వేగంతో ప్రయాణికును వారి గమన్యాలకు చేరవేసే వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టడం ద్వారా గత ఐదేళ్లుగా పత్రికల మొదటి పేజీ వార్తల్లో నిలుస్తున్నాయి. ఇది వందే భారత్ యుగమని ప్రజలు ఆనందిస్తున్న సమయంలో ఒడిశాలో శుక్రవారం జరిగిన అతిపెద్ద రైలు ప్రమాదం ఒక్కసారిగా దేశాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టివేసింది. భారత రైల్వేలు ఇలాంటి అనేక సవాళ్లను తట్టుకుని ధైర్యంగా నిలబడ్డాయి. ప్రతి దుర్ఘటన తర్వాత ఎన్నో పాఠాలు నేర్చుకుని ముందుకుసాగుతున్నాయి.

ఒడిశా ప్రమాదం నుంచి కూడా ఎంతో నేర్చుకుని భారత రైల్వేలు శరవేగంతో ముందుకు పరుగెడతాయనడంలో ఎలాంటి సందేహం లేదని విజయసాయిరెడ్డి అన్నారు.

# అంతర్జాతీయ గంజాయి స్మగ్లింగ్ ముఠా అరెస్ట్

## - రూ.48 లక్షల విలువైన 240 కేజీల గంజాయి స్వాధీనం

**సూళ్లూరుపేట, జూన్ 5 ప్రభాతవార్త** సూళ్లూరుపేట పోలీసులు అత్యంత చాకచక్యంగా వ్యవహరించి అనకాపల్లి నుంచి శ్రీలంక దేశానికి అక్రమంగా తరలుతున్న గంజాయిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం ఎస్పీ పరమేశ్వరరెడ్డి సమక్షంలో గంజాయి స్మగ్లింగ్ ముఠా వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ గంజాయి స్మగ్లింగ్ ముఠా గత కొంతకాలంగా స్మగ్లింగ్ చేస్తున్నట్లు తెలిపారు. సూళ్లూరుపేట పోలీసులు వలపన్ని ఎనిమిది మంది నిందితులను పట్టుకున్నారని తెలిపారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు ఆయన చెప్పారు. వీరి వద్ద నుంచి 48 లక్షలు విలువైన 240 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అలాగే ఐదు సెల్‌ఫోన్లు, బొలేరో ట్రాక్, ఇన్నోవా వాహనం, 120 ప్యాకెట్లలో ఉన్న గంజాయిని పట్టుకొని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరందరిపై పిడి యాక్ట్ నమోదు చేస్తున్నట్లు తెలిపారు. వీరిని సూళ్లూరుపేట పట్టణంలోని హోలీక్రాస్ జంక్షన్ వద్ద వాహనాల తనిఖీలలో భాగంగా నెల్లూరు వైపు నుంచి వస్తున్న వాహనాన్ని అనుమానంతో తనిఖీ చేయగా ఇందులో గంజాయి పట్టుబడిందని తెలిపారు. ఈ సందర్భంగా తమిళనాడుకు చెందిన సి.ఆనందవేలు, బాలకిషన్, సిహెచ్ తిరుమల, కె.రఘునాధన్, జె.వరదన్, అనకాపల్లికి చెందిన డి.లవ్‌రాజు, కాకర్ల వెంకటరమణ, డివెల్ రవిలను అరెస్టు చేశామని ఎస్పీ పేర్కొన్నారు. మరో ఇద్దరు నిందితులు పరారయ్యారని, అనకాపల్లికి చెందిన అప్పలనాయుడు, శ్రీలంకకు చెందిన ఖాదర్‌బాయ్‌లు పరారయ్యారని తెలిపారు. నాయుడు పేట డిఎస్పీ ఎం.రాజగోపాల్‌రెడ్డి పర్యవేక్షణలో సూళ్లూరుపేట సిఐ వెంకటేశ్వరరెడ్డి, ఎస్‌ఐలు రవిబాబు, తిరుమలరావు, సిబ్బందితో ఈ ముఠాను పట్టుకున్నట్లు ఎస్పీ తెలిపారు.

# శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో సరస్వతీ యాగం

## - శ్రీ స్వామి అమ్మవార్ల సేవలో శ్రీ శృంగేరి పాలిత శివగంగ పీఠాధిపతి

**ఇంద్రకీలాద్రి, జూన్ 5, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై లక్ష్మీ గణపతి దేవతామూర్తుల ఎదుట జేష్టమాసం మూలా నక్షత్రం సందర్భంగా శ్రీ సరస్వతి యాగం నిర్వహించి, విద్యార్థులకు, బాలలకు పెన్నులు, కుంకుమ ప్రసాదం పంపిణీ చేశారు. అలాగే శ్రీ స్వామి అమ్మవార్ల సేవలో కర్ణాటక రాష్ట్రంలోని శ్రీ శృంగేరి పాలిత శివగంగ పీఠం పీఠాధిపతి శ్రీ పురుషోత్తమ భారతి స్వామీజీ శ్రీ దుర్గామల్లేశ్వరులను సోమవారం దర్శించుకున్నారు. ముందుగా శ్రీ పీఠాధిపతి స్వామీజీ వారిని ఆలయ ఈవో, చైర్మన్‌లు ఆలయ మర్యాదలతో స్వాగతించి, స్వామి అమ్మవార్ల దర్శనానంతరం, శ్రీ పీఠాధిపతి స్వామీజీ వారు ఆలయ అధికారులకు, భక్తప్రజానీకానికి మంగళాశాసనములు అందచేశారు.



సరస్వతి యాగ నిర్వాహణలో అర్చకస్వాములు, పెన్నులు, అమ్మవారి ప్రసాద పంపిణీ

# టిడిపిది వెన్నుపోటు మేనిఫెస్టో

## వైఎస్సార్సీకి నవరత్నాలే శ్రీరామరక్ష

## డిప్యూటి సిఎం నారాయణస్వామి

తవణంపల్లె, జూన్ 5 ప్రభాతవార్త: ఇటీవల జరిగిన టీడీపీ మహానాడు సందర్భంగా చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టో వెన్నుపోటు, రాక్షస, పెత్తందార్ల మేనిఫెస్టో అని డిప్యూటీ సీఎం నారాయణ స్వామి ఎద్దేవా చేశారు. సోమవారం మండలంలోని గాజులపల్లె సమీపంలోని జీసీఆర్ ఫుడ్స్ అండ్ బేవరేస్ మ్యాంగో ఫల్ప్ ప్యాక్టరీ ప్రారంభోత్సవం కార్యక్రమంకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దృష్టిలో వుంచుకుని టీడీపీ ప్రకటించిన మేనిఫెస్టో అమలు చేసేందుకు 70 లక్షల కోట్లు రూపాయలు ఖర్చవుతుందని తెలిపారు. ఈమేనిఫెస్టో అమలు సాధ్యం కాదని, ఈమేనిఫెస్టోను ప్రజలు నమ్మడం లేదన్నారు. అలాగే రానున్న ఎన్నికల్లో తమ ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు కార్యక్రమమే తమకు శ్రీరామరక్ష అని, 175కు 175 సీట్లు గెలవడం ఖాయమన్నారు. చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో కూడా ఎమ్మెల్సీ భరత్ చేతిలో చంద్రబాబు ఓటమి తథ్యమన్నారు. రానున్న ఎన్నికలు రాక్షసులకు దేవతలకు మధ్య జరుగుతున్న ఎన్నికలని, రాక్షస మనస్థత్వం కలిగిన టీడీపీ ఎన్నికల్లో సమాధి కావడం ఖాయమన్నారు. ఎన్నికల్లో వైకాపా ఒంటరిగానే పోటీ చేస్తుందని అయితే ఒంటరిగా పోటీ చేసే సత్తా టీడీపీకి లేదందునే పొత్తుల కోసం చంద్రబాబు వెంపర్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో పేదరికం పోవాలంటే జగన్ మళ్ళీ సీఎం కావాలని, దుర్భిక్షం, పేదరికం రావాలంటే చంద్రబాబు సీఎం కావాలని తెలిపారు. తాము ముందస్తు ఎన్నికలకు వెళ్ళాల్సిన అవసరం లేదని మంత్రి నారాయణస్వామి స్పష్టం చేశారు. ఇదిలా వుండగా తమ అవినీతి బయటపడుతున్నందున తనను తాను కాపాడుకునేందుకు డిల్లీ వెళ్ళి చంద్రబాబు ఇటీవల బిజెపీ నేతల కాళ్ళు పట్టుకున్నారని విమరి ్శంచారు. ఈవిలేకరుల సమావేశంలో స్థానిక వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# జగనన్న ఆశయాలను పాటిస్తూ ప్రజల్లో నమ్మకం కలిగించిన మంత్రి అమర్నాధ్

## - ఒడిశా రాష్ట్రంలో రైలు ప్రమాద బాధితులకు అండగా

## - అమర్నాధ్‌ను శభాష్ అన్న ప్రజలు - మంత్రిని మెచ్చుకున్న జగన్

**విశాఖపట్నం జూన్ 5, ప్రభాతవార్త** తండ్రి తగ్గ తనయుడని జగనన్న నమ్మిన బంటుగా రాజకీయాల్లో తన ముద్ర వేసుకుంటూ ప్రజల్లో కష్టం వస్తే నేనున్నానంటూ ప్రజల్లో నిత్యం ఉంటున్న మంత్రి అమర్నాధ్ ఒడిశాలోని బాలాసోర్ వద్ద జరిగిన ఘోర రైలు ప్రమాదంలో క్షేత్రగాత్రులను ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు ఇవ్వడంతో హటాహుటిన ప్రయాణమై రాష్ట్రానికి సంబంధించిన ప్రయాణకుల క్షేమాలను తెలుసుకొని వారికి కావలసిన వైద్య సేవలను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందించడం జరిగింది. ఏ రాష్ట్రం చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 50 అంబులెన్స్‌న్లు వైద్య సిబ్బందిని పంపించి ప్రయాణీకులు మెరుగైన వైద్యసేవలు అందించారు. సాక్షాత్తు రైల్వే మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని అభినందించారు. జగన్ అప్పచెప్పిన పనిని మంత్రి అమర్నాధ్ చిత్తశుద్ధితో పనిచేయడంతో పాటు అక్కడే ఉండి ప్రయాణీకుల సమాచారం పూర్తిగా స్వీకరించి ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎప్పటికప్పుడు వైద్య అధికారులతో మాట్లాడుతూ ప్రయాణికులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మంత్రి పనితనాన్ని చూస్తూ జగనన్న బంటుగా అందరూ చర్చించుకోవడం విశేషం జగనన్న పేదవాడు కష్టం వస్తే ఎలా ఉంటాడో మంత్రి అమర్నాధ్ కూడా పేదవాడికి కష్టం వస్తే అమర్నాధ్ కూడా అదేవిధంగా స్పందిస్తాడని పలువురు వాపోయారు. తండ్రికి తగ్గ తనయుడిగా ఉత్తరాంధ్రలో గుడివాడ గురునాధరావు అంటే ఒక ఉన్నతమైన రాజకీయ నాయకుడు అని అంటారు. ఎంతోమందికి రాజకీయ ఓనమాల నేరి ్పన గుడివాడ పేదలపక్షాన కూడా ఉండేవాడు నేడు తండ్రికి తగ్గ తనయుడుగా ఉత్తరాంధ్రలో రాజకీయంగా బలపడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆశయ సాధనగా ఉత్తరాంధ్రలో పార్టీ అభివృద్ధికి కష్టపడుతూ జగన్ ఇచ్చిన పనిని మంచి ఫలితాలు చేస్తూ ప్రజల మన్నన పొందుతున్నాడు. అటు ప్రత్యర్థులపై విరుచుకుపడుతూ జగన్ ఇచ్చిన పనిని మంచి ఫలితాలు చేస్తూ జగనన్న మనసులో స్థానం సంపాదించాడు ఉత్తరాంధ్రలో జగన్ మెచ్చిన యువ నాయకుడు అమర్నాధ్ దూసుకుపోతున్నాడు ఘోర రైలు ప్రమాదంలో ఉత్తరాంధ్ర ఎంతో రాజకీయ అనుభవి ఉన్న జగన్ నమ్మిన బంటుగా అమర్నాధ్‌తో అధికారుల బృందాన్ని పంపించి రైలు ప్రమాద బాధితులను ఆదుకోవడంలో అమర్నాధ్ బృందానికి వచ్చిన ప్రాధాన్యత జగన్ ఎవరికి ఇవ్వలేదు.

# నిషేధిత డంపింగ్ యార్డుకు చెత్త తరలింపును అడ్డుకున్న నివాసితులు




**జగ్గయ్యపేట, జూన్ 5, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలోని ముక్త్యాల రోడ్‌లో పాలేటి ఒడ్డున శ్మశాన భూముల్లో గల చెత్తడంపింగ్ యార్డు కారణంగా తీవ్ర ఇబ్బందులు వాటిల్లుతున్నాయని, నిషేధిత యార్డులో చెత్త డంపింగ్ చేయటం పద్ధతి కాదని వార్డు కౌన్సిలర్ నకిరికంటి వెంకట్, విలియంపేట, పద్మావతినగర్ ప్రాంతవాసులు నిరసన కార్యక్రమం చేపట్టారు. దాదాపు దశాబ్దం క్రితం కృష్ణాజిల్లా కలెక్టర్ పీయూష్‌కుమార్ అంతకు ఐదేండ్లకు ముందు విజయవాడ సబ్‌కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ పర్యావరణ-కాలుష్య నియంత్రణా శాఖలతో విచారణ జరిపించారు. ఇక్కడికి దిగువన అతి సమీపంలో మున్సిపల్ హెడ్‌వాటర్ వర్క్స్ యూనిట్ ఉండటం వలన నీటి కాలుష్యం ఏర్పడుతుందని ఇక్కడ చెత్త డంపింగ్ చేయరాదని నిషేధాజ్ఞలు జారీచేశారు. దీంతో క్రిష్టియన్‌పేట పక్కన రూ.30 లక్షలు వెచ్చించి ఐదు ఎకరాల పోరంబోకు భూమిని రెవిన్యూశాఖ నుండి మున్సిపల్ అధికారులు కొనుగోలుచేశారు. ఇక్కడ చెత్తడంపింగ్ యార్డు ఏర్పాటుచేయాలని అధికారులు సంకల్పించిన సందర్భంలో రెండు సామాజిక వెనుకబడిన వర్గాల వారు తాము శ్మశానంగా వాడుకుంటున్నందున తమ స్థలం తమకు కేటాయించాలని ఆందోళనకు దిగటంతో చాలా కాలం తాత్సారం జరిగిన తర్వాత తుదకు రెండు ఎకరాలను వారికి కేటాయిస్తూ మిగిలిన 3 ఎకరాల్లో చెత్త డంపింగ్ యార్డు నిర్వహించాలని అధికారులు సంకల్పించారు. అప్పటి నుండి దీని అభివృద్ధి పనులు కార్యాచరణకు నోచుకోకపోటంతో నిషేధిత ముక్త్యాల రోడ్‌లోని చెత్త డంపింగ్ యార్డులోనే మున్సిపల్ పారిశుద్ధ్య విభాగం వారు చెత్త డంపింగ్ కొనసాగిస్తున్నారు. ఈసమస్యపై టిడిపి కౌన్సిలర్ వెంకట్ పలుమార్లు అధికారులు, పాలకులకు ఫిర్యాదుచేసినా, కౌన్సిల్ సమావేశంలో ఘోషించినా ఫలితం లేకపోయింది. దీంతో నివాశిత ప్రాంతవాసులతో ఆయన ఆందోళనకు దిగారు. టిడిపి కౌన్సిలర్ కంచేటి గీతారాణి కూడా ఆందోళనలో పాల్గొన్నారు. సమాచారం అందుకున్న కమిషనర్ మల్లేశ్వరరావు, తహసీల్దార్ నాగరాజు వెంటనే అక్కడకు వచ్చి అతి త్వరలో ఈసమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వటంతో ఆందోళన విరమించారు.

# రైలు ప్రమాద ఘటనలో క్షతగాత్రులకు చెక్కులు అందజేసిన మంత్రి అమర్నాధ్

## - బాధిత కుటుంబాలకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా



**విశాఖపట్నం జూన్ 5, ప్రభాతవార్త** ఒడిశా రైలు ప్రమాద ఘటనలో గాయపడిన మరణించిన వారి కుటుంబాలకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ చెప్పారు. ఒడిశాలోని రైలు ప్రమాధ దుర్ఘటనలో గాయపడిన విశాఖలోని వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను మంత్రి అమర్నాధ్ సోమవారం అందజేశారు. బాధితులను అందిస్తున్న చికిత్స గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యం అందించి వీలైనంత త్వరగా కోలుకునే విధంగా చూడాలని డాక్టర్‌కు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాధ్ మీడియాతో మాట్లాడుతూ ఈనెల రెండవ తేదీన ఒడిశాలోని జరిగిన రైలు ప్రమాద దుర్ఘటన ప్రపంచాన్ని కుదిపివేసిందని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి స్పందించి తనతో పాటు ముగ్గురు ఐఎఎస్ ముగ్గురు ఐపీఎస్ అధికారులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేసిందని అధికారులతో కలిసి తాము 10 గంటల్లో ప్రమాద స్థలానికి చేరుకున్నామని చెప్పారు. అధికారులు హుటాహుటిన రంగంలోకి దిగి 342 మంది ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బాధితులు ఉన్నారని గుర్తించారని చెప్పారు. వారిని భువనేశ్వర్‌లోని వివిధ ఆసుపత్రులకు తరలించామని అమర్నాధ్ చెప్పారు. ఈ ప్రమాదంలో గురుమూర్తి అనే వ్యక్తి మాత్రమే మరణించారని, తమకున్న సమాచారం ప్రకారం పెద్దగా క్యాజువాలిటీ ఉండకపోవచ్చన్న ఆశాభావం అమర్నాధ్ వ్యక్తం చేశారు. బాధితులకు తక్షణ సహాయం అందించే విషయంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న చొరవను రైల్వే శాఖమంత్రి అశ్విని వైష్ణవ్ అభినందించారని అమర్నాధ్ తెలియజేశారు. ఈ ప్రమాదంపై మిటిలిన రాష్ట్రాలు కూడా ఏపీ ప్రభుత్వం మాదిరి స్పందించి ఉంటే మృతదేహాలను కానీ క్షతగాత్రులను గాని త్వరితగతిన గుర్తించి ఉండేవాళ్లమని మంత్రి వైష్ణవ్ అభిప్రాయపడినట్లు ఆయన చెప్పారు. ఒడిశాలోని వివిధ మార్చురీలలో 150మృతదేహాలకు సామూహిక అంత్యక్రియలు నిర్వహిస్తామని ఒడిశా ప్రభుత్వం ప్రకటించినట్లు మంత్రి అమర్నాధ్ వెల్లడించారు కాగా ఇప్పటికీ మన రాష్ట్రంలోని ప్రధాన నగరాలలో కంట్రోల్ రూమ్‌లు కొనసాగుతున్నాయని అలాగే 50 అంబులెన్సు మహాప్రస్థాన వాహనాలు భువనేశ్వర్‌లో అందుబాటులో ఉంచామని ఆయన తెలియజేశారు. ఇదిలా ఉండగా ప్రమాద ఘనటకు సంబంధించి మంత్రి అమర్నాధ్ మాట్లాడుతూ భారతీయ రైల్వేలో పటిష్టమైన సిగ్నలింగ్ వ్యవస్థ ఉండి కూడా ఇటువంటి ఘోరం ప్రమాదంలో మృతుల కుటుంబాలకు మంత్రి అమర్నాధ్ సానుభూతి తెలియజేశారు.





సోమవారం మల్కాజ్‌గిరి పార్లమెంటరీ ప్రయాస్ యోజన మేధావుల సదస్సులో మాట్లాడుతున్న కేంద్ర బొగ్గు గనుల శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి

# ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా భారత్

## మోడీ హయాంలో టెక్నాలజీపరంగా మరింత అభివృద్ధి

## కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి

**హైదరాబాద్ (బేగంపేట) జూన్ 5, ప్రభాతవార్త :** ప్రపంచ దేశాలలో భారత్ అగ్రగామిగా వెలుగొందుతుందని, ఆర్థికంగా, బద్రతా పరంగా భారత్ ఎంతో అభివృద్ధి చెందిందని కేంద్ర బొగ్గు గనుల శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. సోమవారం మల్కాజ్ గిరి పార్లమెంటరీ ప్రయాస్ యోజన మేధావుల సదస్సు బాలంరాయి క్లాసిక్ గార్డెన్‌లో జరిగింది. ఈ సదస్సు కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యుడు జె.రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. సికిందరాబాద్ మహంకాళీ జిల్లా అధ్యక్షుడు బూర్గుల శ్యాంసుందర్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో మరో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డితో పాటు వివిధ జిల్లాల అధ్యక్షులు ప్రముఖులు పాల్గొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ విజయ రామారావు, పన్నాల హరీష్‌రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షురాలు భానుక నర్మద, మాజీ బోర్డు సభ్యుడు భానుక మల్లి ఖార్జున్, బి.ఎస్.శ్రీనివాస్, వంశీ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి మాటాడుతూ కేంద్రం లోని ప్రధాని నరేంద్రమోదీ దేశాభివృద్ధికి చేస్తున్న కృషిని సుదీర్ఘంగా వివరించారు. కరోనా వైరస్ కష్ట కాలంలో విపత్తులను ప్రధాని నరేంద్రమోదీ ధీటుగా ఎదుర్కొని మన దేశంలోనే వ్యాక్సిన్ తయారు చేయించి లక్షలాది మంది ప్రాణాలను కాపాడారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసారు. తెలంగాణాలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి వ్యక్తి తలపైన ఒకలక్షా ఇరవై ఐదు వేల రూపాయల అప్పును పెట్టారని, దేశానికి ఉన్న అప్పులను మోడీ తీరుస్తుంటే తెలంగాణాలో కేసీఆర్ అప్పులు చేస్తున్నారని అన్నారు. కేసీఆర్‌కు గద్దెదిగే రోజులు దగ్గరపడ్డాయని అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసీఆర్ కుటుంబం కొడుకు, కూతురు, అల్లుడు బాగుపడి కోట్లు సంపాదించారని, తెలంగాణా ప్రజలకు మాత్రం ఎలాంటి మేలు జరగలేదని ఆయన ఆరోపించారు. అంతకు ముందు కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని కంటోన్మెంట్ వర్క్‌షాపు వద్ద నిర్మిస్తున్న వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ భవన నిర్మాణ పనులను కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి పరిశీలించారు. ఈ సందర్భంగా పలు కాలనీల అసోసియేషన్లు, స్పోర్ట్స్ అసోసియే షన్‌లతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేసి వారు అందించిన వినతి పత్రాలను స్వీకరిస్తూ వారితో మాట్లాడారు. ఇందులో భాగంగా ఖేలో ఇండియా నిధుల నుండి కంటోన్మెంట్ ప్రాంతంలో అంతరాతీయ స్తాయిలో సింథటిక్ సేడియం ను నిర్మించి అందుబాటులోకి తీసుకు రావాలని, కంటోన్మెంట్ ప్రాంత స్పోర్ట్స్ అసోసియేషన్లు, వివిధ క్రీడలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు మాజీ అంతర్జాతీయ ఫుట్ భాల్ క్రీడాకారులు. తెలంగాణా రాష్ట్ర ఫుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు పాల్గొని అంతర్జాతీయ ఫుట్ బాల్ క్రీడాకారుడు విన్సన్ పాల్, ఫిజికల్ డైరక్టర్ సిఎం ఆర్ స్పోర్ట్స్ అకాడమీ స్పోర్ట్స్ డైరక్టర్ జాతీయ క్రీడాకారుడు సుధీర్ ల ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి వినతి పత్రాన్ని అందించారు.

సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి ఈ విషయాన్ని ఖేలో ఇండియా ప్రతినిధుల దృష్టికి తీసికెళ్ళి స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని అన్నారు. ఆర్పీ, బీఎల్ఓల పరిస్థితి దారుణంగా ఉందని, అందుకే వారికి ఒకటే చెప్పా. కేసీఆర్ ప్రభుత్వాన్ని ఓడించండి. మోదీ ప్రభుత్వంలో మీ జీవితాలు బాగుపడతాయని వారికి పిలుపు నిచ్చారు. కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యుడు జె.రామకృష్ణ మాట్లాడుతూ కేంద్రం నుంచి రావలసిన నిధులు మంజూరు చేయించాలని, రాష్ట్ర ప్రభుత్వం కంటోన్మెంట్ పై సవతి ప్రేమను చూపెడుతుందని విమర్శించారు. ఈ సమావేశంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ అధికారి బీజేపీ నాయకులు ఆరెపల్లి పరుశురామ్, సుస్మిత, మోండా కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ రక్షణపైనే భారత్ ఫోకస్

## ప్రధాని నరేంద్రమోడీ



**న్యూఢిల్లీ, జూన్ 5:** పర్యావరణ పరిరక్షణకు, వాతావరణ మార్పులకు అనుగుణంగా భారత్ స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళుతున్నదని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మోడీ మాట్లాడుతూ భవిష్యత్ దృష్టితో ముందస్తుప్రణాళికలను సమన్వయం చేసుకుంటూ వెళుతున్నట్లు చెప్పారు. భారత్ ఇప్పటికే తన 4జి, 5జి టెలికామ్ నెట్‌వర్క్‌లను విస్తరించామని, అదే క్రమంలో వాతావరణ సమతుల్యతను పరిరక్షించేందుకు అటవీ విస్తీర్ణాన్ని కూడా పెంచామని మోడీ అన్నారు. సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ నిషేధం అంశంతోనే ప్రపంచ పర్యావరణ దినోత్సవం థీమ్ ఉందన్నారు. గడచిన నాలుగైదు సంవత్సరాలనుంచి భారత్ పర్యావరణ పరిరక్షణకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తోందని చెప్పినమోడీ 2018లో కూడా తాము సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వినియోగం నిలిపివేతకు రెండుస్థాయిల్లో కృషిచేసామని అన్నారు. ఒకవైపు ఈ ప్లాస్టిక్ వినియోగం నిషేధం విధించామని, మరోవైపు ప్లాస్టిక్ వ్యర్థాలను క్రమం తప్పకుండా శుద్ధిచేయాలని నిర్బంధ ఆదేశాలు అమలుచేస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలో మరే ఇతర దేశంలోను లేనివిధంగా భారత్ పర్యావరణ పరిరక్షణకు భారీ ఎత్తున కార్యాచరణ అమలుచేస్తోందని అన్నారు. అదేక్రమంలో నిరుపేదలకు సాయం అందిస్తున్నామని, మరోవైపు భవిష్యత్తు ఇంధన అవసరాలను కూడా భర్తీచేసుకునేందుకు చర్యలు చేపట్టామన్నారు. గడచిన తొమ్మిదేళ్లలో భారత్ స్వచ్ఛ హారిత ఇంధనంపైనే దృష్టిసారించిందని చెప్పారు.

# డిజిపి కార్యాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని డిజిపి కార్యాలయంలో సోమవారం నాడు మొక్కలు నాటే కార్యక్రమం జరిగి ంది, డిజిపి అంజనీ కుమార్, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా, ఆ విభాగం ఎండి రాజీవ్ రతన్, శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్ జైన్, ఐజి లు కమలాసన్ రెడ్డి, రమేష్, శివకుమార్ తదితరులు మొక్కలు నాటారు. పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా జన్మదినం కూడా ఇదే రోజు కావడంతో అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

06-06Pg7exHMNWJQE:Layout 1 6/6/23 12:14 AM Page 1



# ఇండియన్ ఐడల్‌లో సత్తాచాటిన సిద్దిపేట బిడ్డ

## ట్విటర్ ద్వారా మంత్రి హరీశ్‌రావు అభినందన

**సిద్దిపేట రూరల్, జూన్ 5, ప్రభాతవార్త :** సిద్దిపేటకు చెందిన గుమ్మనగారి లాస్య ప్రియ అహా అప్‌లో జరిగిన ఇండియన్ ఐడల్ సీజన్-2లో రెండో రన్నర్‌గా నిలిచి తన సత్తా చాటుకుంది. మొదటి నుంచి పట్టుదలతో తన సంగీత ప్రదర్శన చేస్తూ ప్రేక్షకులను అలరింపజేసింది. ప్రోగ్రాం జరుగుతున్న క్రమంలో మంత్రి హరీశ్‌రావు లాస్యప్రియకు తన ఆశీస్సులతో స్ఫూర్తినిచ్చారు. బాధ్యత, పట్టుదలతో లాస్య ప్రియ ఫైనల్‌కు చేరి సీజన్-2 రెండో రన్నర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు తన ట్విట్టర్ వేదికగా అభినందించారు. ఇండియన్ ఐడల్ తెలుగు 2023 సింగింగ్ కాంపిటీషన్‌లో రన్నర్‌అప్‌గా నిలిచిన సిద్దిపేట బిడ్డ లాస్య ప్రియకు అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. తెలుగు సంగీతంలోని మాధుర్యాన్ని అద్భుతంగా అవిష్కరించిన గాయకులందరికీ గొప్ప భవిష్యత్ ఉండేలా దీవించాలని భగవంతుడిని వేడుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.



ఇండియన్ ఐడల్ సీజన్-2లో రెండో రన్నర్‌గా నిలిచిన లాస్యప్రియ

# పోలీసు కొలువుల భర్తీ.. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ పూర్తి

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖలో జరుగుతున్న కొలువుల భర్తీలో భాగంగా ఇటీవల వెల్లడైన ఎస్ఐ, కానిస్టేబుల్ తత్సమాన పోస్టుల భర్తీ తా లూకు ఫలితాలకు సంబంధించి కొందరు అభ్యర్థుల విన్నపం మేరకు రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ కూడా పూర్తయ్యింది, రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు మొత్తం 1338 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా వారికి సంబంధించిన ఈ ప్రక్రియను పోలీసు నియామక మండలి పూర్తిచేసి దీనికి సంబంధించిన ఫలితాలను సోమవారం విడుద ల చేసింది. కాగా పోలీసు కొలువుల భర్తీలో తుది అంకంగా జరిగే సర్టిఫికేట్ల పరిశీలన త్వరలోనే జరగనుందని నియామక మండలి తెలిపింది. ఇందుకోసం అభ్యర్థులకు ముందుగానే సమాచారం ఇస్తామని, ఈలోపు దరఖాస్తులో ఎడిటింగ్, మాడిఫైయింగ్ చేయాల్సి వుంటే అభ్యర్థులు దరఖాస్తు చేయాలని మండలి కోరింది. సర్టిఫికేట్ల ప రిశీలన తరువాత ఇటువంటి వాటికి ఆస్కారం వుండదని మండలి పేర్కొంది.



సమావేశంలో అభివాదం చేస్తున్న జెఏసి ప్రతినిధులు

# 'దళితబంధు'లో మాలలకు అన్యాయం

## మాల ప్రజాసంఘాల జెఎసి చైర్మన్ జి.చెన్నయ్య

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలో మాలలకు మాల సామాజిక భవనం నిర్మాణం కోసం స్థలం కేటాయించి, నిధులు విడుదల చేసి తక్షణమే పూర్తి చేయాలని అలాగే రెండోవిడత దళితబంధులో మాలలకు తగిన ప్రాధాన్యతను ఇవ్వాలని మాల ప్రజాసంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో చైర్మన్ చెన్నయ్య అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో వర్కింగ్ చైర్మన్లు భూర్గుల వెంకటేశ్వర్లు, డాక్టర్ మంచాల లింగస్వామి, కరణం కిషన్, గద్ద శ్రీనివాస్, భాను ప్రకాశ్, పేరోజి మహేష్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా చైర్మన్ చెన్నయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో మాల సామాజిక వర్గానికి చెందిన మేధావులు, విద్యార్థులు, యువత ,కవులు,కళాకారులు రచయితలు ,నాయకులు ముందు వరసలో ఉండి పోరాడారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం కూడా తెలంగాణ అభివృద్ధి కోసం పాటుపడుతున్న మాలలకు హైదరాబాద్‌లో మాలసామాజిక భవనానికి తక్షణమే రెండెకరాల స్థలం, సరిపడా నిధులు విడుదల చేసి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకుల మన్నె శ్రీధర్‌రావు, మేక వెంకన్న, జంగా శ్రీనివాస్, కోతి ఇందిరా, బంగి ఆనందరావు, గాజుల నాగరాజు, బైండ్ల శ్రీనివాస్, శశికాంత్, శివకుమార్, రామాంజనేయులు, రాకేష్, బాపనల్లి ప్రమోద్, గోకుల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ, రామకృష్ణ, అంజి తదితరులు

# ఫీజుల రీయింబర్స్‌మెంట్ స్కీంను పునరుద్ధరించాలి

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** ఇంజినీరింగ్, మెడిసిన్, పీజీ కోర్సులు చదివే బిసివిద్యార్థుల మొత్తం ఫీజుల రింబర్స్‌మెంట్ స్కీంను పునరుద్దరించాలని, గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న 5వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కాచిగూడలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ అధ్యక్షతన కార్య వర్గ సమావేశాన్ని నిర్వహించారు. కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ 2008లో బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పోరాడి ఫీజుల రియింబర్స్‌మెంట్ స్కీంను సాధించుకున్నామని అప్పుడు కాలేజీ కోర్సులకు మొత్తం ఫీజులు చెల్లించే విధంగా ప్రభుత్వం జీవో 18ని జారీ చేసిందన్నారు. దాంతో 2013వరకు ఇంజినీరింగ్, మెడిసిన్, ఎంబిఏ, ఎంసిఏ, పిజి,డిగ్రీ తదితర కోర్సుల ఫీజులు ఎంతుంటే అంత ప్రభుత్వమే భరించేదన్నారు. బిసి విద్యార్థులు పెంచిన ఫీజులు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందిపడుతూ చదువులు మానేస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు పూర్తి ఫీజులు మంజూరు చేస్తున్న ప్రభుత్వం బిసి విద్యార్థులకు చెల్లించడానికి ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే పూర్తి ఫీజులు మంజూరు చేసి బిసివిద్యార్థులకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజి, సతీష్, నీలవెంకటేష్, నర్సింహ్మా, నరేష్, నిఃల్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర విద్యుత్ సరఫరాతో వ్యవసాయం సుభిక్షం

## ● నాణ్యమైన విద్యుత్‌తో పరిశ్రమల్లో పెరిగిన ఉపాధి అవకాశాలు: మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జూన్ 5, ప్రభాతవార్త:** విద్యుత్ కోతల నుండి నిరంతర విద్యుత్ అందించి వ్యవసాయ, పరిశ్రమల రంగాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం వనపర్తిలో జరిగిన తెలంగాణ విద్యుత్ విజ యోత్సవాలకు జిల్లా కలెక్టర్‌తో కలిసి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరుస్తూ ప్రభుత్వం అభివృద్ధి పథంలో నిలుస్తున్నదని, ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ కోతలతో రైతులు వినియో గదారులు అనేక సమస్యలు ఎదుర్కొనే వారని, ప్రస్తుతం నిరంతరం విద్యుత్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ద్వారా రైతులకు ప్రయోజనం చేకూరుతుందని మంత్రి నిరంజన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రం ఏర్పడ్డాక విద్యుత్ ఉత్పత్తి సరఫరా, పంపిణీ వ్యవస్థలను విస్తరించడానికి ప్రభుత్వం రూ.97,321 కోట్లు ఖర్చు చేసిందన్నారు. గృహ, వాణిజ్య పరిశ్రమల రంగానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నదని తెలిపారు. నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పరిశ్రమల అభివృద్ధితో పాటు ఉద్యోగ అవకాశాలు పెరిగాయని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం గృహ, వ్యవసాయ పారిశ్రామిక రంగాలకు 24 గంటల విద్యుత్ సరఫరా అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయానికి ఉచితంగా కరెంటు సరఫరా అందిస్తున్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

# రైల్వేశాఖలో 3.12 లక్షల ఉద్యోగాలు ఖాళీ

**దక్షిణ మధ్య రైల్వేలోనే 30వేల పోస్టులు..**

**భర్తీ చేయకపోవడంతో ఉద్యోగులపై పెరుగుతున్న ఒత్తిడి**

**ఉద్యోగాల భర్తీ కోరుతూ రైల్వే మంత్రికి వినోద్‌కుమార్ లేఖ**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 5:** రైల్వే శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ఆయన లేఖ రాశారు. దేశంలో వ్యాప్తంగా రైల్వే శాఖలో 3.12 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, ఒక సౌత్ సెంట్రల్ రైల్వే కీలక విభాగాలలోనే 30వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, ఇతర విభాగాల్లో ఇంకా అనేక ఖాళీలు ఉంటాయని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. రైల్వే శాఖలో ఉద్యోగాల ఖాళీల వల్ల ప్రస్తుతం పని చేస్తున్న సిబ్బందిపై పని ఒత్తిడి పెరుగుతోందని, దీని వల్ల పలు ప్రమాదాలు,అనర్థాలకు దారి తీస్తోందని వినోద్ అన్నారు. రైల్వే శాఖలో సౌత్ సెంట్రల్ రైల్వే ప్రయాణీకులు, సరకుల రవాణా ద్వారా అధిక ఆదాయం సమకూరుస్తు కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌లతో పాటు కొంత భాగం కర్ణాటక, మహారాష్ట్రలతో సౌత్ సెంట్రల్ రైల్వే సేవలు అందిస్తోందని పేర్కొన్నారు. సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో కీలకమైన ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, టికెట్ కలెక్టర్స్, స్టేషన్ మాస్టర్స్, లోకో మోటీవ్ పైలట్స్, ట్రాక్ మెంటేనర్స్, టెక్నికల్ స్టాఫ్‌చ,ఇతర పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. నిరంతరంగా రైల్వే ట్రాక్స్‌ను, సిగ్నల్ లైటింగ్స్‌ను పర్యవేక్షణ చేసేందుకు తగిన స్థాయిలో సిబ్బంది లేని కారణంగా ప్రమాదాలకు చోటు కలుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. చాలీ చాలని ఉద్యోగులు ఉన్న ప్రస్తుత తరుణంలో, ఉన్న సిబ్బందిపై పని ఒత్తిడి పెరుగుతోందని,దీంతో వారు మానసికంగా కృంగి పోతున్నారని తెలిపారు. రైల్వేశాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని నిరంతరం వృత్తి శిక్షణ శిబిరాలు నిర్వహించాలని, ఉద్యోగులకు ఇన్సెంటివ్‌లు ఇచ్చి ప్రోత్సహించాలని, రైలు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని రైల్వే మంత్రి వైష్ణవ్‌కు రాసిన లేఖలో వినోద్‌కుమార్ సూచించారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి పద్మశ్రీ కొలకలూరి

## ● మాజీ సిజెఐ జస్టిస్ ఎన్.వి.రమణ

## ● ఇనాక్‌కు జీవనసాఫల్య పురస్కారం, స్వర్ణకంకణ ప్రదానం

**హైదరాబాద్ (నాంపల్లి), జూన్ 5, ప్రభాతవార్త :** పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ కవి, నవలాకారుడు, నాటక నాటిక రచయిత, కథా విమర్శకుడు, అనువాదకుడు, పరిశోధకుడు లాంటి ఎన్నో గొప్ప లక్షణాలు కలిగిన బహుముఖ ప్రజ్ఞాశాలి, తన భావాలను నిస్సంకోచంగా వెల్లడించేవారని, ఇలాంటి మహోన్నత వ్యక్తులు చాలా అరుదన్న భారతదేశ సుప్రీం కోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ ఆయన నా అక్షరాలే నా ఆస్తులన్నారని, తన రచనలు తన కన్నీరుగా అభివర్ణించారంటే వెనుకవున్న ఆర్థత, విస్పృహ, నిస్సహాయతలను గుర్తించవచ్చునన్నారు. ఇనాక్ జీవితానుభవాలను రంగరించి చేసిన రచనలు తెలుగువాడి జీవితాన్ని స్పృశిస్తాయన్నారు. అణగారిన నిరుపేద కుటుంబంలో పుట్టి ఆచార్య స్థాయికి ఎదిగిన ఇనాక్ వ్యక్తిత్వంగా కూడా సామాజిక, ఆర్థిక అసమానతలు, దుష్ప్రభావాలను అడుగడుగునా చవిచూశారన్నారు. ఇనాక్ రచనలు అస్పృశ్యగంగ, సర్కార్‌గడ్డి, ఊరుబావి కథానికలు అణగారిన వర్గాలు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లోని దళితుల అగచాట్లు కళ్లకుకట్టినట్లు కనిపిస్తాయని, ఆయన ఆశించిన ప్రజల మధ్య వివక్షణ రహితం ఫలించక నేటికీ కొనసాగుతుండడం సిగ్గుచేటని అభిప్రాయపడ్డారు. ఆచార్య కొలకలూరి ఇనాక్‌కు జీవితసాఫల్య పురస్కారం, స్వర్ణకంకణ ప్రదానం చేయడం ఎంతో శ్లాఘనీయమని, ఎంతో సబబుగా ఉందని ఇనాక్‌కు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. కె.వి.రమణాచారి అధ్యక్షోపన్యాసంలో చైతన్య సాహితీమూర్తి పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్‌కి స్వర్ణకంకణ ప్రదానమంటే ఈ తెలుగునాట ఉన్న భావుకలకు భవ్యమైన దినమని, సాహితీమూర్తులందరికీ వసంతపు, శరత్ ఋతువు రాకతో సమానమని అభిప్రాయపడ్డారు. ఎంతో కష్టపడి పైకివచ్చి చదువుకొని, తానొక విద్యావంతుడై, కవి, భావకుడై, రచయిత అయి, సాహిత్యమూర్తయి ఎంతోమంది విద్యార్థులతోపాటు తన కుటుంబానంతటిని సాహితీ సేద్యం చేయిస్తూన్న మహనీయుడు ఇనాక్ అని కొనియాడారు. ఆయన వివిధరంగాల్లో నిష్ణాతులైన వారికి తన కుటుంబ పెద్దల పేరుమీద పురస్కారాలు అందించడం హర్షదాయకమని అన్నారు.

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో సోమవారం రాత్రి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన భారతదేశ సుప్రీం కోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ సభాప్రారంభకుడు సారిపల్లి కొండలరావు, విశిష్ట అతిథులు ఆంధ్రప్రదేశ్ శాసనసభ పూర్వ ఉపసభాపతి డా. మండలి బుద్ధప్రసాద్, ప్రముఖ సాహితీవేత్త డా. ఓలేటి పార్వతీశం, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తిరుపతి పరీక్షా విభాగం పీఠాధిపతి ఆచార్య కొలకలూరి మధుజ్యోతి, నిర్వాహక సంస్థ అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ, సమైక్య ఏపి పూర్వ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు తదితరులతో కలిసి ప్రముఖ సాహిత్యవేత్త, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు, పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్‌ను ఘనంగా సత్కరించి జీవన సాఫల్యం పురస్కారం, స్వర్ణకంకణ ప్రదానం చేశారు. అనంతరం మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ఇనాక్ తెలుగు సాహిత్యంలో అన్ని పార్శ్వాలను స్పృశించారని, అన్ని ప్రక్రియల్లో తన అద్వితీయ ప్రతిభను కనబరిచారని, ఆయనకు మరిన్ని సత్కారాలు, గుర్తింపులు రావాలని కోరుకున్నారు. తదుపరి మాధవరావు, ఓలేటి తదితరులు ప్రసంగించారు. సభకుముందు వర్ధమాన గాయకులచే స్వర్ణయుగ సినీసంగీత సంబరం విచ్చేసిన అశేష ప్రేక్షకులు, ఔత్సాహికులను ఎంతగానో అలరించి సినీసంగీత లోకంలో విహరింపజేశాయి.



కొలుకలూరి ఇనాక్‌కు జీవనసాఫల్య పురస్కారం, స్వర్ణకంకణ ప్రదానం చేస్తున్న జస్టిస్ ఎన్.వి.రమణ, కె.వి.రమణాచారి, సారిపల్లి, బుద్ధప్రసాద్ తదితరులు

# అంబేద్కర్ విగ్రహం ముందు ఉద్యమ కళాకారుల భిక్షాటన

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త :** ఉద్యమంలో కాళ్లకు గజ్జలు కట్టి ఆడిపాడిన తమను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులు వినూత్న నిరసనకు దిగారు. ట్యాంక్‌బండ్‌పై ఉన్న 125 అడుగుల ఎత్తైన అంబేద్కర్ విగ్రహం ముందు పాటలు పాడి, భిక్షాటన చేశారు. ఉద్యమంలో పాల్గొన్న నిజమైన కళాకారులకు కాకుండా తెలంగాన సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్ తమ అనుచరులకు ఉద్యోగాలు ఇప్పించుకున్నారని వారు ఆరోపించారు. ఈ విషయంపై సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ దృష్టికి తీసుకెళ్లినా ఆయన తమను పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగం వస్తుందని గత ఎనిమిదేళ్లుగా ఎదురుచూస్తున్నామని, కుటుంబ పోషణ కూడా భారమైందని ఉద్యమ కళాకారులు కన్నీరు పెట్టుకున్నారు. ఇప్పుడైనా ముఖ్యమంత్రి కెసిఆర్ చొరవ తీసుకొని మిగిలిన 350 మంది ఉన్న కళాకారులకు ఉద్యోగాలు కేటాయించాలని వారు వేడుకున్నారు. లేనిపక్షంలో ఏ పాటతో అయితే స్వరాష్ట్రం సాధించుకున్నామో..అదే పాటతో బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా పాటలు పాడి తగిన గుణపాఠం చెబుతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# నిత్య కోతల నుంచి నిరంతర వెలుగులు

## దేశంలోనే రికార్డ్ స్థాయిలో రాష్ట్రంలో విద్యుత్ సరఫరా

## రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్

**సిరిసిల్ల బ్యూరో, జూన్ 6, ప్రభాతవార్త:** నిత్య కోతల నుంచి నిరంతర వెలుగులు అందిస్తూ రాష్ట్రంలో విద్యుత్ ప్రస్థానం విజయవంతంగా కొనసాగుతోందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల విద్యుత్ ప్రగతి వేడుకల్లో వినోద్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే రికార్డు స్థాయిలో తెలంగాణలో విద్యుత్ సరఫరా జరుగుతోందని తెలిపారు. గృహ, వాణిజ్య, పరిశ్రమలు, వ్యవసాయం సహా అన్ని రంగాలకు 24 గంటల పాటు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని ఇది తెలంగాణ సాధించిన ఘనత అన్నారు. సమైక్య రాష్ట్రంలో విద్యుత్ నిర్లక్ష్యానికి గురైందని తెలంగాణ వచ్చాక అనేక విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నిర్మించి ఎంతో పురోగతి సాధించామని తెలిపారు. కొత్తగా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, సబ్ స్టేషన్‌లు, కొత్త లైన్‌లు నిర్మించడంతో రాష్ట్ర తలసరి విద్యుత్ వినియోగం 2140 యూనిట్లకు చేరిందని ఇది జాతీయ సగటు 1255 కంటే 70 శాతం అధికమని వివరించారు. సోలర్ పవర్ జనరేషన్‌లో దేశంలోని అగ్రగామి రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం ఒకటని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రంలోని విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, పంపిణీ వ్యవస్థలను విస్తరించడానికి, పటిష్టం చేయడానికి కోట్లాది రూపాయలు వెచ్చించినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి లాంటి బహుళ ఎత్తిపోథల ప్రాజెక్ట్‌ల విద్యుత్ డిమాండ్ మేరకు 6,436 మెగావాట్ల విద్యుత్ సరఫరా వ్యవస్థను నిర్మించడమే కాకుండ నిర్మాణంలో ఉన్న వివిద ప్రాజెక్ట్‌లకు అవసరమైన డిమాండ్ కోసం 6,454 మెగవాట్ల విద్యుత్ సరఫరా వ్యవస్థల నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు, సెస్ చైర్మన్ చిక్కాల రామరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బోయినపల్లి వినోద్‌కుమార్

# ప్రకృతి రక్షణకు అందరం మొక్కలు నాటాలి

## పర్యావరణ దినోత్సవం సందర్భంగా కోకాపేట్‌లో మొక్కలు నాటిన సిఎం కెసిఆర్

**హైదరాబాద్ (నార్సింగి), జూన్ 5, ప్రభాతవార్త :** సృష్టి మనుగడకు మూలమైన ప్రకృతిని పది కాలాల పాటు కాపాడుకున్నప్పుడే భావి తరాలు సుఖ సంతోషాలతో ఉంటాయని, అందుకే మనమందరం మొక్కలు నాటుదామని సీఎం కేసీఆర్ పిలుపు నిచ్చారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకొని కోకాపేటలోని హెచ్ఎండిఏ లే అవుట్ నియోపోలీస్‌లో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఫౌండర్, ఎంపి సంతోష్ కుమార్, అర్బన్ ఫారెస్ట్ డైరెక్టర్ డాక్టర్ ప్రభాకర్‌లు అందించిన మొక్కను సీఎం కేసీఆర్ నాటారు. తెల్లాపూర్ హెచ ఎండిఏ నర్సరీలో పెంచిన మూడేళ్ల వయసున్న 7.5అడుగులున్న 'పొన్న' మొక్కను నాటి వర్మీ కంపోస్టు ఎరువును వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పచ్చదనంను పెంచడం, పర్యావరణ పరిరక్షణలను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. మానవులు చేసిన తప్పిదాల వల్లనే నేడు పంచ భూతాల్లో భాగమైన నీరు, ప్రాణ వాయువులను కొనే దుస్థితి దాపురించిందన్నారు. ప్రకృతిని మనం కాపాడుకుంటే ప్రకృతి మనలను కాపాడుకుంటుందన్నారు. తెలంగాణలో హరితహారం ద్వారా నాటిన మొక్కల వలన నేడు పచ్చదనం పెరిగి జీవ వైవిధ్యం పరిఢవిల్లుతుందన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత 7.7శాతం అడవులు పెరిగాయని ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక వెల్లడించిందన్నారు. సోలార్ పవర్ ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రెండో స్థానంలో ఉందన్నారు. హరితహారం ద్వారా 273.కోట్ల మొక్కలు నాటడం ప్రపంచంలోనే అతిపెద్ద మానవ ప్రయత్నంగా రికార్డులకెక్కడం, సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ నివేదికలో పర్యావరణ పరిరక్షణలో తెలంగాణకు ప్రథమ స్థానం దక్కడం వంటి విజయాలన్నీ పర్యావరణ పరిరక్షణ పట్ల మనకున్న నిబద్దతతకు నిదర్శనమన్నారు. పర్యావరణహిత రాష్ట్రాన్ని ఆవిష్కరించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపి కేశవరావ్, మంత్రులు సబితారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, మల్లారెడ్డి, హెచ్ఎండిఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచ పర్యావరణ దినోత్సం సందర్భంగా కోకాపేట్‌లో మొక్కలు నాటుతున్న సిఎం కెసిఆర్

# దొంగతనమా? సిబ్బంది చేతివాటమా?

## సహకార బ్యాంక్‌లో 8 లక్షల నగదు మాయం

## వివరాలు సేకరించిన క్లూస్ టీం.. విచారిస్తున్న పోలీసులు

**గరిడేపల్లి, జూన్ 5, ప్రభాతవార్త :** మండలంలోని కీతవారిగూడెంలో సహకారబ్యాంక్‌లో క్యాష్ కౌంటర్‌లో ఉన్న సుమారు 8లక్షల రూపాయల బెండల్ మాయమైంది.బ్యాంక్ వెనుక గదిలో ఉన్న కిటికి చువ్వలు తొలగించి ఉన్నాయి. దీంతో గుర్తుతెలయని వ్యక్తి దొంగతనానికి పాల్పడ్డట్లు భావిస్తున్నారు. శనివారం సాయంత్రం బ్యాంక్ క్యాషియర్ లాకర్ నుంచి తెచ్చిన 8లక్షల రూపాయలు క్యాష్ కౌంటర్‌లో ఉంచి బ్యాంక్‌కు తాళాలు వేసి వెళ్లిపోయారు. ఆదివారం సెలవు కావటంతో బ్యాంక్ తీయలేదు. సోమవారం ఉదయం బ్యాంక్ తెరిచి చూడగా క్యాష్ కౌంటర్ ఓపెన్ చేసి ఉండటంతో గమనించిన క్యాషియర్ బ్యాంక్ అధికారులకు, పోలీసులకు సమాచారం అందించారు.తెరిచి ఉంచిన క్యాష్ కౌంటర్ నుంచి 8లక్షల రూపాయల బెండల్ ఒకటి మాయమైంది. ఇతర సొరుగులలో ఉన్న రెండువేల రూపాయల నోట్లు, 5వందల రూపాయల నోట్లు అలాగే ఉన్నాయి. ఇవి కూడా సుమారు లక్షకు పైగా ఉన్నాయి. కాని దొంగతనానికి పాల్పడిన వ్యక్తి కేవలం 8లక్షల రూపాయల బెండల్ మాత్రమే తీసుకె ళ్లడం పలు అనుమానాలకు తావిస్తుంది. కిటికి తలుపులు కూడా వేయకపోవడంతో అడ్డంగా ఉన్న చువ్వలను తొలగించి దానిలోంచి వచ్చినట్లుగా ఆనవాల్లు ఉన్నా యి. అయితే కిటికి చువ్వలు తొలగించిన సమయంలో గొడలకు, కిటికి చెక్కలకు ఎలాంటి గీతలుకాని దెబ్బలుగాని కనిపించకపోవడం కూడా అనుమానాలకు తావిస్తున్నాయి. శనివారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవం కార్యక్ర మాలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం బ్యాంక్‌కు తాళాలువేసి వెళ్లి పోయారు. అయితే భద్రత కలిగివున్న లాకర్ నుంచి 8లక్షల రూపాయలు సాదారణంగా ఉపయోగించే క్యాష్ కౌంటర్‌కి ఎందుకు తీసుకొచ్చినట్లు.? క్యాష్ తీసుకురావడానికి కారణాలు తెలియాల్సివుంది. క్లూస్‌టీం వివరాలు సేకరించింది.



సహకారబ్యాంక్ కార్యాలయం

**సిసి కెమెరాలు లేవు**

సహకార బ్యాంక్ రైతులతో నగదు లావాదేవిలు నిర్వహిస్తున్నప్పటికి బ్యాంక్‌లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయలేదు. బడ్జెట్ లేకపోవడంతో సిసి కెమెరాలు ఏర్పాటుచేయలేదని బ్యాంక్ సిబ్బంది పేర్కొనడం గమనార్హం. ఈవిషయంపై గరిడేపల్లి ఎస్ ఐ వెంకటరెడ్డిని వివరణ కోరగా బ్యాంక్‌లో 8లక్షలు మాయమైన విషయం వాస్తవమేనని తెలిపారు. ఈసంఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపడుతున్నామని, సంఘటనపై పలు అనుమానాలున్నాయని వివిధ కోణాల్లో విచారణ జరుపుతన్నట్లు తెలిపారు. గతంలో పలుసార్లు సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించినపట్టటికి సిసి కెమెరాలు పెట్టలేదని తెలిపారు.

# విద్యుదాఘాతంతో 32 గొర్రెలు మృతి

## 3లక్షల 50 వేల నష్టం

**నర్సాపూర్, జూన్ 5, ప్రభాతవార్త:** విధ్యుత్ షాక్‌తో 32 గొర్రెలు మృతి చెందిన సంఘటన నర్సాపూర్ పట్టణంలోని జగన్నాథరావు కాలనీలోని గొర్రెల షెడ్ లో సోమవారం చోటు చేసుకుంది. ఈసంఘటన వివరాలు బాధితుడి కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. నర్సాపూర్‌కు చెందిన ఎద్దుపెద్ద మల్లేష్ యాదవ్ 2 వందల గొర్రెలను మేత మేపుతూ రాత్రి కాగా నే నర్సాపూర్‌లోని జగన్నాథ రావు కాలనీలో గల గొర్రెల షెడ్ లో ఉంచుతాడని తెలిపారు. కాగా గత రాత్రి ప్రమాద వశాత్తున విధ్యుత్ షాక్ తగిలి షెడ్ లో ఉన్న 32 గొర్రెలు విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాయి.ఈ 32 గొర్రెలు మృతి చెందడంతో బాధితుడు పెద్ద మల్లేష్‌యాదవ్ కు సుమారు 3 లక్షల 50 వేలు నష్టం కలిగింది. దీంతో బాధితుడు 3 లక్షల 50 వేల నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు నర్సాపూర్ పశుసంవర్ధక శాఖ ఏడి జనార్ధన్‌రావు సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన గొర్రెలను పరిశీలించి పరీక్షలు నిర్వహించి పంచనామా చేశారు. విధ్యుత్ షాక్ తగిలి ఈ గొర్రెలు మృత్యువాత పడ్డాయని ఆయన నిర్ధారించారు.

## దాసుపేటలో రామమందిర పునం ప్రతిష్ట



**దత్తిరాజేరు, జూన్ 5 ప్రభాతవార్త :** మండలంలోని దాసుపేట గ్రామంలో రామాలయ నిర్మాణానికి పున: ప్రతిష్ట కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య సోమవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని ప్రతి గ్రామానికి తారు రోడ్డు తాగునీరు సదుపాయం కల్పించాలని ఏ ఎమ్మెల్యే చేయని విధంగా నేను అభివృద్ధి చేసి చూపించానని ఏదైతే మాట ఇచ్చాను మాట తప్పకుండా అన్ని పనులు పూర్తి చేశానని తెలిపారు. దోశపేట గ్రామానికి ఎమ్మెల్యే సహకారంతో టీటీడీ ద్వారా 10 లక్షల రూపాయలు సహకారాలు అందించారని సర్పంచ్ సిరిపురం రవణమ్మ తెలిపారు. గ్రామ ప్రజ లందరూ కలిసికట్టుగా రామ మందిరాన్ని నిర్మించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు వైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్ నాయుడు పిఏసిఎస్ ఛైర్మన్ సుమళ శ్రీనివాసరావు జెసిఎస్ కన్వీనర్ మహాదేవ ఫణీంద్ర గ్రామ పెద్దలు శంకరరావు శ్రీనివాసరావు, నారాయ అప్పలనాయుడు వివిధ గ్రామాల నుంచి వచ్చిన సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## జాతీయ రహదారికి భూసేకరణను వ్యతిరేకిస్తూ రైతులు ధర్నా



**శృంగవరపుకోట, జూన్ 5 ప్రభాతవార్త :** విశాఖ అరకు జాతీయ రహదారి నిమిత్తం ఎస్.కోటలో బైపాస్ రోడ్డుకు భూసేకరణను నిరసిస్తూ రైతులు ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఎస్.కోటలోని తహ శీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా కన్వీనర్ దేగల అప్పలరాజు మాట్లాడుతూ విశాఖఅరకు జాతీయ రహదారి విస్తరణ, బైపాస్ రోడ్ల ఏర్పాటు నిమిత్తం ప్రభుత్వం రైతుల నుంచి భూములు తీసుకోవాలను కుంటోంది. ఎటువంటి గ్రామసభలు నిర్వహించకుండా రైతుల భూముల్లో సర్వే రాళ్లు ఎలా పాతు తారని ప్రశ్నించారు. పోయిన భూమికి ప్రత్యామ్నాయంగా భూములు కేటాయిస్తేనే రైతులు నుండి భూసేకరణ చేయాలని స్పష్టం చేశారు. బాధిత రైతులు కొటాన సూర్యం, నానిగిరి స్వామినాయుడు తదితరులు మాట్లాడుతూ ఈ భూములే తాత, ముత్తాతల కాలం నుండి మా కుటుంబాలకు జీవ నాధారని, ఆ భూముల్లో పండించిన పాడి, పంటలు ద్వారా వచ్చిన ఆదాయంతో మా కుటుంబాలు జీవనం సాగిస్తున్నామన్నారు. ఇప్పుడు జాతీయ రహదారి 516బి కోసం మా భూములు తీసుకుంటే మా బ్రతుకులు ఏం కావాలని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ డి.శ్రీనివాసరావుకి ఏపీ రైతు సంఘం జిల్లా కన్వీనర్ అప్పలరాజు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కృష్ణ, మండల ఉప కార్యదర్శి షేక్ స్వామి, రైతులు సూర్యం, ఎం.జోగినాయుడు, వేమలి మాధవరావు వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వం భూసేకరణను నిరసిస్తూ రైతులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## డిప్యూటీ సీఎంను పరామర్శించిన ఎమ్మెల్యే బడ్డుకొండ




**సాలూరు, జూన్ 5 ప్రభాతవార్త :** సాలూరు పట్టణంలో ఉన్న డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర నివాసానికి నెల్లి మర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు వెళ్లి పరామర్శించారు. ఇటీవల జరిగిన బైక్ ర్యాలీలో డిప్యూటీ సీఎం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొర కాలికి గాయం అవడంతో సోమవారం ఉదయం డిప్యూటీ సీఎం నివాసానికి బడ్డుకొండ వెళ్లి ఆయను కలసి ఆరోగ్య క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైయస్సార్ పార్టీలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలపై కొంతసేపు ముచ్చటించుకున్నారు. వైఎస్ఆర్ పార్టీ నాయకులు దండి శ్రీనివాసరావు, చినబాబు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగువ్యాకరణంపై విద్యార్థులకు అవగాహన అవసరం



**రామభద్రపురం, జూన్ 5 ప్రభాతవార్త :** వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శాఖా గ్రంథాలయంలో సోమవారం విద్యా ర్థులచే పుస్తక పఠనం ప్రధానోపాధ్యాయులు ఎ.గౌరునాయుడు చేయించారు. అనంతరం విద్యార్థులకు తెలుగువ్యాకరణలో అచ్చులు, హల్లులు, ద్విత్వక్షరాలు సంయుక్తాక్షరాలు, ఏక వచనం, బహువచనం, నామవాచకం, సర్వనామాలు, ఫులుస్టాప్, కామా, ప్రశ్నర్ధకం ఆర్చర్యార్థకంపై వివరంగా తెలియజేసారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో 22మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణే మన బాధ్యత



**పాచిపెంట, జూన్ 5 ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణ బాధ్యత మనందరిపై ఉందని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు అన్నారు. మండలంలో సోమవారం మండల కేంద్రమైన పాచిపెంట వ్యవసాయ కార్యాల యంలో గ్రామస్థాయి వ్యవసాయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణకు వ్యవసాయశాఖ తరఫున ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. మండలంలో వాతావరణాన్ని పరిరక్షిస్తూ వ్యవసాయ కార్యకలాపాలు చేపట్టాలని ముఖ్యంగా రైతులకు విచక్షణారహిత పురుగుమందులు ఎరువుల వాడకంపై అవగాహన కలుగజేయాలని తెలిపారు. అజోల్ల వాడకం ఘన ద్రవ జీవ మృగాల వినియోగం చెత్త నుండి సంపద సృష్టి కేంద్రాల వినియోగం వంటివి చేపట్టి రసాయన ఎరువుల వాడగానే తగ్గించవచ్చని గడ్డి, మొక్కజొన్న వంటి ఇతర వ్యర్థాలను కాల్చి వేయకుండా మట్టిలో దున్ని కలపడం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయంపై రైతులలో అవగాహన కల్పించడం ద్వారా మొక్కల పెంపకం చేపట్టడం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి భూతాపాన్ని సరి చేయడం ద్వారా అకాల వరదలు కరువులను నివారించుకోవచ్చని ఈ రకంగా వాతావరణ పరిరక్షణ పై వ్యవసాయ అధికారులకు రైతులకు ఎంతో బాధ్యత ఉందని గ్రామాలలో రైతుల సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడు ప్రపంచ పర్యావరణ పరిరక్షణపై అవగాహన చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## సేవలే గుర్తుంపునిస్తాయి : ఎంపిపి



**బొండపల్లి జూన్ 6 ప్రభాతవార్త :** విధుల నిర్వహణలో ఉద్యోగులు ప్రజలకు చేసిన సేవలే మంచి గుర్తుంపు నిస్తాయని ఎంపిపి చల్ల చలంనాయుడు అన్నారు. సోమవారం మద్యాహ్నం ఈవోపి ఆర్‌డి సుగుణాకర్ రావు ఆద్వర్యంలో బదిలీపై వెళ్ళిన ఇన్‌ఛ్ఛార్జ్ ఎంపిడివో ఏ.వేదవతికి పలు శాఖల సిబ్బంది సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిపి చల్ల చలం నాయుడు మాట్లాడుతూ ఇన్‌ఛార్జ్ ఎంపిడివో ఏ.వేదవతి తన విధులను అత్యంత బాధ్యతతో నిర్వర్తించారని తద్వారా మండలానికి మంచి పేరు వచ్చిందని అన్నారు. ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ సచివాలయాలు ద్వారా ప్రజలకు సేవలు అందించడంలో వేదవతి పాత్ర అమోగం అన్నారు. విధులలో చేరినప్పటి నుండి నేటి వరకు ప్రతి క్షణం ప్రజాహితం కోసం పాటు పడిన వ్యక్తి వేదవతి అని చలం నాయుడు గుర్తు చేసారు. జెడ్పి టిసి రాపాక సూర్యప్రకాష్ రావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కానికి నిరంతరం ఇన్చార్జ్ ఎంపిడివో ఏ.వేదవతి కృషి చేసారని అన్నారు. తహశీల్దార్ ప్రసాద్ రావు మాట్లాడుతూ వేదవతి స్ఫూర్తిదాయకమైన, ఆదర్శవంతమైన సేవలను అందించి ప్రజాభిమానాన్ని చూర గొన్నారని కొనియాడారు. ఎంపిడివో వైబి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ వృత్తిలో నిబద్ధత, అంకితభావం కల్గిన ఇన్‌ఛార్జి ఎంపిడివో ఏ.వేదవతి మండలాభివృద్ధికి చేసిన కృషి మరువలేదన్నారు. అనంతరం ఎంపిపి చల్ల చలం నాయుడు, జెడ్పి టిసి రాపాక సూర్యప్రకాష్ రావు, తహశీల్దార్ ప్రసాద్ రావు లతో పాటు మండల పరిషత్, పంచాయతి కార్యదర్శులు, రెవెన్యూ, వైయస్ ఆర్ క్రాంతి పథం, వ్యవసాయ0, ఉపాది హామీ, హౌసింగ్, ఆరోగ్య శాఖ, సచివాలయ సిబ్బంది తదితరులు ఇన్చార్జ్ ఎంపిడివో ఏ.వేదవతిని ఘణంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మల్లికార్జున రావు, గృహనిర్మాణ శాఖ ఏఇ రామరాజు, విద్యుత్ శాఖ ఏఇ జి.శంకర్, ఎపిఎం సులోచన దేవి. ఎపివో బి.కృష్ణవేణి, ఏవో వెంకరమణ, ఒంపల్లి సర్పంచ్ లండ నారాయణమ్మ, పెదమజ్జి గోపి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను సత్కరించిన మీడియా కమిటీ సభ్యులు



**పార్వతీపురం, జూన్ 5 ప్రభాతవార్త :** జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధ్యక్షతన సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. సమావేశంలో అన్ని అర్హతలు కలిగి, ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ దరఖాస్తు చేసిన 139 మందికి అక్రిడి టేషన్లు మంజూరు చేసింది. ఈ సందర్భంగా జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకువెళుతూ జాతీయ స్థాయిలో జిల్లాకు గుర్తింపు తెచ్చినందుకు జిల్లా కలెక్టర్‌ను జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు సత్కరించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు డిపిటిఓ టి.వి.ఎస్.సుధాకర్, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.రమేష్, కార్మిక శాఖ సహాయ కమీషనర్ కె.రామ కృష్ణా రావు, ఆరోగ్య శ్రీ టీమ్ లీడర్ భామ, పత్రికా ప్రతినిధులు ఎ.జయంత్ కుమార్, ఎం.రమేష్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు టి.నవీన్, టి.శ్రీనివాస రావు, కన్వీనర్ లోచర్ల రమేష్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి



**బలిజిపేట, జూన్ 5 ప్రభాతవార్త :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద గ్రామీణ ప్రాంతంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీ లకు పని వద్ద మౌలిక వసతులు ప్రభుత్వం కల్పించాలని ఉపాధి కూలీలంతా నిరసన రూపంలో కోరారు. మండలంలోని చిలకల పల్లి గ్రామంలో ఉపాధి కూలీలంతా వేసవికాలంలో అదనపు కూలీ ఇవ్వాలని, ఒక్క పూట మాత్రమే ఉపాధి పని చేయించాలన్నారు. ఒక రోజుకు 600 రూపాయలు కూలీ చొప్పున సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. వేసవికాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో కూలీలు వడదెబ్బకు గురవుతున్నారని కాబట్టి ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో యమ్మల మన్మధరావు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.


## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### – ఎంపీపీ శెట్టి పద్మావతి



**కురుపాం, జూన్ 5 ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపీపీ శెట్టి పద్మావతి అన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కురుపాం పంచాయితీ ఎరకన్న కోనేరు గట్టు మీద పలు రకాల పండ్ల మొక్కలును నాటారు. అనంతరం సొసైటీ కార్యదర్శి ఎస్.కే.గౌష్ ఆధ్వర్యంలో పర్యావరణంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కురుపాం ఎంపిపి సెట్టి.పద్మావతి హాజరై మొక్కలు నాటి ప్రసంగించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్క పౌరుని బాధ్యత అని మొక్కల పెంపకం, వాటి సంరక్షణ ద్వారా వాతావరణ కాలుష్యం నివారించి ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం కోసం అందరూ కృషి చేయాలని కోరారు. చెరువులు, గ్రామ రహదరుకి ఇరువైపులా మొక్కలు పెంచే బాధ్యత ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలతో పాటు ప్రజలు కూడా తీసుకుని ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా వచ్చిన పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపిఓ బావాజీ రావు, జిల్లా ఉపాధి హామీ అంబడ్స్ పర్సన్ సన్యాసిరాజు, కురుపాం పంచాయితీ ఉప సర్పంచ్ షేక్ ఆదిల్, వైస్సార్ సీపీ నాయకులు సెట్టి నాగేశ్వర రావు, రాష్ట్ర కళింగ వైస్య కార్పొరేషన్ డైరెక్టర్ సురేష్ కుమార్, అటవీ శాఖ అధికారి సూర్య ప్రకాష్, కాటందొరవలస, కస్ప గడబ వలస, చెరువు కొమ్మ వలస గ్రామాల నుంచి ప్రజలు, ఉపాధి హామీ, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## స్పందనకు 31 వినతులు



**సీతంపేట, జూన్ 5 ప్రభాతవార్త :** స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో ఎపిఓ రోసిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వ హించిన స్పందన కార్యక్రమానికి 31 వినతులు వచ్చాయి. ఆర్ఓఎఫ్ఆర్ పట్టా ఇప్పించాలని చిన్నమల్లిపురం గ్రామానికి చెందిన సరోజిని కోరారు. హౌసింగ్ బిల్లు ఇప్పించాలని తాబేలువలస గ్రామానికి చెందిన చిన్నమ్మి కోరగా కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కండంగిగూడ గ్రామానికి చెందిన ఎస్.అప్పారావు కోరారు. సిసి రహదారి నిర్మించాలని బెన్నాడుగూడకి చెందిన లక్ష్మీనారాయణ కోరారు. ఇలా అనేక సమస్యలు పరిష్కరించాలని స్పందనకు వినతులు వచ్చాయి. స్పందనలో ఎపిఓతో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

### జాతీయ స్థాయి స్కూల్‌గేమ్స్,

## అథ్లెటిక్స్ పోటీలకు క్రీడాకారులు ఎంపిక



**సంతకవిటి, జూన్ 5 ప్రభాతవార్త :** ఈ నెల 6 నుంచి 12 తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని బోపాల్‌లో జరిగే అండర్-19 జాతీయ స్థాయి స్కూల్‌గేమ్స్, అథ్లెటిక్స్ పోటీలకు సరిపురం క్రీడాకారులు ఎంపికయ్యారు. 400 మీటర్ల రన్నింగ్‌లో, జావిలెన్ త్రో వాకముల్ల రాజశేఖర్, బోర వెంకటలక్ష్మి ఎంపికయ్యారు. వీరు జనవరి 21 నుంచి 23 వరకు శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాలలో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలలో పాల్గొన్న ప్రతిభ ఆధారంగా ఎంపికయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.వెంకటరావు, గ్రామ సర్పంచ్ డి.తిరుపతిరావు, ఎస్ఎంసి చైర్మన్ కె.రాజేంద్ర, ఎం.నారాయణప్పడు, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

### టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు

## అచ్చెన్నాయుడును సత్కరించిన రవిశేఖర్



**నెల్లిమర్ల, జూన్ 5 ప్రభాతవార్త :** మహానాడును విజయవంతంగా నిర్వ హించిన టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడును పార్టీ సీనియర్ నాయకుడు, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు సువ్వాడ రవిశేఖర్ గజమాలతో సోమవారం సత్కరించారు. మహానాడు సక్సెస్‌ను పురస్కరించుకుని రవిశేఖర్‌తో పాటు పలువురు నెల్లిమర్ల మండల నాయకులు నిమ్మాడలోని పార్టీ కార్యాలయంలో సోమవారం అచ్చెన్నాయుడునుకలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు నగర పంచాయితీ కమిటి ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, కొత్తపేట మాజీ సర్పంచ్ గురాన అసిరి నాయుడు, పార్టీ నాయకులు చందక గోవిందరావు, రెల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ బాధ్యత అందరిపై ఉంది



**గుర్ల, జూన్ 5 ప్రభాతవార్త :** పర్యావరణంలో పచ్చదనం లోపించి ఎన్నో జీవజాతుల ఉనికి ప్రశ్నార్థకం మారి పర్యావరణ ప్రమాదంలో పడుతుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పెంచాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎంపిపి ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు సూచించారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సంద ర్భంగా పాలవలస, కలవచర్ల, తదితర గ్రామాల్లో వైఎస్సార్ క్రాంతి పథకం సభ్యులతో ర్యాలీ తీసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణలో కాలుష్యం పెరిగి పోవడం వల్ల, ఓజోన్‌పొర దెబ్బతిని మానవ మనుగడికి ప్రమాదం రావచ్చు కాబట్టి ప్లాస్టిక్ వినియో గాన్ని తగ్గించి భూమిలో ప్లాస్టిక వ్యర్థాలను లేకుండా చేయకపోతే, భూమిపై పంటలు పండటానికి భవిష్యతలో ప్రమాదం ఉన్నందున అందరినీ చైతన్యవంతులు చేసి, పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. అలాగే స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో కూడా పర్యవరణదినోత్సవం సందర్భంగా గ్రామ కార్యదర్శులతో ప్రతిజ్ఞ చేయించి మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ పర్యవరణ రహిత మజాం కోసం పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఎం నారాయణరావు, సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
మంగళవారం, 06 జూన్ 2023

## పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి



**విజయనగరం కార్పొరేషన్, జూన్5 (ప్రభాత వార్త) :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.భాస్కర్ రావు కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సంద ర్భంగా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించుకోవాలని కోరారు. ప్లాస్టిక్ వస్తువులను వాడడం వల్ల భూ కాలుష్యం పెరుగుతుందని, క్యాన్సర్ వంటి భయంకరమైన వ్యాధులు ప్రబలుతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. భావితరాల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని నీటి వృధాను నియంత్రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్.సూర్యనారాయణ, ఎన్‌సిడి పీఓ డాక్టర్ రవికుమార్, డిఐఒ డాక్టర్ శృతి, డాక్టర్ శైలజ, డెమో చిన్నతల్లి తదితరులు పాల్గొన్నారు.

### ఆ చేరికలు అన్ని అబద్ధాలే...

## వారికి తమ పార్టీతో సంబంధం లేదు

### – ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య



**గజపతినగరం, జూన్ 5 ప్రభాతవార్త :** తమ పార్టీ నుంచి టీడీపీలో పలువురు నాయకులు చేరినట్లు టీడీపీ నాయకులు చేస్తున్న ప్రచారాలన్నీ పచ్చి అబద్దాలని స్థానిక ఎమ్మెల్యే వైకాపా నేత బొత్స అప్పలనర్సయ్య అన్నారు. సోమవారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ, టీడీపీ నాయకులు తమ కార్యకర్తలను తామే చేర్చుకుంటూ, వైకాపా నుంచి చేరికలంటూ దుష్ప్రాచారం చేస్తున్నారని విమర్శించారు. గంట్యాడ, దత్తిరాజేరు మండలాల్లో చేరిన నాయకులు, కార్యకర్తలకు తమ పార్టీతో ఎటువంటి సంబంధం లేదన్నారు. అసలు వారు తమ పార్టీ వారే కాదన్నారు. టీడీపీ వాళ్లకే మళ్ళీ మళ్ళీ కండువాలు కప్పి వైకాపా నుంచి భారీ వలసలు అంటూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజలను తప్పుదోవ పట్టించడం మోసం చేయడంలో తెలుగుదేశం నాయకులు సిద్ధహస్తులన్నారు. ఇప్పుడు ప్రజలు టీడీపీ నాయకులు మాటలు నమ్మే పరిస్థితి లేదన్నారు. నియోజకవర్గ టీడీపీ నాయకులు తమ అధిపత్య పోరు కోసం ఇలాంటి కుయుక్తులు పన్నుతున్నారన్నారు. టీడీపీ అదిష్టానం వద్ద బల నిరూపణ కోసం ఎవరు ప్రయత్నాలు వారు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. గడపగడప కార్యక్రమంతో గ్రామాల్లో అపరి ష్కృతంగా ఉన్న సమస్యలను కూడా తమ ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. తన నియోజకవర్గంలో 980 రెటెకల డిబిటి ద్వారా నేరుగా లబ్దిదారుల ఖాతాలో ఇప్పటి వరకు వేయడం జరిగిందని, అలాగే 750 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. 110 కోట్ల రూపాయలతో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కొళాయిలు వేసి కార్యక్రమం త్వరలో చేపట్టం జరుగుతుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో టీడీపీ నాయకులు ఇంకా గ్రామాల్లో ఏం చేస్తామని ప్రజల్లోకి వెళ్తారో, ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎం.సి చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు బూడి వెంకటరావు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సామంతుల పైడిరాజు, వైకాపా నాయకులు బెల్లాన త్రినాధనావు, మండల సురేష్, కర్రి రామునాయుడు, లెంక గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇంజనీరింగ్ విద్యార్థి మృతి

**విజయనగరం క్రైం, జూన్ 5 (ప్రభాత వార్త) :** విజయనగరంలోని వి.టి.అగ్రహారం సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమా దంలో ఇంజనీరింగ్ విద్యార్థి మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. డెంకాడ మండలం గెద్దవానిపేటకు చెందిన కోరాడ ప్రేమ్ కుమార్ తన సోదరి ఆధార్ అప్‌డేట్ కోసం విజయనగరం వస్తుండగా డిమార్టు సమీపంలో డివైడర్‌పై అస్తవ్యస్తంగా ఉన్న కేబుల్ వైర్లు బైకు చక్రాలకు అడ్డంగా పడడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పడంలో వెనుక నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ సంఘటనలో ప్రేమ్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయన సోదరి గాయాలపాలైంది. మృతుడు ప్రేమ్ కుమార్ విశాఖపట్నం గీతం కళాశాలలో ఇంజనీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. ఈ దుర్ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**ఎల్.కోట, జూన్5 (ప్రభాత వార్త) :** మండలం కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్స వాన్నీ ఎంపీడీఓ జ్ఞానేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా మానవ హారంగా ఏర్పడి పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞను ఎంపిడిఓ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతగా లేకపోవడం, చెట్లను ఎక్కువగా పెంచకపోవడం, ఉన్న చెట్లను ప్రపంచీ కరణ పేరుతో నరికి నాశనం చేయడం వలన వాతావరణం పాడైపోతుందన్నారు. భూమిపై వేడి ఎక్కువ అవుతుతుందని, దీనివలన మనుషులు, మిగిలిన జీవులు అనేక వ్యాధుల బారిన పడుతూ గోరమైన సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. కనుక ప్రతి ఒక్కరు మొక్కలు నాటుతూ చెట్లను సంరక్షిస్తూ ముందుకుపోతేనే భావితరాలకు మంచి వాతావరణం ద్వారా మంచి జీవితం లభిస్తుంద న్నారు. లేదంటే భవిష్యత్తు తారలు మరింత ఇబ్బంది పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. వాతావరణ రక్షణ అందరి బాధ్యతగా గుర్తెరగాలని పిలుపునిచ్చారు.

## అనధికార గృహాలకు శుభవార్త



**వీరఘట్టం, జూన్ 5 ప్రభాతవార్త** ప్రభుత్వ స్థలాల్లో అనధికారంగా గత పదేళ్లుగా నివాసం ఉంటున్న వారికి ప్రభుత్వం శుభవార్త చెప్పిందని తహశీల్దార్ చందక సత్యన్నారాయణ సోమవారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. ఆ స్థలాలు వారికే చెందేలా ప్రభుత్వం జీఓ నెంబరు 60 విడుదల చేసిందన్నారు. 100 చదరపు గజాల లోపల ఇళ్లు కట్టుకుని నివాసం ఉంటున్న వారికి ఉచితంగా రిజిస్ట్రేషన్, 101-200 చదరపు గజాల్లో ఉన్నవారికి స్థలం విలువలో 50శాతం చెల్లించేలా, 201-300 చదరపు గజాల్లో ఉన్నవారు 100శాతం స్థలం విలువ చెల్లించేలా, 301-400 చ.గ.ఇల్లు కట్టిన వారు భూమి విలువకు 1.5 రెట్లు చెల్లిస్తే వారికి ఆ ఇల్లు రిజిస్ట్రేషన్ చేయనున్నారని ఆయన తెలిపారు. 500 చదరపు గజాలు దాటి ఆక్రమణలు ఉంటే అట్టి స్థలాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని తహశీల్దార్ సత్యన్నారాయణ తెలిపారు. మరిన్ని వివరాలకు కార్యాలయం పని వేళల్లో తమను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**విశాఖపట్నం, జూన్ 5, ప్రభాతవార్త**

పర్యావరణాన్ని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుంది. ఇదే నినాదంతో ఈరోజు పలు ప్రాంతాల్లో మొక్కలు నాటడం నాటించడం చైతన్య కార్యక్రమం జరిగింది. ప్రధానంగా ఆంధ్ర యూనివర్సిటీలో జరిగిన ఒక కార్యక్రమంలో వందలాది మంది విద్యార్థులు అధ్యాపకులు పాల్గొనగా ముఖ్యఅతిథి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పిజివి ప్రసాద్ రెడ్డితో కలిపి వందలాది మొక్కలు నాటించడం దాని సంరక్షణ బాధ్యతలు తీసుకోవడం జరిగింది. మాజీ సభ్యులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ కౌన్సిల్, సామాజికవేత్త జి ఏ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో పర్యావరణ దినోత్సవం



**రుషికొండ, జూన్ 5, ప్రభాతవార్త**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ పర్యావరణ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గీతం స్కూల్ ఆఫ్ డీన్ ప్రొఫెసర్ కె ఎస్ కృష్ణ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె వేదవతి ఫిజియో థెరిఫీ డైరెక్టర్ డాక్టర్ ఖాశీమాధురి పాల్గొని గీతం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సైన్స్ డీన్ ప్రొఫెసర్ డాక్టర్ ఖాశీమాధురి పాల్గొని గీతం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె ఎస్ కృష్ణ మాట్లాడుతూ ఏటా ప్రపంచ వ్యాప్తంగా 400 మిలియన్ల టన్నుల ప్లాస్టిక్ వాడతుండగా అందులో 23 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రాలు నదలు, చెఋవులలోకి చేరుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలు విషతుల్యంగా మారి పర్యావరణానికి జంతువులకు హానికరంగా పరిణమిస్తున్నాయన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోని ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. గీతం సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె వేదవతి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రజలు ముందుకు రావాలని ప్లాస్టిక్ వాడకం మానివేయాలని సూచించారు. గీతం ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో పర్యావరణ శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ వి సరిత, ప్రొఫెసర్ ఎన్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామహ ఆఫీసర్ డాక్టర్ కె సురేష్‌కుమార్ విద్యార్థులు తదతరులు పాల్గొన్నారు.

# విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమం



**విశాఖపట్నం, జూన్ 5, ప్రభాతవార్త**

విశాఖపట్నం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారని కళాశాల ప్రిన్సిపల్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ జోన్-1 డాక్టర్ ఎస్ శోభారాణి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రాంగణంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు , గ్రీన్ క్లబ్ విద్యార్థినులు, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించిన అనంతరం మొక్కలు నాటండి పర్యావరణాన్ని రక్షించండి అనే నినాదంతో ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో గ్రీన్ క్లబ్ కన్వీనర్ ఎన్ఎస్ఎస్ పి.జి డాక్టర్ ఏహెచ్‌డి పుష్పలత, బోటనీ అధ్యాపకురాలు, జె లావణ్య, ఎన్ఎస్ఎస్ పద్మకుమారి, ఎస్ అనురాధ ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ప్రమాద పనులను పర్యవేక్షించిన డిఆర్ఎం సత్‌పతి

## వాల్తేరు డివిజన్ సేవలు అమోఘమంటున్న డిఆర్ఎం



**జ్ఞానాపురం, జూన్ 5, ప్రభాతవార్త**

కోరమండల్ రైలు ఒడిశాలో ప్రమాదానికి గురైన సంఘటనలో రెస్క్యూ ఆపరేషన్ పనులు శరవేగంగా జరుగుతున్నట్టు వాల్తేరు డివిజన్ రైల్వే అధికారి (డిఆర్ఎం) అనూప్ సత్‌పతి తెలిపారు. సోమవారం ఆయన ఒడిశాలోని సంఘటనా స్థలంలో జరుగుతున్న పనులను ఆయన పర్యవేక్షించారు. వాల్తేరు డివిజన్ నుంచి 300 మంది రైల్వే రెస్క్యూ ఆపరేషన్ నిపుణులైన ఉద్యోగులను సంఘటనా స్థలానికి పంపించారు. వారంతా యుద్ధ ప్రాతిపదికన పనులు నిర్వహిస్తున్నారు. జరిగిన ప్రమాదంలో ఏర్పడిన ఇబ్బందులు, ఇతర పనుల నిర్వహణలో వాల్తేరు డివిజన్‌కు చెందిన ఉద్యోగులు నిర్వహిస్తున్న శ్రద్ధ, బాధ్యత అమోఘమన్నారు. రికార్డు సమయంలో రీస్టోరింగ్ కార్యక్రమాలు నిర వ్వహించేందుకు పనులు చేపడుతున్నట్టు అనూప్ తెలిపారు. విశాఖపట్టణంలోని రైల్వేస్టేషన్‌లో ప్రమాదానికి చెందిన హెల్ప్‌లైను ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. విశాఖతో పాటు విజయనగరం, శ్రీకాకుళం స్టేషన్‌లలో కూడా హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. రైల్వే ప్రయాణికుల వివరాలతో కూడా జాబితాలను ఈస్ట్‌కోస్ట్ రైల్వే అన్ని స్టేషన్‌లలో ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. అలాగే ప్రమాదం సందర్భంగా ఏర్పడిన ఇబ్బందుల్లో భాగంగా రద్దయిన రైళ్ళు, డైవర్సన్ రూట్‌లు, ఇతర వివరాలన్నీ కూడా స్టేషన్‌లలో ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. ప్రమాద సంఘటనలో కోరమండల్ రైల్లో ప్రయాణించిన 178 ప్రయాణికుల్లో 145 మంది ప్రయాణికులు రైల్వే అధికారులకు అందుబాటులోకి వచ్చినట్టు డిఆర్ఎం తెలిపారు. స్టేషన్‌లోని మేనేజర్లు, ఆర్‌పిఎఫ్ సిబ్బంది కూడా బాధితులకు సహాయ,సహకారాలు అందిస్తున్నట్టు ఆయన తెలిపారు. వాల్తేరు డివిజన్ పరిధిలో వైద్యపరమైన ఏర్పాట్లు, కేటరింగ్ సర్వీసులు ప్రయాణికులకు అందుబాటులో ఉన్నట్టు ఆయన తెలిపారు.

# మొక్కలు నాటిన రైల్వే మహిళా వెల్ఫేర్ మహిళలు

**జ్ఞానాపురం, జూన్ 5, ప్రభాతవార్త**



పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించడంలో ప్రతిఒక్కరు భాగస్వామ్యం కావాలని డిఆర్ఎం సతీమణి, ఇకోఆర్‌డబ్ల్యుడబ్ల్యుఒ అధ్యక్షులు పారిజాత సత్‌పతి అన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా ఈస్ట్‌కోస్ట్ రైల్వే మహిళా వెల్ఫేర్ సంస్థ ఆధ్వర్యంలో మొక్కల నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రైల్వే కాలనీల్లో సంస్థకు చెందిన ప్రతినిధులు వందల సంఖ్యలో మొక్కలు నాటారు. వాతావరణ సమతుల్యం పాటించడంలో మానవాళి తప్పుడు విదానాలను ఆచరిస్తున్నట్టు ఆమె తెలిపారు. బయోడైవర్సిటీ పెంపులో మానవ జాతి యావత్తు పాలుపంచుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంటల్ ప్రోగ్రామ్ (యుఎన్ఇపి) ద్వారా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో అనేకమంది రైల్వే అదికారులు సతీమణులు, ఉద్యోగులు సతీమణులు పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణంపై ఉద్యోగులు, వారి కుటుంబాల్లో అవగాహన కల్పించాలని ఆమె రైల్వే అధికారులను కోరారు.

# జాకబ్ రాజుకు తెలుగు కీర్తి పురస్కారం



**గోపాలపట్నం, జూన్ 5, ప్రభాతవార్త**

స్థానిక ప్రశాంత్‌నగర్‌కు చెందిన ప్రముఖ చిత్రకారుడు జాకబ్ రాజుకు తెలుగు కీర్తి పురస్కారం లభించింది. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలో చేపట్టిన కార్యక్రమంలో ఆయనను ఘనంగా సత్కరించారు. చిత్రకళలో చూపిన విశేష ప్రతిభను గుర్తించి జాకబ్ రాజుకు శాసనమండలి సభ్యులు జూలూరి గౌరీ శంకర్, తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్తా, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ సీతా మాడభూషి, కూర రఘోత్తమ రెడ్డిలు స్వర్ణ కంఖణంతో ఘనంగా సత్కరించారు. గతంలో ప్రభుత్వ ఐటిఐలో ఉపాధ్యాయునిగా పనిచేసిన జాకబ్ రాజు ఎంతో మంది ఔత్సాహిక చిత్రకారులను ప్రోత్సహించారు. జాకబ్ రాజుకు పురస్కారం లభించడం పట్ల స్థానికులు హర్షం వెలిబుచ్చారు.

# మొక్కల నాటివేత

**గోపాలపట్నం, జూన్ 5, ప్రభాతవార్త**



అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం స్థానిక జిల్లాపరిషత్ క్రీడా మైదానంలో జెడి ఫౌండేషన్ సభ్యులు మొక్కలు నాటారు. ఉద్యానవన శాఖ నుండి సేకరించిన వేప, కదంభం, జువ్వి తదితర మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణను కూడా క్రీడామైదానంలో క్రీడలనభ్యసిస్తున్న చిన్నారులకు అప్పగించారు.

# మానవాళి మనుగడకు పర్యావరణ పరిరక్షణ ఆవశ్యం




**విశాఖపట్నం, జూన్ 5, ప్రభాతవార్త**

ప్రపంచంలో మానవళి కొనసాగాలంటే పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని పలువురు పర్యావరణవేత్తలు పిలుపునిచ్చారు ఇస్కఫ్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ బాలామోహన్ దాస్ కీలక ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్లాస్టిక వాడకాన్ని ఎంత తగ్గిస్తే అంత పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. సామాజిక విశ్లేషకులు సన్‌మూర్తి మాట్లాడుతూ పర్యావరణ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని అడవుల నరికివేత తగ్గించాలని వాతావరణ సమతుల్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. నిర్వాహకులు ఇస్కఫ్ అధ్యక్షులు జెవి ప్రభాకర్ గ్లోబల్ నెట్వర్క్ కార్యదర్శి రాంప్రభు ధరణి సంస్థ అధ్యక్షులు హారివెంట్ ఎస్వీ ప్రసాద్ రిటైర్డ్ జిఎం స్టీల్‌ప్లాంట్ ఎం నాగేశ్వరరావు తదితరులు ప్రసంగించారు. పర్యావరణ నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజ్ఞానంద్, వై సత్యవతి, హైమావతి, కళ్యాణ్‌రామ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 'మీట్ ఫర్ ఎన్విరాన్‌మెంట్'



**ఆరిలోవ, జూన్ 5, ప్రభాతవార్త**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ విశాఖపట్నం డివిజన్, ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాల సంయుక్తంగా మీట్ ఫర్ ఎన్విరాన్‌మెంట అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున, జీవీయంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ, డిఎఫ్ఓ అనంత్ శంకర్, జూ క్యూరేటర్ నందినీ సలారియా పాల్గొని పర్యావరణ సమస్యలు మరియు పరిరక్షణ యొక్క ప్రాముఖ్యత గురించి చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున మాట్లాడుతూ పర్యావరణ క్షీణతను తగ్గించడానికి అమలు చేయగలిగే వివిధ పరిరక్షణ పద్ధతుల గురించి చర్చించారు. సమర్థవంతమైన వ్యర్థాల నిర్వహణ తిరిగి ఉపయోగించుకునే శక్తిని అలవాటు చేసుకోవడం, నీటి సంరక్షణ మరియు అటవీ పెంపకం వంటి పద్ధతుల యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. పర్యావరణాన్ని సహజసిద్ధంగా ఉంచడం కోసం మరియు విజయవంతం చేయడంలో గమనించదగ్గ మార్పులను సాధించేందుకు ప్రభుత్వ సంస్థలు, కార్పొరేట్ సంస్థలు, ఎన్‌జీఓలు మరియు ప్రజల మధ్య పరస్పర సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ నేవీ, ఇండియన్ కోస్ట్ గార్డ్స్, ఐఒసిఎల్, ఎన్‌టిపిసి, ఇతర కార్పొరేట కంపెనీలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు పాల్గొన్నారు.

# క్షతగాత్రులకు చెక్కులు అందజేసిన మంత్రి అమర్‌నాధ్



**ఆరిలోవ, జూన్ 5, ప్రభాతవార్త**

ఒడిశాలో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో గాయపడి ఆరిలోవ హెల్త్‌సిటీలో ఉన్న అపోలో, క్యూ 1 ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంత్రి అమర్‌నాధ్, ఎంపీ ఎంవీవీ సతసత్యనారాయణతో కలిసి సోమవారం సాయంత్రం పరామర్శించారు. ఆరలోవ టీఐసీ పాయింట్ ప్రాంతానికి చెందిన కె. అరుణ, కె. రాజులను పరామర్శించి రూ. 1,25,000 చెక్కులను అందించారు. అదే విధంగా అపోలో ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న శ్రీకాకుళంకు చెందిన కె.పూజకు 1,00,000 రూపాయులు చెక్కు అందించారు. ఈ సందర్భంగా వైద్యులకు వారికి అందుతున్న చికిత్స గురించి అడిగి తెలుసుకుని ప్రత్యేక శ్రద్ధ వహించి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా॥ జగధీశ్వరరావు, భీమిలి ఆర్‌డీఓ భాస్కరరెడ్డి, చినగదిలి మండల తహాశీల్ధార్ సనవల రమణయ్య, ఆరిలోవ సీఐ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎపి హైకోర్టు ప్రధానన్యాయమూర్తికి ఘన స్వాగతం



**జగదాంబ, జూన్ 5, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి గౌరవ ఆకుల శేషసాయి విశాఖపట్నం విచ్చేసిన సందర్భంగా విశాఖపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతపల్లి రాంబాబు, బార్ కౌన్సిల్ సభ్యులు కృష్ణమోహన్, పి.నరసింగరావు, బైపా అరుణ్‌కుమార్‌లు దుశ్శాలువతో ఘనంగా సత్కరించి సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు సంజయ్‌కిషన్ కౌల్ కూడా పుష్పగుచ్చాలతో ఆహ్వానం పలికారు.

# పర్యారణ పరిరక్షణ అందరి బాధ్యత



**జగదాంబ, జూన్ 5, ప్రభాతవార్త**

అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం జిల్లాకోర్టు ఆవరణలో ఉన్న డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అధారిటి కోర్టులో జిల్లాజడ్జి ఆలపాటి గిరిధర్ వారి ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాసంస్థ వారి నిర్వహణలో ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల నుంచి జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు పర్యావరణ శాఖ సంబంధిత అధికారులు, ఎపిపి నందా, విశాఖపట్నం బార్ అధ్యక్షుడు చింతపల్లి రాంబాబు, కార్యదర్శి పైలా శ్రీనివాసరావు, బార్‌కౌన్సిల్ రాష్ట్ర సభ్యుడు బైపా అరుణ్‌కుమార్, సభ్యులు ఎస్.కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం జిల్లాకోర్టు ప్రాంతంలో మొక్కలు నాటే కార్యక్రమంలోజిల్లా జడ్జి ఆలపాటి గిరిధర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ప్రజల ఆరోగ్యం పర్యావరణంపైనే ఆధారపడి ఉందన్నారు. కాలుష్యనివారణకు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని జిల్లా జడ్జి ఆలపాటి గిరిధర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎల్ఐసి డిస్ట్రిక్ట్ కార్యదర్శి ఎం.వి.శేషమ్మ, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# అప్పన్న భక్తులపై భారం

## టిక్కెటు ధర 40, గుండు 50 వెరసి



**(పెందుర్తి ప్రభాతవార్త)**

ఉత్తరాంధ్ర ఆరాద్య దైవం శ్రీవరహలక్ష్మి నృసింహ స్వామివారి భక్తులు నిలువు దోపిడికి గురవుతున్నారు. కోరిన కోర్కెలు తీర్చే సింహాద్రి అప్పన్నకు నీలాలను సమర్పించడం ఆనావాయితీ .సింహాద్రి అప్పన్నకు అధికంగా పేద, సామన్య భక్తులు దర్శించుకుంటారు. వీరు హుండీలో సమర్పించిన ముడుపులు మొక్కుబడులు, విరాళాలతో స్వామవారికి అనుబంధ, ఆలయాలు పెరుమాల్ కు దూపా, దీప నైవేద్యలు ఆలయ నిర్వహణ, సిబ్బంది జీత భత్యాలు, భక్తులకు కావలసిన సదుపాయాలకు ఉపయోగించటం జరుగుతుంది. అంటే భక్తుడు లేకుంటే భగవంతుడు లేడు. భగవంతుడు లేకుంటే ఈ జగత్ సృష్టిలేదు, క్రితం ఇందుకు సాక్ష్యం వందల సంవత్సరాలు వాట్ నాట్ అని తెలిసేలా చేసింది. శ్రీకృష్ణుడు అందుకే భక్తులు ఉండనక, వాన అనక భక్తికే ప్రాధాన్యం ఇస్తున్నారు. దీన్ని ఆసరాగా తీసుకున్న కొందరు భక్తులకు నిలువు దోపిడి చేస్తున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం క్షురకులకు అన్యాయం జరగకుండా నెలకు 20,000 వేతనాన్ని ముంజూరు చేయాలని దేవాదాయశాఖకు ఆదేశాలు జారీ చేసింది. అప్పటివరకు దేవస్థానం వారు తలనీలాలకు ఒక్కో టిక్కెట్ 25లు అయితే అందులో క్షురకులకు 15 దేవస్థానంకు 5 రూ, ఉండేది. ఇటివల దేవస్థానం వారు తలనీలాలు టిక్కెట్ ధర, 40 గుండు గీసెందుకు 50 కప్పం వెరసి, 90 రూలు తప్పని సరి పరిస్థితుల్లో చెల్లిస్తున్నారు. వీరిని ఇది తప్ప అని ప్రభుత్వ ఆదేశాల మేరకు 20,000 నెలకు చెల్లిస్తున్నారుగా ఇంకా ఈ దోపిడి ఎందుకని అడిగే అధికారులు గాని, పాలకమండలి సభ్యులు కాని అడిగే నాధుడే కరువయ్యారు.

# కృష్ణప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**విశాఖపట్నం, జూన్ 5, ప్రభాతవార్త**

డా. వివిఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 50వ పర్యావరణ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ రక్షణ ప్రాముఖ్యతను తెలియజేస్తుందని అనేక స్వచ్ఛంద సంస్థలు వ్యాపార సంస్థలు ప్రభుత్వ సంస్థలు పర్యావరణం గురించి అవగాహన కలిగి ఉండాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ విజయబాబు అన్నారు. ఈరోజు ప్రాముఖ్యత చరిత్ర గురించి మరింత విద్యార్థులకు తెలియజేయాలని అధ్యాపకులను కోరారు. సందర్భంగా కళాశాలలో మొక్కలును నాటారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి జయ, హరిత కృష్ణ క్లబ్ కోర్డినేటర్ డా డి మాధవరావు, జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ పోలా ఉమామహేశ్వరరావు డాక్టర్ వి సుధీర్ డాక్టర్ వి రత్నభారతి, ఉన్నత్ భారత్ అభయాన్ కోర్డినేటర్ డా.రామారావు, డా.పిశ్రీవాణి, డా. డి అప్పారావు, డా. టి యం ఎ నివేదిత, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రద్దయిన రైళ్ళు

**జ్ఞానాపురం, జూన్ 5, ప్రభాతవార్త**

కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదం కారణంగా పలు రైళ్ళను రైల్వే అధికారులు రద్దు చేశారు. రద్దయిన రైళ్ళ వివరాలు రైల్వే అదికారులు విడుదల చేశారు. వాటిలో రైలు నెంబరు 22856 తిరుపతి-సత్రాగంజి ఎక్స్‌ప్రెస్ తిరుపతి నుంచి బయలుదేరే రైలు ఈ నెల 5వ తేదీన రద్దుయింది. రైలు నెంబరు 12839 హౌరా-ఎంజిఆర్ చెన్నై మెలు ఎక్స్‌ప్రెస్ హౌరా నుంచి బయలు దేరాల్సిన రైలు ఈనెల 5వ తేదీన రద్దయింది.


ఇండియన్ బ్యాంక్

మాధవధార బ్రాంచ్
హెచ్ఐజి-45, డోర్ నెం.39-33-104/1/13, ఈస్ట్ పార్క్ దగ్గర, బిఎస్ఎన్ఎల్ ఎక్స్ఛేంజ్ ఎదురుగా, మాధవధార వుడా కాలనీ, మాధవధార, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 18. ఫోన్. 0891-2794044

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**
"APPENDIX- IV-A" ( రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని **ఇండియన్ బ్యాంక్, మాధవధార శాఖ, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిపై **ది.26-06-2023**న అమ్మబడుతుంది. **ఇండియన్ బ్యాంక్, మాధవధార శాఖ, విశాఖపట్నం**కు బకాయి మొత్తం **ది.26-05-2023 నాటికి రూ.13,42,334/- (అక్షరాల పదమూడు లక్షల నలభై రెండు వేల మూడు వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రము)** తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. **ఋణగ్రహీత : మెస్సర్స్ భువన్ ఇంజినీరింగ్ వర్క్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ మొదలవలస నరసింహ మూర్తి,** డి.నెం.6-77, లక్ష్మీపురం, వార్డు నెం.70, వేపగుంట, విశాఖపట్నం - 530047. **శ్రీమతి సలారి రమణమ్మ (హామీదారు),** డి.నెం.36-18-27/1, మాధవధార, విశాఖపట్నం.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్ధిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| **ఆస్తి -1 :** విశాఖపట్నం జిల్లా, సబ్బవరం ఎస్ఆర్ఓ, సబ్బవరం మండలం, అసకపల్లి గ్రామం & గ్రామ పంచాయితీ, సర్వే నెం.31/7బి-ఎ.0.21 సెంట్లు / 0.082 హెక్టార్లు, సర్వే నెం.31/8బి-ఎ.0.09 సెంట్లు/0.036 హెక్టార్లు, సర్వే నెం.31/9బి-ఎ.0.11 సెంట్లు/0.044 హెక్టార్లు కలిపి ఎ.0.41 సెంట్లలో భాగమైన పాస్‌బుక్ నెం.117481, పట్టా నెం.29 వద్ద 146.66 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** మొదలవలస సత్యనారాయణ గారికి చెందిన భూమి, **పడమర:** మొదలవలస శ్రీదేవి గారి ఆస్తి, **ఉత్తరం :** రోడ్డు, **దక్షిణం :** లాగిశెట్టి నారాయణ & నూకాలు గార్లకు చెందిన భూమి. **ఆస్తి ఐడి నెం.: IDIBBE01** | రూ. 7,22,000/- (అక్షరాల ఏడు లక్షల ఇరవై రెండు వేల రూపాయలు మాత్రమే) | రూ. 73,000/- (అక్షరాల డెబ్బై మూడు వేల రూపాయలు మాత్రమే) | 26-06-2023 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనదానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| **ఆస్తి -2 :** విశాఖపట్నం జిల్లా, సబ్బవరం ఎస్ఆర్ఓ, సబ్బవరం మండలం, అసకపల్లి గ్రామం & గ్రామ పంచాయితీ, సర్వే నెం.31/7బి,8బి,9బి లోని 135.10 చ॥గ॥లు లేదా 112.95 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** అక్కిరెడ్డి పైడిరాజు గారికి చెందిన స్థలం, **పడమర:** కూటికుప్పల కూర్మయ్య గారికి చెందిన స్థలం, **ఉత్తరం :** దట్ల వీర వెంకట సత్య సూర్యనారాయణ గారికి చెందిన స్థలం, **దక్షిణం :** రోడ్డు. **ఆస్తి ఐడి నెం.: IDIBBE02** | రూ. 6,50,000/- (అక్షరాల ఆరు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) | రూ. 65,000/- (అక్షరాల అరవై ఐదు వేల రూపాయలు మాత్రమే) | | |

ఇ-వేలంలో పాల్గొనదానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.25.06.2023 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **MSTC LTD.** వారి వెబ్‌సైట్ (**www.mstcecommerce.com/auction/home/ibapi**) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు **MSTC** హెల్ప్‌డెస్క్ నెం. 033-23400020/23400021/23400022 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి **ibapiop@mstcecommerce.com** మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి **ibapifin@mstcecommerce.com** సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://ibapi.in**ను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. **https://ibapi.in** మరియు **www.mstcecommerce.com**లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తునప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : విశాఖపట్నం
తేది : 05-06-2023

సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం



ఇండియన్ బ్యాంక్

మాధవధార బ్రాంచ్
హెచ్ఐజి-45, డోర్ నెం.39-33-104/1/13, ఈస్ట్ పార్క్ దగ్గర, బిఎస్ఎన్ఎల్ ఎక్స్ఛేంజ్ ఎదురుగా, మాధవధార వుడా కాలనీ, మాధవధార, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 18. ఫోన్. 0891-2794044

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**
"APPENDIX- IV-A" ( రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని **ఇండియన్ బ్యాంక్, మాధవధార శాఖ, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిపై **ది.26-06-2023**న అమ్మబడుతుంది. **ఇండియన్ బ్యాంక్, మాధవధార శాఖ, విశాఖపట్నం**కు బకాయి మొత్తం **ది.31-05-2023** నాటికి **రూ.33,33,831/- (అక్షరాల ముప్పై మూడు లక్షల ముప్పై మూడు వేల ఎనిమిది వందల ముప్పై ఒక్క రూపాయలు మాత్రము) తేది.01.06.2023** నుండి తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. **ఋణగ్రహీత : మెస్సర్స్ శ్రీ మనోజ్ఞ ఫ్యాషన్స్, ప్రొప్రయిటర్ : కుమారి బద్రిరాజు నాగ మల్లిక,** డి.నెం.58-20-38, బద్రిరాజు నిలయం, బాజీ జంక్షన్, బుచ్చిరాజుపాలెంష గోపాలపట్నం, విశాఖపట్నం జిల్లా., **శ్రీమతి పున్నమరాజు పద్మజ (హామీదారు),** డి.నెం.58-20-38, బద్రిరాజు నిలయం, బాజీ జంక్షన్, బుచ్చిరాజుపాలెం, గోపాలపట్నం, విశాఖపట్నం జిల్లా.,

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్ధిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| **ఆస్తి -1 : శ్రీమతి పున్నమరాజు పద్మజ, భర్త : పి. శ్రీనివాసరావు :** విశాఖపట్నం, గోపాలపట్నం, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ యొక్క రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, బుచ్చిరాజుపాలెం గ్రామం, ఎ.పి.ఎస్.ఇ.బి కాలనీ, కొత్త ఎస్.నెం.5/3 పార్ట్, పాత ఎస్.నెం.5 పార్ట్, టి.పి.నెం.35/73, ప్లాట్ నెం.81 లోని 333 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 27.37 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణం గల స్థలంలో "బద్రిరాజు నిలయం" క్రింది అంతస్తు నందు 650 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్, ఎలక్ట్రికల్ సర్వీస్ నెం.1163242151007894, ఎలక్ట్రిసిటీ సర్వీస్ నెం.1163242151-007894, మున్సిపల్ ట్యాక్స్ అసెస్‌మెంట్ నెం.1086397057, డోర్ నెం.58-20-38లతో గల నివాస ఫ్లాట్ నెం.101. **మొత్తం ఆస్తి హద్దులు : తూర్పు :** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర :** ప్రభుత్వ ప్రదేశం, **ఉత్తరం :** పి.వి. కామేశ్వరరావు గారి ఆస్తి, **దక్షిణం :** ఎస్.ఎఫ్.5/4 లోని భూమి. **క్రింది అంతస్తులోని ఫ్లాట్ నెం.101 హద్దులు: తూర్పు :** ఉమ్మడి వరండా & మెట్లు, **దక్షిణం :** ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, **పడమర :** ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, **ఉత్తరం :** ఫ్లాట్ నెం.103. ఆస్తి ఐడి నెం.: **IDIBMF01** | రూ. 30,08,000/- (అక్షరాల ముప్పై లక్షల ఎనిమిది వేల రూపాయలు మాత్రమే) | రూ. 3,01,000/- (అక్షరాల మూడు లక్షల ఒక వేయి రూపాయలు మాత్రమే) | 26-06-2023 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనదానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| **ఆస్తి -2: కుమారి బద్రిరాజు నాగ మల్లిక, తండ్రి : లేటు బి. సూర్యనారాయణ మూర్తి :** విశాఖపట్నం, గోపాలపట్నం, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ యొక్క రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, బుచ్చిరాజుపాలెం గ్రామం, ఎ.పి.ఎస్.ఇ.బి కాలనీ, కొత్త ఎస్.నెం.5/3 పార్ట్, పాత ఎస్.నెం.5 పార్ట్, టి.పి.నెం.35/73, ప్లాట్ నెం.81 లోని 333 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 40 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణం గల స్థలంలో "బద్రిరాజు నిలయం" రెండవ అంతస్తు నందు 1000 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్, ఎలక్ట్రిసిటీ సర్వీస్ నెం.1163242151-007898, మున్సిపల్ ట్యాక్స్ అసెస్‌మెంట్ నెం.1086398932, డోర్ నెం.58-20-38లతో గల నివాస ఫ్లాట్ నెం.301. **మొత్తం ఆస్తి హద్దులు : తూర్పు :** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర :** ప్రభుత్వ ప్రదేశం, **ఉత్తరం :** పి.వి. కామేశ్వరరావు గారి ఆస్తి, **దక్షిణం :** ఎస్.ఎఫ్.5/4 లోని భూమి. **రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.301 హద్దులు: తూర్పు :** ఉమ్మడి వరండా & మెట్లు, **దక్షిణం :** ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, **పడమర :** ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, **ఉత్తరం :** ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్. ఆస్తి ఐడి నెం.: **IDIBMF02** | రూ. 42,20,000/- (అక్షరాల నలభై రెండు లక్షల ఇరవై వేల రూపాయలు మాత్రమే) | రూ. 4,22,000/- (అక్షరాల నాలుగు లక్షల ఇరవై రెండు వేల రూపాయలు మాత్రమే) | | |

ఇ-వేలంలో పాల్గొనదానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.25.06.2023 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **MSTC LTD.** వారి వెబ్‌సైట్ (**www.mstcecommerce.com/auction/home/ibapi**) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు **MSTC** హెల్ప్‌డెస్క్ నెం. 033-23400020/23400021/23400022 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి **ibapiop@mstcecommerce.com** మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి **ibapifin@mstcecommerce.com** సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://ibapi.in**ను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. **https://ibapi.in** మరియు **www.mstcecommerce.com**లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తునప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : విశాఖపట్నం
తేది : 05-06-2023

సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం

## సత్యసాయి బాబా వారికి మకర తోరణం బహూకరణ... ఆలయంలో ప్రత్యేక పూజలు



నక్కపల్లి, జూన్ 5, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు గ్రామంలో ఉన్న సత్య సాయిబాబా మందిరానికి దశ అవతారాలతో కూడిన మకర తోరణాన్ని ఆలయంలో ప్రత్యేక పూజలు అలంకరించారు. గ్రామానికి చెందిన స్వర్గీయ కల్లేపల్లి సత్యనారాయణ రాజు (బ్యాంకు సత్యం) సోదరుడు అప్పలరాజు దంపతులు 55 కేజీలు ఇత్తడితో తయారుచేసిన సుమారు రూ.70వేలు విలువ చేసిన ఈ మకర తోరణాన్ని స్వామి వారి పీఠం ఎదుట ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ పూజ కార్యక్రమాల్లో రవిరాజు, శ్రీను రాజు, వెంకటపతి రాజులు ఉన్నారు.

## తెదేపాతోనే రైతులకు నిజమైన పండుగ : మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం



ఎస్.రాయవరం, జూన్ 4, ప్రభాతవార్త

రాష్ట్రాన్ని అప్పులతో అంధకారంలో ముంచి వ్యవసాయాన్ని, రైతాంగాన్ని అధోగతి పలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదే నని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం అన్నారు. రైతన్నల పండుగ ఐన ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతులకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన రైతులతో కలిసి పొలంలో నాగలి పట్టిన అనంతరం మాట్లాడుతూ రైతులకు, వ్యవసాయానికి మంచిరోజులు కావాలి అంటే మళ్ళీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉన్నదని, విజన్ కలిగిన నాయకుడిగా పేరు ఉన్న చంద్రబాబు నాయుడు వల్లే ఈ రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఉంటుందని, జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలోని రైతన్నలకు సరైన గిట్టుబాటు ధరలు లేక, అవస్థలు పడుతున్నారని, వైకాపా పాలనలో 2,45,554 కోట్ల రైతుల అప్పుతో దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నదని, కౌలు రైతుల ఆత్మహత్యలతో దేశంలో రెండవ స్థానంలో ఉన్నదని, అలాగే ఎక్కువ అప్పులున్న రైతు కుటుంబాల సంఖ్యలో మొదటి స్థానంలో ఉన్నదని, రైతులకు సరైన గిట్టుబాటు ధరలు లేక, రుణాలు మంజూరు చేయక, ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం చెల్లించకుండా రైతులను దగా చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానిదని ఆయన అన్నారు. మూడు వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని, నాలుగు వేల కోట్లతో ప్రకృతి విపత్తుల నిధిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన ఈ ప్రభుత్వం ఒక్క హామీ నెంవేర్చకుండా రైతులను మోసం చేస్తుందని ఆయన ఆరోపించారు. చంద్రబాబు పాలనలో వ్యవసాయ రంగంలో 11% వృద్ధి రేటు సాధించిన ఈ రాష్ట్రం, వైకాపా ప్రభుత్వ పాలనలో రైతన్నల ఆవేదనలతో, అప్పులతో, రైతుల ఆత్మహత్యలతో సరికొత్త రికార్డులను సాధిస్తుందని తెలిపారు. మరలా రాష్ట్రం అభివృద్ధి జరగాలన్న, వ్యవసాయానికి, రైతులకు మంచిరోజులు రావాలన్న మళ్ళీ తెదేపా అధికారంలోకి రావాలని, ఆయన అన్నారు. స్థానిక నాయకులు పార్టీ కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ప్రమాదపు బాధిత కుటుంబాలను పూర్తిస్థాయిలో ఆదుకోవాలి : కాంగ్రెస్ జిల్లా నాయకులు మేడేటి



నక్కపల్లి, జూన్ 5, ప్రభాతవార్త

ఒరిస్సా రాష్ట్రం సమీపంలో జరిగిన రైల్వే ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని జిల్లా కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి (ఉమ్మడి జిల్లా) మేడేటి శంకర్ మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేస్తూ కన్నీరు పర్యంతమయ్యారు. రైల్వే ప్రమాదంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయడంతో పాటు మృతి చెందిన కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకోవాలని కోరారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలన్నీ పేద కుటుంబాలని ఆవేదన వ్యక్తం చేశారు. మృతి చెందిన ప్రతి కుటుంబంలో కుటుంబ సభ్యులు ఒక్కరికి రైల్వే శాఖలో ఒక ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించి కేంద్ర ప్రభుత్వం రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలతో పాటు కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు. ప్రధానమంత్రి తక్షణమే పార్లమెంటు సమావేశం ఏర్పాటు చేసి మృతుల కుటుంబాలకు సంతాపం తెలియ చేయడంతోపాటు వారి కుటుంబాలకి ఆర్థికంగా సామాజికంగా ఆదుకునే విషయంలో ప్రత్యేక జీవోలను జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని శంకర్ కోరారు.

## పల్లెల్లో పర్యటించిన మండల ప్రత్యేక అధికారి...



నక్కపల్లి, జూన్ 5, ప్రభాతవార్త

మండలంలోని దేవవరం గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు విషయమే మండల పరిషత్ ప్రత్యేక అధికారిని, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామామణి శనివారం పరిశీలించారు. ఈ గ్రామంలో జరుగుతున్న జగనన్న గృహకల్ప నిర్మాణాలను ఆమె పరిశీలించి హౌసింగ్ అధికారులతో చర్చించారు. అనుకున్న లక్ష్యాలను సాధించాలని సూచిం చారు. ఆమెతోపాటు తహశీల్దార్ నీరజ, ఈవో పిఓపిఆర్డి వెంకట నారాయణలతో కలిసి గుడిచర్ల పిహెచ్సిని ముందుగా ఆమె తనిఖీ చేశారు. జరుగుతున్న వైద్య సేవలు వైద్యులు కిషోర్ కుమార్ వివరించారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటుదాం



నక్కపల్లి, జూన్ 5 ప్రభాతవార్త

సమాజంలో ప్రతి ఒక్కరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా చేపడితే పర్యావరణాన్ని కాపాడిన వాళ్ళవుతామని విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు విశ్వేశ్వరరావు, సాయి భజన మండలి సభ్యులు కొత్త భగవాన్లు ఉన్నారు. పర్యావరణ దినోత్సవ సందర్భంగా నక్కపల్లి తేజ స్కూల్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తేజ స్కూల్ ప్రిన్సిపాల్ సూరిబాబు ఈశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## జట్టి నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన ఆర్డిఓ, జెడి



నక్కపల్లి, జూన్ 5, ప్రభాతవార్త

మండలంలోని రాజయ్యపేట బోయపాడు, పెద్ద తీనార్ల శివారు దొండవాక సముద్ర తీరాల మధ్యలో నిర్మించబోయే మినీ జెట్టి నిర్మాణానికి సంబంధించి ఎంపిక చేసిన స్థలాన్ని సోమవారం ఆర్డీవో జయరాం, మత్స్యశాఖ జేడీ లక్ష్మణరావు పరిశీలించారు. ఈ మేరకు రాజయ్యపేటకు వచ్చిన వారికి తహశీల్దార్ నీరజ పూర్తిస్థాయి వివరాలను తెలియజేశారు. ఆ సమయంలో అక్కడున్న మత్స్యకార నాయకులతో ఆర్డిఓ నిర్మాణానికి సంబంధించిన విషయాలను చర్చించారు. ఆర్డిఓ, జేడీలను కలిసిన వారిలో సర్పంచ్ కుమారుడు పిక్కి కామేశ్వరరావు, ఎంపీటీసీ కుమారుడు సత్తయ్య, సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండరావు, రాజు, కొండలరావు, పిక్కి గంగరాజు, నాగరాజు, తాతీలు, స్వామి, మహేష్, గుర్రన్న అప్పలరాజు, సోమేశ్, భైరవ స్వామి, కాశి, పూజారి, తాతీలు ఉన్నారు.

## నక్కపల్లిలో పలుచోట్ల విజయవంతంగా పర్యావరణ దినోత్సవం



నక్కపల్లి, జూన్ 5, ప్రభాతవార్త

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో పలుచోట్ల మొక్కలు నాటే కార్యక్రమాన్ని సోమవారం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఎంఈఓ డివిడి ప్రసాద్, వెంకట్ నారాయణల ఆధ్వర్యంలో ప్రతిచోట మొక్కలు నాటారు. ఇదిలా ఉండగా ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలలో మొక్కలను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, మండల స్పెషల్ ప్రత్యేక అధికారి రమామణి చేతుల మీదుగా నాటారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుడిచర్లలో మొక్కలను కూడా వారి చేతుల మీదుగా ప్రాంగణంలో నాటారు. ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల నందు ప్రిన్సిపల్ త్రివేణి ఆధ్వర్యంలో మొక్కలు నాటిన అనంతరం మున్సిపల్ పట్టణ అడ్మినిస్ట్రేటివ్ ప్రభుత్వ శాఖ డైరెక్టర్ వీసం రామకృష్ణ చేతుల మీదుగా మొక్కలు నాటి మాట్లాడారు. కాలుష్యం నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం వల్ల ఉపయోగం ఉంటుందని ప్రతి ఇంటి దగ్గర ఒక మొక్క నాటితే మంచి ఆరోగ్యాన్ని పొందిన వాళ్ళం అవుతాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జిల్లా విద్యార్థి విభాగపు అధ్యక్షులు కొప్పిశెట్టి హరిబాబు, వైకాపా నాయకులు మన బాల తాతారావు, తల్లా భార్గవ్, బుచ్చిరాజుపేట సర్పంచ్ కాళ్ళ శ్రీను తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ ర్యాలీ




భీమునిపట్నం, జూన్ 5, ప్రభాతవార్త

స్థానిక ఒకటవ వార్డు, జివిఎంసి ప్రాథమిక పాఠశాల, బంగ్లామెట్ట నందు ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. జూన్ 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్న జన్ భాగీదారి కార్యక్రమంలో భాగంగా స్థానికంగా అందుబాటులో ఉన్న విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాలలో ఉన్న బోధనాభ్యసన సామాగ్రిని ప్రదర్శించి పాఠ్యాంశాలను ఎలా బోధిస్తున్నామో వివరించడం జరిగిందన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి పచ్చదనం, పరిశుభ్రతల కోసం చర్యలు తీసుకోవాలని అందరికీ తెలియజేశారు. ఐక్యరాజ్యసమితి నిర్వహించిన పర్యావరణ పరి రక్షణ సదస్సులో వాతావరణ మార్పులను గమనిస్తూ తగుచర్యలు చేపట్టాల్సిన అవసరముందని గుర్తిం చారని 1973 నుంచి జూన్ 5న ప్రతియేటా ప్రపంచ పర్యావరణ దినోత్సవం విశ్వవ్యాప్తంగా జరుపు కుంటున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా పర్యావరణానికి సంబంధించిన వృక్షో రక్షతి రక్షితః అనగా చెట్టును మనంకాపాడితే ఆ చెట్టు మనల్ని కాపాడుతుందని అదేవిధంగా దోసిలిలోకి తీసుకోమొక్కా! ఏదో స్థలమున నాటుము ఎంచక్కా ప్రకృతిని సంరక్షించుకోవడం ప్రతి మనిషి బాధ్యత అని నినాదాలు చేశారు. పోటీలలో గెలిచిన వారికి మండల, జిల్లా స్థాయిలలో బహుమతులు అందజేయడం జరుగు తుందని మండల విద్యాశాఖాధికారిణి కె.ఎ.బాలామణి తెలియజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరహరి శెట్టి రమేష్, బుగత మల్లిక, పిన్నింటి నాగమణి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఊడికల మానసా దేవి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణతోనే ఆరోగ్యం



హుకుంపేట, జూన్ 5 ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణతోనే ఆరోగ్య వంతమైన సుఖమయ జీవనాన్ని గడపవచ్చు నని స్థానిక సర్పంచ్ సమీడ వెంకట పూర్ణిమ పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా పురస్కరించుకొని హుకుంపేట సచివాలయం ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పర్యావరణ, పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భూమిలో తేమ జీవీ, సంరక్షణ విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణ పరిసరాల పరిశుభ్రతతో రోగాలను తరిమి కొట్టవచ్చునని సూచించారు. రోజురోజుకు అడవుల శాతం తగ్గిపోతుండడంతో వాతావరణ కాలుష్యం పెరుగుతుండడం వల్ల మానవ, జీవకోటి మనుగడకు ముప్పు వాటిల్లే ప్రమాదం సంభవిస్తోందని దాన్ని అధిగమించేందుకు ప్రతి గ్రామంలో ఒక్కరూ మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను ప్రతి ఒక్కరూ స్వీకరించిననాడే మన పర్యవనాన్ని మనం కాపాడుకోగలుగుతామన్నారు. అడవులు నాశనం అవుతుండ డం వల్లే ఉష్ణోగ్రతలు పెరిగటం వాతావరణ సమతుల్యత లోపించడం నేషన వంటి అనర్ధాలు సంభవిస్తున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ కొండబాబు, సచివాలయం కార్యదర్శి ప్రదీప్ చంద్ర, వాలంటీర్స్ సచివాల సిబ్బంది, వార్డు మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.

## అనిల్ నీరుకొండ హాస్పిటల్ మెడికల్ క్యాంపుకు విశేష స్పందన



హుకుంపేట, జూన్ 5, ప్రభాతవార్త

మండలంలోని చీకుమద్దులలో అనిల్ నీరుకొండ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారు నిర్వహించిన మెడికల్ క్యాంప్‌కు విశేష స్పందన లభించింది. మెడికల్ క్యాంప్‌లో కంటి సమస్య, స్త్రీల సమస్యలు, నరాలు, గైనిక్, గర్భిణుకు సంబంధించిన సమస్యలు ఎక్కువ వచ్చాయి. దీర్ఘకాలిక సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి, భీమిలి సాంఘి వలసలోని ఎఎన్‌హెచ్ అనిల్ నీరుకొండ హాస్పిటల్‌లో తరలించి, వైద్యం అందించనున్నట్లు పీఆర్ఓలు సుందర్, బొంజుబాబు, రాంబాబులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీకుమద్దుల సర్పంచ్ ఎస్ బొంజన్న దొర, సెక్రెటరీ ప్రశాంత్, మాజీ సర్పంచ్, ఏఎన్ఎం రాధ, సీసీహెచ్ఆర్ నాగమణి, సూపర్ స్పెషాలిటీ వైద్యులు డా.మేఘన, డా. పీ.సూర్యవంశీ, డా.సుప్రియలతో పాటు ఆశావర్కర్లు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



యలమంచిలి, జూన్ 5, ప్రభాతవార్త

ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా యలమంచిలి మండలం పరిధిలో లైన్ కొత్తూరు గ్రామంలో యలమంచిలి అటవీ శాఖ రేంజ్ అధికారులు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. వైసిపి మండల రూరల్ పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాథ్ పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని త్రినాధ్ అన్నారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని పెరిగే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మాజీ వైస్ ఎంపీపీ పెట్లా శీను, అటవీ సెక్షన్ అధికారులు బివి రమణ, ఎల్ విజయ్ కుమార్, ఎం.కృష్ణ, ఎలమంచిలి రేంజ్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏరువాక కార్యక్రమం



యలమంచిలి, జూన్ 5, ప్రభాతవార్త

ప్రపంచ పర్యావరణ దినోత్సవం యలమంచిలి మున్సిపాలిటీ కొక్కిరాపల్లి 22వ వార్డ్ గ్రామంలో కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా యలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరావు, పరిశీలకులు బోండా జగన్నాథం(జగన్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ రైతులకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రైతులకు జగన్ ప్రభుత్వం అన్యాయం చేసిందని మాయ మాటలు చెప్పి రైతులను అన్యాయం ఇప్పటికే చేస్తుందని ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. రైతులకు సబ్సిడీ, విత్తనాలు ఇవ్వటంలో జగన్ ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, రాంబిల్లి పార్టీ అధ్యక్షులు వసంతవాడ దిన్‌బాబు సెక్రటరీ ఆడారి రమణ బాబు, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, ఐటిడి పి.పెయ్యల రామకృష్ణ, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఆడారి ఆదిమూర్తి, బి. శ్రీనివాసరావు కరణం రవి, గుర్రాల రాము, బి.నాగేశ్వరరావు, కే హరికృష్ణ, మజ్జి రాంబాబు, పాలరత రాము, కాకర దేవుడు, పి.నాగేశ్వరరావు, అడపాసత్తిబాబు, గొర్లె తాతబాబు, బి.రమణబాబు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజం.. పర్యావరణ హితం : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, జూన్ 5, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీ మోదకొండమ్మ పాదాల పరిసరాలలో, కిందంగి మామిడి తోటల పరిసరాలలో స్థానిక శాసన సభ్యులు కె.భాగ్యలక్ష్మి, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్, అటవీ, పంచాయితీ, రెవెన్యు, ఐటిడిఎ, గిరిజన సంక్షేమ, సచివాలయ శాఖల అధికారులు, సిబ్బందితో పాటు వంతాడపల్లి, మొదపల్లి పంచాయితీల పరిధిలో కలెక్టర్ చెత్తను తొలగించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ దురదృష్ట వశాత్తూ ఏజన్సీలో కూడా ప్లాస్టిక్ వినియోగం పెరిగిందని, టూరిస్టులకు కూడా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. సమాజంలో ఆరోగ్యకర పరిస్థితులు కల్పించాల్సిన అవసరం ఉందని, అందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. పరిసరాలు కలుషితం కాకుండా చూడాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, తడి పొడి చెత్తలను వేరు చేసి తద్వారా సంపద సృష్టించాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగంతో ఏళ్ల తరబడి ప్రకృతి నాశనం అవుతుందని, పశు, పక్ష్యాదులకు కూడా హాని కలుగుతుందని వివరించారు. ప్రకృతిని మనం కాపాడితే, ప్రకృతి మనల్ని కాపాడుతుందని ఆ దిశగా మనం చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. శాసనసభ్యులు కె.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవలసిన అవసరం ఉందని, లేదంటే భవిష్యత్తులో పిల్లలు కలుషిత వాతావరణంలో బతకాల్సి ఉంటుందని ఆవేదన వ్యక్త పరిచారు. ఓజోన్ పొర దెబ్బ తింటుందని, గ్లోబల్ వార్మింగ్ తగ్గించాల్సిన అవసరం ఉందని అందుకు ఎక్కువగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. టూరిస్టులు ఏజన్సీ లో పర్యటిస్తూ ప్రకృతి అందాలు ఆస్వాదిస్తూనే పర్యావరణానికి హాని కలిగిస్తున్నారని, వారంతా అవగాహనతో మెలగాలని రెండు చేతులు జోడించి అభ్యర్థిస్తున్నానని చెప్పారు. భూమాతను ఆరోగ్యంగా ఉంచితే మన ఆరోగ్యం బాగుంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తడి పొడి డస్ట్ బిన్‌లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్, జిల్లా అటవీ అధికారి వినోద్ బాబు, జిల్లా పంచాయితీ అధికారి కొండలరావు, డివిజినల్ పంచాయతి అధికారి వి.ఎస్.కుమార్, గిరిజన సంక్షేమ డిడి కొండలరావు, తహశీల్దార్ త్రినాధారావు నాయుడు, పలువురు, జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి .. పర్యావరణాన్ని రక్షించండి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్





పాడేరు, జూన్ 5, ప్రభాతవార్త

సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కుమ్మరిపుట్టు గురుకుల సంక్షేమ ఆశ్రమ పాఠశాల ఆవరణలో ఎంపి గొడ్డేటి మాధవి, కలెక్టర్ సుమిత్ కుమార్, పాడేరు శాసన సభ్యులు కె.భాగ్యలక్ష్మి, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్, డిఎఫ్ఓ వినోద్ కుమార్, ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు, మొక్కలు నాటారు. ఈ సందర్భం గా అతిధులు మాట్లాడుతూ అవకాశం ఉన్న ప్రతి చోటా మొక్కలు నాటాలని తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు.

## పర్యావరణ పరిరక్షణకు యువతే నాంది కావాలి : టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, జూన్ 5, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, ముఖ్యంగా యువత ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధపెట్టి ప్రపంచ దేశాలకు నాంది కావాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా భీమిలి మత్స్యకారుల ఆరాధ్యదైవం శ్రీ పోలమాంబ ఆలయం వద్ద మొక్కలు నాటే కార్యక్రమానికి యువత శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గంటా నూకరాజు మాట్లాడుతూ నేడు ఆలయ ప్రాంగాణంలో కొబ్బరి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు అర్థం చెప్పేవిధంగా అడుగులు వేసిన యువతకు ముందుగా నా ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. పర్యావరణ అంటే అర్ధ భూమి, గాలి, నీరు, చెట్లు, జీవ జంతుజాతుల రూపంలో మన చుట్టూ ఉన్నదే ప్రకృతి అని అన్నారు. ఇది మానవ మనుగడకు, అభివృద్ధికి అత్యంత ఆవశ్యకం అని అన్నారు. భారతీయ మహర్షులు పర్యావరణాన్ని రెండు రకాలుగా విభజించారని చెప్పారు. ఒకటి మన చుట్టూ ఉన్న బాహ్య పర్యావరణం, రెండవది అంతర్గత పర్యావరణం అని గుర్తు చేశారు. పర్యావరణానికి హాని కలిగించే భౌతిక, రసాయనిక, జీవసంబంధమైన పదార్థాలు అవసరానికి మించిన పరిమాణంలో పోగయ్యాయని దీనివలన ప్రతీచోటా వీటి సాంద్రత పెరిగి పర్యావరణంలో అసమతుల్యత ఏర్పడి కాలుష్యం సంభవిస్తోందని అన్నారు. నేడు ప్రభుత్వాలు కూడా అభివృద్ధి పేరిటా అడవులను, చెట్లను ఎక్కడికక్కడ నరకడడం, కొండలను గుల్లచేయడం చూస్తున్నామని అన్నారు. ఇలాంటి పరిణామాలను అరికట్టేందుకు యువత ముందుకు రావాలని పర్యావరణ పరిరక్షణకు యువతే నాంది కావాలని గంటా నూకరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాసరపు పైడిరాజు మాస్టర్, కందివలస శ్రీను మాస్టర్, యువత కాసరపు నాగేశ్వరరావు, చింతకాయల అశోక్, చింతకాయల మూర్తి, ధోని గరగరాజు, దౌలపిల్లి హరీష్. వాసపిల్లి యశ్వంత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జీరుపేటలో నూతన కరెంటు స్తంభాలు



భీమునిపట్నం, జూన్ 5, ప్రభాతవార్త

భీమిలి జీవీఎంసీ 2వ వార్డ్ జీరుపేటలో కరెంటు స్తంభాలు వేయడం జరిగింది. భీమిలి శాసనసభ్యులు మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు ఆదేశాల మేరకు, వైస్సార్సీపీ వార్డు ప్రెసిడెంట్ చిల్ల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో 6 కరెంటు పోల్స్ కరెంటు అధికారులతో మాట్లాడి జీరుపేట గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించేలా చేయడంతో, గ్రామ ప్రజలు సంతోషంతో ఆనందపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ పార్టీ సీనియర్ నాయకులు చిల్ల భాస్కర్‌రెడ్డి, సి.హెచ్. బాబయ్య రెడ్డి, దల్లి అప్పలరెడ్డి, సి.హెచ్. వెంకటేష్, జీరు రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## వెంపాడ శ్రీనివాసరెడ్డికి డాక్టరేట్




భీమునిపట్నం, జూన్ 5, ప్రభాతవార్త

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ కమీషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవలో విశిష్ట సేవలందించిన వ్యక్తులకు అవార్డులను అందజేశారు. ఇందులో భాగంగా తగరపువలస వాసి, సామాజిక సేవ కోసం పరితపించే నిత్య సేవకులు వెంపాడ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు వెంపాడ శ్రీనివాసరెడ్డికి గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. వైస్ చాన్సెలర్ ఎ.కె.సిన్హా చేతుల మీదుగా సేవా విభాగంలో వెంపాడ శ్రీనివాసరెడ్డిని గౌరవ డాక్టరేట్ అవార్డ్‌తో సత్కరించారు. అవార్డు గ్రహీత వెంపాడ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని తగరపువలస గ్రామంలో మొదలైన తన సామాజిక సేవా కార్యక్రమాలు ఇప్పుడు దేశ రాజధాని స్థాయిలో గుర్తింపు పొందడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ గౌరవ డాక్టరేట్‌తో తన బాధ్యత మరింత పెరిగిందని చెప్పారు. ఈ అవార్డు తన కుటుంబ సభ్యులకు, అలాగే సేవా కార్యక్రమాలలో తనతో పాటు ప్రత్యక్షంగా పాల్గొన్నవారికి మరియు పరోక్షంగా తన సేవలకు తోడ్పాటు ఇస్తున్న వారందరికీ అంకితం అని ఆయన చెప్పారు. భవిష్యత్తులో తమ సేవా కార్యక్రమాలను విస్తృత స్థాయిలో చేపడతామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## కిడారి హయాంలో మంజూరైన మలిపుట్ బ్రిడ్జి

### వైసిపి హయాంలో కేన్సెల్ పరిశీలిస్తున్న ఇంజినీరింగ్ అధికారులు -పోరాడి సాధిస్తామంటున్న దారేల సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి



ముంచంగిపుట్టు, జూన్ 5, ప్రభాతవార్త

ముంచంగిపుట్ మండలం దారెల పంచాయితీ, మాలిపుట్ బ్రిడ్జి గత ఏళ్ల తరబడి నుండీ నిర్మాణం చేయడంలో జాప్యం జరుగుతుంది. గత ఎమ్మెల్యే కిడారి హయంలో మంజూరు అయ్యిందని, ప్రారంభించడానికి శోభ సోమేష్ మెటీరియల్స్ కూడా వేశారని అయితే వైసిపి హయంలో కేన్సిల్ చేశారని, బ్రిడ్జి నిర్మించాలని స్థానిక సర్పంచ్ పాండు రంగ స్వామీ అనేక సార్లు ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ సుమిత్ కుమార్ అధికార్లకు ఆదేశించినప్పటికి జాప్యం జరుగుతుందని తెలిసి శుక్రవారం జరిగిన స్పందనలో దారెల సర్పంచ్ పాండు రంగ స్వామీ ఐటీడీయే చైర్మన్ కలెక్టర్ సుమిత్ కుమార్‌నూ కలిసి నాలుగవ సారి వినతిపత్రం ఇస్తున్నానని 2002 నుండీ కలుస్తూనే ఉన్నానని కలెక్టర్‌కు చెప్పడంతో కలెక్టర్ సుమిత్ కుమార్ తొందరగా అంచనా విలువలు వెయ్యాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు ఇవ్వగా హుటాహుటిన మలిపుట్ చేరుకొని కొలతలు తీసుకున్నారు. ఈ విషయంపై పోరాడి సాధించుకుంటామని అలాగే మలిపుట్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, పూర్తిస్థాయి రోడ్లు, మంచినీటి సమస్య అన్ని పూర్తిస్థాయిలో వచ్చేవరకు పోరాడుతూ ఉంటానని దారెల సర్పంచ్ పాండు రంగ స్వామీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఏఈ అబ్దుల్ జబ్బార్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ గిరీష్ దొర, టిఎ వాసు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అతిసార నియంత్రణ పక్షోత్సవాలు

పీఎం పాలెం, జూన్ 5, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పి.జగదీశ్వర్ రావు మాట్లాడుతూ జిల్లాలో ఉధృత అతిసార నియంత్రణ పక్షోత్సవాలు ఈనెల 5 నుంచి 17వ తేదీ వరకు జరగబోవు, ఇంటెన్సిఫైడ్ డయేరియల్ కంట్రోల్ ఫోర్ట్ నైట్ నిర్వహిస్తామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పి.జగదీశ్వర్ రావు తెలిపారు. వేసవి నుంచి వర్షాకాలం వచ్చే సమయంలో అతిసారం బారిన పడే ప్రమాదం ఉన్నందున అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5సం.ల పిల్లలు ఉన్న ప్రతి ఇంటికి ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు వెళ్లి ఓఆర్ఎస్, జింకు మాత్రలు సరఫరా చేస్తారని తెలిపారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పట్టణ ఆరోగ్య కేంద్రం సచివాలయాలు వైఎస్సార్ హెల్త్‌క్లినిక్‌లు, అంగన్వాడీ కేంద్రాలలో ఓఆర్ఎస్, జింకు కార్నర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.ఎస్.జీవన్రాణి, ప్రోగ్రాం అధికారులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారని తెలిపారు.

## జాతర వాకర్స్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



పీఎం పాలెం, జూన్ 5, ప్రభాతవార్త

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మధురవాడ శిల్పారామంలో జాతర వాకర్స్ అసోసి యేషన్ సభ్యులు పలు మొక్కలు నాటి పర్యావరణం పై తమకున్న ప్రేమను చాటుకున్నారు. ఆరోగ్య రక్షణి స్వచ్ఛమైన వాయువు అని దానిని కాపాడుకో వాలంటే పచ్చని చెట్లు అవసరమని పలువురు వ్యక్తులు హితవు పలికారు. శిల్పారంలో నిత్యం వ్యాయామం చేసే మాకు ఇక్కడ పర్యావరణా న్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని తప్పకుండా తమ వంతు సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఈ కార్యక్రమం తలపెట్టడం అభినందనీయమని, పర్యా వరణ పరిరక్షణ ప్రతి వ్యక్తి బాధ్యతగా చేపట్టాలని శిల్పారామం పరిపాలనాధికారి విశ్వనాథరెడ్డి పిలుపు నిచ్చారు. జాతర వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, అధ్యక్షులు ప్రభాకర్ రాజు, నాయక్, భావిశెట్టి సత్యనారాయణ, బొద్దేపల్లి చిరంజీవి, పోతిన అరవింద్ టైక్వాండో కోచ్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌జిఓ కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, జూన్ 5, ప్రభాతవార్త

పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం, వారి సూచనల మేరకు తేదీ 7న బుధవారం ఉదయం 9గం. నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు 11కెవి వుడా కాలనీ ఫీడర్‌పై మరమ్మత్తుల నిమిత్తం ఎన్‌జిఓ కాలనీ, చంద్రంపాలెం, సుద్ద గెడ్డ ఏరియా, వాంబే కాలనీ, పోర్ట్ కాలనీ, శ్రీనివాస్‌నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మధురవాడ ఎ.పి.ఈ.పి.డి.సి.ఎల్ ఆపరేషన్ ఏఇఇ ఎస్.వి.ఎస్.రామమూర్తి తెలిపారు.

## పంట పొలాలను పరిశీలించిన చోడవరం అటవీ రేంజ్ అధికారులు



చోడవరం, జూన్ 5, ప్రభాతవార్త

గత కొన్ని రోజులుగా అన్నవరం గ్రామం సంబంధించిన పంట పొలాలలో అడవి పందులు సంచరిస్తూ రైతుల పంటలను నాశనం చేస్తున్నాయి. ఇందుకు సంబంధించి వివిధ పత్రికల్లో వచ్చిన వార్తలతో స్పందించిన చోడవరం అటవీ అధికారులు అడవిపందులు నాశనం చేసిన పొలాలను, సంబంధించిన రైతులతో సందర్శించారు. పంట నష్టం తీవ్రంగా ఉందని అయితే దీని కారణంగా పందులకు హాని చేయడం నేరమని అందువల్ల పందులు పంట పొలాల్లోకి రాకుండా ఉండడానికి కావలసిన సలహాలు సూచనలు రైతులకు అందించడం జరిగింది. ఇప్పటివరకు జరిగిన పంట నష్టాన్ని సచివాలయం అగ్రికల్చర్ ఆఫీసర్లు సర్టిఫై చేసి నివేదిక ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారికి అందిస్తే రైతులకు నష్టపరిహారం అందించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సాధ్యమైనంత త్వరగా నష్టపరిహారం అంచనా వేసి ఆదుకోవాలని మొరపెట్టు కున్నారు. రైతులు పుల్లేటి సత్యనారాయణ పొట్నూరు సింహాచలం గంగాధర్ అటవీ అధికారులు పాల్గొన్నారు.

## పద్మనాభం మండలంలో వివిధ గ్రామ పంచాయితీలకు విద్యుత్ అంతరాయం

పద్మనాభం, జూన్ 5, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలోని వివిధ గ్రామ పంచాయితీలకు మంగళవారం విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని పి.శ్రీనివాసరావు ఇంజినీరు, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం వారు తెలిపారు. వారి సూచనల మేరకు 6 మంగళవారం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 4గం.ల వరకు 11కేవీ సిర్లపాలెం ఫీడర్ మీద వున్న బోని, అనంతవరం, గంధవరం, పి.గొల్లపాలెం, తిమ్మాపురం, పెంట, పాతకోవడ, కొత్తకోవడ, దేవరపాలెం ప్రాంతాలలో లైన్‌లను తాకుతున్న చెట్ల కొమ్మలను తొలగించుట, ఇతర మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ నిలుపుదల చేయబడు పద్మనాభం ఎ.పి.ఈ.పి.డి.సి.ఎల్ ఆపరేషన్ జెఇ డి.జె.రమేష్ కుమార్ తెలిపారు.

## పోలవరం ప్రాజెక్టు ముంపు నిర్వాసితులకు పునరావాసం, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి



కూనవరం, జూన్ 5, ప్రభాతవార్త

పోలవరం ప్రాజెక్టు వల్ల నష్టపోతున్న భూములకు నష్టపరిహారం అందించాలని, మండలం లోని రేపాక గ్రామంలో జరిగిన సమావేశంలో సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు పరిశీలించడం కోసం వస్తున్న సీఎం జగన్ ముందు ప్రాజెక్టు ముంపు ప్రజలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, ముంపులో ఉన్న భూములకు సంబంధించిన నష్టపరిహారం చెల్లించాలని, ఆ రకంగా రాష్ట్ర ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకుంటుందో ప్రకటించాలని సిపిఎం మండల కార్యదర్శి పాయం సీతారామయ్య, జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం నాగమ్మ, మాజీ సర్పంచ్ బొజ్జి, జోగయ్య, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# కోరమాండల్ డ్రైవర్ ఏమన్నాడంటే!

## దర్యాప్తునకు ఇప్పుడు అదే పెద్ద 'క్లూ'

**బాలాసోర్, జూన్5:** ఒడిశాలోని బాలాసోర్‌లో మూడు రైళ్లు ఢీకొన్న ప్రమాదంతో తీవ్ర విషాదం సంభవించింది. దాదాపు 300 మంది మృతికి కారణమైన ఈ ప్రమాదం ఎలా జరిగిందనే దానిపై ఇప్పటికీ సందిగ్ధత నెలకొంది. ఈ ఘటనపై సిబిఐ దర్యాప్తుకు ఆదేశించారు. ఇదిలా ఉండగా ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ లోకోపైలట్ గుణనిధి మొహంతి చెప్పిన మాటలు కీలకంగా మారాయి. సిగ్నల్ గ్రీన్‌గా ఉంది. 'మొహంతి అన్నమాట అది.' దీని ఆధారంగా విచారణాధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రతిపక్షాలు, వివిధ వర్గాల నుంచి తీవ్రమైన విమర్శలు వస్తున్న వేళ ఈ ప్రమాదంపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ విచారణకు సిఫారసు చేసినట్లు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తెలిపారు. లోకోపైలట్ మొహంతి మాటలను దర్యాప్తులో పెద్ద క్లూగా భావించవచ్చని రైల్వే అధికారులు తెలిపారు. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌కు లైన్‌క్లియర్ చేసేందుకు గూడ్స్‌రైలును లూప్‌లైన్‌లో నిలిపి ఉంచారు. ఆ తర్వాత లూప్‌లైన్‌లోకి ప్రవేశించడానికి కోరమాండ్ ఎక్స్‌ప్రెస్ గ్రీన్ సిగ్నల్ పొందిందని ప్రాథమిక పరిశోధనలు వెల్లడించాయి. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌కు అప్ మెయిన్ లైన్‌లోకి ప్రవేశించడానికి తొలుత గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కానీ



కాసేపటికి ఆ సిగ్నల్ తీసేశారు. ఆ తర్వాత రైలు లూప్‌లైన్‌లోకి ప్రవేశించింది. అక్కడ ఆగి ఉన్న గూడ్స్ రైలును ఢీకొట్టింది. దీంతో ఘోరప్రమాదం చోటు చేసుకుంది అని ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు. గ్రీన్‌సిగ్నల్ అంటే లోకోపైలట్‌కు తన ముందున్న మార్గం అన్ని విధాలుగా క్లియర్‌గా ఉందని సంకేతం ఇవ్వడం. ఆ మార్గంలో అనుమతించిన గరిష్ట వేగంతో అతడు ముందుకు వెళ్లగలడు. కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదనికి గురైన మార్గంలో అనుమతించిన గరిష్ట వేలం 130 కెఎంపిహెచ్. ప్రమాద సమయంలో ఆ రైలు 128 కెఎంపిహెచ్ వేగంతో ఉన్నట్లు తేలింది అని రైల్వే బోర్డులోని ముఖ్య అధికారులు ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆఫ్ సిగ్నలింగ్ సందీప్ మాథుర్, ఆపరేషన్ అండ్ బిజినెస్ డెవలప్‌మెంట్ సభ్యుడు జయవర్మ సిన్హా తెలిపారు. పాయింట్ మిషన్, ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ సిస్టమ్‌లో వైఫల్యాలే ప్రమాదానికి మూల కారణమని గుర్తించినట్లు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఇండియన్ రైల్వేలో వినియోగిస్తున్న ఇంటర్‌లాకింగ్ సిస్టమ్‌ను సురక్షితమైన విధంగా భావిస్తున్నారు. పాయింట్ ట్రాక్షన్‌యూనిట్, ఇంటర్‌లాకింగ్ సిస్టమ్‌ను సిగ్నల్‌తో కనెక్ట్ చేయడం ద్వారా రైలు కదలిక స్పష్టంగా ఉండేలా రైలును స్టేషన్ నుంచి బయటకు నడిపించడానికి ఇంటర్‌లాకింగ్ సిస్టమ్‌ను ఉపయోగిస్తున్నారు. ఈ ఇంటర్‌లాకింగ్ విధానాన్ని రెండు రకాలుగా వినియోగిస్తున్నారు. 1.ఎలక్ట్రానిక్ విధానంలో కంప్యూటర్ ఆధారంగా ఇంటర్‌లాకింగ్. 2.నాన్ ఎలక్ట్రానిక్ విధానంలో మాన్యువల్‌గా నిర్వహిస్తున్నారు. ముందున్న ట్రాక్ ఖాళీగా ఉందా? లేదా మరేదైనా రైలు ఉందా అనేది తొలుత నిర్ధారించాలి. అటుగా వచ్చే రైలును నేరుగా అదే లైన్‌లో అనుమతించాలా? లూప్‌లైన్‌లోకి మళ్లించాలా? అనేది నిర్ధారించి తదనుగుణంగా ఇంటర్‌లాకింగ్ చేస్తారు. పాయింట్ నేరుగా చూపిస్తున్నప్పుడు ముందున్న ట్రాక్‌కు సిగ్నల్ ఆకుపచ్చగా ఉంటుంది. వచ్చే రైలును లూప్‌లైన్‌లోకి చూపిస్తూ ఆ మార్గం క్లియర్‌గా ఉంటే సిగ్నల్ పసుపురంగులో ఉంటుంది అని రైల్వే అధికారులు వివరించారు. బాలాసోర్ రైలు ప్రమాదంపై ఒడిశా పోలీసులు కేసు నమోదు చేశారు. నిర్లక్ష్యంతో ప్రాణాలకు హాని కలిగించడం, మరణాలకు కారణమవడం అభియోగాలను ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసును సిబిఐ దర్యాప్తు చేపట్టనుంది. ప్రస్తుతానికి నిర్లక్ష్యానికి పాల్పడిన రైల్వే ఉద్యోగులు ఎవరనేది తేలాల్సి ఉంది. దర్యాప్తులో ఆ విషయం బయటపడుతుందని అధికారులు తెలిపారు. ప్రమాదం వెనుక కుట్ర ఏమైనా ఉందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్న వేళ అన్ని కోణాల్లో కేసు విచారించనున్నారు.

# నవాబ్‌షఫత్ ఆలీఖాన్‌కు జీవనసాఫల్య పురస్కారం



బీహార్ అటవీశాఖ అధీకృత షూటర్ నవాబ్‌షఫత్ ఆలీఖాన్‌కు జీవన సాఫల్యపురస్కారం అందచేస్తున్న వైశాలి కలెక్టర్ జిల్లామేజిస్ట్రేట్ యశ్‌పాల్‌మీనా. చిత్రంలో ముఃయాసంఘ్ చైర్మన్ మంజేలాల్‌రాయ్ కూడా ఉన్నారు.

**పాట్నా, జూన్ 5:** రాష్ట్రంలోని వైశాలి ప్రాంతంలో రైతుల పంటపొలాలనుధ్వంసంచేస్తున్న పదివేల నీల్‌గాయ్ గ(బ్లూబుల్)లను మట్టుబెట్టినందుకుగాను అటవీశాఖ అధీకృత షూటర్ నవాబ్ షఫత్ ఆలీఖాన్‌కు జీవన సాఫల్య పురస్కారం లభించింది. వైశాలిజిల్లా ముఃయా సంఘ్ ఈ పురస్కారాన్ని ప్రధానంచేసింది. ఈ చర్యవల్ల రాష్ట్రంలో వేలాదిమంది వ్యవసాయ రైతులకు ఎంతోమేలు జరిగిందని ముఃయాసంఘ్ అధ్యక్షుడు మంజేలాల్‌రాయ్ పేర్కొన్నారు. ఇదిలా ఉంటే రాష్ట్రం లోనే కాకుండా దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో అటవీ జంతువుల కారణంగా పంటనష్టాలు జరుగుతున్నాయి. ప్రత్యేకించి అడవి దున్నలు, కోతులు, కొండముచ్చులు, పందులు, ఏనుగులు వంటి వాటివల్ల లక్షలాది ఎకరాల్లో పంట నష్టంజరుగుతోంది. వీటిపై నిత్యం రైతులు తమ గోడును వెళ్లబోసుకుంటున్నా జంతునిషేధ చట్టం వల్ల వీటిని కట్టడిచేయలేకపోతున్నారు. బీహార్‌లో అయితే నీల్‌గాయ్‌లు(బ్లూబుల్) పదేపదే మొక్కజొన్న పంటలకు అపారనష్టం కలుగచేస్తున్నాయి. రాష్ట్రంలోని వైశాలి జిల్లాలోను, మాధేపుర ప్రాంతాల్లో రైతులు సాగుచేస్తున్న పంటపొలాల్లోకి చొచ్చుకువచ్చి పంటనష్టం కలిగిస్తుం డటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీనిపై జిల్లా అధికారులకు పదేపదే ఫిర్యాదులుచేయడంతో అటవీశాఖ ఆధ్వర్యంలో నిష్ణాతులైన షూటర్లు వచ్చి వాటిని కట్టడిచేస్తున్నారు. బీహార్ ప్రభుత్వ అధీకృత షూటర్‌గా పేరుపొందిన నవాబ్ షఫత్ ఆలీఖాన్ ఇప్పటివరకూ వైశాలి జిల్లాలో పదివేలకుపైగా ఈ నీల్‌గాయ్‌లను షూట్‌చేసి రైతులకు ఎంతో మేలుచేసారు. బీహార్‌లోని వైశాలి జిల్లాలో ఎక్కువగా ఈ నీల్‌గాయ్‌లు పంటనష్టం కలిగిస్తుండటంతో రైతులు ఫిర్యాదుమేరకే షఫత్ ఆలీఖాన్ ఈ నీల్‌గాయ్‌లను హతమార్చారు. దీనివల్ల రాష్ట్రంలో లక్షలాది మంది రైతులు తమకు ఎంతో మేలు చేసినట్లయిందని షఫత్ ఆలీఖాన్‌ను ప్రశంసించారు. వైశాలి జిల్లా ముఃయా సంఘ్ ఈ సందర్భంగా నవాబ్ షఫత్ ఆలీఖాన్‌కు జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించింది.

దశాబ్దాలుగా రైతులు ఎదుర్కొంటున్న ఈ పంటనష్టానికి ప్రభుత్వం ఒక పరిష్కారం చూపించాలని కూడా రైతులు ఈసందర్భంగా విజ్ఞప్తిచేస్తున్నారు. సంఘ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా మేజిస్ట్రేట్ యశ్‌పాల్‌మీనా చేతులమీదుగా షఫత్ ఆలీఖాన్‌కు ఈ పురస్కారం ఈ కార్యక్రమంలో ముఃయాసంఘ్ ఛార్మన్ మంజేలాల్‌రాయ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# విమానాన్ని వెంబడించిన ఫైటర్‌జెట్

**వాషింగ్టన్, జూన్5:** అమెరికా రాజధాని వాషింగ్టన్ గగనతలంలో ఓ చిన్న విమానం తీవ్ర కలకలం సృష్టించింది. అనుమానాస్పదంగా కనిపించిన ఆ విమానాన్ని ఎఫ్ 16 యుద్ధ విమానం వెంబడించింది. అయితే ఈ ఫైటర్ జెట్ అత్యంత వేగంగా జనావాసాలపై నుంచి ప్రయాణించడంతో భారీ స్థాయిలో శబ్దాలు



వినిపించాయి. దీంతో వాషింగ్టన్ ప్రజలు హడలిపోయారు. అసలేం జరిగిందంటే అమెరికా కాలమాన ప్రకారం టెన్నిసీ నగరంలోని ఎలిజబెత్‌టౌన్ నుంచి ఓ బిజినెస్ జెట్ టేకాఫ్ అయింది. లాంగ్ ఐలాండ్‌లోని మెక్ఆర్థర్ ఎయిర్‌పోర్టుకు వెళుతున్న ఆ బిజినెస్ జెట్ అనూహ్యంగా తన దిశను మార్చుకుంది. లాంగ్ ఐలాండ్ గగనతలంలో కొంతసేపు చక్కర్లు కొట్టి ఆ విమానం ఆ తర్వాత ఉన్నట్లుండి వాషింగ్టన్ గగనతలంలోకి ప్రవేశించింది. భద్రతాపరంగా అత్యంత సున్నితమైన యూఎస్ క్యాపిటల్, వైట్‌హౌస్ మీదుగా తిరగడంతో వెంటనే మిలిటరీ అప్రమత్తమై ఆ బిజినెస్ జెట్ పైలట్‌ను సంప్రదించేందుకు ప్రయత్నించింది. అయితే అటువైపు నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో ఆ విమానాన్ని ఎఫ్16 యుద్ధ విమానం వెంబడించింది. సాధారణంగా జనసముదాయాల్లో యుద్ధ విమానాలు నిర్ణీత వేగంతో మాత్రమే ప్రయాణిస్తాయి. అయితే అత్యవసర పరిస్థితుల్లో ఫైటర్‌జెట్‌లు సూపర్‌సానిక్ వేగంతో ప్రయాణించేందుకు కూడా అనుమతి ఉంటుంది. బిజినెస్ జెట్ అనుమానాస్పదంగా కనిపించడంతో ఎఫ్16 అత్యంత వేగంతో గాల్లోకి ఎగరాల్సి వచ్చింది. దీంతో భారీ స్థాయిలో శబ్దాలు వినిపించాయి. వాషింగ్టన్‌తో పాటు, వర్జీనియా, మేరీలాండ్ వరకు ఈ శబ్దాలు రావడంతో ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. అంతేగాక బిజినెస్ జెట్ పైలట్ దృష్టికి తీసుకెళ్లేందుకు యుద్ధ విమానం నుంచి మంటలను కూడా విడుదల చేశారు. ఇవి చూసిన ప్రజలు అప్రమత్తమై ఇళ్లలోకి వెళ్లిపోయారు. అయితే కొంతసేపు వాషింగ్టన్‌లో ప్రయాణించిన ఆ బిజినెస్ విమానం వర్జీనియాలోని ఓ అటవీప్రాంతంలో కుప్పకూలినట్లు అధికారులు తెలిపారు. అత్యంత ఎత్తులో ప్రయాణిస్తున్న ఆ విమానం అమాంతం కూలినట్లు తెలుస్తోంది. నిమిషానికి 30 వేల అడుగుల కిందకు వచ్చి విమానం కూలిందని ఫైట్ ట్రాకింగ్ సైట్లు వెల్లడించాయి. ఈ విమానం ఫ్లోరిడాలోని ఎన్‌కోర్ మోటార్స్ అనే కంపెనీ పేరిట రిజిస్టర్ అయింది. ఈ కంపెనీ యజమాని జార్ రాంపెల్ స్పందిస్తూ ఆ విమానంలో తన కుమార్తె, రెండేళ్ల మనవరాలు, ఆయా, పైలట్ ఉన్నట్లు తెలిపారు. తనను చూడటానికి వచ్చి ఆ తర్వాత వారంతా ఆ విమానంలో ఇంటికి తిరుగుప్రయాణమైనట్లు చెప్పారు. అయితే ఘటనాస్థలంలో ఏ ఒక్కరూ ప్రాణాలతో కనిపించలేదని వర్జీనియా పోలీసులు వెల్లడించారు. యుద్ధ విమానం బిజినెస్ జెట్‌ను వెంబడించిన సమయంలో అధ్యక్షుడు బైడెన్ జాయింట్ బేస్ ఆండ్రూస్ వద్ద గోల్ఫ్ ఆడుతున్నట్లు అధికారులు తెలిపారు. అయితే ఘటన కారణంగా ఆయన షెడ్యూల్ ఏ మాత్రం ప్రభావితం కాలేదని పేర్కొన్నారు. ఘటన గురించి బైడెన్‌కు వివరించినట్లు వెల్లడించారు.

# మ్యాజిక్ షోలు చేసైనా డబ్బు సంపాదిస్తా

## రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లాట్

**జోధ్‌పూర్, జూన్ 5:** రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గహ్లాత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జోధ్‌పూర్ ప్రలజకు తాను ప్రథమ సేవకుడినని అభివర్ణించుకున్న ఆయన, ఈ ప్రాంత అభివృద్ధి కోసం రైళ్లు, రోడ్లు, విద్య, ఆరోగ్య మౌలిక సదుపాయలు అన్నీ సమకూర్చగలిగాను. జోధ్ పుర్‌పై ఎవరైనా అధ్యయనం చేస్తే, అభివృద్ధి ఆర్యోగ మౌలిక సదుపాయాలు అన్నీ సమకూర్చగలిగాను. జోధ్‌పుర్‌పై




ఎవరైనా అధ్యయనంచేస్తే, అభివృద్ధి అంటే ఏంటో వారు కచ్చితంగా తెలుసుకుంటారు. ఇలాంటి గొప్ప పట్టణానికి యునెస్కో వారసత్వ హోదా ఇవ్వాలి అని గహ్లోత్ తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం తాను మరింత కృషి చేస్తానని అన్నారు. అవసరమైతే మ్యాజిక్ ప్రదర్శనలు ఇచ్చి అయినా సరే డబ్బులు సంపాదిస్తా, అంతేగానీ జోధ్‌పుర్ ప్రజలను నిరాశపర్చను అని గహ్లోత్ వ్యాఖ్యలుచేశారు. జోధ్‌పుర్‌కు చెందిన ప్రొఫెషనల్ మ్యాజీషియన్ల కుటుంబంలో అశోక్ గహ్లోత్ జన్మించారు. అయితే అవసరమైతే మ్యాజిక్ చేసైనా సరే డబ్బులు సంపాదిస్తానని తెలిపారు. జోధ్‌పుర్‌లో కొత్తగా నిర్మించిన' రావు జోధా మార్గ్' ప్రారంభోత్సవంలో పాల్గొన్న సిఎం, ఈ విధంగా వ్యాఖ్యానించారు. 42 యేళ్ల క్రితం ఈ ప్రాంతం నుంచి నేను తొలిసారి ఎంపీగా ఎన్నికయ్యాను. అప్పుడు జోధ్‌పుర్ ఎలా ఉండేది? నీళ్లు లేవు, రైళ్లు లేవు, కానీ ఈ రోజు పరిస్థితులు మారిపోయాయి. నీటి సరఫరా, విద్యుత్, సిఎం గహ్లోత్ మ్యాజిక్ వ్యాఖ్యలపై బిజెపి వ్యంగ్యాస్త్రాలు గుప్పించింది. సిఎం తన పదవీకాలంలో కేవలం మ్యాజిక్ ట్రిక్స్ మాత్రమే ప్రదర్శిస్తున్నారు. కేంద్రం ప్రారంభించిన ప్రాజెక్టుల పేర్లు మార్చి తమ విగా చెబుతున్నారు. ప్రభుత్వ ఆఫీసుల్లో బంగారం, నగదు దొరికాయి. అది మ్యాజిక్ కాక పోతే మరేంటీ? అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సిపి జోషి అన్నారు.



# రూ.1700 కోట్ల వంతెన కూల్చివేత - గార్డు గల్లంతు

**పాట్నా, జూన్ 5:** బీహార్ నిర్మాణంలో ఉన్న ఓ వంతెనను, డిజైన్ లోపాలతో కూల్చివేసినట్లు అధికారులు వెల్లడించారు. దీని తర్వాత సమీపంలో విధులు నిర్వర్తిస్తోన్న ఓ గార్డు ఆచూకీ గల్లంతైనట్లు తెలిపారు. భాగల్‌పూర్, ఖగడియా జిల్లాలను కలుపుతూ నిర్మిస్తున్న అగువానీ–సుల్తాన్‌గంజ్ వంతెన పిల్లర్లు గత ఏప్రిల్ నెలలో తుపాను కారణంగా కొంతభాగం దెబ్బతిన్నాయి. బీహార్ ప్రభుత్వం వంతెన నిర్మాణానికి రూ.1,717 కోట్లు కేటాయించింది. 2015లో నితీష్ కుమార్ శంకుస్థాపన చేసిన ఈ నిర్మాణం 2020 నాటికి పూర్తికావాల్సి ఉండగా, ఇప్పటికీ అసంపూర్తిగానే ఉంది. ఈ క్రమంలో డిజైన్ లోపాలతో దానిని కూల్చివేసినట్లు అధికారులు వెల్లడించారు. దాంతో అది ఒక్కసారిగా నదిలోకి కుప్పకూలిన దృశ్యాలు వైరల్ అయ్యాయి. అయితే ఆ వంతెనకు సమీపంలో పనిచేస్తున్న గార్డు ఒకరు గల్లంతయ్యారు.' వంతెన కూలిన తర్వాత నుంచి ఎస్‌పి సింగ్లా సంస్థ తరపున గార్డ్‌గా విధులు నిర్వర్తిస్తోన్న ఓ వ్యక్తి కనిపించకుండా పోయారు. ఇప్పటి వరకు అతడి ఆచూకీ లభించలేదు. ప్రస్తుతం అతడి కోసం గాలింపు జరుగుతోంది' అని అధికారులు తెలిపారు. ఇక ఈ వంతెన కూల్చివేతపై బిజెపి తీవ్ర విమర్శలు గుప్పించింది. ఈ ఘటనపై జవాబుదారీ అవసరం, ఈ ప్రభుత్వంలో కమీషన్లు తీసుకునే సంప్రదాయం ఉంది. బీహార్ సిఎం నితీశ్ కుమార్‌కు రాజకీయ స్థిరత్వం లేకపోవడం వల్లే ఈ ఘటన జరిగింది. ఆయన వల్ల రాష్ట్రంలో అరాచక పాలన, అవినీతి నెలకొన్నాయి. ఒకవైపు వ్యవస్థలు కుప్పకూలిపోతుంటే, వారు ప్రతిపక్షాల ఐక్యత గురించి మాట్లాడుతున్నారు అని బిజెపి మండిపడింది. ఈ వంతెన నిర్మాణం చేపట్టిన సంస్థదే బాధ్యత అంతా. దీనిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాం అని ఇదివరకు సిఎం నితీశ్ కుమార్ వెల్లడించారు.

# మహారాష్ట్రలో పడిపోయిన ఉల్లి ధర!

## తల్లడిల్లుతున్న రైతులు

**ముంబయి, జూన్5:** మహారాష్ట్రలో ఉల్లిధరలు భారీగా పడిపోవడంతో రైతులు తల్లడిల్లు తున్నారు. ఉల్లి ధర రెండు నుండి నాలుగు రూపాయలు మాత్రమే ఉండటంతో కనీసం ఉత్పత్తి వ్యయం కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం నాణ్యమైన ఉల్లి కిలో ధర రూ.30 వరకు ఉండగా, మహారాష్ట్రలో మాత్రం కిలో ఉల్లి రెండు రూపాయలే పలుకుతోంది. దీంతో అక్కడి ఉల్లి రైతులు తల్లడిల్లుతున్నారు. చలీస్‌గావ్ మార్కెట్‌లో కేజీ ఉల్లి ధర రెండు నుండి నాలుగు రూపాయలు మాత్రమే పలుకుతోంది. మార్కెట్‌కు 2,500 నుంచి 3,000 క్వింటాళ్ల ఉల్లి రాగా వ్యాపారులు 200 నుండి 850 రూపాయలు వరకు చెల్లిస్తున్నారు. మార్కెట్‌లో ఉల్లికి మంచి ధర వస్తుందన్న ఆశతో రైతులు పెద్ద ఎత్తున పంట వేశారు. అయితే ఉల్లి ధరలు పడిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో రేటు తక్కువగా ఉండడంతో ఉత్పత్తి ధర రావడం లేదని ఆవేదన చెందుతున్నారు. ఉల్లి ధర పెరిగే వరకు గోదాములలో నిలువు చేసుకునేందుకు రైతులు మొగ్గు చూపిస్తున్నారు. ఎకరానికి 13 నుంచి 15 వేల రూపాయల వరకు ఉల్లి కొతలకు ఖర్చు చేశామని రైతులు చెబుతున్నారు. గతంలో రూ.250 నుంచి రూ.300 వరకు ఉన్న కూలి ఇప్పుడు రూ.500 వరకు పెరగడంతో ఉత్పత్తి వ్యయం భారీగా పెరిగిందని రైతులు అంటున్నారు. కూలీ లకు ప్రయాణ ఖర్చులు కూడా చెల్లించాల్సి రావడం తో ఖర్చులు మరింత పెరిగాయి. ఉల్లి కోతకు పెద్ద మొత్తంలో కూలీలు అవసరం కావడంతో కూలీల కొరతతో ఉల్లి రైతులు అవస్థలు పడుతున్నారు. భారీగా పెరిగిన ఉష్ణోగ్రతలు



ఉల్లిపంట దిగుబడిపై ప్రభావం చూపించాయి. ఇక ప్రస్తుతం పంట నిలువ చేయాలనుకున్నా వాతావరణ మార్పుల వల్ల ఉల్లి ఎక్కువ కాలం నిలువ ఉంటుందా లేదా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించిన తమను ఆదుకోవాలని ఉల్లిరైతులు కోరుకుంటున్నారు. పరిస్థితి చూస్తుంటే త్వరలో తెలుగు రాష్ట్రాల్లో కూడా ఉల్లి ధరలు తగ్గే అవకాశాలు ఉన్నాయి. ఎందుకంటే మహారాష్ట్ర నుంచి ఎపి, తెలంగాణకు భారీగా ఉల్లి దిగుమతి అవుతుంది. అందువల్ల అక్కడి పడిపోతున్న ధరల ప్రభావం తెలుగు రాష్ట్రాల్లో కూడా కనిపించే అవకాశాలు ఉన్నాయి అంటున్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 173, మృతులు ఒక్కరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,91,756

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్5:**భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 173 కేసులు నమోదయ్యాయి. మృతి ఒక్కరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,91,756కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,56,681మంది కోలుకోగా 3193 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,882చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,365కి చేరగా,80,20,637మంది వరకు కోలుకున్నారు. 1,48,552మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69, 06, 449కి చేరింది. అందులో 68,33, 015మంది కోలు కున్నారు. 71,933 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40, 88, 434కి చేరింది. అందులో 40,47, 977మంది కోలు కున్నారు. 40, 356మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,521కి చేరింది.

అందులో 35,72,406మంది కోలు కున్నారు. 38, 080మంది మరణించారు.

# 69 కోట్లకు చేరుకున్న వైరస్ కేసులు

## 68.87 లక్షలకు పెరిగిన మరణాలు

**జెనీవా, జూన్ 5:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. రకరకాల వేరియంట్లతో ప్రమాదకారిగా మారుతున్న ఈవైరస్ మరిన్ని దేశాలకు విస్తరిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా సోమవారం నాటికి 68.99 కోట్లమందికి కరోనా సోకి వారిలో 68.87 లక్షలమంది చనిపోయారు. మరో 37,753 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.7 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.94 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.63 లక్షలమందిచనిపోయారు. మరో 5719 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.54 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.34 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.67 కోట్లకుపైగా కేసులు నమోదుకాగా వారిలో 16.34 లక్షలమంది చనిపోయారు. మరో 6031 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.27 కోట్లకు పైగా నమోదుకాగా మరో 24.32 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.77 కోట్లకు పైగా బాధితులుంటే వారిలో 15.46లక్షలమంది చనిపోయారు. మరో 15,248 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 20.13 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.48 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.56 లక్షలమంది చనిపోయారు. మరో 10,108 మందిపరిస్థితి సీరియస్‌కాగా రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదు కాగా 9,05,881 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2,58,778 మంది చనిపోయారు.

రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,79,494 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది.


# గ్యాంగ్‌స్టర్ ముఖ్తారీ అన్సారీకి యావజ్జీవ కారాగార శిక్ష

**న్యూఢిల్లీ, జూన్ 5:** ఉత్తరప్రదేశ్‌లో 32 యేళ్ల క్రితం జరిగిన ఓ హత్య కేసులో గ్యాంగ్‌స్టర్ ముఖ్తార్ అన్సారీని వారణాసి కోర్టు దోషిగా తేల్చింది. అతడికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. అంతేకాకుండా రూ.1 లక్ష జరిమానా విధించింది. ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన అన్సారీ 1991లో ఓ కాంగ్రెస్ లీడర్‌ని హత్య చేసిన కేసులో ప్రధాన నిందితుడు. అప్పుడప్పుడే రాజకీయాల్లోకి అడుగుపెడుతున్న అన్సారీ, 1991, ఆగస్టు 3న మాజీ ఎమ్మెల్యే అజయ్ రాయ్ సోదరుడు అవధేశ్ రాయ్‌ను అతడి ఇంటి ముందే కాల్చి చంపాడు. ఈ కేసులో అన్సారీతో పాటు భీమ్ ససింగ్, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ కలీమ్, మరో ఇద్దర్నీ నిందితులుగా చేర్చారు. దీనిపై మే 19న తుది విచారణ చేపట్టిన వారణాసి ఎంపీ ఎమ్మెల్యే కోర్టు తాజాగా తీర్పును వెలువరించింది. తీర్పు నేపథ్యంలో కోర్టు పరిసరాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. మరో హత్య కేసులో



అన్సారీ ప్రస్తుతం 10 యేళ్ల జైలు శిక్ష అనుభవిస్తున్నాడు. కాంగ్రెస్ నేత హత్య తర్వాత కేసు దర్యాప్తును అక్కడి ప్రభుత్వం సిబిసిఐడికి అప్పగించింది. కేసు విచారణ దశలో ఉండగా, జూన్ 2022లో కేసుకు సంబంధించిన డైరీ మాయమవ్వడం అప్పట్లో చర్చనీయాంశమైంది. దీంతో డైరీ జిరాక్స్‌ల సాయంతో విచారణ కొనసాగించారు. జిరాక్స్ పేపర్ల ఆధారంగా ఓ కేసులో తీర్పు చెప్పడం ఇదే తొలిసారి. ముఖ్తార్ అన్సారీ 1996, 2002, 2007, 2012, 2017 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించారు. చివరి మూడు విజయాలు అతడు జైల్లో ఉండగా సాధించినవు. 61 క్రిమినల్ కేసుల్లో అన్సారీ నిందితుడు. తాజా శిక్ష అతడికి ఐదోది. మరో 20 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. బిజెపి ఎమ్మెల్యే కృష్ణేందురాయ్ హత్య కేసులో కూడా అన్సారీ నిందితుడు కావడం విశేషం. అన్సారీ తాత డా.ముఖ్తార్ అహ్మద్ అన్సారీ స్వాతంత్ర్యోద్యమ కాలంలో కాంగ్రెస్‌కు జాతీయ అధ్యక్షుడిగా విధులు నిర్వహించారు.


# వెనిజులా అధ్యక్షుడికి సౌదీ రెడ్‌కార్పెట్



**దుబాయి, జూన్ 5:** సౌదీ అరేబియాలో అధికార పర్యటనకు వెనిజులా అధ్యక్షుడు నికోలాస్ మాద్యురోను సౌదీ ప్రభుత్వం సాదర స్వాగతం పలికింది. దౌత్యసంబంధాలను మెరుగుపరుచుకునేందుకు వీలుగా అమెరికాతో ఉన్న సంబంధాలనుసైతంపక్కనపెడుతూ సౌదీ వెనిజులా అధ్యక్షుడికి స్వాగతం పలికింది. సౌదీ అధికారులు ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించడంపై సౌదీ అరేబియా అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తోంది. రియాద్‌లో జరిగే ఈ సదస్సుకు అమెరికా మంత్రి అంటోని బ్లింకెన్ సహఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. అమెరికాతో కొన్ని దశాబ్దాలుగా సత్సంబంధాలు కొనసాగిస్తున్న సౌదీ అరేబియాకు ఇటీవలి కాలంలో స్వల్పంగా దెబ్బతిననఆనయి. ఇరాన్‌తోను, సిరియా అధ్యక్షుడు బషర్ అసద్‌తోను సంబంధాలు కొనసాగించడం అమెరికాకు సుతరాము ఇష్టంలేదు. గతనెలలోనే సౌదీ ప్రభుత్వం ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెస్కీని ఆహ్వానించింది. అరబ్ లీగ్ సదస్సులో పాల్గొనేందుకు ఆయన్ను ఆహ్వానించింది. ఆ తర్వాత కొన్ని రోజులకే పాశ్చాత్య దేశాల ఆంక్షలతో కొనసాగుతున్న రష్యా సీనియర్ అధికారిని సైతం ఆహ్వానించింది. జాతీయ ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని తాము కొనసాగుతామని సౌదీ చెపుతోంది. ప్రాంతీయ స్థిరత్వంతోపాటు సౌదీ రాజ్యం ప్రతిష్టను కూడా ఇనుమడింపచేసేవిధంగా తమ సంబంధాలుంటాయని చెపుతోంది.

# రష్యా స్వాధీనంలోని ప్రాంతాలపై ఉక్రెయిన్ దాడులు! - వీడియో విడుదల చేసిన రష్యా రక్షణ శాఖ

**క్రీవ్, జూన్ 5:** మాస్కో స్వాధీనంచేసుకున్న ప్రాంతాలపై ఉక్రెయిన్ కొనసాగిస్తున్న దాడులను తీవ్రంగా ప్రతిఘటించినట్లు రష్యా అధికారులు వెల్లడించారు. అయితే ఈ దాడులను ఉక్రెయిన్ నిర్ధారించలేదు. రష్యా రక్షణ మంత్రిత్వశాఖ ఇందుకు సంబంధించి ఒక విడియోనుసైతం విడుదలచేసింది. దక్షిణ ఉక్రెయిన్‌లోని డోనెట్స్క్ ప్రాదేశిక ప్రాంతంలో ఉక్రెయిన్ దాడులు చేసిందని వాటన్నింటినీ తీవ్రంగా ప్రతిఘటించినట్లు వెల్లడించింది. రష్యా అధ్యఓడుడు వ్లాదిమిర్‌పుతిన్ ఈ ప్రాంతం రష్యా పరిధిలోనిదని ఇప్పటికే ప్రకటించినట్లు తెలిసిందే. 250 మంది ఉక్రెయిన్ సిబ్బంది చనిపోయారని, 16 ఉక్రెయిన్ ట్యాంకులు, మూడు ఇన్‌ఫాంట్రీ యుద్ధ వాహనాలు, 21



సాయుధ వాహనాలను దెబ్బ తీసి నట్లు రష్యా వెల్లడించింది. ఆగ్నేయ ఉక్రెయిన్ లోని ఝపో రిజియా ప్రాదేశికంలో మాస్కో నియమించిన ప్రతినిధిగా వ్లాదిమిర్ రోగోవ్ మాట్లాడుతూ క్రీవ్ సైన్యం రష్యా సేనలను అధిగమించేందుకు ప్రయత్నించిందని, రష్యా ఆక్రమిత ప్రాంతంలో 400 మీటర్లు చొచ్చుకువచ్చినట్లు వెల్లడించారు. ముందురోజుకంటే ఉక్రెయిన్ భారీ సాయుధ సామగ్రితో దాడులకు పూనుకున్నదని, అయితే తమదళాలు శక్తివంతంగా తిప్పికొట్టాయని ఇప్పటికీ యుద్ధం కొనసాగుతోందని చెప్పారు. ఉక్రెయిన్‌పరంగా రష్యా ప్రకటనపై ఇప్పటివరకూ స్పందించలేదు. ఉక్రెయిన్‌రక్షణశాఖప్రతినిధి మాట్లాడుతూ ఇదంతా రష్యా విషప్రచారమని కొట్టివేసింది. ఉక్రెయిన్ సైన్యం నష్టపోలేదని, యుద్ధంలో ప్రతిఘటనలు తప్పవని ప్రకటించింది. రష్యా స్వాధీనంచేసుకున్న ప్రాంతాలు లూహాన్స్, డోనెట్స్క్‌లతోపాటు 2014లో దాడిచేసి స్వాధీనం చేసుకున్న క్రిమియా ప్రాంతాన్ని సైతం స్వాధీనంచేసుకునేందుకు బహుళ రంగాల దాడులు చేస్తామని ప్రకటించింది. 1100 కిలోమీటర్ల సరిహద్దు వెంబడి నిరంతర దాడులు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు సమాచారం.

6–6Pg 9cheli:Layout 1 6/6/23 12:20 AM Page 1



# స్నానంలో జాగ్రత్తలు



వేసవిలో ఉక్కపోత, చెమట.. కారణంగా రోజు ముగిసే సరికి తీవ్రంగా అలసిపోతుంటాం. దీన్ని దూరం చేసుకొని తిరిగి ఉత్సాహంగా ఉండాలంటే స్నానం చేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు. అవేంటో చూద్దామా...

**పాలే. తేనెతో....** ఒక కప్పులో పచ్చిపాలు, తేనె సమపాళ్లలో (అరకప్పు చొప్పున తీసుకొని బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని స్నానం చేసే నీటిలో కలుపుకోవాలి. కావాలనుకుంటే కొన్ని తాజా గులాబీ రేకల్ని కూడా ఈ నీటికి జత చేయచ్చు. ఈ నీటితో స్నానం చేయడం వల్ల చర్మం తిరిగి తాజాగా మారడంతో పాటు, ప్రశావంతంగా మెరిసిపోతుంది. పాలలోని లాక్టిక్ అమ్లం చర్మంపై ఉండే మృతకణాలను తొలగిస్తే, తేనె చర్మానికి తేమనందించి మృదువుగా ఉంచుతుంది.

**సీ సాల్ట్, బేకింగ్ సోడాతో...** సీ స్టాల్, బేకింగ్ సోడా కొద్దికొద్దిగా తీసుకుని స్నానం చేసే నీటిలో వేసి బాగా కలపాలి. ఈ నీటితో స్నానం చేయడం వల్ల చర్మంతిరిగి తాజాగా మారుతుంది. ఇందులో ఉపయోగించిన ఉప్పు చర్మపు పొరల్లో ఉన్న జిడ్డుని తొలగిస్తే బేకింగ్ సోడా ఎక్స్‌పోలియూటర్‌గా పనిచేసి చర్మాన్ని తాజాగా, ప్రకాశవంతంగా కనిపించేలా చేస్తుంది.



**కీరదోస గుజ్జుతో...** కావాల్సినవి : కీరాదోస (పెద్దది)-1, ఎప్సం సాల్ట్-2 కప్పులు, పెప్పర్‌మెంట్ టీ బ్యాగ్స్-3, ముందుగా కీరాదోసం తొక్క, చెక్కేసి ముక్కలుగా కోసుకోవాలి. వాటిని మిక్సీలో వేసి మెత్తని పేస్ట్‌లా చేసుకోవాలి. దీనిని ఒక మెత్తని వస్త్రంలో వేసి దాని నుంచి వచ్చే రసాన్ని స్నానానికి సిద్ధం చేసుకున్న బకెట్ నీళ్లలో పిండుకోవాలి. తర్వాత ఒక మగ్గు నీళ్లు తీసుకొని అందులో రెండు కప్పుల ఎప్సం సాల్ట్, పెప్సరమింట్ టీ బ్యాగ్స్ వేసి బాగా మరిగించాలి. ఆ నీళ్లు సగం అయ్యే వరకు మరిగించి వాటిని కూడా బకెట్ నీటిలో కలుపుకోవాలి. ఈ నీటితో స్నానం చేస్తే అలసిన చర్మం తిరిగి తాజాగా మారడమే కాదు. మనలో కొత్త ఉత్సాహం వస్తుంది. ఆసక్తి ఉన్నవారు నచ్చిన ఎసెన్షియల్ ఆయిల్‌ను కూడా కలుపుకోవచ్చు.



**ఇవి కూడా...**1. ఐదారు బ్లాక్ లేదా గ్రీన్ టీ బ్యాగ్స్‌ను లీటర్ నీటిలో వేసి ఆ నీళ్లు సగం అయ్యేంత వరకు బాగా మరిగించాలి. ఈ మిశ్రమాన్ని కూడా స్నానం చేసే నీళ్లలో కలుపుకోవచ్చు.

2. రోజ్ ఆయిల్, ఓట్స్, వివిధ రకాల ఎసెన్షియల్ ఆయిల్స్, సాల్ట్స్, మొదలైనవి ఉపయోగించి కూడా ఎండ కారణంగా అలసిన చర్మానికి తిరిగి సాంత్వన చేకూర్చచ్చు. ❑

# ఆత్మవిశ్వాసంతో జాతీయ స్థాయికి ..

అండా ఉండాల్సిన తండ్రి దూరమైనా.. అమ్మ నీడలో పెరిగారు. కూలీనాలీ చేసుకుంటూ వాళ్లిచ్చిన ఆత్మవిశ్వాసంతోనే జాతీయ స్థాయికి ఎదిగారీ అమ్మాయిలు. ఒకరు పారా ఒలింపిక్స్‌లో రాణించేందుకు సిద్ధమవుతుంటే మరొకరు ఒలింపిక్స్‌లో మెరవాలని కలలుకంటున్నారు. వాళ్లే శ్రీకాకుళం జిల్లా చెందిన పడాల రూపాదేవి. నంద్యాలకు చెందిన పల్లె చౌడేశ్వరి..

**ప్రమాదంలో కాళ్లు కోల్పోయి...** అనుకోని ప్రమాదం తన జీవితాన్ని దెబ్బకొట్టినా.. బ్యాడ్మింటన్‌లో రాణిస్తూ తనేంటో నిరూపించుకుంటోంది రూపాదేవి. శ్రీకాకుళం జిల్లా సంతవు రిటికి చెందిన యశోద, సత్యనారాయణల రెండో కూతురు. ఆరేళ్ల వయసులోనే తండ్రిని కోల్పోయింది. తల్లి వ్యవసాయ కూలి పనులు చేసి చదివించింది. 2019లో డిగ్రీ మొదటి సంవత్సరంలో ఉండగా ఒక రోజు మేడపై నుంచి కళ్లు తిరిగి పడిపోయింది. వెన్నెముక దెబ్బతినడంతో రెండు కాళ్లూ చచ్చుపడిపోయి నడవలేని స్థితి. తమినాడులోని క్రిస్టియన్ మెడికల్ కళాశాల (సిఎంసి)లో చేరి తన పనులు తాను చేసుకొనేందుకు కావాల్సిన శిక్షణ తీసుకుంది. సాఫ్ట్‌వేర్ కోర్సు నేర్చుకుని అమ్మకి ఆర్థికంగా సాయపడాలని బెంగళూరు వెళ్లింది. అక్కడే దివ్యాంగుల కోటాలో ఓపెన్ స్టేట్స్ పారా బ్యాడ్మింటన్ పోటీల సమాచారాన్ని పత్రికలో చూసింది. దాని గురించి ఎలాంటి పరిజ్ఞానం లేకున్నా దరఖాస్తు చేసింది. యూట్యూబ్‌లోనే మెలకువలు నేర్చుకుంది. 2021 డిసెంబరులో తొలి ప్రయత్నంలోనే సత్తా చాటి రజత పతకాన్ని అందుకుంది. ఆనంద్ బ్యాడ్మింటన్ అకాడమీ వ్యవస్థాపకుబు ఆనందకుమార్ ఆమె ప్రతిభను చూసి మైసూరులో ఆరు నెలల పాటు శిక్షణ అందించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ 2022 ఆగస్టులో, 2023 ఫిబ్రవరిలో వరుసగా రెండు స్వర్ణ పతకాలు సాధంచింది. లఖ్‌నవూర్‌లో మార్చి నెలాఖర్లో నిర్వహించిన జాతీయ స్థాయి పారాబ్యాడ్మింటన్ పోటీల్లో సింగిల్స్‌లో స్వర్ణం, డబుల్స్‌లో రజిత పతకం కైవసం చేసుకుంది. ఇలా అవరోధాలను అధిగమిస్తూ ముందుకు సాగుతోంది. వచ్చే నెల థాయ్‌లాండ్‌లో జరగనున్న అంతర్జాతీయ పారాబ్యాడ్మింటన్ పోటీల్లోనూ సత్తా చాటుతానని, తనను ప్రోత్సహిస్తోన్న అమ్మ, ఆర్థికంగా అండగా ఉంటెన్న తాతయ్య, శ్రేయాభిలాషులు తనపై పెట్టుకున్న ఆశల్ని నెరవేరుస్తానని కొండంత ఆత్మవిశ్వాసంతో చెబుతోంది రూప.



పడాల రూపాదేవి.



పల్లె చౌడేశ్వరి..

**పొట్టి దుస్తుల్లో పోటీలకు అవసరమా అన్నారు. .....** పొట్టి దుస్తులు వేసుకోవాలి. పోటీలంటూ ఊరూరా తిరగాలి. ఇంటి పనులు నేర్చుకుని లక్షణంగా ఉంటే మంచి సంబంధా లొస్తాయంటూ చౌడేశ్వరికి ఎంతోమంది ఉచిత సలహాలిచ్చారు. తన పతకాలే వాళ్లకి సమాధానం చెముతాయనుకుందామె. అన్నట్లుగానే జాతీయస్థాయిపవర్ లిఫ్టింగ్‌లో పతాకాల పంట పండిస్తోంది. మాది నంద్యాల జిల్లా చాబోలు. ఊళ్లో పనుల్లేక పట్టణానికి వచ్చేశాం. నాన్న కృష్ణ, అమ్మ భూలక్ష్మి.కొదిపాటి పొలం కౌలుకు చేసే వారు. అమ్మనాన్నలకి మే ముగ్గురం. ఎస్వైవిసిపి ప్రభత్వ కళాశాలలో ఇంటర్ చుదువుతున్నా నేను ఏడో తరగతి లో ఉండగా నాన్న గుండెపోటుతో చనిపోయాడు. దాంతో మా జీవితాల తలకిందులయ్యాయి. నాన్న ఆపరేషన్ కోసం చేసిన అప్పు తీర్చడానికి అమ్మ కూలీకి వెళ్లేది. ఆ పనులు లేకపోతే ఇళ్లలో పనికి వెళుతుంటుంది. అమ్మ ఒక్కతే కష్టపడుతుంటే చూడలేక వేసవి సెలవుల్లో నేను కూలీకి వెళ్తుంటా. స్కూల్లో త్రోబాల్ ఆడటం నేర్చుకుని రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నా. కబడ్డీ ఆడగలను. కానీ శిక్షణ తీసుకునేందుకు డబ్బులేక ఆగిపోయా. పట్టణంలోని మహంకాళీ హనుమాన్ వ్యాయమశాలలో పవర్ లిఫ్టింగ్‌లో ఉచిత శిక్షణ ఇస్తున్నారని తెలుసుకుని వెళ్లా. ఏడాదంతా కష్టపడి మెలకువలను తెలుసుకున్నా. కోచ్ చెన్నెంశెట్టి పులయ్య సాయంతో పవర్ లిఫ్టింగ్‌పై పట్టు సాధించాను. 2019 వైజాగ్ స్టీల్‌ప్లాంటులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో రజతం సాధించాను. ఆ విజయం ఇచ్చిన ఉత్సాహంతో తర్వాత ఎన్నో రాష్ట్రస్థాయి పతకాలు సాధించా. చత్తీస్‌గఢ్, మహారాష్ట్రల్లో జాతీయ పోటీల్లో స్వర్ణాలు సాధించా. ఈ ఏడాది విశాఖ స్టీల్‌ప్లాంటులో జాతీయ పోటీల్లో స్వర్ణంతోపాటు స్ట్రాంగ్ ఉమెన్ ఆఫ్ ఇండియా పురస్కారమూ దక్కింది. అనే చౌడేశ్వరి శాకాహారి కావడం విశేషం. ఒలింపిక్స్‌లో స్వర్ణాన్ని గెలిచి మా కోసం అహోరాత్రాలూ కష్టపడుతున్న అమ్మకు బహుమతిగా ఇవ్వడమే తన కల అంటోందీ అమ్మాయి. ❑

## చెలి చిట్కా



కూరగాయలు తరిగే చాపింగ్ బోర్డును నిమ్మచెక్కతో రుద్దండి ఆ తర్వాత మామూలుగా కడిగేయడం వల్ల ఉల్లి, వెల్లుల్లి వంటి వాసనలు రావు. ❑

# మినప వడియాలు



ఎండ కాలంలో ఎండ బెట్టి వండుకునే వడియాలను చేద్దాం. ఇంతకీ ఇవి అర్మపక్వాలా? అగ్నిపక్వాలా? ఎండలో ఎండుతాయి. మంటకు పొంగుతాయి. వంటకాలకు తోడయ్యి.. జిహ్వను సంతోషపరుస్తాయి. సంతృప్తికరమైన భోజనాలనికి మినిమమ్ గ్యారంటీనిస్తాయి.

**కావలసినవి :** మినపప్పు-అరకేజీ, పచ్చిమిర్చి-7 లేదా 8, జీలకర్ర-టీస్పూన్, అల్లం - రెండు అంగుళాల ముక్క, ఉప్పు టేబుల్‌స్పూన్..

**తయారీ :** మినపప్పు కడిగి మునిగేలా నీటిని పోసి రాత్రంతా నానబెట్టాలి.
2. ఉదయాన్నే గ్రైండర్‌లో మెత్తగా రుబ్బాలి. మనపప్పు మెదిగేటప్పుడు అందులో ఉప్పు, పచ్చిమర్చి జీలకర్ర వేయాలి. మొత్తం మెత్తగా మెదిగిన తరవాత ఒక గిన్నెలోకి తీసుకుని కలిపితే వడియాల పిండి రెడీ. తడి వస్త్రాన్ని లేదా పాలిథిన్ షీట్‌ని ఎండలో పరచి దాని మీద వడియాలు పెట్టుకోవాలి. ఒక గిన్నెలో నీటిని తీసుకుని అందులో స్పూన్‌ని ముంచి అప్పుడు పిండి తీసుకుంటే పిండి సులువుగా జారుతుంది. ❑

# ఎండాకాలం చల్లగా, హాయిగా..

అదిరే ఈ ఎండల్లో నూనె పదార్థాలు పెద్దగా రుచించవు. చల్లటివి తినాలి, తాగాలి అనిపిస్తుంది. అలాగని వంటింట్లో చెమలు కక్కుతూ గంటల తరబడ శ్రమించాలంటే కష్టం. అందుకే తేల్గిగా, త్వరగా పూర్తియ్యే లాంటివి ప్రయత్నించండి. పిల్లలూ, పెద్దలూ అందరూ ఇష్టంగా ఆరగిస్తారు.

- ఈ కాలం కాఫీ, టీలకు బదులు మజ్జిగ, రాగిజావ, నిమ్మకాయ షర్బత్, పుచ్చకాయ జ్యూస్, కర్బూజా రంస లాంటి నోటికి హితవుగా ఉంటాయి. ఆరోగ్యానికీ మంచిది.



- కస్టర్డ్ పౌడర్లలో నచ్చిన ఫ్లేవర్ తెచ్చుకుంటే నిమిషాల్లో కస్టర్డ్ తయారైపోతుంది. యాపిల్, అరటి, కర్బూజా లాంటి పండ్ల ముక్కలు కలిపితే పసందుగా ఉంటుంది.
- ముందు రాత్రి నానబెట్టిన పెసలు, శనగల్లో ఉప్పు, మిరియాల పొడి, నిమ్మరసం వేసి తింటే జిహ్వాకు రుచిగా ఉండటమే కాదు, మంచి పోషకాహారం కాబట్టి ఎండలకు నీరసమూ రాదు.
- . కీర దోసను సగానికి చీల్చినట్లు కోసి అందులో గింజలు తీసేసి ఉల్లి, టమాటో ముక్కలు నానబెట్టిన శనగలు, ఉప్పు, మిరియాల పొడి, నిమ్మరసాలతో చేసే కుకుంబర్ బోట్స్ నోరూరించేలా ఆకర్షణీయంగా కనిపిస్తాయి. తీపి ఇష్టపడే వాళ్లు ఉప్పు బదులుగా పంచదార వేసుకుంటే అదో గమ్మత్తయిన రుచి.
- యాపిల్ లేదా పీచ్‌తో మిల్క్ షేక్ చేయమంటే పిల్లలు కూడా సులభంగా సరదాగా చేసేస్తారు.
- రసాయనాల కూల్ డ్రింక్స్ ఎంత హానికరమో తెలుసు కనుక మామిడి, సపోటా లాంటి ఈ కాలపు తాజా పండ్లరసం తాగితే రుచికిరుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం.
- ఉల్లి, టొమాటోల స్టఫ్‌తో బ్రెడ్ శాండ్‌విచ్, గ్రీన్ చట్నీ ఈ కాలంలో సులువుగా చేసుకునే చక్కటి అల్పాహారం. ❑

# ఇంట్లో మొక్కలతో లాభాలెన్నో..

మొక్కల్ని పెంచడం కొందరికో వ్యాపకం.. ఇంటి అలంకరణలో భాగంగానూ పెంచుతారు. చూడటానికి అందంగా ఉండటమే కాదు. వాటి వల్ల ఎన్ని ప్రయోనాలున్నాయో తెలుసా? తోట ఉన్నా రోజంతా అక్కడే గడపలేం. పైగా అందరికీ అంత వెసులుబాటు ఉండదు. అందుకే మంచి ఇండోర్ మొక్కల్ని ఎంపిక చేసుకొని పెంచేయండి...

ఇంట్లో వంట చేసినప్పుడు ఘాటు వాసనలు వస్తుంటాయి. మొక్కలు వాటితోపాటు వేడిని కూడా తగ్గిస్తాయి. స్పైడర్, పీస్‌లిల్లీ, వంటివైతే గాల్లోని కాలుష్యాన్ని తగ్గించి, స్వచ్ఛతను పెంచుతాయి. వీటి వాసనకు మానసిక స్థితి మెరుగుపడి, ఒత్తిడి తగ్గుతుంది.



**ప్రశాంతంగా...** మానసికంగా ధైర్యంగా ఉండేందుకు మొక్కలు చక్కగా తోడ్పడతాయి. ఆకుపచ్చగా ఉన్న వాటిని చూస్తూ కూర్చున్నప్పుడు మనసు ప్రశాంతంగా మారుతుంది. అదీకాక మనం పెంచిన మొక్కలు ఎదుగుతుంటే సంతోషంగానూ ఉంటుంది. మొక్కల మధ్య తిరుగుతుంటే గాలి, రంగు మరింత ఉత్సాహంగా పనిచేసేలా మెదడును ప్రోత్సహిస్తాయి. దాంతో పాటు సానుకూల ధోరణి కూడా ఏర్పడుతుంది.

**అలర్జీలనూ తగ్గించేలా..** మొక్కల నుంచి వచ్చే స్వచ్ఛమైన గాలి మనకు జలుబు, దగ్గు లాంటివి రాకుండా ఆపుతుంది. ఇంట్లో తులసి మొక్కల్లాంటివి పెంచుకుంటే రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు అలర్జీలనూ దూరం చేస్తాయి.

**మంచి నిద్ర..** ఒత్తిడి తగ్గి మానసికంగా ప్రశాంతంగా ఉన్నామంటే వెంటనే నిద్ర పట్టేస్తుంది. అలా తేలికగా నిద్రలోకి జారుకునేలా చేసే లావెండర్ వంటి మొక్కలని ఎంపిక చేసుకోవచ్చు. వీటితో మనసుకు హాయిగా అనిపించి గాఢనిద్రలోకి వెళ్లిపోతాం. ❑

# బెదరింపులనెదుర్కొనేలా..

స్కూల్ మారినప్పుడు, కొత్తగా కాలేజీలో చేరినప్పుడు కొన్ని సార్లు పిల్లలకు టీజింగ్ లేదా బెదిరింపులూ ఎదురవుతాయి. వీటిని నుంచి ఎలా బయట పడాలో తల్లిదండ్రులు ముందు నేర్పించాలంటున్నారు. నిపుణులు. లేదంటే ఇవి భవిష్యత్తుపైనా ప్రభావం చూపిస్తాయంటున్నారు.

సహ విద్యార్థుల బెదిరింపులు పిల్లల మానసికారోగ్యంపై ప్రభావం చూపుతాయి. రోజులో ఎక్కువ సమయం తరగతిలోనే గడిపే పిల్లలకు వారి చుట్టూ వాతావరణం సానుకూలంగా ఉంటేనే చదువుపై శ్రద్ధ ఏకాగ్రత ఉంటాయి. లేదంటే అన్నింటా వెనుకబడటమే కాదు, మనసులోని భయాన్ని చెప్పలేక తీవ్ర ఒత్తిడికి గురవుతారు. ఇది క్రమేపీ కుంగుబాటును లోనుచేస్తుంది. పిల్లలను స్కూలు, కాలేజీలో చేర్చేటప్పుడు అక్కడ ర్యాగింగ్ ఉన్నట్లు గమనిస్తే యాజమాన్యానికి తల్లిదండ్రులు ఆ సమాచారాన్ని ఆందించాలి.



గుర్తించి... విద్యాసంస్థల్లో బెదిరింపులు లేదా ర్యాగింగ్ ఎలా ఉంటుందో ముందుగానే పిల్లలతో చెప్పాలి. దీన్నెలా ఎదుర్కొవాలో నేర్చుకుంటే భయ పడాల్సిన అవసరం లేదని అవగాహన కలిగించాలి. బాధించే వారి నుంచి ఎలా తప్పించుకోవచ్చో నేర్పించాలి. అలాంటి సందర్భాలు ఎదురైనప్పుడు కుటుంబ సభ్యుల సహకారం తీసుకుంటే ఈ సమస్యతేలికగా పరిష్కరించుకోవచ్చని తెలియజేయాలి. ❑



# పవ్వళించిన విష్ణువు-లక్ష్మీదేవి పాదసేవ

క్షీర సముద్రంలో ఆదిశేషునిపై విష్ణుమూర్తి పవ్వళించి ఉంటాడని, లక్ష్మీదేవి ఆయన పాదాలను వత్తుతుంటూ ఒకసారి లాలాజీని (రామచంద్రజీని) అది నిజామా, దాని భావమేమని అడిగారు. అప్పుడు లాలాజీ దాన్ని ఇలా వివరించారు. అదంతా అలంకారాత్మక వర్ణన మాత్రమే. క్షీరసముద్రం అంటే ఆధ్యాత్మిక ఆ సాగరం ఆధిశేషుడనే సర్పము. విషయవాసునలకు చిహ్నాము ఆ పరమాత్మని పాదాలాత్తుచున్న లక్ష్మీదేవి మాయకు ప్రతిక. అంటే తన విషయవాసనలను అదుపులో ఉంచుకొన్ని వారికి మాయదాసి అవుతుంది. అది దీని అర్థం విషయవాసనలను అధిగమించిన వాడు విష్ణువుని కూడా మనం భావించవచ్చు. పురాణాల్లోవున్న ఎన్నో కథల్లో అంతరార్థముంటుంది. దాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి. అవన్నీ అలాగే జరిగి ఉంటాయని గుడ్డిగా నమ్మరాదు, లేదా అర్థం పర్థం లేని కథలని తీసిపారేయరాదు. దుర్భేద్యమైన పురాణాలలో నుండి సులభంగా అర్థమయ్యే నైతిక సూత్రాలు వెలువడాలి, అని అంటాడు. వివేకానందస్వామి పాలసముద్రం, పెరుగు సముద్రం, వెన్న సముద్రం, నెయ్యిసముద్రం నిజంగా ఎక్కడ ఉంటాయని ఏ మూర్ఖుడూ చెప్పడు నమ్మడు, వివేకాన్ని వినియోగించి మనం తాత్సర్యాన్ని గ్రహించి మనల్ని మనం ఉద్ధరించుకోవాలి.




- రాచమడుగు శ్రీనివాసులు.

ఆధ్యాత్మికం

# ఆమె అభిమానులు.. 40 కోట్లు !

ఇన్‌స్టాగ్రామ్ స్టార్ ఎవరో తెలుసా? అమెరికన్ పాప్‌సింగ్ సెలెనా గొమెజ్. ఆమెకు ప్రపంచవ్యాప్తంగా అభిమాన గణముంది. ఇన్‌స్టాలో ఆమెను అనుసరించేవారి సంఖ్య40 కోట్లు. అందుకే పోస్టు పెడితే క్షణాల్లో లక్షల్లో లైకులు. వీడియో పెడితే పెడితే క్షణాల్లో లక్షల్లో లైకులు, వీడియో పెడితే కామెంట్ల వరద వాటితో తనకు కాసుల వర్షమూ కురుస్తోంది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఎకువమంది ఫాలోయర్లున్న మహిళెవరా అని పరిశీలిస్తే ఈమె అని తేలింది. గతంలో ఈ స్థానంలో నటి, వ్యాపారవేత్త కైలీ జెన్నర్ ఉండేది. 382 మిలియన్ల (38.2కోట్ల) ఫాలోయర్లతో ప్రథమ స్థానంలో ఉన్న అమిడను దాటి సెలెనా మొదటి స్థానంలో నిలిచింది. 2002లో 'బార్నీ అండ్ ఫ్రెండ్స్' అనే సీరియర్‌తో సెలెనా కెరియర్ ప్రారంభించింది. చిన్నప్పుడు కెమెరా అంటేనే భయపడేదాన్ని. యాక్షన్, కట్ పదాలసలు పరిచయమే లేదు. బార్నీ నుంచి ప్రతి విషయాన్నీ నేర్చుకున్నా అనే సెలెనా 17 ఏళ్లప్పుడు యూనిసెఫ్‌కు బ్రాండ్ అంబాజిడర్ అయ్యింది. 2017లో బిల్‌బోర్డ్ ఉమెన్ ఆఫ్ ద ఇయర్‌గా ఎంపికైన ఈమె నటి, గాయని, నిర్మాత, వ్యాపారవేత్తగానేకాదు. ఇంకా ఎన్నో అంశాల్లో దూసుకెళుతోంది. సాయం లోనూ ముందే అనేక స్వచ్ఛంద సంస్థలతో కలిసి పనిచేస్తోంది. ఇటీవల ఈమె నటించిన కొత్త సిరీస్ 'ఓన్లీ మర్డర్స్' ఇన్ ద బల్డింగ్ చిత్రంలోని ఫొలో ఇన్‌స్టాలో ఫోస్టు చేశాక ఫాలోయర్లు అమాంతం పెరిగారట. ఇంత అభిమానులున్న ఈమె మాత్రం ఒత్తిడికి గురైతే సోషల్ మీడియా నుంచి విరామం తీసుకుం టుందట. ఇదెంతో ఆరోగ్యకరమైన నియమం. ఆలా మానసిక ప్రశాంతత కలుగుతుంది. ❑



# మొటిమలకు మంచి మందు



- టి ట్రీ నూనె మొటిమలకు మంచి మందు. ఇది చర్మంలో త్వరగా ఇంకిపోతుంది. దీంతో ముఖాన్ని రాత్రి సమయాల్లో మృధువగా మర్దనా చేసుకుంటే మొటిమలు రాకుండా పరిరక్షిస్తుంది.
- తలలో చుండ్రు కూడా మొటిమలకు ప్రభావాన్ని చూపుతాయి. మరికొందరికి సబ్బు, షాంపూవంటివి మారినప్పుడు కూడా మొటిమలు వస్తాయి. కొందరిలో హార్మోన్ల ప్రభావమూ కారణమవుతుంది. వైద్యులను సంప్రదించి ఈ సమస్యనుంచి బయటపడాలి.
- మొటిమలు తగ్గుముఖం పడుతున్నప్పుడు చాలామంది గొటితో గిల్లుతుంటారు. దీన్ని వల్ల ఆ ప్రాంతంలో మచ్చలేర్పడి శాశ్వతంగా ఉండిపోతాయి. వీటిపై రోజుకి రెండుసార్లు పుచ్చకాయ రసం లేదా తేనె రాస్తే చాలు. మటుమాయం అవుతాయి. ముఖమూ కాంతులీనుతుంది. ❑

## డాక్టర్ రడ్డీసకు ఎన్విరానమెంట్ ఎక్సలెన్స్ అవార్డు

రణస్థలం జూన్ 5, ప్రభాతవార్త



మండలంలోని పారిశ్రామికవాడ పైడిభీమవరరం లో ప్రముఖ రసాయనిక పరిశ్రమ డాక్టర్ రెడ్డీస్ (సీటీఓ-6) ప్లాంటుకు ఎన్విరాన్‌మెంట్ ఎక్సలెన్స్ అవార్డు 2023 లభించింది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విజయవాడలో సోమవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఇంధన, పర్యావరణ, అటవీ, శాస్త్ర, సాంకేతిక, గనులు, భూగర్భశాఖల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదగా ఈ అవార్డును పరిశ్రమ సిటీఓ-6 సైట్ హెడ్ ధర్మేష్‌పంచాల్, కార్పోరేట్ వ్యవహారాల లీడ్ కెవీఎస్‌ఎన్ రాజు, సేఫ్టీ హెల్త్ అండ్ ఎన్విరాన్‌మెంట్ లీడ్ ఎస్ శ్రీధర్ అందుకున్నారు. పైడిభీమవరం డాక్టర్ రెడ్డీస్ సిటీఓ-6 ప్లాంటు అనుసరిస్తున్న మురికినీటి నిర్వాహణ, ఇంధన పరిరక్షణ, ఇతర అత్యుత్తమ పర్యావరణ, వివిద సుస్థిరత పద్దతులతో పాటు పరిశ్రమ అమలు చేస్తున్న జీరో లిక్విడ్ డిశ్చార్జ్ అనే ప్రత్యేక విధానాన్ని అధ్యయనం చేసిన ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి అధికారుల నిర్ణారణ ప్రక్రియలో భాగంగా ఈ అవార్డు డాక్టర్ రెడ్డీస్ (సీటీఓ-6) ప్లాంటుకు లభించింది. ఈకార్యక్రమంలో రాష్ట్ర హోమ్, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనిత, పలువులు ప్రభుత్వ ఉన్నత స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం బాహుదా వంతెన పనులకు శాపం

ఇచ్ఛాపురం, జూన్ 5, ప్రభాతవార్త



బాహుదా వంతెన పనులు అలసత్వానికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఎంపీ కింజరాపురామ్మోహన్ రావు అన్నారు. ఆయన ఇటీవల కూలిన బాహుదా వంతెనను పరిశీలించారు. వంతెన గడువు తీరి శిధిలావస్థకు చేరుకున్నా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యం వహించారని అన్నారు. 15 రోజుల్లో పనులు పూర్తిచేస్తామని చెప్పి నెల రోజులు గడుస్తున్నా పనులు ప్రారంభించలేదని అన్నారు. రూ.32లక్షల నిధులతో ఎలా పనులు చేస్తారని అన్నారు. వెంటనే తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని తదనంతరం పూర్తిస్థాయి మరో కొత్త వంతెన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం మశాఖపురంలో జరుగుతున్న ఉమాసహిత భువనేశ్వరమ్మవారి ఆలయ ప్రతిష్ట మహోత్సవ పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బెందాళం అశోక్, రాష్ట్ర బిసి సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి, 11వ వార్డు కౌన్సిలర్ ఆశి స్నేహారాణి, తదితరులు పాల్గొన్నారు. మండల రైతు సంఘం ఎంపీని కలిసి గ్రోయిన్ మరమ్మతుల నిధులు మంజూరు పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్లాస్టిక్ రహిత పర్యావరణ సమాజాన్ని నిర్మిద్ధాం

ఇచ్ఛాపురం, జూన్ 5, ప్రభాతవార్త



ప్లాస్టిక్ రహిత కాలుష్యం లేని పర్యావరణ సమాజాన్ని నిర్మించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా డంపింగ్‌యార్డులో మొక్కలు నాటారు. ప్లాస్టిక్ వాడకాన్ని రెడ్యూస్ రీయూజ్ రీసైకిల్ పద్ధతిలో నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎన్.రమేష్, కౌన్సిలర్లు సుగ్గు ప్రేమ్‌కుమార్, గువ్వాడ ప్రదీప్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర, సచివాలయం శానిటేషన్‌సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం రత్తకన్న 18వ వార్డు కౌన్సిలర్ చిడిపోతు జగన్నాయకులు తండ్రి చిడిపోతు జోగయ్య మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు. 23వ వార్డు మాజీ కౌన్సిలర్ బాసి పార్వతీశం నానమ్మ దాలమ్మ మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పొన్నపువ్వుల తేజేశ్వరరావు, నీలాపు ఢిల్లీ, ప్రకాశరావుపట్నాయక్ పాల్గొన్నారు.

**మండల పరిధిలో...:**

మండల వెలుగు కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ, మానవహారం, ప్రతిజ్ఞ నిర్వహించారు. ఇటీవల మృతి చెంది అవయవదానం చేసిన విఓ చంద్రకళ మృతి పట్ల సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామారావు, వ్యవసాయాధికారి శ్రీదేవి, ఎపిఎం ప్రసాద్, కారంగి మోహనరావు, చల్ల దేవరాజు, బర్రి బలరాం, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో పతకాల పంట

ఇచ్ఛాపురం, జూన్ 5, ప్రభాతవార్త




విజయనగరం జిల్లా కొత్తవలసలో జరిగిన 3వ రాష్ట్రస్థాయి తైక్వాండో చాంపియన్ షిప్ పోటీల్లో ఇచ్ఛాపురంనకు పతకాలు లభించాయి. ఇండియా తైక్వాండో ఆధ్వర్యంలో సబ్‌జూనియర్ విభాగంలో పి.దమయంతి బంగారు పతకం, ఎ.కృతజ్ఞ రజత పతకం, సిహెచ్ చందు రజత పతకం, కేడెట్ విభాగంలో సిహెచ్ గిరి బంగారు పతకం, ఎ.రేవంత్, సాడి జయరాంలు బంగారు పతకాలు, ఎన్.భగవాన్ రజత పతకం, ధర్మతేజ కాంస్య పతకం సాధించారు. జూలైలో బెంగుళూరులో జరగనున్నట్లు జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కోచ్ దుర్గాప్రసాద్ చెప్పారు. వీరిని కౌన్సిలర్ కాళ్ల దిలీప్ యాదవ్, పిలక విజయభాస్కర్‌రెడ్డి, డి.కృష్ణయ్య తదితరులు అభినందించారు.

## నాడు-నేడు రెండో దశ పనులు పూర్తి చేయండి

ఇచ్ఛాపురం, జూన్ 5, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలో 9 పాఠశాలల్లో జరుగుతున్న నాడునేడు రెండోదశ పనులు పూర్తి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి కోరారు. ఎంఇఓ కె.అప్పారావు, కమిషనర్ ఎన్.రమేష్, సచివాలయం ఇంజనీరింగ్ విభాగంతో సమీక్ష నిర్వహించారు. 75శాతం పనులు పూర్తయినట్లు చెప్పారు. ఏజెన్సీ ద్వారా మౌళిక పరికరాలు ఆలస్యం కావడంతో పనులు జరగడం లేదని మరో వారం రోజుల్లో పూర్తిచేస్తామని త్వరలో పాఠశాలలు పునఃప్రారంభమవుతాయని చెప్పారు.

## పచ్చిరొట్ట ఎరువులను సద్వినియోగం చేసుకోవాలి

ఇచ్ఛాపురం, జూన్ 5, ప్రభాతవార్త



పచ్చిరొట్ట ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయాధికారి శ్రీదేవి కోరారు. ఈదుపురంరైతు భరోసా కేంద్రంలో సమావేశం నిర్వహించారు. సాగులేని భూములను పచ్చిరొట్టద్వారా సారవంతం చేయవచ్చని రాయితీపై విత్తనాలు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు సోనియా, భవానీశంకర్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

కంచిలి, జూన్ 5, ప్రభాతవార్త




పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని వెలుగు ఎపిఎం అన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కంచిలి మండలంలో గల గ్రామ సంఘాల పరిధిలో డ్వాక్రా సంఘ మహిళలతో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెట్లు నరకడం వలన అడవులు అంతరించిపోయి వాతావరణం కలుషితమైపోతుందని దీని వలన సకాలంలో వర్షాలు కురవక భూమి మీద నీరుకు ఇబ్బంది ఏర్పడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటితే పర్యావరణంలో మార్పు వచ్చి ఆక్సిజన్‌తో పాటు నీరు కూడా అందుతుందని అన్నారు. కార్యక్రమంలో సీసీలు పాల్గొన్నారు.

## ఆర్‌బికెల ద్వారా సబ్సిడీలపై విత్తనాలు

కంచిలి, జూన్ 5, ప్రభాతవార్త

రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు సబ్సిడీపై విత్తనాలు అందిస్తున్నట్లు కంచిలి వ్యవసాయాధికారి ధనుంజయరావు పేర్కొన్నారు. రైతులు సబ్సిడీపై విత్తనాల కోసం ఆర్‌బికె కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఎంటియు 7029 30కేజీల స్వర్ణ ధాన్యం బస్తా సబ్సిడీ 300 పోను 843 రూపాయలు, బిపిటి 3291 30కేజీల స్వర్ణ మసూరి సబ్సిడీ 300 పోను 819, బిటిటి 5204 25 కేజీల సాంబ సబ్సిడీ 250 పోను 679.50, ఎంటియు 1061 30 కేజీల ఇంద్ర 300 సబ్సిడీ పోను 843, ఎంటియు 1064 అమర30 కేజీలు సబ్సిడీ 300 పోను 843, ఎంటియు 1318 30 కేజీల బస్తా సబ్సిడీ 300 పోను 843, 30 కేజీల శ్రీకాకుళం సన్నాలు 300 సబ్సిడీ పోను 834 ఇవి ప్రభుత్వం నిర్ణయించిన ధరలని రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతులు నగదు చెల్లించిన తర్వాత విత్తనాలు వస్తాయని అందువల్ల రైతులందరూ ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం చెల్లించి ఆర్‌బికె కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

## జగన్ పాలనపై ప్రజలు విశ్వాసం

కంచిలి, జూన్ 5, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి పాలనపై ప్రజలకు విశ్వాసం మెండుగా ఉందని జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయసాయిరాజ్ అన్నారు. సోమవారం కంచిలి సచివాలయం 1 పరిధిలో బల్యా పుట్టుగకు వెళ్లే రహదారిలో గడపగడపకు వైకాపా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ జగన్ పరిపాలనకు రాష్ట్రంలో ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, ఆర్‌బికె అధ్యక్షులు లడ్డుకేశ్వరపాత్రో, పిఏసిఎస్ అధ్యక్షులు గుమ్మడి రాందాసు, వార్డు మెంబర్ నల్లాన భగీరధి చౌదరి,సాలిన మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎలుగుదాడలో రైతుకు తీవ్రగాయాలు

పలాస, జూన్ 5, ప్రభాతవార్త



వజ్రపుకొత్తూరు మండలం అక్కుపల్లి గ్రామానికి చెందిన రైతు సూరాడ లోకనాధం (62) సోమవారం ఉదయం జీడి తోటకు వెళ్తుండగా ఎలుగుబంటి ఒక్కసారిగా ఆయనపై దాడి చేసింది. ప్రాణభయంతో లోకనాధం కేకలు వేయడంతో సమీప తోటలో ఉన్న రైతులు రావడంతో ఎలుగుబంటి అక్కడ నుంచి పరారైంది. గాయపడిన లోకనాధంను కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## జీడికి మద్దతు ధర ప్రకటించాలి... రైతు సంఘం ర్యాలీలో డిమాండ్

పలాస, జూన్ 5, ప్రభాతవార్త




పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ర్యాలీ నిర్వహించారు. 80 కిలోల జీడి పిక్కల బస్తాకు మద్ధతు ధర రూ.16వేలు ప్రభుత్వం ప్రకటించాలని, అలాగే రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. మండలంలోని వజ్రపుకొత్తూరు, అక్కుపల్లి, గునుపెల్లి తదితర గ్రామాల్లో ఆదివారం పర్యటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జీడి పంటకు గిట్టుబాటు ధర లేక అవసరాలు ఉన్నా అమ్ముకోలేక మంచి ధర వచ్చే వరకు నిల్వ చేసే సామర్థ్యం లేక రైతులు మానసిక సంఘర్షణకు లోనవుతున్నారని అన్నారు. పలాస, కాశీబుగ్గ పట్టణానికి జీడి ఉత్పత్తులు వలనే మంచి పేరు వచ్చిందని, జీడి వ్యాపారులు ఆ దిశగా ఆలోచించి రైతులకు అండగా నిలవాలని అన్నారు. పలాసలో జీడి కార్పోరేషన్ ఏర్పాటు చేసి రైతులకు పంట రుణాలు దానిపై బతుకుతున్న వ్యాపారులకు అనుబంధ పరిశ్రమలు స్థాపనకు ప్రోత్సాహకాలు, కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. గతంలో వజ్రపుకొత్తూరు మండలంలో ఏర్పాటు చేస్తామన్న జీడి ప్రాంతీయ పరిశోధన కేంద్రం పనులకు అతీగతీ లేదని అన్నారు. రాజకీయపార్టీలు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో రైతులు వ్యవసాయానికి దూరమయ్యే గడ్డు పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంత రైతులకు ఉద్యమాలు కొత్తేమీ కాదని జరగబోయే ర్యాలీకి ప్రతి గ్రామం నుంచి రైతులు ప్రజలు విరివిగా పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో వజ్రపుకొత్తూరు మాజీ సర్పంచ్ గురయ్యనాయుడు, తమ్మినాన భాస్కర్, కుత్తుమ వినోద్‌కుమార్, అక్కుపల్లిలో కారి పురుషోత్తం, మద్దు కామేశ్వరరావు, మద్దు శంకర్, గునుపల్లిలో వాసుపల్లి సాంబమూర్తి, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు



గార, జూన్ 5, ప్రభాతవార్త

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని గార నూతన ఎస్సై ఎన్.కామేశ్వరరావు అన్నారు. సోమవారం గార పోలీస్‌స్టేషన్‌లో ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ ఆటోలు, ట్రక్కర్లకు సౌండ్‌బాక్స్‌లు ఉన్నా వెనుక డోర్ తీసి ఎక్కించిన ఆటోలను సీజ్ చేస్తానని అలాగే ద్విచక్ర వాహనదారుల లైసెన్స్, శిరస్త్రానం, ఇన్సురెన్స్ తప్పనిసరిగా ఉండాలని అన్నారు. అంతే గాకుండా పేకాట, డొక్కుఆట నిర్వహించినా ఉపేక్షించేది లేదని అన్నారు. అలాగే అపరిచిత వ్యక్తులు సంచరించి నట్లయితే వెంటనే సమాచారం అందించాలని తప్పు చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు.

## చంద్రబాబును నమ్మితే మిగిలేది గుండుసున్నా

### రెవెన్యూ మంత్రి ధర్మాన ధ్వజం

ఆముదాలవలస, జూన్ 5, ప్రభాతవార్త



పేదలకు, రైతులకు డబ్బులిస్తుంటే జగన్ డబ్బులు తగలెడుతున్నారని విమర్శించిన చంద్రబాబే ఇప్పుడు రైతులకు ఏటా రూ.20వేలు, ఇంట్లో ఎంత మంది మహిళలు ఉంటే అందరికీ నెలకు రూ.1500 చొప్పున ఇస్తామని చెబుతున్నారు. ఇవన్నీ అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు అమలు చేయలేదని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ప్రశ్నించారు. ఎన్నికలప్పుడే చంద్రబాబుకు ఇలాంటివన్నీ గుర్తుకొస్తాయని, ఎన్నికలవ్వగానే వాటిని మర్చిపోతారని విమర్శించారు. గేదెలవానిపేట సచివాలయం పరిధిలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబును నమ్ముకుంటే గుండుసున్నాయే మిగులుతుందని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కొద్ది మంది ధనవంతులకు రాష్ట్ర సంపదను దోచిపెట్టిన ఆయన ఇప్పుడు సంపద సృష్టించి పేదలను కోటీశ్వరులను చేస్తామనడం వింతగా ఉందన్నారు. నాలుగేళ్ల వైకాపా పాలనలో జరిగిన మార్పులను, అభివృద్ధిని గమనించాలని ప్రజలను కోరారు. ఎంత సంక్షేమం జరిగిందో ఆలోచించాలని సూచించారు. గతంలో ఏ పని కావాలన్నా మండల కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడా పరిస్థితి లేదు. ఏ పనికావాలన్నా గ్రామంలోనే సచివాలయం అందుబాటులో ఉంది. పరిపాలనను ప్రజల చెంతకు చేర్చి లంచాలు లేని వ్యవస్థను అభివృద్ధి చేశామన్నారు. గతంలో పెన్షన్లతో సహా ఏ పథకం కావాలన్నా మీఇంటిపై పసుపు జెండా ఎగిరితేనే ఇస్తామని, టీడీపీకి ఓటు వేస్తేనే ఇస్తామనే వారిని ఇప్పుడు ఎలా ఎవరైనా అంటున్నారా అని ధర్మాన ప్రశ్నించారు. జన్మభూమి కమిటీ పేరుతో గతంలో ఊరికి నలుగురు బ్రోకర్లు ఉండేవారని, ఇప్పుడు అటువంటి వారెవరూ లేరని గుర్తు చేశారు. పేదల ఇంట్లో పిల్లల చదువు భారం కాకూడదన్న సంకల్పంతో తల్లుల ఖాతాల్లో ఏటా రూ.15వేలు జమ చేస్తున్నామని, అది కాకుండా పుస్తకాలు, బ్యాగు, షూస్, పౌష్టికాహారం అందిస్తున్నామని వివరించారు. యువనేత ధర్మాన రాంమనోహర్‌నాయుడు, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు, ఎఎంసి చైర్మన్ మూకళ్ల తాతబాబు, మాజీ జెడ్పీటీసీ చిట్టి జనార్ధనరావు, మాజీ ఎఎంసి చైర్మన్ బోర చిన్నంనాయుడు, సాదు కామేష్, గంగు నరేంద్ర, చిన్నారావు, కృష్ణ, గొండు హరీష్,చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## నౌపడ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కిషోర్‌వర్మ

సంతబొమ్మాళి, జూన్ 5, ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలంలో నౌపడ పోలీస్‌స్టేషన్ ఎస్సైగా పి.కిషోర్‌వర్మ సోమవారం బాధ్యతలు చేపట్టారు. సిబ్బంది ఎస్సైకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈయన మన్యం జిల్లా పార్వతీపురం దోనుబాయ్ స్టేషన్ నుంచి బదిలీపై నౌపడ రాగ ఇక్కడ పని చేసిన లావణ్య మన్యం జిల్లా పార్వతీపురం బి పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నౌపడ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదన్నారు. ఎవరికైనా సమస్యలు ఉంటే స్టేషన్‌కు వచ్చి తెలియజేయాలని అన్నారు. స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో బొడ్డేపల్లి శతజయంతి వేడుకలు

సంతబొమ్మాళి, జూన్ 5, ప్రభాతవార్త

స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు శతజయంతి వేడుకల సందర్భంగా జనసేన పార్టీ జిల్లా నాయకులు, ఆమదాలవలస నియోజకవర్గం ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ శాసనసభ్యురాలు బొడ్డేపల్లి సత్యవతి, జనసేన పార్టీ రాష్ట్ర డాక్టర్‌సెల్ చైర్మన్ బొడ్డేపల్లి రఘు, కౌముది విద్యాసంస్థల అధినేత పాత్రుని పాపారావు పాల్గొన్నారు. బొడ్డేపల్లి సత్యవతి మాట్లాడుతూ రాజగోపాలరావు ఈ జిల్లాకు పరి శ్రమలు తీసుకొచ్చారని, రైతులకు సాగునీరు అందించారని కొనియాడారు. బొడ్డేపల్లి రఘు మాట్లాడుతూ ఈ జిల్లాఖ్యాతిని, విశిష్టతను ఢిల్లీ స్థాయిలో తీసుకు వచ్చిన మహనీయుడు అని, కాళింగ సామాజిక వర్గాన్ని బిసిఎలో చేర్చిన మహనీయులని పేర్కొన్నారు. పాత్రుని పాపారావు మాట్లాడుతూ ఈ జిల్లాలో మొట్టమొదటిగా ఇండిపెండెంట్‌గా పోటీ చేసి అత్యధిక మెజార్టీతో ఎంపీగా గెలిచి కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు పార్టీలో చేరి వరుసగా ఆరుసార్లు గెలిచిన ఘనత ఆయనదని తెలిపారు. పేడాడ రామ్మోహన్ మాట్లాడుతూ శ్రీకాకుళంలో బొడ్డేపల్లి రాజగోపాలరావు లాంటి వారు పుట్టడం శ్రీకాకుళం జిల్లా చేసుకున్న అదృష్టమని జిల్లాకు గొట్టబ్యారేజ్ తీసుకువచ్చి ఎడమ కాలువ ద్వారా కొన్ని లక్షల మంది రైతులకు ఆశాజ్యోతిగా నిలిచారని కొన్ని వేల మంది కార్మికులకు షుగర్ ఫ్యాక్టరీ ద్వారా ఉపాధి కల్పించిన ఘనత ఆయనకే చెందుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు, కళింగ కమ్యూనిటీ పెద్దలు, ఇచ్ఛాపురం ఇన్‌చార్జ్ దాసరి రాజు, శ్రీకాకుళం ఇన్‌చార్జ్ కోరాడ సర్వేశ్వరరావు, టెక్కలి ఇన్‌చార్జ్ కణితి కిరణ్, చింతాడ రామ్మోహన్, సనపల అన్నాజీ, పైడి సాంబమూర్తి,పేడాడ వైకుంఠరావు, గుంట లక్ష్మణరావు, డాక్టర్ పొట్నూరు సూర్యం, చెల్లయ్య, తిప్పన దుర్యోధనరెడ్డి, బైపల్లి ఈశ్వరరావు, గర్భాన సత్తిబాబు, గురుప్రసాద్, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైకాపా పరిపాలనలో అన్నదాతలకు అన్యాయం

నరసన్నపేట, జూన్ 5, ప్రభాతవార్త




అన్నదాతలకు వైకాపా ప్రభుత్వం తీరని ద్రోహం చేసిందని నరసన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఆరోపించారు. ఏరువాక పౌర్ణమి సం దర్భంగా ఆదివారం నరసన్నపేట మండల కేంద్రంలోని స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వ హయాంలో ఏరువాక పౌర్ణమిని పండగ వాతావరణంలో నిర్వహించేవారమన్నారు. ఈ ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందన్నారు. ఈ సందర్భంగా తెదేపా రైతులకు ప్రకటించిన పథకాల గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలుగు రైతు ప్రతినిధులు జల్లు చంద్రమౌళి, యాళ్ల వేణు, పీస కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగేళ్లు జగనన్న పాలన భేష్ : ఎంపీపీ తూలుగు మేనక తిరుపతిరావు

హిరమండలం, జూన్ 5, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాలుగేళ్ల పాలన రాష్ట్ర ప్రజలకు చాలా సంతృప్తి నిచ్చిందని ఎంపీపీ తూలుగు మేనక, మండల ప్రత్యేక సలహాదారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు తూలుగు తిరుపతి రావులు అన్నారు. సోమవారం ఎంపీపీ చాంబర్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. తూలుగు తిరుపతి రావు మాస్టర్, ఎంపీపీ మేనక మాట్లాడుతూ సిఎం జగన్ అమలు చేస్తున్న పథకాలనే మాజీ సిఎం చంద్రబాబు కాపీ కొట్టి అవే పథకాలను నేను ఇస్తాను అని అనడం చాలా బాగుందనిఅంటే ప్రతిపక్ష నాయకులకు కూడా జగనన్న పాలన నచ్చిందనే చెప్పాలని అన్నారు. జగన్ ప్రభుత్వం ఏర్పాటైనప్పుడు ఖజానా మొత్తం ఖాళీగా ఉండేదని అలాంటి ఖాళీ ఖజానాలో కూడా మేనిఫెస్టోలో పొందుపర్చిన పథకాలను అన్ని మొదటి ఏడాదిలోనే అమలు పరిచారని కొనియాడారు. ఎంపీటీసీలు ఎస్.శ్రీదేవి, తట్ల శంకరరావు, మండల కోఆప్షన్ మెంబర్ విష్ణు ప్రసాద్‌పండా, సర్పంచ్‌లు వంజరాపు చిరంజీవి, ఎం.దండాసి, సుంకరి కోటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు గొందర సింహాచలం, జి.మోహనరావు, జి.ఎం.ఆర్.సిహెచ్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.



# శ్రీకాకుళం వార్త

25

## అంబుగాం శివాలయంలో అన్నదానం



మందస, జూన్ 5, ప్రభాతవార్త

మండలంలో ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణసహిత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు బూరగాపు కేశవరావు ఆధ్వర్యంలో పాలు, పసుపు, కుంకుమ, పువ్వులతో శివునికి రుద్రాభిషేకం చేశారు. చుట్టుప్రక్కల గ్రామాల భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. దేవాలయం ప్రాంగణంలో సుమారు 800 మందికి అన్నదానం కార్యక్రమం జరిపారు. స్వామి వారి సహాప్రసాదాన్ని భక్తులు స్వీకరించారు. భక్తులకు అన్ని ఏర్పాట్లును గ్రామస్తులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పంపుదాం గ్రామపెద్దలు, యువత పాల్గొన్నారు.

## జగనన్న విద్యా కానుక పంపిణీ

మందస, జూన్ 5, ప్రభాతవార్త

మండలంలో జగనన్న విద్యాకానుక మెటీరియల్స్‌ను మండల విద్యాశాఖ అధికారి మర్రిపాటి లక్ష్మణరావు ఆధ్వర్యంలో మండల పరిషత్ అధ్యక్షులు దొక్కరి దానయ్య, జెడ్పీటిసి చంద్రమ్మ, మండల అభివృద్ధి అధికారి తిరుమలరావు అతిథిగా ఈ విద్యాసంవత్సరంలో మొట్టమొదటి సారిగా మందస మరియు హరిపురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలకు పంపిణీ చేయడం జరిగింది. జూన్ 12వ తేదీ పాఠశాలల పునఃప్రారంభంలో విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలో జగనన్న విద్యాకానుక ఒక పండగలా చేయాలని మండల విద్యాశాఖాధికారి పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులతో పాటు మండల విద్యాశాఖాధికారి సిబ్బంది పాల్గొన్నారు.

## టెక్కలిలో వైసీపీ జెండా అఖండ మెజార్టీతో ఎగరాలి

### టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థిని దువ్వాడ వాణి

సంతబొమ్మాళి, జూన్ 5, ప్రభాతవార్త



2024 అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ మెజార్టీతో టెక్కలిలో వైసీపీ జెండా ఎగురవేయాలని, ఇందు కోసం అందరం కలిసికట్టుగా కష్టపడి పని చేయాలని టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్, ఎమ్మెల్యే అభ్యర్థిని దువ్వాడ వాణి పిలుపునిచ్చారు. మండల కేంద్రం సంతబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సోమవారం జరిగిన కార్యకర్తలు సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన పార్టీలో గ్రూపులొద్దని పార్టీకి అందరూ ఒకటేనని అన్నారు. జగనన్న లక్ష్యం కోసం జగనన్న ఏది చెబితే అది చేయాలని సూచించారు. కార్యకర్తలకి, నాయకులకి ప్రతిక్షణం అందుబాటులో ఉంటూ అండగా ఉంటానని ఆమె భరోసా ఇచ్చారు. అందరూ తనకు సహకరించి అండగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా కొందరు కార్యకర్తలు కొన్ని సమస్యలు ఆమె దృష్టికి తేగా అక్కడికక్కడే అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఆమె పరిష్కరించారు. వైఎస్సార్ సీపీ అధిష్టానం టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థినిగా దువ్వాడ వాణి పేరు ఖరారు చేయడంతో కార్యకర్తల్లో, నాయకుల్లో ఉత్సాహం వ్యక్తమైంది. ఈ సమావేశంలో వైకాపా సీనియర్ నాయకులు సంపతిరావు రాఘవరావు, ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అప్పారావు, జెడ్పీటిసి పాల వసంతరెడ్డి, వైస్ ఎంపీపీ ప్రతినిధులు పొందల రామకృష్ణ, నక్క భీమారావు, పిఏసిఎస్ అధ్యక్షులు కిల్లి గోవింద్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సుగ్గు రామిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు,నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## డయేరియా రోగులతో నిండిన ప్రభుత్వ ఆసుపత్రి

కోటబొమ్మాళి, జూన్ 5, ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ ముప్పది పడకల ఆసుపత్రిలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన డయేరియా రోగులతో నిండిపోయింది. ఈ మేరకు మహసాహెబ్‌పేట గ్రామానికి చెందిన బి.పవన్, ఎస్.నాగమణి, బి.రామకృష్ణ, పి.దినేష్‌కుమార్, పి. తులసమ్మ, ఎం.నరసమ్మ, అలాగే కొత్తపేట గ్రామానికి చెందిన జె.సీతమ్మ, మణి నాగేశ్వరపురం గ్రామానికి చెందిన జి. ఆదిలక్ష్మి, చుట్టుగుండం గ్రామానికి చెందిన ఎం.నాగరాజు, అక్కయ్య వలస గ్రామానికి చెందిన ఐ.రామారావు, కోటబొమ్మాళి పిఎం కాలనీకి చెందిన పి.సుజాతలు డయేరియాతో ఆసుపత్రిలో చేరారు. వీరందరికీ అక్కడ వైద్యసిబ్బంది తమ సేవలను అందిస్తున్నారు. మహసాహెబ్‌పేట గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించమని గ్రామస్తులు కోరుతున్నారు.

## అచ్చెన్నాయుడును కలిసిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు

కోటబొమ్మాళి, జూన్ 5, ప్రభాతవార్త



టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడును తన క్యాంపు కార్యాలయం నిమ్మాడలో పలు మండలాలకు చెందిన టీడీపీ కార్యకర్తలు, నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ మేరకు కోటబొమ్మాళి మండలం వాంద్రాడ, చీపుర్లపాడు, కొత్తపల్లి, కురుడు పంచాయతీ పాకివలస గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, అలాగే టెక్కలి మేజర్ పంచాయతీ రావివలస, అయోధ్యపురం పంచాయతీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, నందిగాం పంచాయతీ ఎస్‌సి సెల్ నాయకులు,సంతబొమ్మాళి మండలం సిద్ధిబెహర కొత్తూరు పంచాయతీ, నౌపడ పంచాయతీ, మరువాడ పంచాయతీ, సంతబొమ్మాళి పంచాయతీ, రుంకు హనుమంతుపురం, హెచ్‌ఎన్‌పేట పంచాయతీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అలాగే పోలాకి మండలం,రేగుపాడుపంచాయతీ తదితర మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

కోటబొమ్మాళి, జూన్ 5, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ బాధ్యత మనందరిదని సీనియర్ న్యాయవాది కె.మన్మథరావు అన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని జాతీయ, రాష్ట్ర జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలు మరియు స్థానిక కోర్టు ఇన్‌చార్జ్ న్యాయమూర్తి సూచనలపై కోర్టు ఆవరణలో న్యాయశాఖ సిబ్బంది, న్యాయసేవల సిబ్బంది, న్యాయవాదులు, పోలీసులు కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటుకుని పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని అన్నారు. కానిస్టేబుల్ అశోక్, నౌపడ సిబ్బంది పాల్గొన్నవారిలో ఉన్నారు.

## బస్‌షెల్టర్ ప్రారంభం

మందస, జూన్ 5, ప్రభాతవార్త

మండలం పితాతొళి జంక్షన్ వద్ద ఎంపీపీ నిధులతో నూతనంగా నిర్మించిన ప్రయాణీకుల విశ్రాంతి భవనం మరియు బస్‌షెల్టర్‌ను రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అప్పలరాజుతో పాటు ఎంపీపీ దొక్కరి దానయ్య, స్థానికసర్పంచ్ చింతాడ సుధా గణపతి, ఎంపీటీసీ మట్ట లక్ష్మమ్మ, వల్లయ య్య, వైస్ ఎంపీపీ సీర ప్రసాద్, ఎంపీడీఓ తిరుమలరావు, జెడ్పీటిసి సవర చంద్రమ్మ, బాలకృష్ణ, మాజీ సర్పంచ్ బాడ జగన్నాయకులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామపెద్దలు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర పోటీల్లో నందిగాం విద్యార్థుల ప్రతిభ

నందిగాం, జూన్ 5, ప్రభాతవార్త

తిరుపతి జిల్లాలో నాయుడుపేటలో ఆదివారం జరిగిన అంతర్రాష్ట్ర పరుగుపందెం పోటీలో నందిగాం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. నాలుగు కిలోమీటర్ల పరుగుపందెం అండర్ 14 విభాగంలో గజరావ్ అభిరామ్ విజేతగా నిలవగా కె.గణేష్ ఐదోస్థానం పొందాడు. అలాగే అండర్ 18 విభాగం ఐదుకిలోమీటర్ల పరుగు పందెంలో బి.మోక్ష ద్వితీయస్థానం సాధించారు. విజేతలకు నగదు పురస్కారంతో పాటు ప్రశంసాపత్రాన్ని నిర్వాహకులు అందించినట్లు హెచ్ఎం యర్నాగుల హరిబాబు తెలిపారు.

## ఎమ్మెల్యే రెడ్డి శాంతి గడపగడపకు కార్యక్రమాన్ని గిరిజన తండాల్లో అపూర్వ ఆదరణ

కొత్తూరు, జూన్ 5, ప్రభాతవార్త

కొత్తూరు మండలం మారుమూల గిరిజన ప్రాంతం గొట్టిపల్లి ఏరియాలో సోమవారం స్థానిక శాసనసభ్యురాలు రెడ్డి శాంతి 155వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ మేరకు ఆమె గొట్టిపల్లి ఏరియా అడ్డంగి గ్రామ పంచాయతీ పరిధిలోని గిరిజన తండాలైన అడ్డంగి, బొందూరు, దిగువ ముల్లెల గూడ, ఎగువ ముల్లెలగూడ, బాపడుగూడ, చాపరాయిగూడ, మూర్తి మానుగూడ, అబలాసింగి గిరి శిఖర మారుమూల గిరిజన గ్రామాల్లో శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ముమ్మరంగా పర్యటించారు. ఈ నేపథ్యంలో ఆమె వేసవి ఎండల్ని సైతం లెక్క చేయకుండా ఈ మూడున్నరేళ్ల జగనన్న పాలనలో జరిగిన సంక్షేమ అభివృద్ధిని ఆదివాసీలకు వివరించారు. ప్రభుత్వం నుంచి వివిధ రూపాల్లో లబ్ధి పొందిన లబ్ధిదారులను కలిసి వారి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆమె వెంట కొత్తూరు మండల వైకాపా అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు, కొత్తూరు పిఏసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, జిల్లా వైకాపా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్ కాలనీ సర్పంచ్ పెద్దకోట సాధుబాబు, కొత్తూరు ఎంపీటీసీ ప్రతినిధి గండివలస ఆనందరావు, పంకజ్‌దాస్‌లతో పాటు పలు శాఖాధికారులు, గొట్టిపల్లి గ్రామ సచివాలయ సిబ్బంది, అడ్డంగి పంచాయతీ వాలంటీర్లు, కొత్తూరు మండల ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

6-6Pg10:Layout 1 6/6/23 12:26 AM Page 1



# పిఎస్జీ క్లబ్‌కు మెస్సీ రాంరాం!



**ప్యారిస్:** కొంతకాలంగా క్లబ్ మేనేజ్‌మెంట్‌తో అభిప్రాయభేదాలు, అభిమానులనుంచి విమర్శలు రావడంతో పారిస్ సెయింట్ జర్మన్ (పిఎస్‌జి) జట్టుతోరెండేళ్ల ఒప్పందానికి అగ్రశ్రేణి ఫుట్‌బాలర్ లియోనెల్ మెస్సీ చిరునవ్వుతో ముగింపు పలికాడు. పీఎస్జీ సొంతమైదానం పార్క్ ది ప్రిన్సెస్ స్టేడియంలో క్లెర్మాంట్‌తోజరిగిన మ్యాచ్ ఆతనికి చివరిమాచ్ అవుతోంది. ఈ మ్యాచ్‌లో పిఎస్జీ 2:3తో ఓడింది. మ్యాచ్ ఆరంభానికి ముందు మైదానంలో వ్యాఖ్యాత మెస్సీ పేరుప్రకటించినపుడు స్టాండ్స్‌లోని ఫ్యాన్స్ ఆతడిని కించపరిచేలా అరిచారు.

అవేమీ పట్టించుకోని మెస్సీ తన ముగ్గురుపిల్లల చేతులుపట్టుకుని చిరునవ్వుతో మైదానంలో ప్రవేశించాడు. పిఎస్జీతరపున చివరి మ్యాచ్‌లోనూ గోల్‌కొట్టేందుకు ఆతడు తీవ్రంగా ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. మ్యాచ్ ముగిసాక సహచర ఆటగాళ్లను హత్తుకున్న ఆతడు ప్రత్యర్థి ఆటగాళ్లతో చేతులు కలిపాడు. ఈ రెండేళ్లపాటు ఆడే అవకాశం కల్పించిన క్లబ్‌కు పారిస్‌కు అక్కడి ప్రజలకు ధన్యవాదాలు భవిష్యత్తులో ఈక్లబ్‌మరెన్నో విజయాలు సాధించాలని కోరుకుంటున్నానని మెస్సీ అన్నాడు.

పిఎస్జీతో ఆడటం సంతోషకరంగానే ఉందని ఈ ఏడాది మార్చిలో ఆతడు చెప్పడంతో మరో ఏడాది ఈ క్లబ్‌తోనే ఉంటాడని భావించారు. కాని తర్వాత తమ అనుమతిలేకుండానే సౌదీ అరేబియా వెళ్లాడని మెస్సీని క్లబ్ సస్పెండ్ చేసింది. పిఎస్జీ తరపున మెస్సీ 32 గోల్స్‌చేయడంతోపాటు 35 గోల్స్‌లో సాయం చేసాడు. జట్టుకు రెండు ఫ్రెంచ్‌లీగ్ టైటిళ్లు, ఓ ఫ్రెంచ్ ఛాంపియన్ ట్రోఫీ అందించాడు. ఆతడు సౌదీ అరేబియాకు చెందిన ఒకక్లబ్‌తో ఒప్పందం చేసుకున్నట్లు ఫుట్‌బాల్ ఫ్యాన్స్ చెపుతున్నారు.




# ఆస్ట్రేలియా నా టైటిల్ ఫేవరెట్

## పాక్ మాజీ క్రికెటర్ వసీమ్ అక్రమ్

**కరాచి:** భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య జరుగుతున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌పై టైటిల్ విన్నర్ ఎవరన్న అంశంపై విపరీత అంచనాలు ట్రోల్ అవుతున్నాయి. డబ్ల్యూటిసి ఫైనల్‌పై పలువురు మాజీక్రికెటర్లు తమ అంచనాలు చెప్పేస్తున్నారు. పాకిస్థాన్‌క్రికెట్ దిగ్గజం వసీమ్ అక్రమ్ మాట్లాడుతూ ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకునే అవకాశాలు భారత్‌కంటే ఆస్ట్రేలియాకే ఎక్కువగా ఉన్నాయన్నాడు. ఓవల్‌లో సాధారణంగా టెస్టుమ్యాచ్‌లు ఆగస్టు చివరివారం లేదా సెప్టెంబరు మొదటివారంలోజరుగుతాయి. అప్పుడు పిచ్‌బాగా డ్రైగా ఉంటుంది. బ్యాటర్లకు అనుకూలంగా ఉంటుంది. కానీ డబ్ల్యూటిసి ఫైనల్‌మాత్రం జూన్‌లో జరుగుతోంది. పిచ్ ఇపుడు ఫ్రెష్‌గా ఉంటుంది. దీనితో పిచ్‌లలో బంతి బౌన్స్ అయ్యే అవకాశం ఎక్కువ ఉంటుంది. డ్యూక్ మబంతి ఎక్కువగా స్వింగ్ అవుతుందని, డ్యూక్‌బంతి కూకాబురా కంటే చాలా గట్టిగా ఉంటుందని, ఆసీస్ బౌలర్లు ఎక్కువగా బౌన్సర్లు వేస్తే భారత బ్యాటర్లు కచ్చితంగా ఇబ్బందులుపడతారని అక్రమ్ అన్నాడు. భారత్ బౌలింగ్ ఎటాక్ ఆస్ట్రేలియాతోపోలిస్తే కొంత వీక్‌గా ఉంటుందని, నావరకూ అయితే ఆస్ట్రేలియానే టైటిల్ ఫేవరేట్ అని ఒక ఐసిసి ఈవెంట్‌లో అన్నాడు. సాధారణంగా టెస్టుక్రికెట్‌లో కూకబుర్రా బంతిని వాడతారు. కానీ డబ్ల్యూటిసి ఫైనల్‌లోమాత్రం డ్యూక్ బంతిని ఐసిసి ఉపయోగిస్తోంది.

## ఇంగ్లండ్‌కు మారుతున్న

# ఐసిసి టి20 వేదిక



**దుబాయి:** ఐసిసి టి20 ప్రపంచకప్ 2024 వేదిక మారే సూచనలు ఎక్కువగా ఉన్నాయి. షెడ్యూలుప్రకారం వచ్చే ఏడాదిజూన్‌లో వెస్టిండీస్, లేదా అమెరికా వేదికగా ఈ మెగా ఈవెంట్ జరగాలి. అయితే అంతకుముందు వెస్టిండీస్ ఐసిసి ఈవెంట్‌లు నిర్వహించినా అమెరికాకు మాత్రం ఒక ప్రధాన క్రికెట్ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వడం ఇదే తొలిసారి. ఈక్రమంలో టి20 ప్రపంచకప్ వంటి పెద్ద టోర్నీని నిర్వహించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను అమెరికా ఇంకా సిద్ధంచేయలేదు. ఈ టోర్నీ ఆరంభానికి ముందు ఇంకా ఏడాదిసమయం మాత్రమే ఉన్నందున ఐసిసి నిర్దేశించిన మౌలిక సదుపాయాలను అమెరికా ఏర్పాటుచేయడం కష్టమే అని చెప్పాలి. దీనితో టోర్నీ వేదికను మార్చాలని ఐసిసి భావిస్తోంది. ఈ మెగా ఈవెంట్‌ను ఇంగ్లండ్‌లోనిర్వహించాలని ఐసిసి భావిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఇంగ్లండ్ క్రికెట్ బోర్డుతో ఐసిసి సంప్రదింపులు జరిపిందని చెపుతున్నారు. కాగా టి20 ప్రపంచకప్ 2030 ఆతిథ్య హక్కులను ఇంగ్లండ్, ఐర్లాండ్, స్కాట్‌లాండ్‌లు సంయుక్తంగా దక్కించుకున్నాయి. ఈ నేపథ్యంలో టి20 ప్రపంచకప్ 2024ను ఇంగ్లండ్ నిర్వహిస్తే టి20 ప్రపంచకప్ 2030ని వెస్టిండీస్ అమెరికా నిర్వహించే ఛాన్స్ ఉంది.




# ఆసీస్‌కు కన్సల్టెంట్‌గా ఆండీ ఫ్లవర్

**లండన్:** టీమిండియాతో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కుముందు క్రికెట్ ఆస్ట్రేలియా కీలక నిర్ణయం తీసుకుంది. డబ్ల్యూటిసి ఫైనల్‌కోసం తమ జట్టు బ్యాక్‌రూమ్ కన్సల్టెంట్‌గా జింబాబ్వే మాజీ కెప్టెన్ ఆండీ ఫ్లవర్‌ను నియమించింది. ఇంగ్లండ్‌పరిస్థితులపై కోచ్‌గా ఫ్లవర్‌కు అపారమైన అనుభవం ఉండటంతో సిఎ ఈనిర్ణయం ప్రకటించింది. కాగా 2009నుంచి 2014వరకూ ఇంగ్లండ్ జట్టుకు హెడ్‌కోచ్‌గా ఫ్లవర్‌పనిచేసాడు. అంతకుముందు ఇంగ్లీష్ జట్టుకు డైరెక్టర్‌గా పనిచేసాడు.

ఆతడు హెడ్‌కోచ్‌గాఉన్నపుడు ఇంగ్లండ్‌జట్టు మూడు సార్లు యాషెస్ విజేతగా నిలిచింది. అదేవిధంగా ఐపిఎల్‌లో లక్నో సూపర్‌జెయింట్స్ జట్టుకు హెడ్‌కోచ్‌గాఫ్లవర్ పనిచేసాడు. ఇక డబ్ల్యూటిసి ఫైనల్ తర్వాత యాషెస్ సిరీస్‌లో ఇంగ్లండ్ జట్టుతో ఆస్ట్రేలియా తలపడుతుంది. ఈ చరిత్రాత్మక టెస్ట్‌సిరీస్‌లో కూడా ఆసీస్‌జట్టుకు ఫ్లవర్ బ్యాక్‌రూమ్ కన్సల్టెంట్‌గా నియమించే అవకాశం ఏర్పడింది. కాగా జూన్ ఏడునుంచి లండన్‌లోని ఓవల్ మైదానంలో భారత్ ఆస్ట్రేలియాలమధ్య ఈ ఫైనల్ జరుగుతుంది. ఫైనల్‌కోసం ఆసీస్ జట్టు కెప్టెన్‌గా పాట్‌కమిన్స్, స్టీవ్‌స్మిత్, డేవిడ్ వార్నర్, స్కాట్ బోలాండ్, అలెక్స్ క్యారీ, కామెరాన్‌గ్రీన్, మార్కస్ హ్యారిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిష్, ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లబుషేన్, నాథన్ లియోన్, మిచెల్ మార్షాన్, టాడ్‌మర్ఫీ, మిచెల్ స్టార్క్, మాత్యూ రెన్షాలు న్నారు. ఇక భారత్ జట్టుపరంగా కెప్టెన్‌గా రోహిత్ శర్మ, శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, ఛతేశ్వర్‌పుజారా, అజింక్యరహానే, ఇషాన్‌కిషన్ ఆర్ ఆశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్‌పేటల్, కెఎస్‌భరత్, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్‌షమీ మహ్మద్‌సిరాజ్, ఉమేష్‌యాదవ్, జయదేవ్ ఉనద్కత్‌లుంటారు.

# మమ్మల్నిచూసి ఆసీస్‌జట్టు భయపడుతోంది

## మాజీ కెప్టెన్ రన్‌మెషీన్ విరాట్‌కోహ్లీ



**లండన్:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు ముందు టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్‌కోహ్లీ ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. ఆస్ట్రేలియా గడ్డపై వరుసగా రెండు సిరీస్‌లలో విజయం సాధించడంతో కంగారూ జట్టు టీమిండియాను చూసి భయపడుతోందని అన్నాడు. 2018:19 ఆసీస్‌టూర్‌లో కోహ్లీ కెప్టెన్సీలో టెస్టుసిరీస్‌ను భారత్ సొంతంచేసుకోగా 2020:21లో రహానె సారథ్యంలో కూడా చరిత్రాత్మక టెస్టుసిరీస్ విజయం సాధించింది. అయితే ఈ సిరీస్‌లో తొలిటెస్టుకు విరాట్‌కోహ్లీనే నాయకత్వం వహించాడు. అయితే వ్యక్తిగత కారణాలవల్ల కోహ్లీస్వదేశానికి రావడంతో రహానె టీమిండియా సారథ్య బాధ్యతలుచేపట్టాడు. ఇదేవిషయమై తాజాగా ఒక క్రీడా టివికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ టెస్టు క్రికెట్ తొలిరోజుల్లో భారత్ ఆస్ట్రేలియాలమధ్య పోటీ చాలాతీవ్రస్థాయిలో ఉండేదని, రెండుజట్ల మధ్య ఉద్రిక్తంగా జరిగేదన్నాడు. మేం ఆస్ట్రేలియాలో వరుసగా రెండు సిరీస్‌లు గెలిచిన తర్వాత ఆపోటీ కాస్త గౌరవంగా మారింది. అప్పటినుంచి మమ్మల్ని ఆసీస్‌జట్టు తేలికగా తీసుకోవడంలేదు. వారి గడ్డపైకూడా మేం గట్టిపోటీనిచ్చాం. అలా అని ఆసీస్‌ను మేం తేలిగ్గా తీసుకోబోమని కోహ్లీ అన్నాడు. ఓవల్‌మైదానంపై మాట్లాడుతూ అక్కడిపరిస్థితులకు త్వరగా అలవాటుపడిన జట్టే ఛాంపియన్‌గా వస్తుందని అన్నాడు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు రోజంతా అదే ట్రెండ్‌ను కొనసాగించాయి. చివర్లో అమ్మకాలు వెల్లువెత్తడంతో సూచీలు ఇంట్రాడే గరిష్టాల నుంచి దిగొచ్చాయి. ఉదయం సెన్సెక్స్ 62,759.19 వద్ద లాభాలతో ప్రారంభమై చివరికి 240.36 పాయింట్లు పుంజుకొని 62,787.47 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 59.75 పాయింట్లు పెరిగి 18,593.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.68 వద్ద నిలిచింది. మహీంద్రా అండ్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు, టాటా మోటార్స్, ఎల్అండ్‌టి, టాటా స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, మారుతి సుజుకి, ఇండస్ ఇండ్ బ్యాంకు, రిలయన్స్, సన్‌ఫార్మా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఏసియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, ఐటిసి, టిసిఎస్, భారతీఎయిర్‌టెల్, టైటాన్, ఎన్‌టిపిసి వంటి షేర్లు అత్యధికంగా క్షీణించాయి. మహీంద్రా గ్రూప్ అమర్‌జ్యోతి బారువాను ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా నియమించింది. గ్రూప్ స్ట్రాటజీ ఆఫీస్‌కు నేతృత్వం వహిస్తూ గ్రూప్‌లోని అన్ని వ్యాపారాలతో ఆయన దగ్గరా పని చేయనున్నారు. మహీంద్రా అండ్ మహీంద్రా షేరు ధర సోమవారం 3.99 శాతం పెరిగి రూ.1,394.95 వద్ద నిలిచింది.



# టూ వీలర్ సేల్స్ రయ్..రయ్..

**న్యూఢిల్లీ, జూన్ 5:** వాహన రిటైల్ విక్రయాలు మే నెలలో వార్షిక ప్రాతిపదికన 10 శాతం వృద్ధి చెందాయి. దాదాపు అన్ని విభాగాల్లో వృద్ధి నమోదైనట్లు వాహన డీలర్ల సమాఖ్య ఫాడా తెలిపింది. ద్విచక్ర వాహన అమ్మకాల్లో 9శాతం, త్రిచక్ర వాహనాలు 79శాతం, ప్రయాణికుల వాహనాలు 4శాతం, ట్రాక్టర్లు 10శాతం, వాణిజ్య వాహన విక్రయాల్లో 7శాతం వృద్ధి నమోదైనట్లు తెలిపింది. కరోనా కంటే ముందుతో పోలిస్తే మాత్రం విక్రయాలు ఇంకా రెండు శాతం పుంజుకోవాల్సి ఉంది. అత్యధికంగా ద్విచక్ర వాహన విభాగపు అమ్మకాలు కరోనా ముందు కంటే ఇంకా 8శాతం తక్కువగా ఉన్నాయి. వాణిజ్య వాహన విక్రయాలూ 7శాతం పుంజుకోవాల్సి ఉంది. విద్యుత్తు వాహన విక్రయాలు మే నెల నుంచి వృద్ధిని నమోదు చేసినట్లు ఫాడా నివేదిక తెలిపింది. మొత్తం రిటైల్ విక్రయాల్లో ఈవీల వాటా 8శాతమని వెల్లడించింది. మొత్తం ఈవీ విక్రయాల పెరుగుదలలో ద్విచక్ర వాహనాల వాటా 7శాతం కాగా, త్రిచక్ర వాహన అమ్మకాలు 56శాతం పుంజుకున్నట్లు తెలిపింది. పెళ్లిళ్ల సీజన్ నేపథ్యంలో ద్విచక్ర వాహన విక్రయాల్లో మంచి వృద్ధి నమోదైనట్లు ఫాడా అభిప్రాయపడింది. జూన్ నుంచి ఫేమ్-2 సబ్సిడీ తగ్గనున్న నేపథ్యంలోనూ విక్రయాలు పుంజుకున్నాయని పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లోనూ అమ్మకాలు పెరిగాయని తెలిపింది. క్రితం నెల పివి విక్రయాల్లో తగ్గుదల నమోదైన విషయం విదితమే. అయితే కార్లు అందుబాటులోకి రావడం, పెండింగ్ ఆర్డర్లను కంపెనీలు అందచేయడం, కొత్త మోడళ్ల రాకతో మే నెలలో తిరిగి కార్ల విక్రయాలు పుంజుకున్నాయి.



# వాణిజ్యం

## 'ప్రైవేట్' పెట్టుబడుల్లో భారీ వృద్ధి

**ముంబై, జూన్ 5:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రైవేట్ రంగ పెట్టుబడులు గణనీయంగా పెరుగుతాయని భారతీయ పరిశ్రమల సమాఖ్య (సిఐఐ) కొత్త అధ్యక్షుడు ఆర్ దినేష్ అన్నారు. ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో పలు కీలక రంగాల్లో సామర్థ్య వినియోగం ఇప్పటికే 80 శాతం దాటిందని, తద్వారా పెట్టుబడులు పెరుగుతాయన్నారు. డిమాండ్‌ను తీవ్రంగా దెబ్బతీసిన కరోనా మహమ్మారి నుంచి తొందరగానే బయటపడ్డామని, ఇది మెరుగైన వృద్ధికి సంకేతమని అభిప్రాయపడ్డారు. సిమెంట్, ఉక్కు, రసాయనాలు, యంత్రాలు వంటి కీలక రంగాల్లో సామర్థ్య వినియోగం 80శాతం ఉంటే,



మిగిలిన రంగాల్లో 75శాతం ఉందన్నారు. ఈ క్రమంలో ప్రైవేట్ రంగం మూలధన నిధులు భారీగా పెరగనున్నాయి. మౌలిక సదుపాయాలను అభివృద్ధిచేసేందుకు ప్రభుత్వం వ్యయాలు పెంచడం, కంపెనీలు, బ్యాంకులు స్థిరమైన బ్యాలెన్ షీట్లను కొనసాగించడం పెట్టుబడులకు దోహదపడుతుంది. ప్రస్తుతం జర్మనీ మాంద్యంలోకి జారడం వల్ల భారత ఎగుమతులపై ప్రభావం ఉంటుందని, అయితే అది దీర్ఘకాలం ఉండకపోవచ్చని ఆయన వివరించారు. కానీ పరిస్థితులు మరింత అధ్వాన్నంగా మారితే ఆందోళన చెందాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

# ఆరేళ్ల గరిష్టానికి టాటా మోటార్స్ షేర్లు




**ముంబై, జూన్ 5:** దేశీయ స్టాక్ మార్కెట్లలో టాటామోటార్స్ కంపెనీ షేర్లు రికార్డుల మోత మోగిస్తున్నాయి. కంపెనీ షేర్లు ఆరేళ్ల గరిష్టానికి చేసుకోవడంతో ఇన్వెస్టర్లు సంతోషంగా ఉన్నారు. కంపెనీ షేర్ల పెరుగుదలకు గుజరాత్ ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఎలక్ట్రిక్ కార్ల విక్రయాల్లో దేశంలో దూసుకుపోతున్న టాటా మోటార్స్, సొంత అవసరాల కోసం లిథియం -అయాన్ బ్యాటరీల తయారీ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం రూ.13వేల కోట్లను ఇన్వెస్ట్‌చేసేందుకు గుజరాత్ విజయ్ రూపానీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోవడంతో స్టాక్ లాభపడుతోంది. టాటా మోటార్స్ స్టాక్ ఈ క్రమంలో 52వారాల గరిష్టాలకు చేరింది. బ్యాటరీల తయారీ ప్లాంట్ ఏర్పాటు వల్ల పరోక్షంగా టాటా మోటార్స్ కంపెనీకి, ప్రత్యక్షంగా టాటాల ఎలక్ట్రిక్ కార్ల తయారీకి దోహదపడడంతో షేర్ల కొనుగోలుకు ఇన్వెస్టర్లు ఎక్కువగా మొగ్గుచూపుతున్నారు. గత యేడాది డిసెంబర్ 26న కంపెనీ షేర్లు యేడాది కనిష్టస్థాయి అయిన రూ.375.5కి చేరింది. అయితే తాజా పెరుగుదల నేపథ్యంలో టాటా మోటార్స్ కంపెనీ మార్కెట్ విలువ దాదాపు రూ.2 లక్షల కోట్లకు సమీపానికి చేరుకుంది.

# కాలుష్యం కట్టడికి పెట్రోడీజిల్ తగ్గింపు: గడ్కరీ

**న్యూఢిల్లీ, జూన్ 5:** దేశంలో కాలుష్యానికి పెట్రోల్, డీజిల్ వంటి శిలాజ ఇంధనాలే కారణమని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. వీటి వాడకాన్ని తగ్గిస్తే 40శాతం కాలుష్యం తగ్గించొచ్చని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఇక్కడ నిర్వహించిన ఓ సదస్సులో ఆయన మాట్లాడుతూ, యేడాది రూ.16 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధనాలను దేశం దిగుమతి చేసుకుంటోందన్నారు. ఇవి కాలుష్య కారకాలు మాత్రమే కాకుండా దేశ ఆర్థికానికి అతిపెద్ద సవాల్ అని గడ్కరీ పేర్కొన్నారు. వీటికి తోడు యేటా రూ.12 లక్షల కోట్ల విలువైన బొగ్గును దిగుమతి చేసుకుంటున్నామని చెప్పారు. వీటి వాడకాన్ని తగ్గించాల్సి ఉందన్నారు. క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ వినియోగానికి సంబంధించి టెక్నాలజీని అభివృద్ధి చేయడంలో



ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పాత్ర కీలకమన్నారు. కాలుష్య కారకాలైన శిలాజఇంధనాల వినియోగాన్ని తగ్గించేందుకుగానూ సాంకేతికతను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత వాటిపై ఉందని చెప్పారు. 2030 నాటికి 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిని భారత్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ప్రస్తుతం మొత్తం విద్యుత్ వినియోగంలో సోలార్‌ఎనర్జీ వాటా 38శాతంగా ఉందని చెప్పారు.

# ఇన్ఫోసిస్ సిఇఒ జీతం కుదింపు

**ముంబై, జూన్ 5:** ఇండియన్ ఐటి సేవల కంపెనీల్లో ఇప్పుడు జీతాల కోత కొనసాగుతోంది. వ్యాపార ఆదాయాల్లో వచ్చిన మార్పులు, తగ్గుతున్న లాభాలతో టెక్ కంపెనీలు ఖర్చుల కోతలను ప్రారంభించాయి. దేశంలో టాప్ టెక్ కంపెనీల్లో ఒకటిగా ఉన్న ఇన్ఫోసిస్ కంపెనీ సిఇఒ సలీల్ పరేఖ్ వార్షిక వేతనాన్ని 21శాతం మేర తగ్గించింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో తక్కువ జీతాన్ని పొందినట్లు వెల్లడైంది. ఈ క్రమంలో కంపెనీ నుంచి రూ.56.44 కోట్లను పరిహారంగా కంపెనీ నుంచి అందుకున్నారు. అయితే దీనికి ముందు యేడాది ఆయన మొత్తం పరిహారం రూ.71కోట్లుగా ఉంది. ఇదే క్రమంలో ఇన్ఫోసిస్ తన ఉద్యోగులకు చెల్లించాల్సిన వేరియబుల్ వేతనాన్ని కూడా తగ్గించింది. మార్చి 2023తో ముగిసిన త్రైమాసికంలో ఇన్ఫోసిస్ తన ఉద్యోగుల సగటు వేరియబుల్ వేతనాన్ని 40శాతం తగ్గించిన విషయం విదితమే. అంటే ఇన్ఫోసిస్ ఉద్యోగులు సగటున కంపెనీ ఇచ్చిన వాగ్దానంలో 60శాతం వేరియబుల్ వేతనాన్ని మాత్రమేపొందారు. ఇదే సమయంలో 2023లో ఇన్ఫోసిస్ సిఎఫ్ఒ నిలంజన్ రాయ్ అందుకుంటున్న పరిహారం 28శాతం పెరిగి రూ.10.61 కోట్లకు చేరుకున్నట్లు ఇన్ఫోసిస్ వార్షిక నివేదిక వెల్లడించింది. అలాగే ఇన్ఫోసిస్ నాన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ నందన్ నీలేకని యేడాదికి వేతనాలు తీసుకోలేదు. దీనికి ముందు గతవారం ఐటి సేవల కంపెనీ హెచ్‌సిఎల్ టెక్ తన ఉద్యోగులకు అందించే వేతనాల విషయంలో హెచ్‌ఆర్ పాలసీలను మార్చింది. దీని కారణంగా ఉద్యోగులు అందుకునే వేతనం తగ్గుతుందని వెల్లడైంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.